
పెరిగే పిల్లలకి కావాలి కాంప్లాన్



ఒక్క కాంప్లాన్ మాత్రమే ప్రతిరోజు వారికి అవసరమయ్యే 23 అత్యావశ్యక పోషకాహారాలను కలిగియున్నది.

పిల్లల్లో పెరుగుదల సామాన్యంగా 15-16 ఏళ్లొచ్చేసరికి ఇంచుమించు ఆగిపోతుంది పెరుగుదలకు నేరుగా తోడ్పడే పోషకాంశాలు ప్రోటీన్లు.
అందుకే మీ పిల్లలకు కావాలి కాంప్లాన్.
ఇప్పుడు.
కాంప్లాన్‌లో అత్యుత్తమ ప్రోటీన్ - పాల ప్రోటీన్ (20%) ఉన్నది. అంతే కాకుండా, దీనిలో 22 ఇతర అత్యావశ్యక పోషకాహారాలు కూడా ఉన్నాయి.
కాంప్లాన్ - నోరూరించే రుచుల్లలో లభిస్తుంది



23

అత్యావశ్యక పోషకాహారాలు ఆరోగ్యబద్ధమైన పాళ్లలో


ప్రోటీన్	రిబొఫ్లెవైన్
ఫ్యాట్	నికోటినమైడ్
కార్బొహైడ్రేట్	కాల్షియం
కాల్షియం	పాంటొథెనేట్
ఫాస్ఫరస్	కొలిన్
సోడియం	పైరిడాక్సిన్ ($బి_6$)
క్లోరైడ్	విటమిన్ ($బి_{12}$)
(సి ఎల్ రూపంలో)	ఫొలిక్
పొటాషియం	ఆసిడ్
ఐరన్	విటమిన్ సి
అయొడిన్	విటమిన్ డి
విటమిన్ ఎ	విటమిన్ ఇ
విటమిన్ $బి_1$	విటమిన్ కె

పాలు కలపనవసరం లేదు



కాంప్లాన్® - సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం

GX/35/244 TEL


McDowell's
McDowell
నాటికి, నేటికి ఎన్నటికి ఇది No.1

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు (1938 1972)

30 అక్టోబర్ 5 నవంబర్ 87

శ్రీ ప్రభవ నామ సం కార్తీకశు అష్టమి

సంపుటము 80 సంచిక 10

ముఖ్య సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు :

మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు 2 75
పోస్ట్‌లో 6నెలల చందా	రు 80 60
పోస్ట్‌లో 12నెలల చందా	రు 161 20

ఆంధ్రపత్రికకార్యాలయము,

గాంధీనగరం విజయవాడ 520 003

విషయానుక్రమణిక

మనలో మాట

గత వారం దీపావళి సంచికలో ప్రచురించిన ★ ఆయమ్మ ★ క్షీరదార ★ కుండీలో పూలమొక్క, ఈ సంచికలో వేసిన ★ జాతస్య హి ధృవో మృత్యు ★ మమతల శిఖరం ★ వీడ్కోలు కథలతో దీపావళి కథల పోటీలో రు 700/- బహుమతి పొందిన ఆరు కథల ప్రచురణ పూర్తి అయింది

ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా దీపావళి కథలపై పాఠకుల బాలట్, వ్యాస రచన పోటీలని నిర్వహిస్తున్నాము.

సంపాదకుని ఎన్నికలో ఒక్కొక్కటీ రు. 700/ చొప్పున బహుమతి పొందిన ఈ ఆరు కథలలో అత్యుత్తమమైన కథ పేరుని పాఠకులు ఈ కింద ఇచ్చిన బాలట్ పత్రంలో పేర్కొనవలసిందిగా కోరుతున్నాము వ్యాస రచన పోటీలో పాల్గొనేవారు బహుమతి పొందిన ఈ ఆరు కథలనీ సమీక్షిస్తూ వెయ్యి అక్షరాలకి మించకుండా ఒక సమీక్షా వ్యాసాన్ని రాసి పూర్తిచేసిన బాలట్ పత్రాన్ని జతపరచి పంపవలసిందిగా కోరుతున్నాము బాలట్ పత్రం జతపరచని వ్యాసాలని పరిశీలించటం జరగదు వ్యాసం రాయని వారు కూడా బాలట్ పత్రం పూర్తి చేసి పంపవచ్చు

ముగింపు తేదీ : 21-11-1987

పోటీకి పంపిన వ్యాసాలని తిప్పి పంపటం సాధ్యం కాదు కాబట్టి వాటితో పాటు స్వంత చిరునామా కల తపాలా బిళ్ళలు అతికించిన కవర్లు జతపరచ నవసరం లేదు వ్యాసం వ్రాత ప్రతి మీద బాలట్ పత్రంలో పంపినవారి పేరు పూర్తి చిరునామా స్పష్టంగా రాసి ఉండాలి, వ్యాసాలు కాగితానికి ఒక వైపే సిరా లేదా బాల్ పాయింట్ పెన్‌తో రాయాలి, వెయ్యి అక్షరాలకి మించి ఉండరాదు కవరు పైభాగంలో దీపావళి కథలపై వ్యాస రచన పోటీకి అని రాసి సంపాదకుడు ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం విజయవాడ 520003 అనే చిరునామాకి పంపాలి బాలట్ పత్రాన్ని మాత్రమే పంపేవారు దీపావళి కథలపై బాలట్ అని కవరు పై బాగంలో రాసి పై చిరునామాకి పంపాలి

వ్యాస రచన పోటీలో మొదటి బహుమతి పొందిన వ్యాసానికి రు 250/-, రెండవ బహుమతి పొందిన వ్యాసానికి రు 150/-, మూడవ బహుమతి పొందిన వ్యాసానికి రు 100/- లభిస్తాయి.

పాఠకుల తీర్పుని అనుసరించి బాలట్‌లో మొదటి రెండవ, మూడవ స్థానాలలో వచ్చిన కథలకి వరుసగా రు 750/ రు 650/ రు 550/- అదనపు బహుమతులుగా అందజేస్తాము మిగిలిన మూడు కథలకీ అదనంగా ఒక్కొక్క దానికీ రు 350/ చొప్పున కన్సొలేషన్ బహుమతిగా లభిస్తుంది

బాలట్ వ్యాస రచన పోటీఫలితాలని బహుమతి పొందిన వ్యాసాలని దీపావళి కథల పోటీలో బహుమతి పొందిన అరుగురు కథా రచయిత (త్రు)ల పరిచయాలని సంక్రాంతి సంచికలో ప్రచురిస్తాము

పాఠకులు ఈ బాలట్ వ్యాస రచన పోటీలలో ఉత్సాహంగా పాల్గొని వాటిని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము

ఆంధ్రసచిత్ర వారపత్రిక

దీపావళి కథల బాలట్ పత్రం

ముగింపు తేదీ : 21-11-1987

కథ పేరు

పంపిన వారిపేరు

పూర్తి చిరునామా

ఎన్‌కోడ్ :



ఉత్తరాలు

దసరా సంచిక

అభయ ప్రదాయిని శ్రీకనకదుర్గ ముఖచిత్రం గల పత్రిక ఖరీగా ఉన్నది ఆదూరి సావిత్రిగారి డి యస్ పి విజయ్ సీరియల్ చదువుతున్నంత సేపు మనసు పరవశించి పోతున్నది వారం వారం ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తున్నాము–

–ఎన్ వెంకటసుధ ధేనువకొండ

* * *

డి ఎస్ ఎ విజయ్ చాలా ఆసక్తి దాయకంగా సాగుతున్నది. ఈసీరియల్‌లో పాత్రలు చాలా బాగున్నాయ్ అనూహ్యమైన మలుపులు తిరుగుతూ మమ్మల్ని అలరింప జేస్తున్నది

ఈ నవల కేవలం అద్భుతంగా భావించ వచ్చును రచయిత్రి గారికి ధన్యవాదాలు

–ఎన్ సాయిప్రసాద్ ఖరగ్‌పూర్

* * *

శ్రీమతి రావినూతల సువర్ణాకన్నన్ గారి మంజీరనాదం సీరియల్ ఎంతో అంటే చెప్పలేనంతగా పాఠకులను ఆకట్టుకుంటున్నది

–ఎస్ శ్యామ్‌సుందర్ ఇతరులు కర్నూలు

* * *

దసరా సంచిక చూడముచ్చటగా ఆకర్షణీయముగా ఉన్నది రావినూతల సువర్ణాకన్నన్ గారి సీరియల్ మంజీరనాదం చాలా బాగున్నది చూపుల్లో అంతర్యం కథ చాలా బాగున్నది

–బి వి రమణ బి రఘునాథ్ రాయగడ

* * *

మంజీరనాదం ప్రత్యేక శైలిలో సాగుతూ నన్ను అమితంగా ఆకట్టుకున్నది 'బుల్లితెర తారలు గూర్చి మాకు తెలియని విషయాలు తెలియజేసారు మార్పు కథ బాగుంది

–కాజ హనీత, ఏలూరు

* * *

దసరా సంచిక చాలా ఆకర్షణీయంగా వుంది కథలు బాగున్నాయి డి యస్ పి విజయ్ ప్రేమసాగర మథనం సీరియల్స్ ఆకట్టుకొంటున్నాయి

–ఎగినాటి రవీందర్ అమ్మాపాలెం

* * *

డా కొత్త రవీంద్రబాబు గారి 'ప్రేమసాగర మథనం ఉత్కంఠత కల్గిస్తోంది దసరా సంచికలో ప్రచురించిన మార్పు కథ చాలా ఉన్నతంగా ఉంది రచయితకి ధన్యవాదాలు

–బి వి శేషారావు ఒంగోలు

* * *

దసరా సంచిక ముఖచిత్రంగా వెలసిన కనకదుర్గ కన్నుల విందుగా వుంది

చూపుల్లో అంతర్యం కథ కొత్త సీసాలో అందించిన పాతసారా సామెతకు సరిగ్గా సరిపోయింది లెక్చరర్ శంకర్రావు చూపుల్లోని అంతర్యం పాఠకులు ముందుగానే ఊహించ గలిగేలా వుంది ఈ కథలో సస్పెన్స్ క్రియేట్ చేయగలిగానని రచయిత ఊహిస్తే నిజంగా పప్పులో కాలేసినట్టే!

–వక్కలంక రామారావు అనపర్తి

* * *

రేపటి హీరో కథ బ గుంది బుల్లితెర తారలు గురించిన వ్యాసం ద్వారా వారి వారి జీవిత విషయాలను తెలుసుకోగలిగాం

–బాసంశెట్టి కేశవనాయుడు గుంటూరు

* * *

విజయ దశమి పర్వదిన సందర్భంగా 28 అక్టోబర్ సంచిక పత్రికపై కనకదుర్గ ముఖచిత్రం ముచ్చటగొలిపింది ఆధునిక మీరా అపర వీణాపాణి' శ్రీమతి మహాదేవివర్మ అస్తమయం సాహిత్యాభిమానులకు తీరని లోటు శ్రీమతి వర్మ గురించి వ్యాసం ఎంతో విలువైనదిగా వుంది బుల్లితెర తారల క్లుప్త సమాచారాలు ఆసక్తి కరంగా వున్నాయి మన సంస్కారాలు – విశేషాలు కొత్త శీర్షిక మొదట్లోనే ఆకట్టుకుంది ప్రత్యేక వ్యాసాలు సీరియల్స్ కథలూ శీర్షికలు అన్నీ అలరించాయి

–ఐరేని శ్రీనివాస్ గౌడ్ రామాయంపేట

* * *

అభయ ప్రదాయిని శ్రీ కనకదుర్గ ముఖచిత్రంతో వెలువడిన దసరా సంచిక అత్యంతాకర్షణీయంగా వుంది కనక దుర్గమ్మ వారి ముఖచిత్రం భక్తి ప్రపత్తులను కలిగింప చేసేదిగ వుంది దేవీపూజ నాటి దసరా వేడుకలకు నేటి ఏకైక సాక్షి వ్యాసాలు అద్భుతంగా ఉన్నాయి క్రొత్తగా ప్రవేశపెట్టిన శీర్షిక మన సంస్కారాలు విశేషాలు ఉపయుక్తంగా వుంది అలాగే బుల్లితెర తారలు పరిచయ వ్యాసం వెరైటీగావుంది

–మోదేకుర్తి సత్యనారాయణ అన్నవరం

* * *

దసరా సంచికలో బుల్లితెర తారలు గురించి వివరాలు తెలియజేసినందుకు ఎంతో సంతోషం అన్పించింది ముఖ్యంగా నా అభిమాన తారలు అవినాశ్‌కౌర్ నీతి రవీంద్రన్ కోమల్ జె బిసింగ్‌ల గురించిన వివరాలు తెలియజేసినందుకు ధన్యవాదాలు ఎ హెచ్ కృష్ణవేణి విజయనగరం

కొత్త శీర్షిక

న్యాయపీఠం

పాఠకులకి ఆసక్తి దాయకంగా, ఉపయోగకరంగా ఉండే ఈ శీర్షికలో న్యాయ సంబంధమైన ఎన్నో సమస్యలకి సుప్రీమ్ కోర్టు, హైకోర్టులు ఇచ్చిన తీర్పులని ఉదహరిస్తూ రచయిత, ప్రముఖ న్యాయవాది శ్రీ బలివాడ భాస్కరరావు, ఎం. ఎ, ఎల్. ఎల్. బి. రాసిన వ్యాసాలని వారం వారం ప్రచురిస్తాము. ఈ కొత్త శీర్షిక పాఠకులందరికీ, ముఖ్యంగా న్యాయవాదులు, పోలీసు అధికారులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు మొదలైన వారికి, ఉపయోగకరంగా ఉంటుందని ఆశిస్తున్నాము. –సం.

త్వరలో ప్రారంభం!

ఫారెక్స్®
తల్లుల మొదటి ఎంపిక!



తన పాపాయికి ప్రేమతో తినిపించి పెంచే ప్రతి తల్లికీ తెలుసు: పాపాయి పెరుగుదలకై ఘన ఆహారాలను ప్రారంభించేటపుడు మొట్టమొదటి ఎంపిక ఇదే-ఫారెక్స్®.

ఎందుకంటే, మేలుపర్చబడిన ఫారెక్స్‌లో ముద్దుల పాపాయి పెరుగుదలకై అవసరమైన పోషణ పదార్థాలు సరియైన పాళ్లలో కలవు.

- ఫారెక్స్‌లో పాపాయి పెరుగుదలకు అవసరమైనట్లు సరియైన పరిమాణంలో ప్రొటీన్లు, సున్నిత జీర్ణశక్తికి అనువుగా క్రొవ్వు పదార్థాలు కలవు.
- పుట్టిన నాలుగు నెలలకు, పాపాయికి తల్లి నుండి లభించిన ఐరన్ నిల్వ తగ్గిపోతుంది పాపాయి రక్త-పుష్టికై ఫారెక్స్‌లో తగినంత ఐరన్ కలదు
- దృఢమైన ఎముకలు, గట్టి పళ్లకోసం ఫారెక్స్‌లో పాపాయి పెరుగుదలకు ఉత్తమ 2 1 నిష్పత్తిలో కాల్షియం, ఫాస్ఫరస్ కలవు
- ఫారెక్స్‌లో పాపాయి బాగా ఇష్టపడి తినే రుచి కలదు.
- దీనిని కలపడం, తినిపించడం సులభం.



పాలు చేర్చే అవసరం లేదు. కేవలం నీళ్లలో కలిపి చాలు

**ఫారెక్స్-శ్రేష్ఠమైన ఘన ఆహారం
తల్లి ప్రేమకు ప్రతిబింబం**

CLARION/B/GX/15/244/TEL

1987 దీపావళి కథల పోటీలో రు. 700/- లు బహుమతి పొందిన కథ

జాతస్య హి ధృవో మృత్యు....

దూరంగా సముద్రం....

కడుపులో కొండెత్తున లేచిన అలలు తీరాన్ని చేరేసరికి చిన్నవై పోతూ.... చిన్నవై..... ఇంకా చిన్నవై నురుగుగా మారిపోతూ....

ఆ నురుగులోని బుడగలు కూడా టప్పమని పేలి, గాలి గాలిలో కలిసిపోగా, నీరు ఇసుకలో ఇంకిపోగా, ఉత్త తడి ఇసుకను మిగులుస్తూ.....

ఎన్ని నిమిషాలు ఎన్నిగంటలు చూసినా అదే దృశ్యం.

"జాతస్య మరణం ధృవం " అన్న నిజాన్ని నొక్కి నొక్కి చెప్తున్నట్లు! మనసులో భావాలు కూడా సముద్రపుటలలతో పోటీ పడుతున్నాయి

ఇన్నాళ్ళూ ఇన్నేళ్ళూ నేను సాగరితో పంచుకొన్న జీవితం పంచుకొన్న అనుభూతులూ పంచుకొన్న అనురాగాలూ అన్నీకూడా ఈ సముద్రపు టలల్లాగే నాశనమైపోయి కేవలం జ్ఞాపకాల నురుగుకింద మారి పోతాయేమో?

ఆ జ్ఞాపకాల నురుగుకూడా ఎప్పటికో మనసు అట్టడుగుపొరల్లోకి ఇంకిపోయి తడితడిగా వున్న ఖాళీ మనసు మిగులుతుందేమో?

ఏమో? ఆ ఏమో అన్న ప్రశ్న ప్రొద్దుటినుండి మనసుని నులిమేస్తూనే ఉంది

ఒళ్ళంతా కత్తులతో పొడిచి ఉప్పుకారం రాసినట్లు మనసుని చిత్రవధ చేస్తూనే ఉంది

ఆ 'ఏమో' అన్న ప్రశ్న మనసులో గుచ్చుకొన్న పదునైన కత్తిగా మారడానికి కారణం ఓ కుక్క



అరుపు!

మామూలు అరుపుకాదు అదివేసిన ఊళ?

ఇంకా పూర్తిగా తెల్లవారకముందు మృత్యు దేవతను ఆహ్వానిస్తున్నట్లు ఆ కుక్క వేసిన ఊళ ఇంకా మనస్సులో అలా గింగుర్లు తిరుగుతూనే ఉంది

అసలెందుకు భయపడాలి నేను?

భయం ఆ కుక్క వేసిన ఊళలో ఉందా?

నా మనస్సులో ఎక్కడో నాకు తెలియకుండానే ఉన్న నమ్మకంలో వుందా? పొద్దున్నే విన్న కోటయ్య మాటల్లో ఉందా??

గంటన్నరనుంచి సముద్రాన్ని చూస్తూ అదే ఆలోచిస్తున్నాన్నేను

అమెరికన్ ఆస్పత్రి డాబామించి అలా చూస్తుంటే ఆ సముద్రం మృత్యుదేవత గర్భ కుహరంలా వుంది

సముద్రం మించి వస్తున్న గాలి అతి చల్లగా మృత్యుదేవత కౌగిల్లా ఉంది

ఆస్పత్రి గోడల పెద్దపెద్ద రాళ్ళు మృత్యులో కపు మెట్లలా ఉన్నాయి

ఇలా అనుకోకూడదని పొద్దున్ననించీ అనుకుంటూనే ఉన్నాను అనుకోకుండా ఉండలేక పోతున్నాను

పొద్దున్నే యింకా వెలుగు చీకటిని తనలో పూర్తిగా కరిగించుకోకముందు జరిగిందది.

★ ★ ★ ★

తెలతెల వారుతుండగానే నిద్రలేపి సాగరికి నొప్పులు మొదలవుతున్నాయన్న ఆ కబురు అత్తగారు చెప్పగానే మనసు అడుగుపొరల్లో దాక్కొన్న ఆందోళన లావాలా బుస్సున పొంగింది

నాలుగు రోజుల క్రితమే చేర్పించాం తనని ఆస్పత్రిలో

అప్పట్నుంచీ నాదీ అత్తగారిదీ ఇద్దరి మకాం ఆస్పత్రిలోనే

చేర్పించిన దగ్గర్నుండి క్షణక్షణమూ ఆందోళనే! క్షణక్షణమూ భయమే! ఇప్పటికి రెండుసార్లు పురుటి సమయంలో మృత్యువుతో పోరాడారు సాగరీ, ఆమె కడుపులో వున్న బిడ్డా.

రెండుసార్లూ సాగరి గెల్చింది కానీ ఆమె కడుపులోని బిడ్డలు ఓడిపోయారు

మనకి బిడ్డలొద్దూ ఎవరూ ఒద్దూ అంతగా కావాలంటే ఎవరినైనా పెంచుకుందాం నేనింక ఆపరేషన్ చేయించేసుకుంటాను అని ఎంత చెప్పినా విన్లేదు తను

ఆఖరిసారి. మరొక్కసారి చూద్దామండీ అని మొండిపట్టు పట్టింది తప్పలేదు నాకు.

డాక్టర్లు చెప్తూనే ఉన్నారు ఈ మూడవసారి ఏమాత్రం అజాగ్రత్తగావున్నా బిడ్డతో బాటు తల్లి ప్రాణానిక్కూడా ప్రమాదమేనని

అందుకే బిడ్డ కడుపులో పడ్డదగ్గర్నుంచీ గాజుబొమ్మలా చూసుకుంటున్నాను తనని

ప్రసవం సహజంగా అయ్యే ప్రశ్నలేదు సిజేరియన్ చెయ్యవలసిందేనన్నారు డాక్టర్లు

నెలలు నిండి ప్రసవ సమయం దగ్గరపడుతున్న కొద్దీ పరీక్షకెళ్ళే విద్యార్థి మనసులా తయారయింది నా మనసు.

త్వరగా అయిపోతే బాగుండునని ఒకసారి...

ఇంత త్వరగా అవకపోతే బాగుండునని మరోసారి

ఆఖరి కాలోజా రానేవచ్చేసింది

ఆందోళనని అణుచుకొంటూ సాగరికీ అత్తగారికీ కాఫీ తేడానికి ఆస్పత్రి పక్కనే వున్న కాంటీన్‌కి బయల్దేరాను

'ఆస్పత్రి కాంటీన్' అన్న పేరేకానీ ఆస్పత్రికీ దానికీ ఏమి సంబంధంలేదని వచ్చినరోజే తెలిసింది

సాగరికి ఇంకా అప్పుడే నొప్పులు మొదలయ్యాయి మరో రెండుమూడు గంటలదాకా ఆపరేషన్ థియేటర్‌లోకి తీసికెళ్ళరని తెలుసు

బ్లడ్ బాటిలు రిజర్వుచేసి ఉంచుకోడం దగ్గర్నుండి అన్ని ఏర్పాట్లూ చేసేసుకొన్నా ఆందోళన ఆగనంటోంది

ఆపరేషన్ థియేటర్లో అప్పటికే సిద్ధంగా ఉంచిన కత్తులూ, కత్తెర్లూ నా ఎదురుగా వచ్చి నా చుట్టూ తిరుగుతూ శరీరాన్నంతా కసుక్కు కసుక్కుమని పొడుస్తున్నట్లు అనిపిస్తోంది

కాంటీన్‌లో కెళ్ళి టేబుల్ ముందు కూర్చొని ఒక కప్పు కాఫీకి ఆర్డరిచ్చి మరో రెండు కప్పులు ఫ్లాస్కులో పొయ్యమని సర్వరుకి ఫ్లాస్కు నందించాను ఇంకా పూర్తిగా తెల్లారక పోయినా టేబుళ్ళన్నీ నిండుగా ఉన్నాయి

సర్వరు తెచ్చిపెట్టిన కప్పు నోటి దగ్గర పెట్టుకో బోతుండగా వినపడిందా అరుపు కాదు ఆ ఏడుపు ఓ కుక్క వికృతంగా వేసిన ఆ ఊళ

మృత్యుదేవత గృహం ముందున్న తుప్పు పట్టిన సింహద్వారం కీచుమని తెరుచుకొన్నట్లు

మృత్యుదేవత కౌగలించుకొన్న వేల మంది మనుష్యులూ కలిసి కట్టుగా ఏడుస్తున్నట్లూ

తాగబోతున్న కప్పుని కింద పెట్టేశాను అప్పుడు వినిపించాయి గల్లాపెట్టె దగ్గర కూర్చొన్న కోటయ్య మాటలు

ఇయ్యాల కుక్క ఏడ్చింది రోయ్ అంటే



అస్పత్రి నొంచీ ఓ సెవం నెగుస్తుందన్న మాటే! ఏటంటావురా రాములూ?

రాములన్న ఆ సర్వరు కోటయ్య వైపు తిరిగి పళ్ళికిలిస్తూ నవ్వాడు

'నిజమేనండీ గురూగారో. ఇయ్యాల సెవం నెగటం కాయం!

రాములు మాటలకి తనేదో పెద్ద ఘనకార్యం చేసినట్టు విరగబడి నవ్వాడు కోటయ్య

తలెత్తి చుట్టూ చూశాను

టేబుళ్ళ ముందు కూర్చొన్న అందరి మొహాలూ తెల్లగా పాలిపోయి ఉన్నాయి అక్కడ కూర్చొన్న వాళ్ళలో ప్రతి ఒక్కరూ తమ బంధువుల్నో, స్నేహితులనో ఎవరో ఒకరిని అస్పత్రిలో చేర్చిన వాళ్ళే!

అందరి మొహంలోనూ బయం స్పష్టంగా కనపడుతోంది

కోటయ్య వైపు చూశాను

అతను ఇటు అటు కదిలినప్పుడల్లా సిల్కు చొక్కా మీద వేలాడుతున్న బంగారు గొలుసుకున్న పులిగోరు పతకం కూడా ఇటూ అటూ కదులుతోంది

కోటయ్య గుండెల మీద ఆ పులిగోరు పతకాన్ని చూస్తుంటే ఓ పులిని చూసినట్లే అనిపించింది

అనవలసిన మాట అనేసి నాలుగు ఉంగరాల్తో మెరిసి పోతున్న నాలుగు వేళ్ళనీ చురుగ్గా కదిలిస్తూ చేతిలోని నోట్లు లెక్క పెడుతున్నాడతను

యజమాని వేసిన జోకుకి నవ్వడం తన బాధ్యత కాబట్టి నవ్వేసి తన పని నిర్లిప్తంగా చేసుకుపోతున్నాడు రాములు

ఇద్దరి మీదా కోపం ఉవ్వెత్తున లేచింది కుర్చీని విసురుగా వెనక్కు తోసి లేచి కోటయ్య వైపు నడిచాను

ఏమంటున్నావ్ నువ్వు? తెలిసే అంటున్నావా? విసురుగా అడిగాను

నిర్లక్ష్యంగా చూశాడతను

ఏటయ్యా నా మీద ఎగుర్తావేటీ నేనేం సేసినా మద్దిన? అన్నాడు నోట్లు లెక్క పెట్టడం ఆపకుండానే.

జాతస్య హి ధృవో మృత్యు...

ఏమన్నావో నీకు తెలియదూ?

అతను నోట్లు డ్రాయర్లో పడేసి నా వైపు తలతిప్పాడు

సూడు గురూ! కుక్క ఏడిస్తే సెవం నెగుస్తాదన్న ఇసయాన్ని నువ్వు నమ్ముతావా లేదా? నా వైపు హేళనగా చూస్తూ అడిగాడు

నేను నమ్మడం, నమ్మక పోడంతో నీ కేమిటి సంబంధం? చిరాగ్గా అడిగాను

అక్కడే ఉంది గురో పాయింటు ఆ ఇసయం మీద నీకు నమ్మకం లేదనుకో నే నా మాటన్నా నువ్వు పట్టించుకో కూడదు నీ కెట్టాగూ నమ్మకం లేదు కాబట్టి ఒకేల ఆ ఇసయాన్ని నువ్వు నమ్ముతావనుకో, నే నా మాట అన్నా అనక పోయినా సెవం నెగటం ఎట్టాగూ జరుగుతాది నా మాట కొత్తగా సేసిందేం లేదు

తన తెలివికి తనే మురిసిపోతూ రాములు వైపు చూశాడు కోటయ్య మామూలుగానే నవ్వాడు రాములు

మనస్సు ఉడికి పోతున్నా ఆ సమయంలో కోటయ్యతో వాదన పెట్టుకొనే ఓపికా లేదు సమయమూ లేదు

అవతల అస్పత్రిలో సాగరికి నొప్పులు మొదలయ్యాయి త్వరగా తీసి కెళ్ళి కాఫీ ఇచ్చేయాలి

కాఫీ ఫ్లాస్కు తీసుకొని మౌనంగా బయటికొచ్చేశాను

* * * * * * *

ఉదయిస్తున్న సూర్యుడి కిరణాలు కంట్లో పడి గుచ్చుకోడంతో ఈ ప్రపంచంలో కొచ్చాను

సరిగ్గా గంటన్నరయింది ఆ కుక్క ఏడుపు విని

అప్పట్నుంచీ కుక్క ఏడుపూ మనసు లోంచి బయటకు పోలేదు కోటయ్య మాటలు కూడా!

శకునాలను గురించిన నిజా నిజాల గురించి నేనెప్పుడూ అంతగా భయపడి పోలేదు

అలాగని అవన్నీ అబద్ధమని ఎప్పుడూ ఎవరితోనూ వాదించనూ లేదు అసలిటువంటి వాటి గురించి ఆలోచించనే లేదెప్పుడూ

బహుశ ఆ కుక్క ఏడుపు కంటే తర్వాత కోటయ్య అన్నమాటలే నన్నెక్కువ భయపెడుతున్నాయేమో!

నేనే కాదు అప్పుడా కాంటీన్‌లో కూర్చొన్న పదిహేను మందీ ఈసరికి నాలాగే ఆందోళనతో సతమతమై పోతున్నారేమో!

పొద్దున్నే కాంటీన్ నుంచి తీసి కెళ్ళిన కాఫీ ఫ్లాస్కుని అత్తగారి కందించేశాక, ఎదురుగా ఉన్న సాగరి మొహాన్ని చూస్తూ కూర్చోనూలేక, సాగరి నొదిలేసి బయట వరండాలో కెళ్ళిపోనూ లేక ఆ పరిస్థితి నుంచి తప్పించు కోడానికి ఇలా అస్పత్రి డాబామీది కొచ్చేశాను ఎలాగూ మరో రెండు గంటల దాకా థియేటర్‌లో కి తీసి కెళ్ళరని తెలిసి

టైము చూసుకొన్నాను సాగరిని అపరేషన్ థియేటర్ లోకి తీసి కెళ్ళే సమయం దగ్గరపడుతోంది కిందకు నడిచాను

మెట్లు దిగుతుంటే గుండె బరువెక్కింది ఆ మెట్లు అలా అఖరవకుండా ఉంటే బాగుండునని పించింది

మరో అరగంటలో నే సాగరిని అపరేషన్ థియేటర్ లోకి తీసుకు పోయారు మెడదాకా తెల్లటి దుప్పటితో మొహం నిండా అంతవరకు అనుభవించిన ప్రసవవేదన తాలూకు అలసటతో ఇదే అఖరి చూపన్నట్లు థియేటర్‌లోకి తీసి కెళ్ళేముందు తను నా కేసి చూసిన చూపుతో మనస్సులో మళ్ళా ఆ కుక్క ఊళా, కోటయ్య మాటలూ కలిలి బయపెట్టాయి

అన్నీ సవ్యంగా జరిగితే సాగరి ఆ థియేటర్‌లోంచి బయట పడ్డానికి గంటపైనే పడుతుంది

అంతవరకూ థియేటర్ బయట వేసిన బెంచిమీద కూర్చొని క్షణం క్షణం నరాల్ని తెంపేటంత ఉద్రేకాన్ని భరించ లేను

ఈ గంటలో నూ ఏదో చెయ్యాలి!

ఏదో మంచిపని మనసులోని ఆందోళననీ భయాన్నీ మరిపించే ఏదో చిన్న పని!

నాకు హటాత్తుగా పొద్దున్న కాంటీన్లో కూర్చొన్నప్పుడు కోటయ్య ఆ మాట అన్నాక అక్కడ కూర్చొన్న మనుష్యుల మొహాల్లోని భయం గుర్తొచ్చింది ఈ గంటలోనూ ఏం చెయ్యగలనో తెలిసింది

అత్తగారి నలాగే ఒదిలేసి కాంటీన్ వైపు నడిచాను ఆ గల్లాపెట్టి ముందు అలాగే చిద్విలాసంగా కూర్చొనున్నాడు కోటయ్య

కాంటీన్‌లోని మనుష్యుల సంఖ్య కూడా రెట్టింపయింది.


నేను తిన్నగా కోటయ్య దగ్గరికే నడిచాను

పొద్దున్న నువ్వడిగిన ప్రశ్న గుర్తుందా? సూటిగా అడిగాను

తిన్నగా వచ్చి గబుక్కున ఆ ప్రశ్న అడిగేసరికి మొదట తెల్లబోయినా తర్వాత నిర్లక్ష్యంగా నవ్వేశాడు

ఏం ప్రశ్న గురో? ఏం తెలియనట్లే అడిగాడు

అదే, కుక్క ఏడిస్తే శవం లేస్తుందా అన్న విషయం మీద నాకు నమ్మకముందా అని



అడిగావుగా?'

'అయితే ఏటయిం దిప్పుడు? విసుగ్గా మొహం పెట్టి అన్నాడు

ఇప్పుడు నేనే నిన్నో ప్రశ్న అడుగు తున్నాను నువ్వు చెప్పు, నీకా విషయంలో నమ్మకముందా?' సూటిగా అడిగాను

ప్రశ్న అడుగుతానని ఊహించలేదేమో కాస్త తడబడ్డట్టు చూశాడు తర్వాత తాపీగా "నేను నమ్మడం నమ్మకపోడంతో నీకేటి సంబంధం? అని అచ్చుపొద్దున్న నేనన్నట్టుగానే అన్నాడు

సరే చెప్తున్నా విను నువ్వు నిజంగా ఆ విషయాన్ని నమ్మావే అనుకో ఇక్కడికొచ్చే పేషెంట్ల డబ్బు మీదే నువ్వు బతుకుతూ కూడా ఆస్పత్రిలోంచి ఓ శవం లేస్తుందన్న విషయాన్ని నువ్వంత సంతోషంగా చెప్తున్నావంటే నీలో రాక్షసత్వం ఉందన్న మాట! ఆ విషయాన్ని నువ్వు నమ్మలేదే అనుకో నువ్వు నమ్మని విషయాన్ని కూడా అంత బాహాటంగా అంత గట్టిగా చెప్తూ అందర్లో లేని భయాన్ని పుట్టిస్తున్నావంటే అలా పుట్టించి సంతోషిస్తున్నావంటే నీలో పిశాచత్వం ఉందన్నమాట!

అనవలసిన మాట అనేసి అతను వెనకనించి చూస్తున్న కొరకొర చూపుల్ని పట్టించుకోకుండా బయటకొచ్చేశాను

మాటలతో మనుషులు మారతారా? . ఏమో?

అతను మారితే ముందు ముందు నాలాంటి కొందర్ని చావు భయం నుంచి తప్పించానన్న తృప్తి మిగులుతుంది

మారకపోతే? ఏమో నాకు తెలియదు!

ఆపరేషన్ పూర్తవడానికింకా అరగంటకి పైనే టైముంది థియేటర్ ముందర బెంచి మీద కూర్చొని ఆ ముప్పై నిమిషాల్నీ ముప్పై యుగాలు చేసుకో బుద్ధి పుట్టలేదు

మళ్ళా డాబా మీదికే దారి తీశాయి నా కాళ్ళు

అదే సముద్రం అవే అలలు.. అదే నురుగు

జాతస్య హి ధ్రువో మృత్యుర్ధృవం జన్మ మృతస్యచ

తస్మాద పరిహార్యే ర్థే నత్వం శోచితు మర్హసి' అని చెవిలో గుసగుసలాడుతున్నట్టు .

'పుట్టిన వాడికి చావూ తప్పదు చనిపోయిన వాడికి పుట్టుకా తప్పదు తప్పనిసరైన ఈ విషయం గురించి నువ్వెందుకింత దుఃఖిస్తావ్?' అని నిలదీసి అడుగుతున్నట్టు

కాని అలలు చెప్పే ఆ గుసగుసల్ని పట్టించుకొనే స్థితిలో లేదు నా మనసు దాని మానాన అది ఆలోచిస్తూనే ఉంది

ఈపరికి ఓ కత్తి నాగరిపొట్టని సర్రుమని చీల్చి ఉంటుంది.

సముద్రపుటలల్లాగే చిమ్మిన రక్తం ఎగిసి ఉంటుంది .

ఒడ్డుకొచ్చిన అలలు తలలు వాల్చేసినట్టే సాగరి కూడా జీవంలేని తలను ఓ పక్కకు వాల్చేసి ఉంటుంది .

ఊహూ ఈ సముద్రాన్ని చూస్తున్నా భయాలు పారిపోడం లేదు! అక్కడ ఎక్కువ సేపు నిల్చోలేక కిందికి దిగి వచ్చేశాను

ఆ తర్వాత అరగంట తర్వాత వినిపించింది బిడ్డ కేరుమన్న ఏడుపు మరో గంట తర్వాత పక్క మీదికి చేరింది సాగరి అనెస్థీషియా మత్తులో

బెడ్ పక్కనే ఉన్న ఉయ్యాల్లో కొత్తగా జీవం పోసుకొన్న పసిబిడ్డ తాలుకు చిన్నచిన్న చేతులూ కాళ్ళూ చిరుగాలికి కదిలే పూలరెమ్మల్లా కదిలాయి

గండం గడిచింది అనుకొన్నాన్నేను తేలిగ్గా నిట్టూరుస్తూ

కాని పూర్తిగా కాదని చెప్పింది డాక్టరు

చాలా బలహీనంగా ఉందట సాగరి మరో ఇరవై నాలుగ్గంటల దాకా అతి జాగ్రత్తగా చూసుకోవాలట.

నిట్టూర్పు ఇంటికి బయల్దేరాను పాపకి కావల్సిన వస్తువులు తేడానికి


ఓ పావు గంటసేపు సాగరికతో పాప గురించి మాట్లాడి, మరో పావుగంటసేపు అత్తగారితో సాగరి గురించి మాట్లాడి కుర్చీలో విశ్రాంతిగా వెనక్కు వాలబోతుంటే అప్పుడు గుర్తొచ్చింది కాంటీన్ విషయం

అత్తయ్యగారూ ఇవాళ కేంటీనంతా ఖాళీగా ఉందేమిటి? కుర్చీలో ఆసక్తిగా ముందుకొంగి అడిగాను

'నీకు తెలియదా నాయనా? పొద్దున్న నువ్వలా ఆస్పత్రి నుంచి వెళ్లావా మరో గంటకే ఎంత ఘోరం జరిగిందో తెలుసా?

ఏమయిందండీ? ఆత్రంగా అడిగాను.

ఆ కాంటీన్లోంచి పది పన్నెండేళ్ల పిల్లలిద్దరు ఒకరినొకరు తరుముకొంటూ పరిగెత్తుకొంటూ రోడ్డు మీది కొచ్చేశారట! అదే టైముకి అట్నుంచి పాల లారీ స్పీడుగా వస్తోందట! ముందు పరిగెత్తుతున్న కుర్రాడు తప్పించుకొన్నాడు వెనక పరిగెడుతున్న కుర్రాడు లారీ క్రింద పడిపోయాడు!"



మిట్ట మధ్యాహ్నం ఎండ నిప్పులు చెరుగుతున్న వేళ తిరిగి ఆస్పత్రిలో అడుగు పెట్టాను.

గేట్లోంచి లోపలికెళ్తూ వెనక్కు తిరిగి కాంటీన్ వైపు చూసేసరికి ఏదో అసహజత్వం కనిపించింది

కాస్సేపట్లోనే తెలిసిపోయిందా అసహజత్వం ఏమిటో

కాంటీనంతా ఖాళీగా ఉంది కిటికీలన్నీ మూసేయడంతో చీకటి చీకటిగానూ ఉంది

నేను ఈ నాలుగు రోజుల్నించి ఎప్పుడూ దాన్ని చూడలేదలా

ఏమయిందో ననుకొంటూనే మెట్లెక్కి మొదటి అంతస్థులో ఉన్న సాగరి గది వైపు నడిచాను

అనెస్థీషియా మత్తులోంచి బయటపడిన సాగరి బలహీనంగా నవ్వింది. ఉయ్యాల్లో పాప అదమరచి నిద్రపోతోంది

మరో ఇరవైగంటలు ఈ గాజు బొమ్మని జాగ్రత్తగా కాపాడుకోవాలి!

గుండె బరువుగా మూల్గింది

పొద్దున్న ఇంటికెళ్ళిన దగ్గర్నుండీ ఇప్పటిదాకా మరిచిపోయిన ఆ కుక్క ఊళ మళ్ళీ వికృతంగా మనస్సులో మార్మోగింది

కుర్రాడు కుర్రాడు బతికాడా?' మనసు చిక్కబట్టుకుంటూ అడిగాడు

కుర్రాడి ప్రాణం పోలేదట బాబూ , కాని పరిస్థితి కాస్త సీరియస్‌గానే ఉందట బోల్డు రక్తం పోయిందట. రక్తం వెంటనే ఎక్కించకపోతే కుర్రాడు బతకడట అదేదో బీ నెగిటివ్ గ్రూపట! ఆ గ్రూపు రక్తం త్వరగా ఎక్కడా దొరకదటగా? చాలా సేపట్నుంచి నర్సులూ, డాక్టర్లూ ఆ విషయమే చెప్పుకుంటూ గాభరాగా అటూ ఇటూ తిరుగుతున్నారు మరో గంటలో ,రక్తం ఎక్కించకపోతే ప్రాణం పోతుందట"

కడుపులో పేగులు సన్నగా కదిలాయి

'ప్చ్! ఎవరబ్బాయో? స్వగతంలో అనుకొంటున్నట్టు అన్నాను

'ఆ ఇద్దరు పిల్లలూ కాంటీన్ వాళ్ల పిల్లలేనట

బాబూ ఒకడేమో ఆ కాంటీను ఓనరు కొటయ్యేలేదూ అతని కొడుకట మరొకడేమో కాంటీన్లో సర్వరు ఎవడో రాములట అతని కొడుకట ఇందాక గది తుడవడానికొచ్చిన ఆయాలు చెప్పుకొంటుంటే విన్నాను ఇంతకూ లారీ కింద పడింది ఆ కోటయ్యా కొడుకో, రాములు కొడుకో తెలియనే లేదు'

ఉలిక్కిపడ్డాను

పొద్దున్న ఆ మాట అంటున్నప్పుడు కోటయ్య మొహంలో కనిపించిన సాడిస్టిక్ సంతృప్తి, దానికి వంత పాడుతున్నట్టు రాములు మొహంలో కనిపించిన నవ్వూ గుర్తొచ్చాయి

లారీ కింద పడిన ఆ కుర్రాడు కోటయ్య కొడుకేనేమో?

అవునంతే అయ్యుంటుంది'

ఎన్నెన్నో కథలు చదివాను

జనాన్ని మోసం చెయ్యడానికి కల్తీ మందులు ఒకడు తయారు చేస్తే ఆ కల్తీ మందు తన కొడుకే తాగి చచ్చిపోతాడు

పైశాచికానందం కోసం ఒకడు చీకట్లో దారిన పోయే పిల్లను రేప్ చేసేస్తే ఆ పిల్ల తన కూతురేనని తర్వాత తెలుస్తుంది మరో డిక్కి,

అటువంటి కథలు చదివినప్పుడల్లా అనుకొనే వాడిని నిజంగా ఇలా జరుగుతుందా అని'

కాని ఇప్పుడలాగే జరిగింది

బీ నెగిటివ్ గ్రూపు రక్తం ముందుగా రిజర్వు చేసి ఉంచుకొంటే తప్ప దొరకడం కష్టం

గంటలో ఎలాగూ రక్తం దొరకదు' అంటే. \తన కొడుకు చావు చూసుకొని తను పొద్దున్న అన్న మాటలు తలచుకొని కుమిలి కుమిలిపోతాడా కోటయ్య

మరెప్పుడూ జన్మలో అలాంటి మాటలనడు'

ఏదో సంతృప్తి, బ్లాటింగ్ పేపర్ మీద సిరా చుక్కలా మనసులో విస్తరించబోతూ చప్పున ఆగిపోయింది

తండ్రిలో మార్పు కోసం కొడుకు బలై పోవడం తలచుకొంటూ సంతోషపడుతోందేమిటి నా మనసు?

అయినా లారీ క్రింద పడ్డ ఆ కుర్రాడు కోటయ్య కొడుకు కాదేమో? రాములు కొడుకేనేమో

ఈ రాములు ఏ మాటా అనేకపోయినా పొద్దున్న

జాతస్య హి ధృవో మృత్యు...

తన యజమాని ఆ మాటంటున్నప్పుడు వంత పాడి మనుష్యుల్లోని భయాన్ని పెంచడానికి యధాశక్తి ప్రయత్నించాడు'

తన కొడుకు బతికినా, చనిపోయినా సరే కనీసం ఈసారైనా తన యజమాని మాటలకి తాళం వెయ్యడు!

ఎక్కడో నా ఊహల్లో ఏదో వెలితి ఉన్నట్టు... ఆ వెలితే కడుపులో తిప్పుతున్నట్టూ అనిపించింది నాకు.

అసలు లారీ కింద పడిన కుర్రాడెవరో తెలుసుకోవాలి ముందు'

నర్సుల డ్యూటీ రూములోకి వెళ్ళాను కనుక్కోవడానికి.

అతను రాములు కొడుకట' దెబ్బలకి కుట్లు వెయ్యడానికి ఆపరేషన్ థియేటర్‌లోకి తీసికెళ్ళారట'.

ఆపరేషన్ థియేటర్ వేపు నడిచాను

పొద్దున్న నేను కూర్చొన్న బెంచీమీదే కూర్చున్నారు రాములూ, కోటయ్యా రాములు మొహం మోకాళ్ళలో ఉంది కోటయ్య చూపులు ఆపరేషన్ థియేటర్ తలుపుల మీద ఉన్నాయి

అడుగుల చప్పుడు విని తలలు తిప్పి చూశారిద్దరూ నా వైపు

చింత నిప్పుల్లా ఉన్న కళ్ళతో రెండు సెకెండ్లు పట్టి పట్టి నా వైపు చూసి మళ్ళా మోకాళ్ళలో తల దాచేసుకున్నాడు రాములు.

కోటయ్య మాత్రం నెమ్మదిగా బెంచిమీంచి లేచి నాకెదురుగా నిల్చుని నా చేతులు పట్టుకున్నాడు

చూశావా గురూ! కుక్కే ధ్వంసని సెవం లెగుత్తాదన్నా కాని ఆ సెవం ఈ రాములు కొడుకుదే అవుతాదేమో అనుకొంటే గుండెలెట్టా అలిసిపోతుండాయో' అయినోళ్ళ సావు ఇంత భయపెడ్తాదా గురో? సావుకీ బతుక్కీ మద్దెన దూరం ఇంత తక్కువా గురూ! నా చేతులు పట్టుకొని కంపిస్తున్న గొంతుతో అన్నాడు నాకు తెలుసు గొంతులోని ఆ జీర కేవలం రాములు కొడుకు గురించే కాదని కుర్రాళ్ళిద్దరూ రోడ్డు మీదికి పెట్టిన పరుగు కొన్ని సెకెండ్లు ఆలశ్యమై ఉంటే రాములు కొడుకు జాగాలో తన కొడుకే ఉండేవాడని'

చాలు! నాక్కావలసింది దొరికిపోయింది!

ఇంకా పూర్తిగా దొరకలేదని మనసు ఏ మూల నుంచో చిన్న మూల్గు వినిపించింది

మోకాళ్ళలో తల దాచుకొన్న రాములు వైపు చూశాను

అతని గుండెలు మురికొడుతున్నాయ్ అతని శరీరం మురికొడుతోంది అతని జీవితమే మురికొడుతోంది

అతను చేసే ప్రతి పనీ ఈ కోటయ్యకే 'మెచ్చించే ప్రతి నిముషం ఈ కోటయ్యకే నవ్వే ప్రతి నవ్వూ కూడా ఈ కోటయ్యకే

పొద్దున నవ్విన ఆ నవ్వుతో సహా!

లారీ క్రింద పడినవాడు కోటయ్య కొడుకేనేమో చచ్చిపోతాడేమోనని కొన్ని నిమిషాల క్రితం ఎంత తెలివి తక్కువగా ఆలోచించాన్నేను!

తన కొడుక్కే ఇలా అయితే ఎన్ని వేలు ఖర్చయినా ఊరంతా గాలించి రక్తం తెప్పిస్తాడు ఈ ఊర్లో దొరక్కపోతే ప్లేన్‌లో ఏ బొంబాయి నుంచో అయినా తెప్పిస్తాడు! రాములు కొడుక్కాబట్టి ఆస్పత్రిలో చేర్పించేసి చేతులు దులుపుకున్నాడు

అసలు కోటయ్యకూ నాకూ ఏం తేడా?

చావు గురించి భయపెట్టి సాడిస్టిక్ నవ్వు నవ్వుకొన్నాడతను!

చెయ్యగలిగిన పని చెయ్యడం మానేసి నిర్లిప్తంగా ఊరుకోబోతున్నాను నేను! నాలాంటి వాళ్ళకీ, కోటయ్యలాంటి వాళ్ళకీ కేవలం చావు మాత్రమే భయం

రాముల్లాంటి వాళ్ళకి బతుకే ఒక భయం!

చావు భయంలోంచి ఎవరినైనా తప్పించడంలో గొప్పతనమేముందీ? బతుకు భయం నుంచీ తప్పించడంలో ఉంది కానీ

ఇంకెప్పుడూ కోటయ్య ఆ మాట అనడు అని నేననుకొంటున్నప్పుడు నా మనసులో ఏం మెలుస్తుందో నాకర్థమైపోయింది!

మరో పది నిముషాలకల్లా ఆపరేషన్ 'థియేటర్ ముందు నిల్చుని కంగారుగా ఇటూ అటూ చూస్తున్న నర్సుతో అన్నాను

నా బ్లడ్ గ్రూప్ బీ నెగిటివ్' ఆపరేషన్ చేస్తున్న ఆ కుర్రాడికి ఎక్కించండి' అని

★ ★ ★ ★ ★


తెల్లారు ఝామున చిరు చీకట్లో ఎలా ఉందో పొద్దు పోయే ముందు ఇప్పుడూ అలాగే ఉంది సముద్రం


అయితే ఇప్పుడు

సముద్రం అప్పుడే పుట్టిన పాపాయి బోసి నవ్వులా ఉంది

సముద్రం మించి వీస్తున్న చల్ల గాలి సంతృప్తితో విడిచిన నిట్టూర్పులా ఉంది ఆస్పత్రి గోడలకున్న పెద్ద పెద్ద రాళ్ళు చావుకీ బతుక్కీ మధ్యనున్న జీవితాన్ని ఎలా అర్థవతం చేసుకోవాలో చెప్పే జ్ఞాన సోపానాల్లా ఉన్నాయి

దూరంగా చెట్ల గుబుర్లో కోయిల కూత వినిపించింది ఎక్కడో ప్రాణం పోసుకొంటున్న ఓ జీవి పుట్టుకను సూచిస్తున్నట్టు. □




నీ ఇల్లు చిన్నదైనా దాని మీద
యింతపెద్ద మొత్తం అప్పుగా ఎందుకిచ్చానో
తెలుసా? నీ ఇంటిని నాగార్జున సిమెంటు
తో కట్టావు గనుకే!!
MAM 75



సీరియల్

ఈతరం యువతి

వడ్లమన్నాటి కుటుంబరావు

(గత సంచిక తరువాయి)

అప్పటికి జనం బాగా పోగయ్యారక్కడ

అతనింకా బాధతో మూల్గుతూనే ఉన్నాడు.

ఐయామ్ సారీ ప్లీజ్ అన్న ఆమె మాటలు వినిపించుకుని రెస్పాన్సిచ్చే స్థితిలో లేడతను

మూగిన జనం తలా ఒక మాట అంటున్నారు

ఇంకా చూస్తుందేం మహా తల్లి బంగారం లాంటి యువకుడిని గాయాల పాలు చేసింది కాక

డబ్బు ఖర్చు పెట్టద్దూ? అందుకని సారీ చెప్పేసి ఊరుకుంది

ఈ రిచ్ ఫెలోస్‌కి మహా పొగరు కింద మీద తెలియదు గుడ్డిగా గుద్దెయ్యటమే '

కలికాలమండీ' లేకపోతే ఆడవాళ్ళు స్కూటరు నడపటమేమిటి. ? నాల్రోజులు పోతే బుల్లెట్ మోటారు సైకిళ్ళు కూడా చీరకట్టుతో నడిపేస్తారేమో "ఈ బామామణులు?

పోలీసు కంప్లెయింటివ్వండి అప్పుడు కానీ అమ్మడు తిక్క కుదరదు'

జైల్లో పెట్టిన తరవాత పిటపిటలాడే ఇలాంటి పిల్లను చూసి పోలీసోళ్ళు ఊరుకుంటారేమిటి?

జాకెట్ను పేలికలు చేసి

అసలే భయంతో ఆందోళన పడిపోతున్న మృదుల ఆ చెత్త వాగుడును భరించలేకపోయింది

స్టాపిట్' అంటూ అరిచింది గట్టిగా సహాయం చెయ్యటానికి కనీసం ప్రయత్నించకపోగా తన ఒంటరి తనాన్ని అసరాగా తీసుకుని తలా ఒక మాటంటూ బాధిస్తున్న వాళ్ళని ముక్కలు ముక్కలు చెయ్యాలనిపించింది

ఈ గందరగోళం అంతా దూరాన్నించి గమనించిన నైట్ బీట్ కానిస్టేబుల్ గట్టిగా విజిల్ వేసుకుంటూ రానే వచ్చాడు.

ఏయ్' అయ్' ఏమిటిదంతా? ఎవరు చేశారీ యాక్సిడెంట్? నువ్వా అమ్మాయ్? నడు పోలీస్ స్టేషనుకి అంటూ మృదులను సెక్సీ లేకళ్ళతో చూసి గుటకలు మింగాడు.

అమ్మో' అనుకుంది – మృదుల తను పోలీసు స్టేషన్‌కి వెళ్ళటమా? – వజవజ వణికి పోయింది

> జరిగిన కథ-2 • మృదుల తండ్రి మధుసూదనం ఆటోస్పేర్‌పార్ట్సు వ్యాపారం చేస్తుంటాడు అందంగా ఉండే మృదులకు వచ్చిన సంబంధాలన్నీ తిరిగి పోతుంటాయి మృదులలో స్త్రీత్వం లేదనే వదంతి అర్పి ఓ అధినేత అవతారంకు తెలుస్తుంది మృదుల స్కూటర్ అక్సిడెంట్‌కు గురై ఒక యువకుడికి దెబ్బలు తగులుతాయి

కానిస్టేబుల్ హంగామా చేస్తూనే ఉన్నాడు

ఈలోపుగా ఆపద్బాంధవి లా వచ్చి ఆగింది టొయోటా

వాట్ బేబీ' మై సోల్ హౌ ఆర్‌యూ అంటూ కారు దిగి పరుగెత్తుకొచ్చారు మధుసూదనంగారు కంగారుగా ఆయన్ననుసరించాడు సుదర్శనం

డాడీ ' అంటూ ఆయన్ని కావులించుకుని బావురుమంది మృదుల.

డోన్ట్ వర్రీ నేనొచ్చేశాగా' భుజం తట్టారు మదుసూదనంగారు

నో ఫియర్ మృదూ సుదర్శనం కూడా చెల్లెలుని ఓదార్చాడు

మీ అమ్మాయా సార్! సారీ సర్ అంటూ సెల్యూట్ చేశాడు కానిస్టేబుల్

తల ఊపి బదులిచ్చారు మదుసూదనంగారు సుదర్శనం కానిస్టేబుల్‌ని అటు తీసుకెళ్ళి ఏదో మాట్లాడి వచ్చాడు

అంతే!

కానిస్టేబుల్ హడావుడిగా వచ్చి ఏయ్? ఏమిటి చోద్యం చూస్తున్నారిక్కడ పొండి' వెళ్ళండి' అంటూ అదిలించి జనాన్ని చెదరగొట్టి తను కూడా అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. ఏమీ ఎరగనట్టుగా, అక్కడ ఏమీ జరగనట్టుగా.

ఇతన్ని మనం వెంటనే హాస్పిటల్‌కి తీసుకెళ్ళాలి డాడీ అయామ్ రెస్పాన్సిబుల్ ఫర్ ది మిస్ హాప్" అంటూ అతని దగ్గర కొచ్చింది మృదుల

ఇంకా బాధగా మూలుగుతున్నాడతను

డాడ్ ' హాస్పిటల్లో జేర్పిస్తే ఎలాంటి గొడవలొస్తాయో ఏమో? ఇతన్ని కారులో డైరక్టుగా మనింటికి తీసుకెళ్ళి మన ఫామిలీ డాక్టరుని నర్సులతో ఎక్విప్‌మెంటుతో త్వరగా రమ్మని ఫోను చేద్దాం అన్నాడు సుదర్శనం ఆతృతగా

ఆ సూచన నచ్చింది మధుసూదనంగారికి ఓ కె అన్నారాయన

అయితే ఈ మెడికల్ షాపు నుంచే డాక్టరు గారికి ఫోను చెయ్యి అన్నయ్యా' అంది మృదుల సమయం మించి పోతుందేమో నన్న కంగారుతో అలాగే చేశాడు సుదర్శనం

డ్రైవర్ సాయంతో ఆ యువకుడ్ని కారులో బాక్ సీటులో పడుకో బెట్టారు

మూలుగు అధికంగా వినిపిస్తోందతని నుంచి

డ్రైవర్ని మృదుల స్కూటరు తీసుకు రమ్మనమని తను డ్రైవింగ్ సీట్లో కూర్చున్నాడు సుదర్శనం

ఫ్రంట్ సీట్లో కూర్చున్నారు మధుసూదనంగారు మృదుల

ఆమెకంతా కంగారుగా ఉంది -

ఇంటికెళ్ళే లోపు ఇతనికేమీ అపాయం జరగదు గద'

అలా కాకూడదని మనసులోనే వెయ్యి దేవుళ్ళకు మొక్కుకుంది కొన్ని నిముషాల్లో కారు సూర్యారావుపేటలో మధుసూదనంగారి ఇంటి కాంపౌండు లోపల ఆగింది.

నౌకర్లు చాకర్లు పరుగెత్తుకొచ్చారు కారులోంచి ఆ యువకుణ్ణి దింపుతుంటే దిగ్భ్రాంతులై చూశారు రుక్మిణమ్మగారు లక్ష్మీరాణి రాజేంద్ర...

ముసలమ్మలు

ఏం జరిగిందన్న ప్రశ్నార్థకమే కనిపిస్తోందందరి ముఖాల్లో

స్కూటర్ యాక్సిడెంట్ క్లుప్తంగా జవాబిచ్చారు మధుసూదనంగారు

'అయ్యో! నా తల్లీ! నీకేం కాలేదు కద!' బావురు మందా తల్లి హృదయం మృదులని కౌగిలించుకుని

సమాదానంగా మోకాళ్ళు మో చేతులు చూపించింది మృదుల

అరె! ఎలా డోక్కు పోయాయో? అంటూ మృదులని ప్రేమగా తడిమింది వదిన లక్ష్మీరాణి

ష్! ముందతని సంగతి చూడాలి అన్నారు మదుసూదనంగారు

అతన్ని లో పలికి తీసుకెళ్ళి బెడ్ మీద పడుకో బెట్టారు

హృదయ విదారకంగా మూలుగుతున్నాడతను అందులోనే కలవ రింతలు నా చె ల్లె ళ్ళు పె ళ్ళి ళ్ళు నా న్న గా రూ అ మ్మా

ఇంకోసారి డాక్టరుగారికి ఫోను చెయ్యి అన్నారు మదుసూదనంగారు కంగారుగా సుదర్శనాన్ని

ఈ లో పుగా డాక్టరు గారి కారు హారన్ వినిపించింది బయట

అంతా రిలీఫ్‌గా ఫీలయ్యారు నర్సులూ ఎక్విప్‌మెంటుతో సహా డాక్టరు గారు హడావుడిగా లో పలికి వచ్చి మధుసూదనంగారికి విష్ చేశారు

ప్రతి నమస్కారం చేశారు మధుసూదనంగారు

అబ్బాయి చెప్పాడుగా ఫోనులో ఇతన్ని త్వరగా చూడండి డాక్టర్ అన్నారు

నర్సెస్ కమాన్ అంటూ కళ్ళతో నే ఇన్‌స్ట్రక్షన్సిచ్చారు డాక్టర్

వారు కావలసిందంతా అరేంజి చేశారు క్షణాల్లో

డాక్టర్ ధరో గా ఎగ్జామిన్ చేశారతన్ని

పొజిషనేమిటి డాక్టర్ ఆందోళనగా అడిగారు – మదుసూదనంగారు

నథింగ్ టు వర్రీ మధుసూదనంగారూ? బ్లడ్ బాటిల్స్ అవసరమవుతాయేమో ననుకున్నాను వాటి అవసరం లేదు పేషెంటు ఈజ్ రోబస్ట్! యాంటీ టిటనస్ ఇంజక్షనిచ్చి గాయాల్ని కడిగి స్టిచెస్ వేసి డ్రెస్ చేస్తాము కవుకు దెబ్బలు కూడా తగిలాయి వాటికి కూడా టాబ్లెట్లు ఇంజక్షన్స్ ఇస్తాను పేషెంటును హాస్పిటల్‌లో అడ్మిట్ చెయ్యాల్సిన అవసరం కూడా లేదు పోతే

ఏమిటి డాక్టర్ ?

మీకు ఇన్‌కన్వీనియన్సేమో మరి! అయినా తప్పదు అతన్నిక్కడే కదలకుండా ఉంచి ఓ వారం రోజులు రెస్టివ్వాలి


"మాకేం ఇబ్బంది లేదు... డాక్టర్ అది మా నైతిక బాధ్యత ఇప్పుడు మా కెంత రిలీఫ్‌గా ఉందో తెలుసా డాక్టర్.. కదూ బేబీ?" మృదుల తలని మృదువుగా తడిమారు!


"ఎస్ డాడీ" అంటూ సంతోషంగా అంది మృదుల.

అందరి ముఖాల్లోను ఆందోళన స్థానే ఊరట నిండుకుంది

నీక్కూడా యాంటీ టిటనస్ ఇంజక్షనిచ్చి గాయాల్ని కడిగి డ్రెస్ చేస్తామమ్మా! రా! అన్నాడు డాక్టర్.







ఈతరం యువతి

ముందు అతనికి కానీండి డాక్టర్ తరవాతే నేను అంది మృదుల

ఓ పావు గంటలో డాక్టర్ చెప్పినవన్నీ తు చ తప్పకుండా ముగించారు

ఈ టాబ్లెట్లు రాత్రి పది గంటల కొకటి తెల్లవారు ఝామున రెండు గంటల కొకటి వెయ్యండి నాలుగింటికల్లా స్పృహ వస్తుంది అన్నాడు డాక్టర్

తలూపింది మృదుల

టైముకి వచ్చి అతన్ని జాగ్రత్తగా ట్రీట్ చేసిన డాక్టరుకి థాంక్స్ చెప్పారంతా

బై చెప్పి వెళ్ళిపోయాడాయన ఒక నర్సుని మాత్రం పేషెంటు దగ్గర ఉంచి

అప్పటికి రాత్రి పది గంటలయ్యింది

* * * * * * * * * *

సరిగ్గా అదే సమయంలో పటమటలోని షిర్డీ శాయిబాబా మందిరానికి దగ్గరలో ఉన్న ఒక డాబా యింట్లో కొన్ని జతల కళ్ళు ఆతృతగా ఎదురు చూస్తున్నాయి ఇంకా ఇంటికి రాని రవికాంత్ కోసం రవికాంత్ వైజాగ్‌లో ఎం ఎస్‌సి అయిన తరవాత కాలేజీలో ఫిజిక్స్ లెక్చరరుగా పని చేస్తున్నాడు

హాండ్‌సమ్ పర్సనాలిటీ మృదు భాషణం మూర్తీభవించిన మంచితనం అతని వ్యక్తిత్వానికి పెట్టని అభరణాలు

ఇంకా రవి రాలేదేం చెప్మా! సినిమాకి గాని వెళ్ళాడా? అన్నారు రాఘవయ్యగారు తన మాట జవదాటని కొడుకంటే ఆయనకి అవ్యాజ్యమైన ప్రేమ నువు కొడుకువే కాదు బాబూ! శ్రీరామచంద్రుడిలా పితృవాక్య పరిపాలకుడివి కూడా అనుకుంటూ ఉంటారు తరచుగా ఎందుకనో గానీ అలా అనుకునేప్పుడు ఆయన మనసు పొరల్లో లీలగా ఏదో కదులుతున్నట్టని పిస్తుంది

మీదంతా మరీ చాదస్తం కాకపోతే అంత అదుర్దా పడటం దేనికండీ? అబ్బాయేమన్నా బుల్లిపాపాయా ? చెల్లించి బెదిరించి చాక్లెట్ పెట్టి ఎవరన్నా ఎత్తుకుపోవటానికి తోటి లెక్చరర్లెవరైనా సినిమాకి రమ్మని ఉండొచ్చు లేదా ఎవరితో నన్నా కబుర్లు చెప్పుకోవటం పూర్తయ్యేసరికి కాస్త లేటయి ఉండొచ్చు అదేమన్నా పొరపాటా? ధైర్యం చెప్పింది సీతమ్మ పతిదేవుడికి

కాంతాయి గాడొస్తే గుర్తు చెయ్యండర్రా ఒక చేంతాడు తెమ్మని చెప్పాలి' అంటూ లోపలి నుంచి బయటి కొచ్చింది రవికాంత్ బామ్మగారు

ఎందుకు బామ్మా నీళ్ళు తోడి పటమటంతా టపటపమని సప్లై చేస్తావా? అందుకుంది పెద్ద మనవరాలు పద్మిని ఆ అమ్మాయి బి ఏ ఈ సంవత్సరమే పాసయ్యి పెళ్ళికి రడీగా ఉంది

బామ్మనుకుంటే ఏమనుకున్నావుట! పబ్లిక్ టాప్ నష్టం వచ్చినా గానీ కష్టం తన ఇష్టం అన్నట్టుగా పూర్వకాలం నాటి బావిలో నీళ్ళే తోడి వాడి తరించిపోతుందనుకో వంత పాడింది వసంత ఆమె రెండో అమ్మాయి రాఘవయ్య సీతమ్మగార్ల దంపతులకు బి ఏ ఫస్టియర్ చదువుతోంది వచ్చే సంవత్సరానికి ఈమె కూడా రడీ! కళ్యాణ మహోత్సవానికి

మీ ప్రాసలు ప్రయాసలు చాలు గానీ బామ్మనలా వేళాకోళం పట్టించొచ్చా తప్పు కదూ! కూతుళ్ళని మృదువుగా మందలించింది సీతమ్మ

ఊరుకోవే సీతా! చిదిమి దీపం పెట్టుకునేట్టున్న నా మనవరాళ్ళు నా మీద సరదాగా మాటల రాళ్ళు విసిరారే అనుకో అది సంతోషమేనే విసరనీ విసరనీ! ఇంకెన్నాళ్ళు విసురుతారు రాళ్ళు? కాంతాయి గాడితో చెప్పి వేయిస్తాను వీళ్ళ ముక్కులకి తాళ్ళు! ఒసేయ్ మనవరాళ్ళూ ? మీ పెళ్ళిళ్ళకి హళ్ళూ పెళ్ళూ అంతా నాదేనే దగ్గరుంచుకోండే మీ ఒళ్ళు నవ్వుతూ ఇద్దర మనవరాళ్ళ నెత్తి మీద మెత్తగా వేసింది ఒక్కొక్క మొట్టికాయ

బామ్మా! యాస లేకుండా ప్రాస వాడేస్తున్నావ్! కొండదీసి ఓ చెంప నువ్వు కూడా అంత్య ప్రాస అధునిక కవిత్వంగాని రహస్యంగా బట్టీ పడుతున్నావా?' అంది పద్మిని నవ్వుతూ

అంతగాక మరెంత? అంటూ అందుకుంది వసంత

ఓసి పోండే! కాంతాయి గాడొచ్చే సరికి అహార పదార్థాలు చల్లారి పోతాయేమోనని నేను మధనపడి పోతూంటేను అంది రవికాంత్ ఇంకా రానందుకు ఆదుర్దాని వ్యక్తపరుస్తూ

చక్కటి పేరు రవికాంత్ అని అన్నయ్యకుంటే కాంతాయ్ ఏమిటి బామ్మా హాతింతాయ్ లాగ పద్మిని నిలేసింది బామ్మని

"బామ్మా! నువ్వు కాంతాయి అన్నప్పుడల్లా నాకు చింతకాయ గుర్తొచ్చి చింతా క్రాంతురాల నవుతుంటాను బామ్మా! మా కోసం ప్లీజ్ మా కోసం అన్నయ్యనిక నుంచీ కాంతాయ్ అని పిలవటం మానెయ్యి బామ్మా అంది వసంత బతిమాలే ధోరణిలో

సర్లే! భడవల్లారా! రేపోమాపో అత్తారింటికి పెట్టే బేడాతో సహా వెళ్ళే మీతో నాకు గొడవెందుకు గానీ ఏమని పిలవమంటారో వాడిని. అది గూడా మీరే చెప్పండి '‘అబ్బులూ నాన్నలూ బుజ్జులూ' అని పిలవమంటారా? అంది బామ్మగారు ప్రశ్నార్థకంగా

బామ్మా! బామ్మా! నీ కాళ్ళు పట్టుకుని నీళ్ళు పోసి కడిగి నెత్తిన జల్లుకుంటాం గానీ అట్లాంటి పేర్లతో అసలే పిలవకు మాకు సిసలైన కోపం వచ్చేస్తుంది

చంపేస్తున్నారే! మీ చెంపలకు కెంపులు పుయ్యా! ఏమని పిలవ మ్మంటారర్రా?

'రవిబాబూ అనిగానీ రవీ అని గానీ పిలువు బామ్మా కోరస్‌గా అన్నారు మనవరాళ్ళిద్దరూ

తల్లుల్లారా ఒప్పుకున్నాను సరా అంది బామ్మగారు రాజీ కొచ్చేసి-

థాంక్యూ బామ్మా

అంతవరకూ శ్రోతలా మౌనంగా వాళ్ళ సంభాషణ వింటూ ఆనందిస్తున్న

రాఘవయ్యగారు కొన్ని క్షణాల తరవాత తనలో తనే అనుకున్నారు

అభం శుభం తెలియని పిల్లలు వీళ్ళు! జీవితమంతా సంతోషమే! అనుకునే వయస్సు వీళ్ళేది నవ్వుతూ తుళ్ళుతూ గడిపెయ్యచ్చు ననుకుంటున్నారు కానీ వీళ్ళకేం తెలుసు? వీళ్ళ పెళ్ళిళ్ళు తనకి, రవికి ఎంతెంత సమస్యలుగా పరిణమించాయో? రోజు రోజుకీ అంతూ పొంతూ లేకుండా పెరిగిపోతున్న వరకట్న పిశాచావు కోరల వత్తిడికి తామిద్దరూ ఎలా నలిగి నలిబిలి అయిపోతున్నారో వీళ్ళకేం తెలుసు? వీళ్ళిద్దర్ని ఇద్దరయ్యల చేతిలో పెట్టి సాగనంపటానికి ప్రతి రోజూ రాత్రిళ్ళు తనెంత మానసిక వేదన ననుభవిస్తున్నాడో వీళ్ళకేం తెలుస్తుంది?

గవర్నమెంటు ఉద్యోగంలో అవినీతికి సింహ స్వప్నం అనే బిరుదును మాత్రమే మిగుల్చుకుని తన చొక్కా మీద కందువాకి వేలాడుతున్న దరిద్రాన్ని అలాగే తగుల్చుకుని ఇప్పుడు ఒక ప్రయివేట్ కంపెనీలో కేవలం అయిదొందల రూపాయలు మాత్రమే తెచ్చుకునే తనకి రవి అండగా నిలవకపోతే ఏమయ్యేవాడు? మనో వ్యథతో మంచ మెక్కేవాడు రుద్రభూమిలో, శాశ్వత నిద్ర తీస్తుండేవాడు బాబూ! రవీ కొడుకువయినా నీకు కృతజ్ఞత చెప్పాలని అక్రోశిస్తోందిరా ఈ ముసలి మనసు నీ చదువుకు మాత్రం నేనెంత ఖర్చు పెట్టానురా? ఎక్కువ భాగం స్కాలర్‌షిప్పుల మీదే గదురా నువ్వు చదివింది

పాత కాలం నాటి గోడ గడియారం ఠంగ్, ఠంగ్ మంటూ పదకొండు గంటలు కొట్టింది

సీతమ్మగారు ఉలిక్కిపడిందీ సారి ఆమెలో ఇందాకటి నుంచీ గూడు కట్టుకున్న ధైర్యం ఒక్కసారిగా జారి పోసాగింది

ఏమండీ! అబ్బాయింకా రాలేదేమిటండీ ఎట్టి పరిస్థితిలో రాత్రి పది గంటలకి మించకుండా ఇల్లు చేరే అబ్బాయి ఇంకా రాకపోవటమేమిటండీ అంది ఆందోళనగా రవి కేమన్నా జరిగి ఉంటుందా?

ఆ ఊహకే మిలమిలలాడిపోయిందామె తల్లి మనసు

ఆ గర్భ శోకం తను భరించగలదా?

రొమ్ముల కుంపటిలా ఉన్న ఈ ఈడొచ్చిన ఆడపిల్లల పెళ్ళిళ్ళెలా అవుతాయి?

నిరాశ నిస్పృహలకి గురయ్యి ఒకవేళ వాళ్ళేదన్నా అఘాయిత్యం చేస్తేనో ?

అమ్మో! తను కన్న సంతానం తను ముందు నశించిపోతే తనింక బతకగలదా? తను, తనతో పాటు గర్భశోకం అనుభవించవలసిన ఆయన తన కొడుకు గర్భశోకం అతని కుటుంబం సర్వనాశనం చూడవలసిన అత్తయ్యగారు అంతా కలిసి ఏ గంగలో నో దూకి ఆత్మహత్య చేసుకోవలసిందే

సీతమ్మ గుండెల నిండా చెప్పలేని ఆవేదన

ఒరే అబ్బాయ్! వీడింత వరకూ రాక ఏమైనట్టు? నా మనసు ఏదో కీడు శంకిస్తోందిరా అలా కాలేజీ కెళ్ళి కనుక్కున్నారా రా గద్గదస్వరంతో అంది బామ్మగారు

"నాన్నగారూ! కాలేజీ వదలగానే వెంటనే వచ్చేసి మనందర్నీ చూడకుండా ఉండలేని రవన్నయ్య ఇందాకా ఏ స్నేహితులతోనో గడుపుతుంటాడని నేననుకోను అన్నయ్య కేమయినా జరిగిందా అని అనుకోవాలంటేనే గుండె బరువెక్కిపోతుంది మీరు త్వరగా వెళ్ళి చూసి రండి ఉబికి వస్తున్న దుఃఖాన్ని బలవంతాన ఆపుకుంటూ అంది పద్మిని

నాన్నగారూ అన్నయ్య కేమీ జరగరాదు వెంటనే రావాలి అందరి కన్నా చిన్నపిల్ల కావటం చేత సన్నగా ఏడుస్తూ అంది వసంత

రాఘవయ్యగారి పరిస్థితీ అలాగే ఉంది గుండె బరువెక్కిపోయి చాలా సేపయింది తెరలు తెరలుగా దుఃఖం పెల్లుబికి రావటానికి ప్రయత్నిస్తోంది

నాన్నా రవీ! నిజంగా నీకేమన్నా జరిగిందా? అలా జరిగిన మరుక్షణం నీ తండ్రి ఈ లోకంలో ఉండ లేడయ్యా ఈ గర్భశోకం భరించలేడయ్యా అని ఎలుగెత్తి అరవాలనీ తల నేలకేసి బద్దలు కొట్టుకోవాలనీ ఉంది కానీ కుటుంబ సభ్యులందరి పరిస్థితి కళ్ళారా చూసిన ఆయనకు తనే దిగజారిపోతే వాళ్ళింక బతకరేమో అన్న భీతి ఏర్పడింది అందుకని బలవంతాన తన గుండెల్ని చిక్కబట్టుకుని తెచ్చిపెట్టుకున్న ధైర్యంతో అన్నారు

ఏమిటే పిచ్చి మొహాల్లారా! ఎందుకలా దిగులు పడతారు? ఇప్పుడేం

కార్టూనిస్టులకు సూచనలు !

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య **చిన్నదిగా, క్లుప్తంగా** వుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ **మీదే** పేరూ, వూరూ అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామాగల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పి పంపడం జరుగుతుంది. దారిలో పోయేవాటికి మా బాధ్యత లేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకు ఐదారు వారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి కాపీ కార్టూన్‌లు పంపరాదు.

ఈతరం యువతి

జరిగిందని ఏదో అర్జంటు పనుందని ఉండిపోయి ఉంటాడు పనయి పోగానే వస్తాడు ఇదుగో! ఇప్పుడే నేను వెళ్ళి రవిబాబుని వెంట పెట్టుకుని తీసుకొస్తాను ధైర్యంగా ఉండండి అంటూ టార్చి లైటు తీసుకుని బయలుదేరారు రాఘవయ్యగారు

త్వరగా రండి మీరొచ్చే వరకూ మేం మంచినీళ్ళయినా ముట్టం అన్నారంతా దుఃఖంతో గొంతు పూడుకుపోగా

బారంగా తలూపారు రాఘవయ్యగారు

నడుస్తున్నా రన్నమాటే గానీ అడుగులు అమితమైన బారంతో పడుతున్నాయి క్షణక్షణానికి గుండె దిగజారిపోసాగిందాయనకి

లాభం లేదు రవి కేదో జరిగే ఉంటుంది ఇక పిల్లలు పెళ్ళిళ్ళు అంటూ ఏమీ లేవు అంతా కన్నీళ్ళే ఈ లోకం అంతా మిద్య ఈ బందాలు అనుబందాలు అంతా మిద్య ఎవరికి ఎవరూ ఏమీ కారు నిండు వేదాంతిలా శుష్కహాసం మెరిసింది ఆయన పెదవుల మీద

అంతలో ఆయన ముఖం మీద కారు హెడ్ లైట్ల కాంతి పడింది కారు దగ్గర కొచ్చి ఆగింది క్షణాల్లో

ఏమండీ అన్నాడు డ్రైయివరు వినిపించుకోకుండా కారులో ఏముందన్నాడు రాఘవయ్యగారు

శవం

రవీ! అంటూ గావు కేకపెట్టారు రాఘవయ్యగారు

ఆ నిశ్శబ్ద నీరవ నిశీదిలో ఆయన పెట్టిన గావు కేక ఆ ప్రదేశమంతా ప్రతిధ్వనించింది రాఘవయ్యగారి గొంతు విన్న కుటుంబ సభ్యులందరూ ఎక్కడున్న వారు అక్కడి నుంచి అలాగే పరుగెత్తు కొచ్చారు చిన్న కారు ఆగిన చోటు రాఘవయ్య గారింటికి కొంచెం దూరంలో నే ఉంది

ఏమండీ ఏం జరిగిందండీ అంటూ బావురుమంది సీతమ్మ

ఒక తీతువు పైన ఎగురుతూ వికృతంగా కూసింది

సీతా మన'రవి అంటూ గోలున విలపించాడు రాఘవయ్యగారు

ఆగండి అన్నాడు డ్రయివర్ గట్టిగా

నిశ్చేష్టులయ్యారంతా

డెబ్బయ్ ఏళ్ళ ముసలాయన శవాన్ని పట్టుకుని రవీ! అంటూ ఏడుస్తారేంటి అర్థం పర్థం లేకుండా ఈయన ఇందాక కూడా అంతే శవం అనగానే రవీ! అంటూ ఏడ్చేశారు

అమ్మయ్య మన రవి కాదు సీతా దేవుడెంత దయామయుడు? అందరి గుండెలూ కుదుట పడ్డాయి

కారు లోపల లైటు వేసి శవం ముఖం మీద కప్పిన గుడ్డ తీసి చూపించాడు డ్రయివర్ ఒక ముసలాయన శవం అది

ఈయనెవరో తెలుసా?

తెలియదు అన్నారు రాఘవయ్యగారు పదకొండింటికి బారులో బీరు తాగుతూ ఒరిగిపోయాడు లాల్చీ జేబులో ఈ అడ్రసు కాగితం ఉంది పోలీసు వాళ్ళతో గొడవలు పడలేం గప్‌చిప్‌గా శవాన్ని వాళ్ళ వాళ్ళకు అప్పచెప్పిరా అన్నాడు ప్రొప్రయిటరు ఎదురుగా మీరొస్తూ కనుపించారు గదాని కారాపాను అడ్రసు గురించి అడుగుదామని మీరనవసరంగా కంగారు పడిపోయారు

అమ్మయ్య! అనుకున్నారు మరోసారి ధైర్యంగా అందరూ

లైటు వెలుగులో అడ్రసు కాగితం పరిశీలించి చూసి అన్నారు రాఘవయ్యగారు ఖచ్చితంగా ఎక్కడో చెప్పలేను గానీ రామా అపార్టుమెంట్ల పైన కనుక్కో

కారు స్టార్టయి వెళ్ళిపోయింది

అప్పుడు గుర్తొచ్చింది రాఘవయ్య గారికి తాము షిర్డీ శాయిబాబ గుడి ఆవరణలో ఉన్నామని

శాయీ! నువ్వెంత దయామయుడ వోయీ నా బిడ్డకు కలిగిన ఆపత్తును ఈ విధంగా తొలిగించావన్న మాట అంతా నీ కృప బాబా! ఇక ఈ రాత్రి మేమెక్కడికీ వెళ్లం నీ ధ్యానం చేసుకుంటూ ఇంట్లోనే కూర్చుంటాము మా అబ్బాయి క్షేమంగా ఉన్నాడన్న వార్త మాకు చేర వేసే బాధ్యత నీదేనయ్యా అప్రయత్నంగా పైకే అనేశారు

అందరూ భక్తిగా శాయిబాబా గుడికి నమస్కరించి ఇంటికి వెళ్ళారు

చిత్రం! రాఘవయ్య గారింట్లో ఏ దొంగా జొరబడలేదు

ఓం శాయి శ్రీ శాయి జయజయ శాయి అని ధ్యానం చేసుకుంటూ కూర్చున్నారంతా ఎవరికీ కంటి మీద కునుకు లేదు

అందరూ రాత్రి నుంచీ అబోజనంగానే ఉన్నారు

తెల్లవారు ఝామున అయిదు గంటలయింది

రాఘవయ్య గారింటి ముందు ఒక కారొచ్చి ఆగింది హారన్ మోత విని అంతా పరుగెత్తుకు వచ్చారు – కంగారుగా

రాఘవయ్యగారు మీరేనా ?


అవును


ఏం కంగారు పడవలసిన అవసరం లేదు రాత్రి మీ అబ్బాయి గారికి మా అమ్మాయి గారి స్కూటర్‌తో యాక్సిడెంటయ్యింది కొద్దిగా దెబ్బలు తగిలాయి ప్రమాదమేమీ లేదు నాలుగింటికి స్పృహలోకి రాగానే మీ అడ్రసు చెప్పి కంగారు పడసాగారు మా అమ్మాయిగారు వాళ్ళ నాన్నగారు మిమ్మల్ని అందర్నీ తీసుకు రమ్మన్నారు– ఈ కారులో

ఏవండీ అంటూ బాదగా అరిచింది సీతమ్మ పదండి వెంటనే వెళ్ళి నా బాబును చూడాలి

పిచ్చిదానా ఇదంతా బాబా కృపే! నీ కొడుకు సురక్షితంగా ఉన్నాడు కాలకృత్యాలు తీర్చుకుని ముఖాలు కడుక్కుని స్నానాలు చెయ్యండి శాయిబాబా గుళ్ళో కొబ్బరి కాయ కొట్టి వెడదాం అన్నారు రాఘవయ్యగారు బాబా గుడి కేసి వినమ్రుడై చేతులు జోడించి

(ఇంకా ఉంది)





మన సంస్కారాలు ఓం విశేషాలు

ఖండవిల్లి సూర్యనారాయణ శాస్త్రి

ఉపనయనం

ఉప అనగా సమీపం నయనం అనగా చేరదీయడం అంటే తండ్రి తన కుమారుణ్ని శుభకర సమయంలో తనవద్దకు చేరదీసి వానికి వాని బ్రహ్మచర్యవ్రత నిర్వహణ కాలంలో కావల్సిన విధులను నియమాలను మంత్ర సంస్కార పూర్వకముగా ఉపదేశించడాన్ని ఉపనయనం అంటారు

ఈ సంస్కారం చెయ్యనంతవరకూ పుత్రుడు నియమ రహిత ప్రవర్తనతో శూద్రతుల్యుడుగా ఉంటాడు ఈ సంస్కారం చేశాక పుత్రుడు బ్రహ్మచర్యవ్రత నియమాలకు బద్ధుడై ద్విజుడు లేక ద్విజన్ముడు ద్వే జాతీ జన్మనీయస్యసః ద్విజన్మా - జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతేద్విజః అనిపించుకుంటాడు దీనినిబట్టి ఈ సంస్కారం పిల్లల బావి జీవితానికే మహాభ్యుదయకరమైన మార్పును తీసికొనివస్తుందన్నమాట

ఉపనయనమునకు ముఖ్య కాలం

పుత్రులకు గర్భాష్టమ సంవత్సరంలోనే ఈ సంస్కారం చెయ్యాలనీ ఇదే ముఖ్య కాలమనీ

గర్భాష్టమేషు బ్రాహ్మణ ముపనయీత అనే ఆపస్తంబగృహ్య సూత్రం (10 2) తెలుపుతూంది అనగా తల్లి గర్భంలో ఉన్న 9 మాసాలు కూడా కలిపి లెక్కిస్తే పిల్లవానికి ఎన్మిదవ సంవత్సరం వచ్చినప్పటికి గర్భాష్టమ సంవత్సరం వస్తుంది అనగా ఏడు సంవత్సరాల 3 మాసాలకు 9 గర్భ మాసాలు కలుపగా గర్భాష్టమం ఔతుంది ఈ సమయం బ్రాహ్మణ బాలురకు వడుగు చేయడానికి ముఖ్య కాలమన్నమాట మీది అపస్తంబ గృ సూత్రంలోని అష్ట మేషు అనే బహు వచన ప్రయోగబలంచేత గర్భషష్ఠ గర్భ సప్తమ గర్భాష్టమ సంవత్సరాలు మూడూ కూడా వడుగునకు ముఖ్య కాలం అనే అర్థం అస్తుంది

శిశువు గర్భంలో ఉన్న 9 మాసాలతో సహా జన్మ సమయానికి 5 సంవత్సరాల 3 మాసాలు కలుపగా పిల్లవానికి గర్భషష్ఠ సంవత్సరం వస్తుంది ఇట్లే గర్భ సప్తమ గర్భాష్టమ సంవత్సరాలు కూడాను గాన 5 సంవత్సరాల 4 మాసాల కాలం మొదలెట్టుకుని 8వ సంవత్సరాంతం వరకూ బ్రాహ్మణ బాలుర ఉపనయన సంస్కార నిర్వహణకు ముఖ్య కాలమని తేలింది

కామ్య సంవత్సరాలు

బాలురకు 7వ సంవత్సరం నుండి 12వ సంవత్సరం వరకూ ఉండే ఈమధ్యకాలంలో ఏయే సంవత్సరాల్లో పిల్లవానికి వడుగు చేస్తే ఏ యే ఫలితాలు కలుగుతాయో తెలిపేవే కామ్య సంవత్సరాలంటారు ఈ లెక్కనిబట్టి 7వ సంవత్సరంలో వడుగు చేసిన పిల్లవాడు బ్రహ్మ వర్చస్సుకలవాడౌతాడు ఇట్లే తన కుమారునికి

(గతసంచిక తరువాయి)

మంచి ఆయుర్దాయం కావాలనుకున్న తండ్రి తన పిల్లవానికి 8వ సంవత్సరంలోను శరీర తేజస్సు కావాలనుకున్నవారు 9వ యేటను అన్న సమృద్ధి కావాలనుకున్నవారు పదో సంవత్సరంలోను ఇంద్రియకామునకు పదకొండవయేటను పశు ప్రవృత్తిని కోరిన వారికి 12వ యేటను వడుగు చెయ్యవచ్చునని కామ్య సంవత్సరాల విభాగంలో స్మృతి వచనం తెలుపుతూంది కనుక పిల్లలకు 8 సంవత్సరాలవరకూ వడుగు చేయడానికి ముఖ్య కాలమనీ పిమ్మట 9 నుంచి 11వ సం రం వరకూ కలకాలం మధ్యమ ఫలాన్నిచ్చే కాలమనీ 12 నుంచి 16వ సంవత్సరం వరకూ అధమకాలమనీ 16వ సంవత్సరం కూడా దాటిన పిల్లలకు గాయత్రీ మంత్రోపదేశానికైనా యోగ్యత ఉండదనీ స్మృతి గ్రంథాలు ఇలా చాటి చెప్పాయి

ఆషోడశాత్ బ్రాహ్మణస్య ఆపతితా సావిత్రీ అతఊర్ధ్వం పతిత సావిత్రీకాభవంతి


మీది విధంగా ఉపనయన సంస్కార నిర్వహణకు చెప్పిన ముఖ్యకాలాన్ని గూర్చి మన మహర్షులు చేసిన కట్టుదిట్టాలు నిబంధనలు ఈ సంస్కారం యొక్క ప్రత్యేక ప్రభావాన్ని కాల నియమాన్ని గూర్చిన ఆవశ్యకతను, అవశ్యకర్తవ్యతను ప్రకటిస్తూనే ఉంటాయి లోకంలో కూడా యుక్తమైన కార్తెలలో ఊడ్చిన చేను ఫలించినంతగా తరువాత కార్తెలలో ఊడ్చిన చేను అంతగా ఫలించకపోవడం మనం చూస్తున్నదేకదా!

అనుపనీత ప్రాయశ్చిత్తం

మీది చెప్పిన రీతిలో తండ్రి ముఖ్య కాలంలో వటువునకు వడుగు చేయనందుకుగాను చేయవలసిన ప్రాయశ్చిత్తాన్ని అనుపనీత ప్రాయశ్చిత్తం అంటారు లౌకికంగా చూసినా కూడా ఈ ప్రాయశ్చిత్తం యుక్తమైనదే అని ఋజువౌతుంది ముఖ్య కాలంలో ప్రభుత్వానికి కట్టని కొన్ని ముఖ్యమైన పన్నులను ఫైన్ తో సహా చెల్లించడం తప్పదుకదా! ఈ ప్రాయశ్చిత్తం కూడా అటువంటిదే

ఈ ప్రాయశ్చిత్త విధానం

ఈ ప్రాయశ్చిత్తం చేయగోరినప్పుడు తండ్రి ఏర్పాటు చేసిన పండిత సభను ఉద్దేశించి తండ్రి ఇలా అంటాడు ఓ పండితవర్యులారా! నా కుమారునకు ముఖ్యకాలంలో చేయవలసిన జాత కర్మ మున్నగు సంస్కారాలు సకాలంలో చేయకపోవడంవలన పిల్లవానికి కలిగిన దోషాలు పోవుటకున్నూ ఇంకా నా పుత్రుడు చేసిన మాతృస్తన్యపానం నిలుచుండి మూత్ర విసర్జన చేయడం ఇట్లే ఎంగిలికూడు తినడం ఇతర జాతుల వారితో కలిసి భుజించడం నియమ రహితంగా ఇచ్ఛ వచ్చినట్లు మాట్లాడి ప్రవర్తించడం తినకూడని వాటిని తినడం చేయకూడని పనులు చేయడం వంటి పనులలో (నా పుత్రుడు) పవిత్ర నియమాలను పాటించకపోవడం వలన కలిగిన దోషాలు పోవుటకున్నూ గాయత్రీ మంత్రోపదేశానికై నాకు యోగ్యత కలుగుటకున్నూ ఆ మహా మంత్రాన్ని గ్రహించుటకు నా పుత్రునకు అర్హత అబ్బుటకున్ను ఈ పండిత పరిషత్తు నాకు తగిన ప్రాయశ్చిత్తాన్ని తెలిపి, నా పుత్రునకు ఉపనయనాది కారసిద్ధి సిద్ధించవలెనని మీరు ఆశీర్వదించెదరు గాక అని తండ్రి ఆ పరిషత్తునకు తగిన దక్షిణ ఇచ్చి కుమారునికి శరీర విశుద్ధత విలసిల్లుటకై స్వర్ణ ఆజ్య ధాన్యములను ఉత్తమ విప్రునకు దానం చేస్తాడు ఇటుపైనుండి ఉపనయన తంత్రం ప్రారంభమౌతుంది దీనినిబట్టి ఈ సంస్కారము చేసే తండ్రికి చెయ్యబడే పిల్లవానికి ప్రాయశ్చిత్త పూర్వకమైన ఎంతటి విశుద్ధత పవిత్రత కావలెనో ప్రకటితమౌతుంది దీనిచేత హైందవ ధర్మ సంరక్షణ విషయంలో మన ఆర్య మహర్షులు ఎంతటి కట్టుదిట్టాలు చేశారో ఎంతటి జాగ్రత్తలు తీసికొన్నారో ఎంతటి మెలుకువ చూపారో తెలియవస్తూనే ఉంటూంది (ఇంకా ఉంది)



ఎస్ కె ఎస్ బి జిల్లేడుపల్లి

★ బ్రతికి సాదించలేనిది చనిపోయాక సాధిస్తామంటారు ఎలా?

● చచ్చాక ఏం తెలియదు కద! అలా

★ లంచాలు యివ్వలేని నిరుద్యోగులు పెళ్లయితే ఉద్యోగం అవుతుందంటారు నిజమేనా?

● కానేకాదు! పెళ్లి చేసుకోగానే ఉన్న ఉద్యోగాలు వూడినవారిని గురించి మీరు వినలేదా? పిడుక్కీ బియ్యానికీ ఒకటే మంత్రం అన్నట్టు ఉద్యోగం వచ్చినా ఊడినా కొత్త కోడలిదే రాత అని తమ బాధ్యత తప్పించుకునేవారు చెప్పే మాటలవి నిరుద్యోగి పెళ్లి తలపెట్టకూడదు అది ఇద్దరికీ ద్రోహం చేసుకున్నట్టు

ఎస్ ఎన్ ఆర్ నిజామాబాద్

★ అర్ధరాత్రి ఆడబడుచులు ఒంటరిగా తిరిగే రోజులు ఎప్పుడు వస్తాయి అని అడుగుతూ వుంటారు అయినా యిదేం సరదా ఆడవాళ్లకు ఎంచక్కా పడుకునే టైం అయితేను?

● మీ బుర్ర అంతకంటే ఆలోచించలేదని గ్రహించని పిచ్చి గాంధీ అన్న మాటలవి అర్ధ రాత్రయినా ఒంటరిదైనా ఆడది నిర్భయంగా చరించగల సమాజం వస్తుందా అన్న ఆశ అది అంతేగాని అర్ధరాత్రి రోడ్లు పట్టి కొలవడానికని కాదు'

★ కష్టకాలంలో వున్నట్టుండి వచ్చేసే చుట్టాలు ఏం చేయాలి?

● ఎప్పుడొచ్చారు? అని అడగాలి
ఇప్పుడే' అంటారనుకొండి
ఎక్కడికీ ప్రయాణం? అని అడగాలి
ఇక్కడికో అంటారనుకొండి
'అరె మేం వుండవే అంటూ మీరు పెట్టె సర్దాలి అంతే

జి ఎన్ ఎమ్ హైదరాబాదు

★ మీరేం చేస్తుంటారు?

● కబుర్లు చెపుతు వుంటాను కబుర్లు వింటూ వుంటాను ఇంకా ఏం చెయ్యాలి బాబూ

ప్రశ్నావళి



-కె.రామలక్ష్మి

బి జె ఎమ్ విశాఖపట్నం

★ టైటిల్ బాగుంటే కథ బాగుండదు కథ బాగుంటే టైటిల్ బాగుండదు ఎలా?

● అందుకేకద మీలాంటివారు చూసి ఆనందించి తరించడానికి బొమ్మలు వేయిస్తుంట!

పి ఎస్ వి హన్మకొండ

★ ఆడది తనంతట తానై వచ్చి పడితే ఏ మగాడికేనా అసహ్యం వేస్తుంది (26 జూన్) మీ సమాదానం చదివాక ఈ ఉత్తరం రాస్తున్నాను మీకు మా సమస్యలు ఎందుకు రాస్తాం? మీ సలహాలు మా పరిస్థితులకు అనుగుణంగా వుంటే అనుసరించడానికేగా

● పొరపాటు వ్యక్తిగత విషయాలు ఎవరికివారు నిర్ణయించుకోవాలి అప్పుడే ఏదైనా సమస్య తలెత్తినప్పుడు - అదింకొకరి నెత్తికెత్తక - తామే పరిష్కారమార్గం ఆలోచిస్తారు ఇక ఒకవేళ ఆడది వెంటాడి వేటాడి పెళ్లాడినా - అది ఆమె బవిష్యత్తుకి మంచి పునాది కాదని నా నమ్మకం నాలా ఎందరితో తిరిగావో' అని ప్రేమించి పెళ్లి చేసుకున్న పెద్ద మనుషుల చౌకబారు మనస్తత్వానికి బలి అయిపోయిన ఎందరో వున్నారు అందుకే మగవాడికి వున్నా లేకున్నా ఆడదానికి ముందు జాగ్రత్త చాలా అవసరం అంచేత మీరు అనుసరించడానికి ముందు గట్టిగా ఆలోచించుకోవడం కూడా నేర్చుకొండి - నువ్వు చెప్పావని చేశాను చూడు ఎలా అయిందో అనే వారంటే నా కింకా అసహ్యం!

ఎన్ వి ఆర్ హైదరాబాదు

★ అబద్ధాలకోరులని ఒదుల్చుకోడం ఎలా?

● చాలా సులభం ముందు వాళ్లు - మనమీద అతి చనువు అబిమానం, ప్రేమ స్నేహం అన్నీ ప్రదర్శిస్తారు చివరికి - వారికి వారే మోసం చేసుకున్నామే అని బాధ పడతారు ఎందుకో తెలుసా? నమ్మినవాళ్ల సూటితనం, వారిని సిగ్గుపడేలా చేస్తుంది

ఎమ్ ఎన్ రాజమంద్రి

★ ఆడదానికి పెళ్లి అయిందని ఆమె మెడలో సి సూత్రాలు కాళ్ల మెట్టెలు చెపుతాయి మరి మగాడికి!

● పరాయి స్త్రీతో మాట్లాడేటప్పుడు- అతని ప్రవర్తనే- తెలియ చేస్తుంది అయినా యింకా పుస్తె పూసా ఆడదాని స్టేటస్‌కి చిహ్నం అని అనుకుంటున్నారా!

జి ఎన్ ఆర్ రామకృష్ణాపురం

★ మీ మీద అబిమానంతో మీ యింటికి వచ్చితే ఆదరిస్తారా? ఏదైనా సహాయం చేస్తారా!

● ఆదరించడం అంటే నా కర్థంకాదు ఇక సహాయం అంటే నా దగ్గిర నల్లడబ్బు మూల్గడంలేదు వెనకటికో డాక్టరమ్మ ఆరుద్రగారి నడిగితే? అని అడిగింది వస్తే మహారాజులా పట్టికెళ్లమన్నా మళ్లీ రాస్తే ఒట్టు

వి బి ఆర్ జగ్గయ్యపేట

★ ఆడది త్యాగశీలి అంటారు మీరా త్యాగం ప్రేమతో ఎందుకు చూపించరు?

● అప్పుడామెని మీరే వ్యబిచారి అంటారు

★ అక్కయ్యగారూ నేనొక ప్రేమకావ్యం రాయాలనుకుంటున్నాను దానికి అర్హతలు చెప్పండి

● మీరీ ప్రశ్న ఏ శేషేంద్రనో వేయాలి నన్నడిగితే నేనేం చెప్పను?! నేనూ కవినే ప్రేమించినా నా కళ్లు నేలవిడవలేదిప్పటిదాకా!

సి హెచ్ కె వెంకటాపురం


★ ఎందరో మగవారు మీ జవాబులు చదువుతు పైకి విమర్శిస్తు వుంటారు పురుషద్వేషి అని ప్రచారం చేస్తారు అలాంటి వారికి మీరిచ్చే సమాధానం ఓ నవలరూపంలో యివ్వాలని నా ఆశ

● చచ్చాను! ఒళ్లు మండి నవల రాసే అలవాటు నాకులేదే అంతేకాదు ప్రశ్నావళి చదివాక ఒళ్లుమండి ఆ పేజీ చింపేసినా నాకభ్యంతరం లేదు ఇక ప్రచారాలకేం? ఎలాగైనా చేస్తారు- అంచేత అవి నేను పట్టించుకోను


హెచ్ వి కోస్గి

★ అక్కా, ఆ మధ్య మీరు రచించిన అంగ్ల కవితా సంకలనం ప్రచురితమైందని తెల్సింది. వెల, దొరికేస్థలం తెలియ జేస్తారా?

● నేను కవిత్వం జోలికిప్పటిదాకా పోలేదయ్యా! అది నా కుమార్తె రాసిన సంకలనం అది సోల్డు అవుట్ □



పళ్ల డాక్టర్లకు కూడా లవంగ నూనె పైన పరమ విశ్వాసం.



ఆయుర్వేదంలోనేమి, అల్లోపతీలోనేమి లవంగ నూనెకు గొప్ప ప్రశంస ఉంది. దంతవైద్యశాలల్లో కూడా దీనికి గొప్ప స్థానం ఉంది.

వెనకటి రోజులలో, పళ్లలో ఎంత చిన్న బాధ వచ్చినా లవంగ నూనెనే గుర్తు చేసుకునే వారు. అదే లవంగ నూనె, అచ్చంగా కావలసినంత మోతాదులో మీకిప్పుడు ప్రామిస్ టూత్‌పేస్టులో అందుతుంది ఇందుచేత మీరు ప్రామిస్‌తో పళ్లు తోముకున్నప్పుడు, అదే లవంగ నూనె మీ పళ్లలో మూలమూలలా చేరి, మీ పళ్ల మొదళ్లకు హాని చేస్తున్న సూక్ష్మజీవులను తరిమి కొట్టుంది ఈ సూక్ష్మ జీవుల పీడ నుంచి విముక్తి పొందిన మీ పళ్లు సదా ఆరోగ్యవంతంగానూ దృఢంగానూ, మెరిసిపోతూనూ ఉంటాయి ఇది లవంగ నూనె అద్భుత గుణాలలో ఒక్కటి మాత్రమే

ప్రామిస్‌లోని అద్వితీయ ఫార్ములా కారణంగా ఈ లవంగ నూనె, నోటి దుర్వాసన కలిగించే సూక్ష్మజీవులను కూడా కూల్చివేస్తుంది; మీ శ్వాసలో సువాసనలు నింపి తెస్తుంది

మీ పళ్లను సదా ఆరోగ్యవంతంగా ఉంచుకోండి, మంచి ముత్యాల్లా మెరిసిపోనీండి నోటిలో అద్భుతమైన తాజాదనం తీసుకు రండి— ఒక్క మాటలో చెప్పాలంటే ప్రామిస్ టూత్‌పేస్టు వాడడం ప్రారంభించండి



Promise

లవంగ నూనెతో అద్భుత సృష్టి–ప్రామిస్ టూత్‌పేస్టు

బల్సారా— టూత్ పేస్ట్ విశేషజ్ఞులు

1987 దీపావళి కథల పోటీలో రు 700/-లు బహుమతి పొందిన కథ

మమతలశిఖరం

"అమ్మా! వెళ్ళొస్తాను" మోటార్ సైకిల్ బయటకు తీస్తూ కేక వేసాడు మౌళి.

"మంచిది నాయనా జాగ్రత్త. రద్దీగా వున్న దగ్గర బండి దిగి పోయి నడిపించుకుని వెళ్ళు." గుమ్మం వరకు వచ్చి జాగ్రత్తలు చెప్పింది వర్ధనమ్మ.

"అలాగే నమ్మా, నువ్వు రెండు పూటలా మందు త్రాగడం మరచి పోకు. సాయంత్రం తొందరగా వచ్చేస్తాను. డాక్టరు దగ్గర కెళదాం" మోటారు సైకిలు స్టార్ట్ చేస్తూ అన్నాడు మౌళి.

ఆఫీసు కెలుతున్న మౌళిని కనుచూపు మేర దాటేంత వరకు చూస్తూ ద్వారం వద్దే నిలబడి పోయింది వర్ధనమ్మ.

మౌళి తన పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలకి ముగ్ధురాలైన వర్ధనమ్మ కళ్ళు అప్రయత్నంగా వర్షించాయి



లోకంలో ఏ కన్న కొడుకు తన తల్లిని ఇంత గారాబంగా చూసుకోడేమో! నిజంగా తనెంత పుణ్యం చేసుకుంది? వృద్ధాప్యం పైనబడి వంట్లో జవసత్తువులు క్షీణించి ఆ పరమేశ్వరుని పిలుపు కోసం ఎదురు చూస్తూ భారంగా రోజులు నెట్టుకొస్తున్న సమయంలో అమ్మా నేనున్నాను నీకేం భయం లేదు అంటూ చేయి పుచ్చుకుని నడిపించే సుపుత్రుడున్నాడంటే తానే జన్మలో చేసుకున్న సుకృతమో!

వెధవా నూనె అంతా వొలక బోసేస్తావా? ముదనష్టపు వెదవా నీకీ రోజు అన్నం పెడితే ఒట్టు. రెండ్రోజులు పస్తు పెడితే గాని నీ రోగం కట్టదు శని గొట్టులా దాపరించావు అవతలకు పోయి తగలడు. నీ ముఖం నాకు చూపించకు

శాపనార్థాలు

వెంటనే దభీ దబీ మన్న శబ్దం

అమ్మోయ్ బాబోయ్ పసివాడి ఆర్తనాదం మళ్ళీ శాపనార్థాలు

అమ్మా నన్ను కొట్టకమ్మా చేయి జారి పడిపోయింది నేను కోరుండి పడేయలేదు నన్ను కొట్టకమ్మా ఎల్లాండి ఘోష

పసివాడి ఆక్రందనకు వర్ధనమ్మ చలించి పోయింది ఎడికెడు మెతుకుల కోసం సవతి తల్లి పెట్టే బాధలన్నీ సహిస్తున్న తొమ్మిదేళ్ళ బాబ్జీ రూపం కళ్ళు ముందు దీనంగా కదలాడ సాగింది

మీనాక్షి వాడిని తిట్టని క్షణం లేదు

శాపనార్థాలు పెట్టని ఘడియ లేదు

చేయి జేసుకోని రోజంటూ లేదు

ఇవాళ ఆమె ప్రవర్తన తారస్థాయికి చేరుకుంది

ఆమె ఆగ్రహానికి ఎల్లాండేమై పోతాడో నన్న వూహ రావడంతో గబీలుమని ప్రక్కింటి వాటాలో కెళ్ళి బాబ్జీ చేయి పుచ్చుకుని బయటకు లాగింది వర్ధనమ్మ

ఎందుకమ్మా మీనాక్షి నీకా ఎల్లాడంటే అంత ద్వేషం పసిపిల్లలు దైవంతో సమాన మంటారు వాళ్ళనేమన్నా ఆ దేవుణ్ణి దూషించినట్లే అవుతుంది. నీకు వాడి మీద కోపం వచ్చినప్పుడు మా ఇంటికి పంపించేయమని నీకెన్నో సార్లు చెప్పాను గొడ్డును బాదినట్లు వాడిని చితగబాదుతూ వుంటే నేను చూడలేను

వర్ధనమ్మ మాటలకు మరింత రెచ్చిపోతూ, మీకేం తెలుసండి పెద్దల్లరి కొట్టు కెళ్ళి నూనె పట్టుకు రారా అంటే చక్కగా రోడ్డు మీద సీసా ఎత్తేసి మొండి చేతులతో వచ్చాడు ముందు కొచ్చింది మీనాక్షి మరో రెండు గుద్దులు గుద్దడాని కన్నట్లు.

బాబ్జీగాడు వణికిపోతూ వర్ధనమ్మగారి కాళ్ళను గట్టిగా చుట్టేసుకున్నాడు వాడి పరిస్థితికి ద్రవించుకు పోయిందావిడ హృదయం. ఇక నుండైనా వాడి వంటి మీద చేయి పడకుండా చూడాలి దానికి తనేం చేయగలదు? ఎందుకు చేయలేదు? ఆమె మనసు మారేలా చెయ్యాలి. బిడ్డ మీద ప్రేమ కలిగేటట్లు చూడాలి

వయసులో నువ్వు నా కంటె చాల చిన్నదానివి మీనాక్షి. అనుభవం నేర్పిన పాఠాలన్నీ చదువుకుని పండి పోయిన ముదుసలిని నేను. నువ్వు కోపం తగ్గించుకుని సావకాసంగా వినగలిగితే నాలుగు ముక్కలు చెబుతాను అన్నది వర్ధనమ్మ అనునయంగా

ఎమిటన్నట్లు కళ్ళెత్తి చూసింది మీనాక్షి

ఒకప్పుడు స్త్రీ నలుగురు కొడుకులైనా పుట్టాలని కోరుకునేది ఎందుకో తెలుసా? కాటికి కాళ్ళు చాచే సమయంలో ఏ ఒక్కడైనా తనని చూడకపోతాడా అన్న ఆకాంక్షతో ఐతే ఈనాడు కాల మాన పరిస్థితుల దృష్ట్యా ఆడైనా మగైనా ఇద్దరే చాలనుకుంటున్నారు ఏది ఏమైనా నీ కడుపున కలిగింది ఒక్కగాని ఒక్క నలుసు చివరికంటా వాడు నిన్ను ప్రేమగా చూసుకుంటే పరవాలేదు లేనినాడు నీ సవతి కొడుకు బాబ్జీయేనా నిన్నాదుకోవచ్చు అందు వల్ల వాడిని కొట్టి తిట్టి దూరం చేసుకోకు కడుపున పుడితేనే బిడ్డలు లేకుంటే కారనుకోవడం శుద్ధ అవివేకం హితోపదేశం చేసింది వర్ధనమ్మ

అదేమిటండీ అలా మాట్లాడుతారు నా కొడుకు రాజేష్‌కి నేనంటే ప్రాణం నన్నొదిలి వాడు ఒక్క క్షణం కూడ వుండలేడు అలాగే వాడంటే నాకూ పంచప్రాణాలు వాడు కోరిందెప్పుడూ నేను కాదనను. మొన్న కీ బొమ్మలు కావాలన్నాడు వెంటనే కొన్నాను ఇవాళ చిన్న సైకిల్ కావాలని పట్టుబట్టాడు కాదనలేదు ఇంత గారాబంగా వాడిని పెంచుతున్నప్పుడు వాడికి నా మీద ఎందుకు ప్రేమ వుండదు? అడిగింది మీనాక్షి

ఒక్క మాట నీకంటే ప్రేమగా ఆప్యాయంగా చూసుకున్నాను నా కొడుకుని వాడి భవిష్యత్తు కోసం ఒళ్ళు ఇల్లు గుల్ల చేసుకున్నాను ఇంత చేసినా రెక్కలొచ్చాక వాడు రెక్కలుడిగిన నన్ను విడిచి పెట్టి వెళ్ళిపోయాడంటే నువ్వు నమ్మలేవు వారానికో రోజు కుక్కకు పడేసినట్లు పట్టెడన్నం పడేస్తే ఆ నాలుగు మెతుకులు కతికానన్న కృతజ్ఞతతో ఈ అవసాన దశలో నన్నెంతో అభిమానంగా అపురూపంగా చూసుకుంటున్నాడు



వ్యక్తిగతం

సైనిక నేత పదవీ కాంక్ష




దక్షిణ పసిఫిక్ మహా సముద్రంలోని ఫిజీ ద్వీపం గత ఐదారు నెలలుగా అల్లకల్లోలంగా ఉన్నది. ఈ అల్లకల్లోలానికి కారకుడు కల్నల్ సితివెని రబూకా. భారతీయులు ఎక్కువ సంఖ్యలో ఉన్న ఈ దేశంలో ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికలలో తప్పటి ప్రధానమంత్రి రాతు సర్ కమిసెసె మారాను ఓడించి డాక్టర్ తిమోసి బవద్రా అధికారంలోకి వచ్చారు. బవద్రా ఫిజి లేబర్ పార్టీ నాయకుడు. ఆ పార్టీలో అన్ని జాతుల ప్రజలున్నప్పటికీ భారతీయులదే ప్రాబల్యం. ఈ పార్టీ గెలుపును సహించలేని సైనికాధికారి రబూకా మే 14న మొదటిసారి తిరుగుబాటు జరిపి బవద్రాను కూలదోసి, మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పరచారు. ఆ తర్వాత రబూకా ప్రభుత్వం చట్ట వ్యతిరేకమైనదని న్యాయస్థానం ప్రకటించడంతో అధికారం గవర్నర్ జనరల్ రాతు సర్ పెనాలా గనిలావుప దక్కింది అయన ఏర్పరచిన ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని సెప్టెంబర్ 25 న రబూకా మళ్ళీ కూలదోసి తనను తానే ప్రభుత్వాధినేతగా, రాజ్యాధినేతగా ప్రకటించుకున్నాడు. ఫిజీని రిపబ్లిక్‌గా ప్రకటించాడు....

వేదన మధ్య విజయమే ప్రతిభ



మొదటి ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మూడు విజయాలు, మరుసటి సంవత్సరం లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో నాలుగు బంగారు పతకాలు సాధించిన పరుగు వీరుడు కార్ల్ లూయిస్ రోమ్‌లో జరిగిన రెండో అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో రెండు బంగారు పతకాలు మాత్రమే సాధించ గలిగాడు కాని 1983 కన్న ఇప్పుడే నేను ఎక్కువ విజయాలు సాధించా ననుకుంటున్నాను ఈ సంవత్సరం నాకు నిజంగా కష్టతర మైనటు వంటిది అన్నాడు లూయిస్ గాయాల బాధ మాత్రమే గాక తండ్రి మరణం వల్ల మానసిక వేదనను కూడ అనుభవిస్తున్నానని, అందువల్ల రోమ్‌లోనే తనలోని ప్రతిభ వెల్లడయిందని అయన అన్నాడు......

సహగమనానికి శంకరాచార్య సమర్థన!



మధ్యయుగాల పాశవిక మూడాచారానికి రూప్ కన్వర్ బలైపోయిందని దేశ వ్యాప్తంగా ఒక వైపు హాహాకారాలు చెలరేగుతుండగా పూరీశంకరాచార్య స్వామి నిరంజన్ దేవ్ తీర్థ సతీ సహగమనాన్ని సమర్థిస్తున్నారు సతీ సహగమనాన్ని నేరంగా పరిగణిస్తూ రాజస్తాన్ ప్రభుత్వం విడుదల చేసిన ఆర్డినెన్స్‌ను అయన బహిరంగంగా ఖండించారు. సతీసహగమనం చేసిన రాజపుత్ర స్త్రీలందరినీ ఈ ఆర్డినెన్స్ అపహాస్యం చేస్తున్నదని బలవంతంగా సహగమనం చేయించడాన్ని

మౌళి

చంద్రమౌళి నీ కన్న కొడుకు కాదా? ఈ మారు ఇంతలేసి కన్నులు చేసి ఆశ్చర్యంగా చూసింది మీనాక్షి

కాదమ్మా వాడు నాకు ఏమి కాదు వారాలబ్బాయిగా మా ఇంట చేరి అంతా వివరంగా చెబుతాను ఇలా కూర్చో నా జీవిత గాథ విన్నాకైనా నీ మనసు మారగలిగితే నాకంత కన్నా కావలసింది మరొకటుండదు ' అంది వర్ధనమ్మ మెట్ల మీద కూర్చుంటూ

ఆశ్చర్యంగా చెవులు రిక్కించి వర్ధనమ్మ చెప్పే మాటల్ని అతి శ్రద్ధగా వినసాగింది మీనాక్షి

* * *

మమతల శిఖరం

అస్తమ సూర్యుడు తన వేడిమిని కోల్పోయి పశ్చిమాద్రిలోకి మెల్లగా జారుతున్నాడు. వైశాఖ మాసం చివరి రోజులు కావడం మూలాన్న పగలంతా ఉక్కపోతకు ఉడికిపోయిన ముకుందరావుగారు చల్లగాలి కోసం వాకిట్లో మంచం వాల్చుకుని నడుం వాల్చారు

వర్ధనమ్మ కూడా ఇంటి పనులన్నీ ముగించుకుని బర్త ప్రక్కనే కూర్చుంది

అప్పుడే ఎవరో అబ్బాయిని వెంటేసుకుని వచ్చారు రామం మాష్టారు

మాష్టార్ని చూడడంతోనే లేచి కూర్చున్నారు ముకుందరావు వర్ధనమ్మ లేచిపోయి గుమ్మం మీద కూర్చుంది

రండి ప్రక్కనే స్థలం చూపించారు ముకుందరావుగారు

మాష్టారితో వచ్చిన అబ్బాయిని ఎగాదిగా చూసింది వర్ధనమ్మ

' వీడిని పెంచుకుంటున్న సత్యవతమ్మ పోయింది అన్నారు మాష్టారు ఆ పిల్లాడిని చూపిస్తూ

"పాపం విచారం వ్యక్తం చేస్తూ ఆ కుర్రాడి వంక జాలిగా చూసారు ముకుందరావుగారు

జారిపోతున్న చెడ్డి చిరుగుల లాల్చీ, తల్లికోసం ఏడ్చి ఏడ్చి వుబ్బిపోయి ఎర్రగా మారిపోయిన కళ్ళు, దీనాతి దీనంగా వున్న అతడి వదనం చూస్తే ఎంతటి పాషాణ హృదయమైనా వెన్నలా కరిగిపోక మానదు ఐతే వాడిని చూసిన వర్ధనమ్మగారి మనసు ఏ మాత్రం చలించలేదు పైపెచ్చు వాడి బరువు తన మీదెక్కడ పడుతుందోనని బెంగపడ్డది కూడా

వీడి తల్లి పోతూ పోతూ వీడికేదైనా జీవనోపాది చూపించమని నాకప్పజెప్పింది నా ఉనికిమీకు తెలుసు కదా' వంటరివాణ్ణి నా వంతు బాధ్యతగా వాడికి రెండక్షరం ముక్కలు చెప్పగలను తప్ప మరేం చేయగలను? అందుకే బాగా ఆలోచించి ఏడిళ్ళల్లో వారాలు ఏర్పాటు చేసాను అందులో భాగంగా మీరో రోజు వాడికింత అన్నం

దానికంతగా చెప్పాలా మాష్టారు అలాగే కానివ్వండి అనుకోకుండా చేసే ఇటువంటి మంచి పనులే మనిషిని అవసాన దశలో ఆదుకుంటాయి"

తాతయ్యా నీవు తెచ్చిన జౌట్లు, నీవు ప్రజలకు చేసినవాగ్దానాల్లా లాగే తుస్సు మంటున్నాయేంటి?




నిరసించవచ్చు గాని స్వచ్ఛంద సతీధర్మాన్ని అంగీకరించాలని ఆయన అన్నారు మొత్తం మీద ఆర్డినెన్స్ ప్రజాస్వామ్యానికి మహా అవమానమని ఆయన అభిప్రాయం

నేరస్తులకు కొత్త ప్రాంతాలు!



కర్నాటకలో హరిజనుల మీద అత్యాచారాలు పెరుగుతున్నట్టు వార్తలు వస్తున్నాయి గుల్బర్గా జిల్లాలో ఒక హరిజన స్త్రీని రాళ్ళతో కొట్టి చంపేశారని, బెల్గాం జిల్లాలో కొందరు హరిజనుల చేత బలవంతంగా అగ్రవర్ణాల వారి మలం తినిపించారని వార్తలు వచ్చాక రాష్ట్ర హోం మంత్రి శ్రీ ఆర్ఎల్ జాలప్ప మీద రాష్ట్ర శాసనసభలో ప్రశ్నల వర్షం కురిసింది. "హరిజనుల మీద అత్యాచారాలు జరిపిన వారిని జిల్లానుంచి బైటికి పంపే వీలు కల్పించే సవరణ గూండా వ్యతిరేక చట్టంలో తేనున్నాం" అని ఆయన జవాబు చెప్పారు దీనితో సంఘ వ్యతిరేక శక్తులకు రాష్ట్ర వ్యాప్తంగా సంచరించడానికే అవకాశం దొరుకుతుందని విమర్శలు వచ్చాయి మొత్తానికి న్యాయశాఖ కూడా ఈ సూచనను ఇంకా ఆమోదించలేదు ఒక జిల్లాలో అత్యాచారాలు చేస్తే మరో జిల్లాలో చేసే అవకాశమివ్వడానికి శ్రీ జాలప్ప ప్రయత్నిస్తున్నారా?

వదలని రాజకీయాలు!



రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులను రాజకీయ వేత్తలే అధిరోహించ వచ్చును గాని, ఆ పదవి స్వీకరించాక వాళ్ళు తమ రాజకీయాలు వదులుకోవాలి. కానీ ఉపరాష్ట్రపతి డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ ఇంకా రాజకీయ మంతనాలు కొనసాగిస్తూనే ఉన్నారు. బీహార్ ముఖ్యమంత్రి శ్రీ బిందేశ్వరి దూబేకు ఉద్వాసన జరగగల అవకాశాలున్నందున కొత్త ముఖ్యమంత్రిగా శ్రీ భీష్మనారాయణసింగ్‌ను నియమించాలని ఆయన కోరుకుంటున్నారు. బీహార్‌కు చెందిన పార్లమెంట్ సభ్యులతో ఆయన ఈ విషయం మాట్లాడి ప్రధానికి సిఫార్సు చెయ్యమని కోరారట. ఆయన ఇప్పుడున్న పదవికి ఉన్నటువంటి స్థాయి వల్ల ఆయన రాజ్యసభ అధ్యక్షుడు కూడా....

సర్ పీటర్ మెడవార్ అస్తమయం



ఆధునిక శస్త్ర చికిత్సలో ప్రధాన భాగమైనటువంటి శరీర భాగాల అతుకుల చికిత్స విషయంలో పరిశోధనలు చేసి నోబెల్ బహుమతి పొందిన శాస్త్రవేత్త సర్ పీటర్ మెడవార్ ఇటీవల మరణించారు. గుండె పోటుతో మరణించే నాటికి ఆయన వయసు 72 సంవత్సరాలు. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో తెగిపోయిన నరాలను అతకడానికి ఉపయోగ పడే పదార్థాన్ని ఆయన కనిపెట్టారు తర్వాత చర్మాల అతుకులలో ఆ పదార్థం విరివిగా ఉపయోగంలో కొచ్చింది. శరీరంలో కొత్త చర్మం అతికినప్పుడు ఆ శరీరం నిరాకరించడానికి కారణం ఇమ్యునలాజికల్ స్పందన అని ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయానికి చెందిన సర్‌మెక్‌ఫర్లేన్ బ్రూనెట్ చేసిన సిద్ధాంతాన్ని పీటర్ పరిశోధనలు బలపరిచాయి. 1960 లో వారిద్దరికీ కలిపి నోబెల్ బహుమతి అందింది. ☐

ముకుందరావు ఆ మాటలు అంటున్నప్పుడు మాష్టారి కళ్ళు చెమ్మగిల్లాయి .

"మీ ఔదార్యానికి నా జోహార్లు" శలవు తీసుకుని వెళ్ళిపోయారు రామం మాష్టారు.

తనూహించినట్లే పిల్లాడి భారం తనపై పడటంతో చివాలున లేచి చిరాగ్గా లోపలకెళ్ళిపోయింది వర్ధనమ్మ

భర్త మాటకు నోరు విప్పలేక వొప్పుకున్నదేగాని ఆమెకు సుతరామూ ఇష్టం లేదు

కొడుక్కి కూర అన్నం పెడితే వాడికి ముందు రోజు మిగిలిపోయిన పాడి మెతుకులు గుమ్మరించి చేతులు కడుక్కునేది ఆకలి, రుచి ఎరుగదు నిద్ర సుఖమెరుగదంటారు వర్ధనమ్మ వడ్డించిన చారూ అన్నమే పంచభక్ష్య పరమాన్నంగా భావించి తిని పోతూ వుండే వాడా కుర్రాడు ఎవరే పని చెప్పినా శ్రద్ధగా చేస్తూ అందరి మన్ననలు పొందటమే కాకుండా క్లాసులో కూడ మంచి మార్కులు తెచ్చుకుని ఎంతో తెలివైన వాడుగా పేరు సంపాదించుకున్నాడు

తను పడేసిన మెతుకులు తిని చదూకుంటున్న మౌళి తన కొడుకు చంద్రం కంటి మిన్నగా చదువుకోవడం చూసి కన్ను కుట్టుకుంది వర్ధనమ్మకి

అప్పటి నుండి ఈర్ష్యతో ఏవేవో పనులు పురమాయిస్తూ వాడి చదువుకు విఘ్నం కలిగించేది

రోజులు దొర్లుతున్నాయి కాలంలో ఎన్ని మార్పులు? ముకుందరావుగారు గుండెపోటుతో మరణించారు. రామం మాష్టారుకు మరో వూరు బదిలీయైపోతే వెళ్ళిపోయారు.

ఆ రోజు మౌళికి, చంద్రానికి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం.

అర్ధరాత్రి వరకు చంద్రాన్ని దగ్గర కూర్చోబెట్టుకుని చదివించింది వర్ధనమ్మ. వాడు మంచి మార్కులతో ఇంటర్ పాసైతే డాక్టరీ చెప్పించాలని ఆమె కోరిక

తన కొడుకు కంటి బాగా చదువుకుని మౌళి ఎక్కడ పెద్దవాడై పోతాడోనన్న దుగ ఆమెను నిలువెల్లా దహించివేసింది


ఉదయాన్నే లేచి చదువుకుని స్నానం చేసి గుడికెళ్ళి దైవాన్ని ధ్యానించుకుని ఆశీర్వాదం కోసం వర్ధనమ్మ దగ్గరకొచ్చాడు మౌళి.

"అమ్మా! ఇవాళ్టి నుండి పరీక్షలు. నన్ను ఆశీర్వదించి పంపమ్మా" వర్ధనమ్మగారి పాదాలను స్పృశించాడు మౌళి. వాడి కళ్ళల్లో దీనత్వం, మాటల్లో అమాయకత్వం వుట్టిపడుతున్నాయి.

నా ఆశీర్వాదం నీకెప్పుడూ వుంటుంది బాబు ఐతే నాకీ రోజు వంట్లో ఏమీ బాగులేదు వెంటనే డాక్టరుకు చూపించుకుంటేగాని బతకను"

అమ్మా! బాధగా పిలిచాడు మౌళి

'కడుపులో ఏదో తెలియని బాధ ప్రేగులు లుంగలు చుట్టుకుపోతున్నాయి పట్నం పోయి



వైద్యం చేయించుకుందామన్నా నాకు తోడెవరూ లేరు చంద్రం పరీక్ష మానేసి నన్ను పట్నం తీసుకెళతానంటున్నాడు పాపం వెర్రినాగన్న నా కోసం తన చదువును కూడ లెక్క చేసుకోవడం లేదు అంది వర్ధనమ్మ బాధతో మెలికలు తిరిగిపోతూ

చంద్రం ఎందుకమ్మా వాడిని పరీక్షకు వెళ్ళని నేనే నిన్ను దగ్గరుండి డాక్టరు దగ్గరకు తీసుకెళతాను అన్నాడువమౌళి కను కొలుకుల నుండి జాలువారుతున్న నీటి బొట్లను చేత్తో తుడుచుకుంటూ

వమౌళి మాటలకు లోలోన పొంగిపోయింది వర్ధనమ్మ తన పాచిక పారినందుకెంతో సంతోషంగా వుంది ఐతే ఆ ఆనందం బహిర్గతం కాకుండా ప్రయత్నిస్తూ నా మీద నీకున్న ప్రేమకొద్దీ అలా అంటున్నావు చాలా సంతోషం బాబు కాని నీ చదువు ఏమైపోతుందోనని దిగులుగా వుంది అంది వర్ధనమ్మ

మరేం పరవాలేదు ఇవాళ కాకుంటే అక్టోబరు పరీక్షలలో కూర్చుంటాను నా గురించి దిగులు పడకు వెంటనే బయలుదేరమ్మా తొందరపెట్టాడు వమౌళి

ఆ క్షణం వరకు గుండ్రాయిలా వున్న వర్ధనమ్మకు ఏం రోగం వచ్చిందా అని ఆశ్చర్యపోయారంతా కావాలనే వమౌళిని పరీక్షకు కూర్చోనీయకుండా చేయడానికి ఆమె పన్నిన పన్నాగమని అనుకున్నారు

చంద్రం ఇంటర్ పాసవగానే వర్ధనమ్మ బోలెడంత డొనేషన్ కట్టి వాడిని మెడిసన్‌లో చేర్పించింది యస్ యస్ ఎ మంచి మార్కులతో పాసైన వమౌళికి హాస్టల్లో సీటు రావడంతో ఇంటర్‌లో చేరాడు

చంద్రం చదువు కోసం వర్ధనమ్మ భూమి పుట్ర అమ్మేసింది గాజు పూస తాకట్టు పెట్టింది

చదువు పూర్తయిన వెంటనే రైల్వేలో ఉద్యోగం దొరికింది చంద్రానికి కలకత్తాలో మెడికల్ ఆఫీసరుగా పోస్టు చేసారు వర్ధనమ్మ ఆనందానికి

మమతల శిఖరం

అవధుల్లేవు వాడి పేర ఆలయంలో అర్చనలు చేయించింది వాడి ప్రయాణానికి కావలసినవన్నీ సర్ది పెట్టింది

అక్కడకు వెళ్ళగానే ఇల్లూ వాకిలి చూసి నిన్ను తీసుకెళతాను అన్నాడు చంద్రం పెట్టి బెడ్డింగు బండెలో పెడుతూ

అలాగే నాయనా

ఆనందంలో ఆమె నయనాలు వర్షించాయి కొడుకును అక్కున జేర్చుకుని ముద్దాడింది

చంద్రం వెళ్ళిన వెంటనే క్షేమంగా చేరినట్లు జాబు వ్రాసాడు ఆ తర్వాత వర్ధనమ్మ ఎన్ని ఉత్తరాలు వ్రాసినా జవాబు లేదు కన్న కొడుకు నిరాదరణను భరించలేకపోయింది వర్ధనమ్మ ఎప్పటికైనా తన కొడుకు తన దగ్గరకు రాకపోతాడా అన్న ఆశతో ఎదురు చూడసాగింది రోజులు నెలలు ఏళ్ళు గడచిపోతున్నాయి చంద్రం జాడే లేదు

వృద్ధాప్యం వంటి మీద పడటంతో ఎటూ కదలలేని స్థితికొచ్చింది వర్ధనమ్మ ఆమె స్థితిని వివరిస్తూ ఆ వూరి కరణంగారు చంద్రానికి ఉత్తరం వ్రాసారు

ఉత్తరం అందుకుని వెంటనే వచ్చాడు చంద్రం

ఎన్నో ఏళ్ళ తర్వాత మళ్ళీ చంద్రాన్ని చూసిన వర్ధనమ్మ సంతోషంలో వుబ్బి తబ్బిబ్బయిపోయింది ఆనందంతో కొడుకును కౌగిలించుకుని ప్రేమగా తల నిమిరింది

వెర్రి ఆనందంలో వర్ధనమ్మ చంద్రం ప్రక్కన నిలబడ్డ అమ్మాయిని గుర్తించనే లేదు

నన్ను క్షమించమ్మా ఈమె నాతోపాటు మా హాస్పిటల్‌లోనే పని చేస్తోంది అనివార్య పరిస్థితులలో నీకు మాట మాత్రమైనా చెప్పకుండా ఈ బెంగాలి అమ్మాయిని చేపట్టవలసి వచ్చింది అన్నాడు చంద్రం తన అర్ధాంగిని చూపిస్తూ

నమస్తే ఆంటీజీ అంది అనిత

కొడుకు మాటలకు వర్ధనమ్మ హృదయం కకావికలమైపోయింది చిన్నప్పటి నుండి అతి గారాబంగా పెంచి పెద్ద చేసిన తన కొడుకును పెళ్ళి పీటల మీద కూర్చుంటే చూసి మురిసిపోవాలని ఆ మాతృ హృదయం ఎంతగా తపించిందో వారికేం తెలుసు? ఏది ఏమైనా పరిస్థితులతో రాజీపడటం తప్ప తనిప్పుడు చేయగలిగిందేమీ లేదనుకుని మనసుకు సమాధానపరచుకుంది

ఒరేయ్ చంద్రం నువ్వెళ్ళిన ఈ ఐదేళ్ళలో ఒక్క మారు కూడా ఈ అమ్మ నీకు జ్ఞాపకం రాలేదురా? నిట్టూరుస్తూ అంది వర్ధనమ్మ

అది కాదమ్మా నీకు చెప్పా పెట్టకుండా పెళ్ళి చేసుకున్నందుకు నీవేమంటావోనని భయపడి ఏ విషయం నీకు రాయలేదు ఏడుపు ముఖం పెట్టాడు చంద్రం

రాక రాక వచ్చిన కొడుకుతో ఆ మాట ఎందుకన్నానా అని లోలోన బాధ పడింది వర్ధనమ్మ


వారం రోజులపాటు రాత్రి పగలు కొడుకు కోడలు వర్ధనమ్మ మంచం దిగకుండా సేవలు చేసారు కొడుకు తన పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలకి వుప్పొంగిపోయింది


ఒక రోజు మధ్యాహ్నం భోజనాలయ్యాక తల్లి దగ్గర కూర్చుని ఆ మాటా ఈ మాటా ముచ్చటిస్తూ అమ్మా ఈ ఇల్లు అమ్మేసి మాతో నువ్వు కూడా వచ్చేయకూడదు అడిగాడు చంద్రం


అలాగే బాబు తప్పకుండా నీతో వచ్చేస్తాను నేనొక్కర్తిని ఇక్కడ వుండలేను ఐతే మనం ఇంటి మీద ఆశ ఏమీ పెట్టుకోనక్కర్లేదు అంది వర్ధనమ్మ

ఆశ్చర్యంగా చూసాడు చంద్రం

వాడి అంతర్యాన్ని గ్రహించిన వర్ధనమ్మ నువ్వెళ్ళిన దగ్గర నుండి నా పోషణకి మందులకు అడిగినప్పుడల్లా సుబ్బయ్య డబ్బిచ్చాడు అతడి అప్పు ఈ ఇంటికి సరిపడేలా వుంది ఐనా దాని గురించి నువ్వేమీ బాధ పడకు నువ్వు ప్రయోజకుడివయ్యావు అదే చాలు అంది







తల్లి మాటలకు దెబ్బ తిన్నట్లైపోయాడు చంద్రం పూర్వం కంటె ఆ వూరిప్పుడు బాగా అభివృద్ధి చెందడం వలన లంకంత వున్న ఆ కొంప ఓ యాభై అరవై వేలు చేయక పోతుందా అని అనుకున్నాడు

సరే ప్రయాణం ఎప్పుడో చెబితే మూటా ముళ్ళూ సర్దేసుకోవచ్చు అన్నది వర్ధనమ్మ చంద్రం నోటి నుండి ఏ మాట రాకపోవడంతో

ప్రస్తుతం మేం వుంటున్న ఇల్లు చాలా ఇరుకైంది మా ఇద్దరికే చాలడం లేదు నువ్వు కూడ వచ్చి ఏం వుంటావు? నేను వెళ్ళగానే మరో పెద్ద ఇల్లు చూసి నిన్ను తీసుకువెళతాను అన్నాడు చంద్రం

ఒకమారు ఇలాగే అని ఐదేళ్ళ తర్వాత కనిపించాడు చంద్రం మళ్ళీ అదే ముక్క వాడి నోటి నుండి రావడంతో వాడి మాటలు నమ్మాలో మానాలో తెలీడం లేదు వర్ధనమ్మకి

సరే బాబు నీకెలా మంచిదనిపిస్తే అలా చెయి" అని వూరుకుంది వర్ధనమ్మ

మర్నాడే భార్యను తీసుకుని ప్రయాణ మయ్యాడు చంద్రం

రోజులు నెలలు గడుస్తున్నాయి మరి చంద్రం రాలేదు సరికదా ఉత్తరం ముక్కైనా వ్రాయలేదు

వర్ధనమ్మ హృదయం కడలిలో ఉవ్వెత్తున ఆలోచనా తరంగాలు లేచి అంతులేని సంచలనాన్ని కలిగిస్తున్నాయి తను చచ్చిపోతే ఇల్లూ వాకిలి ఏమై పోతుందోనన్న భయంతో నే చంద్రం వచ్చాడు తప్ప తన మీదున్న మమకారంతో కాదన్న నిజాన్ని తెలుసుకుని తల్లడిల్లిపోయింది తనకు అందరూ వుండి కూడ వంటరిగా మనుగడ సాగించవలసి వస్తున్నందుకు ఆమెకు దుఃఖం ఆగలేదు అంతులేని ఆలోచనలతో ఆమె ఆరోగ్యం క్షీణించింది భూత భవిష్యత్ వర్తమానాలు కళ్ళ ముందు నాట్యమాడుతూ ఆమెను భయ కంపితురాల్ని చేస్తున్నాయి కేవలం తోడు కోసం పరితపించసాగిందామె మనసు

అమ్మా! కమనీయమైన ఆ సుపరిచిత కంఠం కర్ణబేరిని తాకేసరికి పులకించిపోయిందామె తనువు

గబాలున మంచం మీద నుండి లేచి కళ్ళు తెరచి చూసింది

మౌళి

బాబూ! నువ్వా..." పూడుకుపోయిన ఆమె కంఠం నుండి అతి కష్టం మీద విడివడ్డాయి ఆ మాటలు.

"ఔను. నేనేనమ్మా నీ మౌళిని దగ్గరకొచ్చి ఆమె తల నిమిరాడు ఆప్యాయంగా అత్యంత బాదాతప్తమైన ఆమె హృదయానికి ఎంతో స్వాంతన కలిగించిందా స్పర్శ పోతున్న ప్రాణాన్ని ఎవరో పట్టుకుని ఆపినట్లైంది కను కొలుకుల నుండి అప్రయత్నంగా ఆనంద భాష్పాలు జాలువారాయి.

"బాబూ నాయనా! అంటూ మౌళిని దగ్గరకు తీసుకుంది వర్ధనమ్మ

ఎవరు కాదనుకున్నా నీకైనా ఈ అబాగ్యురాల్ని చూడాలనిపించినందుకు నాకీ రోజు ఎంతో ఆనందంగా వుంది బాబు విలపించింది కన్న కొడుక్కి దూరమైన ఆ మాతృ హృదయం

చదువైన వెంటనే హైదరాబాదులో ఉద్యోగమవడం వలన మిమ్మల్ని చూడడం అయింది కాదు అనుకోకుండా మన వూరి బ్రిడ్జి నిర్మాణాన్ని తనిఖీ నిమిత్తం నన్ను పంపారు ఊళ్ళో దిగగానే నిన్ను చూడాలనిపించి పరుగెత్తుకుంటూ వచ్చేసాను. చంద్రం ఏడీ?.." అంటూ నలుదిశలా దృష్టి సారించాడు చంద్రమౌళి

ఏం చెప్పేది బాబు. అంతా నా కర్మఫలం కొడుకేదో ఉద్ధరిస్తాడని వాడి కోసం ఉన్నదంతా ఊడ్చి పెట్టాను రెక్కలొచ్చిన ఆ పక్షికి మరి ఈ తల్లి అవసరం లేకపోయింది

వర్ధనమ్మగారి మాటలకు మౌళి నయనాలు అశ్రుపూరితాలయ్యాయి

అమ్మా నాతో వచ్చేయమ్మా నువ్వొక్కత్తివీ ఇక్కడేం వుంటావు? నిన్ను పువ్వుల్లో పెట్టి పూజించుకుంటాను నీకే కొరతా రానీయకుండా చూసుకుంటాను బ్రతిమాలుతున్నట్లుగా అన్నాడు మౌళి

నువ్వు నాకు ఏమౌతావని నీతో రమ్మంటావు బాబు ఎదురు ప్రశ్న వేసింది వర్ధనమ్మ

అదేమిటమ్మా అలా అంటావు నువ్వు నాకు ఏమీ కావా? కడుపున పుడితేనే బిడ్డ లేకుంటే కాదు అనుకోకమ్మా అనాధగా నీ గుమ్మంలోకి వచ్చినప్పుడు అన్నం పెట్టిన అన్నపూర్ణవి నువ్వు ఏ తోడూ లేకుండా వంటరిగా బాధ పడుతూ వుంటే నేను చూడలేనమ్మా

బాబూ!

మాతృదేవో బవ పితృదేవో బవ ఆచార్యదేవో భవ అన్నారు పెద్దలను స్తుతించేటప్పుడు మాతృమూర్తికే ప్రథమ స్థానం కల్పించబడింది తల్లి తండ్రి గురువు దైవంతో సమానమని మన శాస్త్రాలు పురాణాలు ఘోషిస్తున్నాయి వారిలో తల్లికి అత్యంత ప్రాదాన్యమివ్వబడింది నేను నీ కడుపున పుట్టకపోయినా నువ్వు నాకు అమ్మవే నమ్మా దానినెవరూ కాదనలేరు అన్నం పెట్టి ఆదరించి అబిమానించిన ప్రతి స్త్రీ మాతృ మూర్తే ఈ అవసాన దశలో నా తల్లికి సేవ చేసుకునే భాగ్యం కలిగించమ్మా కాళ్ళు మీద పడి ప్రాధేయ పడసాగాడు మౌళి

* * * *

తన జీవితానుబవాలన్నీ మీనాక్షి ముందుంచి కళ్ళు వత్తుకుంది వర్ధనమ్మ

ఆవిడ మాటలు విన్నాకా కను విప్పైంది మీనాక్షికి

అంతే వెక్కి వెక్కి ఏడుస్తూ అరుగు మీద పడుకున్న బాబీని గభాలున హృదయానికి హత్తుకుని వాడి ముఖమంతా ముద్దులతో నింపేసింది □



రావినూతల సువర్ణాకన్నన్

(గత సంచిక తరువాయి)

ఉదయం పది గంటలు దాటుతుంది

రాజాపాంధూ కొలువుతీరి వున్నాడు దర్బారులో మమతాదేవి తనగదిలో కూర్చుని కూతురు పెళ్ళికి కావల్సిన పట్టు బట్టలు ఎంచుతోంది

అమ్మగారూ! అంటూ వచ్చింది దాయమ్మ

ఆమె చీరల్లోంచి తల తిప్పకుండానే-

ఏవిఁటి దాయమ్మా? అంది

కూతురు పెళ్ళికి ఒప్పుకున్నందుకు ఆమెకి చాలా ఆనందంగా వుంది

"అప్పుడే పెళ్ళికి చీరలు తీస్తున్నారా? అదోలా అంది దాయమ్మ

అవును దాయమ్మా! రాజావారు మొన్నామధ్య వ్యాపారిక్కబురు చేశారట ఇదిగో ఈవారం లోనే మగ్గం మీంచి తీసిన పట్టు చీరలు ఇదిగో చూడు! ఈ కెంపురంగు చందాకి బావుంటుందికదూ? ఓ చీర దాయమ్మకి చూపిస్తూ అంది మమతాదేవి

బానే వుంటుంది క్లుప్తంగా అంది దాయమ్మ

ఆమె మొహం చూసి తెల్లబోయింది మమతాదేవి

ఏమైంది దాయమ్మా? అంది ఆందోళనగా

ఏం కాలేదు గానీ ఓసారి మీతో మాట్లాడాలి గంబీరంగా అంది దాయమ్మ

మాట్లాడు!

ముఖ్య విషయం!

త్వరగా చెప్పు"కంగారు పడి పోయింది మమతాదేవి

మీతో మాత్రమే మాట్లాడాల్సిన రహస్యం పక్కనున్న దాసీలకేసి చూస్తూ అంది దాయమ్మ

రాణి దాసీలకేసి చూడగానే ఆమె చూపులు అర్థం చేసుకున్న దాసీలు అక్కణ్ణించి నిష్క్రమించారు

చీర పక్కకి పెట్టేసి చెప్పు అన్నట్టు చూసిందిరాణి

ప్రస్తుతం అమ్మాయిగారి పెళ్ళి వాయిదా వెయ్యండి

అదేవిఁటి? తుళ్ళిపడింది మమతాదేవి

మనకి పెద్ద ఆపద తప్పి పోయిందమ్మా! బారంగా అంది దాయమ్మ

"ఆ పదా?

అవును రాత్రి అందరిలా నేనూ నిద్రపోయి వుంటే ఈపాటికి చిన్నారి చందమ్మ శవంగా మారేది దాయమ్మ కళ్ళనించి నీటి బొట్లు రాలాయి

ఒణికి పోయింది మమతాదేవి

ఏం జరిగింది దాయమ్మా? అంది పాలిపోయిన మొహంతో దాయమ్మ రాత్రి చందన ఆత్మహత్యా ప్రయత్నం గురించి చెప్పింది

రాణి మొహం బయంతో పాలిపోయింది

అయ్యో అంది గుండెల మీద చెయ్యుంచుకుని

అవును తల్చుకుంటే ఇప్పుడు కూడా దడగా వుందినాకు అంది దాయమ్మ

ఇప్పుడెలా దాయమ్మా? అంది మమతాదేవి బేలగా

ప్రస్తుతం చందమ్మ పెళ్ళి విషయం మర్చిపోండి

అదెలా సాధ్యం? రాజావారు లగ్నాలు నిర్ణయిస్తున్నారు ఇవాళో రేపో విక్రమ్ వాళ్ళొచ్చేస్తారు! భయంగా అంది మమతాదేవి

అందుకే త్వరగా ఏదో ఒకటి ఆలోచించండి!

నాకేం తోచడం లేదు!

నేనో వుపాయం చెప్పనా?

చెప్పు దాయమ్మా! ఈ సమయంలో నాకు తల్లి తండ్రి అన్నీ నువ్వే కళ్ళు తుడుచుకుంటూ అంది మమతాదేవి

నేను చెప్పినట్టు చేస్తానని మాట ఇవ్వండి!

తప్పకుండా చేస్తాను దాయమ్మా! త్వరగా చెప్పు ఆతృతగా అంది మమతాదేవి

నేను చందమ్మని తీసుకుని మన దేశం వెళ్తాను

ఎందుకు?

చందమ్మ మనసు బాగా గాయపడింది ఇప్పుడు మనం బలవంతం చేస్తే

జరిగిన కథ-13 చందన విక్రమ్‌ల పెళ్ళి ప్రయత్నాలు మొదలవుతాయి చందన విక్రమ్‌ను చేసుకోనని చెప్పేస్తుంది రసన్‌ను ప్రేమిస్తున్నానని దాయమ్మతో చెపుతుంది రసన్‌ను మమతాదేవి పుట్టింటి రాజ్యం నుంచి తన రాజ్యానికి వెళ్ళకుండా ఉంచుతారు పెళ్ళి ప్రయత్నాలు తీవ్రతరం కావడంతో రసన్‌ను పెళ్ళి చేసుకునే అవకాశం లేదని తెలియడంతో చందన ఆత్మహత్యా ప్రయత్నం చెయ్యబోతుంది అడ్డుకున్న దాయమ్మను కనీసం ఒక్కసారి రసన్‌తో మాట్లాడే ఏర్పాటు చేయమని అర్థిస్తుంది

ఆ పిల్ల మనకి దక్కక పోవచ్చు దానికి తగ్గట్టు ఇవాళో రేపో విక్రమ్ బాబూవాళ్ళు దిగుతారు పెళ్ళి మాటలు నిష్కర్షలూ జరగవచ్చు అందుకే ఒక్క నెల్లాళ్ళు తాతగారింటికి అని తీసికెళ్తాను ఆమె మనసు కుదుట పడ్డానికి అన్నట్టు అక్కణ్ణుంచి నాలుగువూళ్ళు తిప్పుతాను ఈ లోగా మీరెలాగైనా ఆ రసన్‌కి సంబంధం చూస మీరే పెంచారు కాబట్టి పెళ్ళికూడా మీరే చేస్తున్నట్టు ఆ నాలుగక్షంతలు వేయించెయ్యండి ఆతర్వాత చందమ్మని తీసుకొచ్చేస్తాను అప్పుడు ఆమెకే విరక్తి పుట్టి విక్రమ్‌బాబుని చేసుకుంటుంది! అంది దాయమ్మ రహస్యంగా

కానీ మీరు నాన్నగారింటికెళ్ళలేదని రాజా వారికి తెలిస్తే?

ఎలా తెలుస్తుంది? అయినా ఓసారి అక్కడికెళ్ళే మరోచోటికి వెళ్తాం! అదీగాక అక్కడ మావూళ్ళో ఓ స్వామీజీ కూడా వున్నారు అక్కడిక్కూడా తీసకెళ్తానని రాజావారికి చెప్పండి ఏది ఏమైనా ఈరహస్యం కాపాడ్డంలో మీరు కాస్త జాగ్రత్త వహించాలి అంది దాయమ్మ

అంతేనంటావా?

అంతకన్నా చందమ్మని దక్కించుకోవడానికి మరో మార్గం కనిపించడం లేదు!

మరేం పరవాలేదుగా?

ఏం పరవాలేదు చందమ్మని కంటికి రెప్పలా చూసుకుంటాను మీరేం దిగులు పడద్దు! నమ్మకంగా అంది దాయమ్మ

సరే! రాజావారితో మాట్లాడతాను అంది మమతాదేవి–

అనుకున్నట్టే ఆ రాత్రి భర్త దగ్గర మెల్లగా విషయం కదిపింది

ఇప్పుడు మీ ఇంటికా? అన్నాడు పాంధూ తెల్లపోతూ

అవును ప్రభూ! చందా ఏదో తెలియని సుస్తీతో బాధపడుతోంది పిల్ల



మంజీరనాదం

రూపే మారిపోయింది ఏవైద్యుడూ ఆ ఎల్లా జబ్బేమిటో తెలుసుకో లేక పోతున్నారు నానాటికీ క్షీణించి పోతోంది మీరూ గమనిస్తున్నారుగా! అందుకేఓ నెల్లాళ్ళపాటు అమ్మా వాళ్ళ దేశం పంపితే అక్కడ వాతావరణానిక్కాస్త కోలుకోవచ్చు అంది అనునయంగా

కానీ చందాకి పెళ్ళనుకుంటున్నాం

నిజమే అయితే పెళ్ళికన్నా ఆరోగ్యం ముఖ్యంకదూ? దాని ఆరోగ్యం బాగయితే పెళ్ళి ఎంతసేపు చేసుకోవాలి అదీగాక దాయమ్మా వాళ్ళ వూళ్ళో ఓ స్వామీజీ వున్నారట ఓసారి ఆయనకి చూపిస్తే అంతా సవ్యంగా అయిపోతుందని దాయమ్మ నమ్మకం! అందుకే చందా పెళ్ళి కొన్నాళ్ళు వాయిదా వేసి మీ చెల్లెలికి బావగారికి ఆ సంగతి తెలియజేస్తూ వర్తమానం పంపండి అంది మమతాదేవి

క్షణం ఆలోచనలో పడ్డాడు రాజాపాంథా

ఆలోచించకండి ప్రభూ! నా మాటవిని అమ్మాయిని మా పుట్టింటికి పంపండి!

సరే! రేపే వాళ్ళ ప్రయాణానికి ఏర్పాటు చేస్తాను మా చెల్లెలిక్కూడా వర్తమానం పంపుతాను అన్నాడతను

మీ బావగారికి వర్తమానం పంపే పని మీరు చూసుకోండి అమ్మాయి ప్రయాణం సంగతి నేను చూసుకుంటాను బలవంతంగా నవ్వుతూ అంది మమతాదేవి

సరే! దేవివారి ఆజ్ఞ! అలాగే కానీండి! అన్నాడు రాజాకూడా నవ్వుతూ

అమ్మయ్య అనుకుందా తల్లి మనసు

మర్నాడు విక్రమ్ తండ్రికి వర్తమానం వెళ్ళింది చందనకి ఆరోగ్యం సరిలేక గాలి మార్పుకోసం తాతగారి వూరు వెళుతున్నట్టు పెళ్ళి మరికొన్నాళ్ళు వాయిదా వెయ్యమన్నట్టు

దాయమ్మ చందనల ప్రయాణానికి రాణి అన్ని ఏర్పాట్లూ చేసింది


ఓ మంచిరోజు నిర్ణయించుకుని దాయమ్మ చందనని తీసుకుని రాజ్యం వదిలింది

* * * * * * * * * * *

రసన్ మనసు మనసులో లేదు

దాదాపు పిచ్చివాడిలా అయి పోయాడు అతనిలోని ప్రతి అణువు చందన పేరే స్మరిస్తోంది క్షణక్షణానికీ చందనని చూడాలన్న అతని కోరిక కొండలా పెరిగి పోతోంది

ఎంత వేడుకున్నా రాజావారు పని పూర్తయేదాకా పొలిమేరలు దాటడానికి వీల్లేదన్నారు దాదాపు అతన్నో బందీలా వుంచేశారు తల్లిదండ్రులని



చూడాలంటే వాళ్ళనే పిలిపిస్తున్నారు ఏం కావాలన్నా క్షణాల మీద అందేలా చూస్తున్నారు కానీ అతన్ని మాత్రం వూరు దాటనీయడం లేదు

రోజు రోజుకీ అతను మరీ నీరసించి పోతున్నాడు

యాంత్రికంగా పన్లు చేసుకు పోతున్నాడు

వేళపట్టున తిండి నిద్ర మానేశాడు

ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ శూన్యంలోకి చూస్తూ ఏదో లోకాల్లో వున్నట్టు గడప సాగాడు

ఇదంతా రాజా గారు గమనించక పోలేదు

గమనించిన దగ్గర్నించి అతన్ని పంపకూడదన్న నిర్ణయం మరింత బలపడింది

ఆరోజు మధ్యాహ్నం చిత్రీకరణ ముగించి భోజనమైనా చెయ్యకుండా అలయ మండపంలో పడుకుని మండపంలోని చిత్రాల్లోకి చూస్తున్నాడు ఏకాగ్రతతో

ఆ చిత్రాలన్నింటిలోనూ అతనికి చిన్నారి చందనే కనిపిస్తోంది

హఠాత్తుగా అతని ఏకాగ్రత చెదిరింది అతని కాళ్ళదగ్గర ఏదో పడ్డట్టు శబ్దమయింది

తృళ్ళిపడి లేచి కూర్చున్నాడు

అతని కాళ్ళకాస్త దూరంలో ఏదో పత్రంలా కనిపించింది చటుక్కున లేచి దాన్నందుకున్నాడు

ఓ చిన్న రాయిక్కట్టి విసిరా రెవరో ఆపత్రాన్ని ఓసారి చుట్టూ పరికించి చూశాడు

ఎవరూ కనిపించలేదు

అయోమయంగా ఆ పత్రాన్ని విప్పి చూశాడు

మరింత తెల్ల బోయాడు

అది ఓ వుత్తరం

అతని పేరే సంబోధించి రాశారెవరో

కంగారుగా దాన్ని చదివాడు అందులో ఇలా వుంది

రసన్!

సాయంత్రం సూర్యాస్తమయం లోగా ఒంటరిగా బయల్దేరి ఈశునది దగ్గరున్న పంపా వృక్షం దగ్గరికిరా! నువ్వు కోరింది లభిస్తుంది! అనుంది సంతకం లేదు

ఓసారి ఆ పత్రాన్ని తిప్పి తిప్పి చూశాడు

నేను కోరుకున్నది లభిస్తుందా? ఇక్కడ నేను కోరుకునేది కూడా వుందా? భారంగా నవ్వుకున్నాడు

అయితే ఇది ఎవర్రాశారు? అల్లరికి రాశారా? అనుకుంటూ ఓసారి లేచి పరిసరాలన్నీ చూశాడు

అంతా నిర్మానుష్యంగా వుంది

మరో సారి చదువుకున్నాడు ఆపత్రాన్ని

అతనికేం అంతు పట్టలేదు

పోనీ వెళ్ళి చూస్తే? అనుకున్నాడు

అవును! ఓసారి అక్కడికెళ్ళి చూసినంత మాత్రాన వచ్చే నష్టం ఏంలేదు! అనుకుని అక్కడికి వెళ్ళడానికే నిర్ణయించు కున్నాడు పత్రాన్ని జేబులో భద్రపరుచుకున్నాడు

ఎలాగో ఆపూట భోజనం అయిందనిపించాడు అతని ఆలోచనలు కాస్సేపు చందన ధ్యాసనించి తొలగి ఆ సాయంత్రం తనకి లభించబోయే వస్తువు మీదికి మళ్ళింది

ఈశునది నగరానిక్కాస్త దూరంగా వున్న ఓ అడవి మధ్యగా ప్రవహిస్తుంటుంది అక్కడ నరసంచారం అంతగా వుండదు అలా అని క్రూర జంతువులూ వుండవు కుందేళ్ళు లేళ్ళు లాటి చిరు జంతువులు స్వేచ్ఛగా తిరుగు తుంటాయి

అక్కడ ప్రకృతి రమణీయంగా వుంటుంది సూర్యాస్తమయం చూస్తుంటే మనసు తనువు అదోలా పులకిస్తుంది అడవంతా అందమైన పూలవృక్షాలతో సుమలతలతో ప్రతివారినీ ఏవో సుమధుర తీరాలకి కొనిపోతున్నట్టుంటుంది

రచయిత్రి జవాబులు



పద్మజావైదేహి, చీరాల

ప్ర : కావ్య నాయకి కల్పనలా, సుమధుర కావ్యంలా, సున్నిత ప్రణయంతో సాగే మీ నవలా కన్యక "మంజీర నాదం పరిశోధనాత్మకంగా ఎందుకు రూపొందించారు?

జ : మీ అందరికీ నచ్చాలని

ఎస్. కె. అలీమ్ జగిత్యాల

ప్ర : మీరు సస్పెన్స్ నవలలు రాస్తారు మరి పాఠకులకు సమాధానాలు మాత్రం సస్పెన్స్‌గా ఇవ్వరెందుకు?

జ : ష్! సస్పెన్స్!

ఎన్. ఎ. రాణి హెచ్ ఎ హరినాధ్ చిత్తూరు

ప్ర : ప్రేమ గొప్పదా సాహసం గొప్పదా? ఈ నవలలో మీరు దేనికి ప్రాముఖ్యం ఇచ్చారు?

జ : సాహసంతో కూడిన ప్రేమకి!

సి. హెచ్. రాణి మారుటూరు

ప్ర : క్షణం తీరిక లేకుండా రచనలు చేసే మీరు మా ప్రశ్నలకి సమాదానాలు ఇస్తున్నారంటే యు ఆర్ రియల్లీ గ్రేట్! (1) ఈ దేశం బాగుపడాలంటే ప్రతి పౌరుడూ ఏం చెయ్యాలి? (2) ప్రతిదీ జరగబోయే ముందే తెలిసిపోతే ఎలా వుంటుంది?

జ : మీ కాంప్లిమెంట్‌కి మెనీ థాంక్స్! (1) ప్రతి పౌరుడూ తమ విదులని సక్రమంగా నెరవేర్చాల! (2) జీవితం చప్పగా వుంటుంది

ప్రతాప్, దామర్‌గిద్ద

ప్ర : సాహిత్యానికి సమాజాన్ని మార్చే శక్తి వుందా?

జ : వుంది!

డి. మోహన్‌రావు వైజాగ్

ప్ర : మేము వుత్తమ ప్రశ్న వేస్తే మీరు బహుమతి ఇస్తారు. మరి మీరు వుత్తమ సమాదానం ఇస్తే మేమేం ఇవ్వాలి?

జ : అమూల్యమైయిన ఆదరాబిమానాలు!

జి. ప్రసాదరావు తిరుపతి

ప్ర : మీరు కలం పెట్టి సీరియల్ రాస్తున్నప్పుడు మన లోకంలో నే ఉంటారా?

జ : ఊఁహూ ఊహాలోకంలో ఒంటరిగా విహరిస్తుంటాను

ఉత్తమ ప్రశ్న

ఎ ఎస్ రాజశేఖర్ అనంతపురం

ప్ర సువర్ణాకన్నన్‌గారూ! సాహిత్యం ద్వారా ఎన్నో మంచి మార్పులు తీసుకు రావలసిన రచయితలే కొందరు ఆమె బ్రా హుక్స్ తీసింది లాంటి వాక్యాలతో శృంగారం పేరిట సెక్స్‌ని గుప్పించి రాస్తున్నారే అలాంటి రచయితలు యువత పెడదారి పట్టేందుకు బాద్యులు కారా?

జ అదెవరిక్కావాలి రాజశేఖర్‌గారూ! ప్రస్తుతం అలాంటి రచనలు హాట్ కేక్స్‌లా అమ్ముడవుతున్నాయి దారుణం ఏమిటంటే కొందరు రచయిత్రులు కూడా మగాళ్ళని మించి సెక్సు రాస్తున్నారు తమ రచనల్లో

డా జి సోమరాజు తణుకు ఎస్ సంపత్‌కుమార్ బాబు తోట ఎన్ వేణుగోపాల్ ముత్యంపేట

ప్ర దొంగతనాని కొచ్చిన రసన్ని చూసి ఆరేళ్ల రాకుమారిచందన వట్టాడిన తీరు. రసన్‌ని గండం నించి తప్పించిన విధానం చాలా బావున్నా ఆశ్చర్యంగా వుంది. అంత చిన్న పిల్ల అంత తెలివిగా వుండగలదా?

జ అయిదేళ్ళు నిండని పిల్లలు అంతకన్నా తెలివిగా మాట్లాడ్డం నాకు తెలుసు సంవత్సరం నిండకుండానే మా చిన్నిబాబు రవిసుదీర్ "చేత వెన్న ముద్ద పద్యం మొత్తం చెప్పాడంటే మీరు నమ్ముతారా?

టి రాదికాప్రసన్న చీరాల

ప్ర సువర్ణాకన్నన్‌గారూ! దెయ్యాలపై రచనలు చేస్తుంటారు కదా వాళ్ళు దెయ్యాలను చూసి ఉంటారా చూడకుండా ఎలా రాయగలరు?

జ చావుని గురించి రాయాలంటే చచ్చి మరీ రాయాలా?

బి శ్రీనివాసరావు అనకాపల్లి కె రేణుక, ఖరగ్‌పూర్, ఎమ్ జానకి దుర్గ ఏలూరు

ప్ర సువర్ణాకన్నన్‌గారూ! ఎలాంటి ప్రశ్న వేస్తే బహుమతి ఇస్తారు?

జ ఈ ప్రశ్న దాదాపు పాతిక పైగా రాశారు. ఈ ప్రశ్నకి మాత్రం బహుమతి రాదు దయచేసి ఇంక ఈ ప్రశ్న అడగవద్దని మనవి

రెడ్డి బవాని అల్లూరు

ప్ర మీరు నా అబిమాన రచయిత్రి! పొగడ్త కాదు. ఇది నగ్న సత్యం! మీ సంపాదక వర్గంలో సుమన' మాస పత్రిక వస్తుందన్నారు రాలేదేమండీ?

జ మీ అబిమానానికి థాంక్స్! నా సంపాదకీయంతో కాదు నా గౌరవ సంపాదకీయంలో! వచ్చేనెలదే ప్రస్తుతం మూడో ఇష్యూ రాబోతోంది

టి శశిధరకుమార్ తిరువూరు

ప్ర 1 సమాజంలో లోటుపాట్లని విమర్శిస్తూ రాసే రచయిత (త్రు)లు నిజాయితీగా నిర్మలంగా వుండాలని మేము కోరుకోవడంలో తప్పులేదు కదూ? 2 నేను వ్రాసే నవలలన్నీ వుత్తమమైనవే అని మీరు బావిస్తున్నారా?

జ 1 రచయిత (త్రు) లకే కాదు నిజాయితీ నిర్మలత్వం అందరికీ వుండాలి 2 లేదు! కానీ చెత్త" అని కూడా అనుకోవడం లేదు ▢

ఇంక రసన్ లాంటి చిత్రకారుని సంగతి చెప్పనే అక్కర్లేదు. అన్నం. నీళ్ళు పూర్తిగా మర్చిపోతారు ఆ అడివి సంగతి ఆ నది సంగతి విన్న రసన్ ఒకటి రెండుసార్లు వెళ్ళాడు అయితే అతని మనసు చందన దగ్గరుండడంతో ఎక్కువ ఆనందించ లేక పోయాడు ఇప్పుడీ పత్రం మూలంగా మళ్ళీ ఓసారి అడివిలోనికి వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు

ఆ సాయంత్రం పనులు త్వరత్వరగా ముగించుకుని ఒంటరిగా అడవికేసి బయల్దేరాడు

అడివిలో అలా నడుస్తూ ఈశునది దగ్గరికొచ్చి క్షణం ఆగాడు పంపావృక్షం కోసం వెతికాడు కనిపించలేదు మరోసారి కుతూహలంగా పరిసరాలు పరికించాడు

ఎవరూ కనిపించలేదు

పక్షుల రకరకాల అరుపులు తప్ప మరేశబ్దమూ వినిపించడం లేదు

మరి కాస్త ముందుకి నడిచాడు

నదిలోకి వాలిన బ్రహ్మాండమైన పంపావృక్షం కనిపించింది అయితే అక్కడా ఎవరూ లేరు

ఎవరో కొంటె తనానికి రాసుంటారు! అనుకున్నాడు రసన్ అయినా అక్కడి కొచ్చినందుకు బాదపడలేదు ఈ రూపేణా అయినా కొన్నేపు తన మనసులోని దిగులు మర్చి పోయి ఇక్కడి రమణీయదృశ్యాలు చూస్తూ గడపచ్చనుకున్నాడు

అలా అనుకుంటూనే పంపావృక్షం కింద కూర్చుని అస్తమ సూర్యుణ్ణి ఆరాధనగా చూస్తున్నాడు

ఏటిగాలి శరీరానికి చల్లగా తాకుతోంది

ఎందుకో చాలా రోజుల తర్వాత అతని మనసు ప్రశాంతంగా వున్నట్టనిపించింది

హఠాత్తుగా అతని కళ్ళు రెండు సున్నితమైన చేతులు మూశాయి

స్వప్న జగత్తులోంచి ఇవతలికొచ్చినట్ళు తృళ్ళిపడి తన కళ్ళు మూసిన రెండు చేతుల్ని మరింత సున్నితంగా తడివి చూశాడు

ఆ చేతుల తాలూకు కంకణాలు తగిలాయతని చేతులకి

ఎవరు? అన్నాడు వుద్వేగంగా

పాద మంజీర సవ్వడి మధురంగా వినిపించి అతనిగుండె జల్లుమంది

ఆ మంజీర ద్వని తన కళ్ళు మూసిందెవరో స్పష్టం చేసింది

అంతే! చివ్వున వెనక్కి తిరిగాడు

మంజీరనాదం

సన్న జాజులు కురిసినట్టు ముత్యాలు జాలువారుతున్నట్టు కిలకిల నవ్వుతూ కనిపించింది అతని ఆరాధ్య దేవత చందన

చటుక్కున ఆమె చిన్నారి చేతుల్ని ముద్దాడాడు రసన్ అతిసుకుమారంగా వున్న పాదాల్ని తెల్లని పాదాల మీద మిలమిల మెరుస్తూ ఆపాదాలని ఆశ్రయించడమే తన భాగ్యం అన్నట్టు అందాలు చిందిస్తున్న మంజీరాల మీదా వాలిపోయి ఆర్తిగా చుంబించాడు

రసన్! తన్మయత్వంగా అంది చందన

చందనా! నా చందనా? నువ్వేనా నా ఎదురుగా వున్నది? నీ చేతులేనా నాకళ్ళు మూసింది నమ్మలేక పోతున్నాను చందనా! లేచి ఆమెని కౌగిల్లోకి తీసుకుని ముద్దులతో ముంచెత్తేశాడతను

చందన కూడా అదే స్థితిలో వుంది

ఇద్దరికీ కదిలితే కలకరిగి పోతుందేమో అన్నంత హత్తుకు పోయారు

ఇద్దరూ అలా తన్మయావస్థలో కొంత సేపుండి పోయారు కొన్ని క్షణాల తర్వాత తేరుకుని దూరం జరిగారు

ఇద్దరికళ్ళూ నీళ్ళతో నిండుకున్నాయి

రసన్ బావున్నావా? అంది చందన అతని చేతిని తన చేతిలో వుంచుకుని నిమురుతూ

ఇలా వున్నాను చందనా! నువ్వెలావున్నావు? అన్నాడతను ఆరాధనగా ఆమె కళ్ళలోకి చూస్తూ చందన చెంపలు కెంపు లయాయి తల వాల్చేసి నిల్చుండి పోయింది

హఠాత్తుగా అమ్మాయిగారి పేరు పెట్టి పిల్చానన్న సంగతి గుర్తొచ్చి కంగారు పడిపోయాడు రసన్

అమ్మాయిగారూ! మీరెలా వచ్చారు? అన్నాడు మెల్లగా

మనసుంటే మార్గం లేక పోతుందా? నవ్వింది చందన

అదికాదమ్మాయి గారూ మీరు ఒంటరిగా

రసన్! మెల్లగా అంది చందన

ఊఁ!

'నన్ను చందనా! అనే పిలు! అదే ఎంతో మధురంగా ఉంది


కానీ

ఆలోచించకు రసన్! నీ నోట నాపేరు ఇంత మధురంగా వుంటుందని నాకిప్పుడే తెలిసింది అందుకే నన్ను చందనా అనేపిలు! తన్మయత్వంగా అంది చందన

రసన్ పొంగిపోయాడు

చేతులు చాచి సర్వం మరచి–

చందనా! అత్యంత అనురాగంతో పిల్చాడు



రసన్! నా రసన్!

మరుక్షణం చందన అతని కౌగిలిలో ఒదిగిపోయింది

రసన్ రక్తం ఉరకలు వేసింది

చందన తనువు పులకించి పోయింది

ఆర్తిగా అతన్ని పెనవేసుకు పోయింది

ప్రకృతి స్తంభించి పోయింది

దేవతలు తథాస్తు అన్నారు

అప్పుడే అంబర వీధిలోకి వస్తున్న రేరాజు వారిని చూసి ముసి ముసిగా నవ్వాడు

ఆ కనుచీకటిలో రెండు తనువులూ ఏకమయ్యాయి! జరగరానిదేదో జరిగి పోయింది!

కొంతసేపు తర్వాత ఆ తన్మయావస్థలోంచి ఇద్దరూ ఈ లోకంలో కొచ్చారు

రసన్ మొహం పాలిపోయింది

జరిగిందానికి సిగ్గుపడుతూ నిల్చున్నాడు

ఏయ్! ఎందుకా సిగ్గు? అల్లరిగా నవ్వింది చందన ఆమె కళ్ళు అదో రకమైన తృప్తితో తళతళలాడుతున్నాయి

మీకు మీకు కోపంగా లేదూ? బయంగా అన్నాడు రసన్

కోపమా? ఎందుకు?

అదే నేను మిమ్మల్ని

ఏం చేశావ్? మళ్ళీ కొంటెగా నవ్వింది చందన

లేదమ్మాయిగారూ! నేను తొందరపడ్డాను మీకు అన్యాయం చేశాను బాధగా అన్నాడు తను

అదిగో మళ్ళీ అమ్మాయిగారూ అంటున్నావ్?

అది కాదు చందనా

రసన్! మంచో చెడో జరిగి పోయింది దాన్ని గురించి ఆలోచించడం తప్పులు క్షమార్పణలు! లాంటి వంటే నాకు అసహ్యం! మనం ఒకరి కోసం ఒకరం ఆరాట పడ్డాం చేరువయ్యాం! ఈ అనుభవాన్ని మధురానుభవంగా హృదయంలో పదిల పరుచుకోవాలి గానీ ఏవేవో అనుకుంటూ మరేదో బాధపడుతూ కాలాన్ని వృధా చెయ్యకూడదు! ఎంతో అనుభవజ్ఞురాలిలా మాట్లాడుతున్న చందనని చూసి ఆశ్చర్యపోయాడు రసన్

చందనా! నువ్వు చాలా ఎదిగి పోయావ్? అన్నాడు

అవును ఎదిగిపోయాను కాబట్టే నీ కౌగిలిలో ఇలా కరిగి పోయాను! అల్లరిగా నవ్వింది చందన

అతనూ నవ్వాడు

చందనా! నువ్వు నువ్వెలా వచ్చావ్?

నీకోసమే! కష్టపడి వచ్చాను

రసన్ మొహం వెలిగి పోయింది

చటుక్కున కూర్చుని చందనని ఒడిలోకి తీసుకున్నాడు ప్రియుని ఒడిలో నిశ్చింతగా పడుకుని చెట్ల సందుల్లోంచి ఆకాశాన్ని చూస్తూ జరిగిందంతా చెప్పింది చందన

ఆమె సాహసానికి విస్తు పోయాడు రసన్

దాయమ్మ అభిమానానికి కళ్ళు చమర్చాయి తనకోసం చందన ప్రాణాలకి తెగించి వచ్చినందుకు ఒకవైపు ఆనందంగా వున్నా మళ్ళీ తనని విడిచి శాశ్వతంగా వెళ్ళిపోతుంది అన్న సంగతి గుర్తొచ్చి హృదయం చల్లబడి పోతోంది

చందా! ఆమె ముంగురులు సవరిస్తూ అన్నాడు

ఊఁ! అతనికళ్ళల్లోకి ఆరాధనగా చూస్తూ అంది చందన

నిజంగా నువ్వు వెళ్ళి పోవాలా?


తప్పదు రసన్?

నిన్నొదిలి నేనుండలేను చందా? ఆమె మొహాన్ని రెండు చేతుల్లోకి తీసుకుని పెదవుల మీద పెదవుల్ని ఆనిస్తూ ఆర్తిగా అన్నాడతను

నేను మాత్రం వుండగలనా?

అయితే నువ్వెళ్ళొద్దు!

అదెలా కుదురుతుంది?



భరతుని భ్రాతృభక్తి

దశరథ మహారాజు నలుగురు పుత్రుల లోనూ రామ, లక్ష్మణులకు సాహచర్యం ఎక్కువ. అలాగే భరత శత్రుఘ్నుల కున్నూ. అన్నదమ్ములు నలుగురికీ పరస్పరం గౌరవాభిమానాలు లేక పోలేదు. అయినా పలురీతి ప్రత్యేకత కానవస్తుంది. కారణం - కౌసల్య సుమిత్ర కిచ్చిన పాయస భాగం వల్ల, లక్ష్మణుడు జన్మించాడనీ, కైక, ఆమెకిచ్చిన పాయస భాగం వల్ల శత్రుఘ్నుడు జన్మించాడనీ చెప్పుకోవడం ఉన్నది.

భరతునికి శ్రీరాముని యెడ గల భక్తికి అవధిలేదు. రామ పట్టాభిషేకం జరప నిర్ణయించిన సమయంలో భరత శత్రుఘ్నులు అయోధ్యలో లేరు. మేనమామ యింటికి బరతుడు వెళ్ళగా శత్రుఘ్నుడతని వెంట వెళ్ళాడు బరతుడు అయోధ్యలోనే ఉంటే - రామాయణ కథ మరో రీతిగా ఉండేది బరతుడెంత మాత్రం రాజ్యాన్ని స్వీకరించి ఉండడు

బరతునికి రాజ్యాదికారం కోరుతూ కైక రాముణ్ణి 14 ఏళ్ళు వనవాసానికి పంపడంలో కారణం ఉన్నది రాముడు ఆ రాజ్యంలోనే ఉంటే ప్రజలు తిరుగుబాటు చేసి బరతుణ్ణి సింహాసనం నుండి దింపి రాముణ్ణి ఎక్కించవచ్చును అందువల్ల ఆ రెండు వరాలూ రాజు ఇచ్చేటట్లు చేసింది అయోధ్యకు వచ్చిన భరతుడు అంతా తెలుసుకొని, అన్నగారిని ఎలాగైనా తీసుకుని వచ్చి అధికారం స్వీకరింప జేయాలనే పట్టుదలతో చిత్రకూటానికి వెళ్ళి రాముణ్ణి పెక్కు విదాల ప్రార్థించాడు తనకు తండ్రి ఇచ్చిన రాజ్యాన్ని తాను శ్రీరామునికి ఇస్తున్నట్లు చెప్పాడు తండ్రి ఆనతిని తాను వనవాసంచేసి, వచ్చిన తర్వాత అధికారం స్వీకరిస్తానని నచ్చ చెప్పి బరతుని కోరికపై తన పాదుకల నిచ్చి పంపి వేశాడు రాముడు లేని అయోధ్యలో ప్రవేశించనని బరతుడు నందిగ్రామంలోనే ఉండి రామ పాదుకలు సింహాసనంపై ఉంచి రాజ్య వ్యవహారాలు చూసుకునేవాడు 14 ఏళ్ళు ఎప్పుడు పూర్తి అవుతాయా? రాముడెప్పుడు వస్తాడా! అని రోజులు లెక్క పెడుతూ ఉండేవాడు.

తాను కూడా రామునితో పాటు వనవాసం చేస్తానని అంటే- "నువ్వు లేకపోతే రాజ్యం అరాజకమై పోతుం దని నచ్చచెప్పి బరతుణ్ణి సముదాయించి పంపుట రామునికి కష్టసాధ్యమే అయింది అన్న ఆజ్ఞను బరతుడు తిరస్కరించ లేక పోయాడు

14 ఏండ్ల గడువు ముగిసిన వెంటనే శ్రీరాముడు రాకున్న యెడల తాను ప్రాణ త్యాగం చెయ్య గలనని బరతుడు దృఢసంకల్పంతో ఉండడం శ్రీరామున కిన్నీ తెలియును

దీనిని బట్టి బరతుని భ్రాతృబక్తి యెట్టిదో స్పష్టంగా తెలుస్తూనే ఉన్నది

–బులుసు వేంకటరమణయ్య

ఎందుక్కూడదరదు! దాయమ్మని పంపెయ్యి!

ఉఁహు! దాయమ్మకి నేను ప్రమాణం చేశాను నీదగ్గర శలవు తీసుకుని తనతో వచ్చేస్తానని! నా మాట మీద నమ్మకం వుండే తను ప్రాణాలకి తెగించి ఇంత సాహసం చేసింది అంది చందన

కానీ చందా! ఇప్పుడు నువ్వెళ్ళిపోతే నేను బ్రతకను! ఈ లోకంనుంచే వెళ్ళి పోతాను అతని కళ్ళనించి నీళ్ళు బొట్లు బొట్లుగా జారి ఆమె నుదిటిమీద పడుతున్నాయి చందనక్కూడా దుఃఖం వచ్చింది

ఎంతో సేపు ఇద్దరూ అలా ఏడుస్తూండి పోయారు

తర్వాత తమాయించుకుని ఒకర్నొకరు ఓదార్చుకున్నారు

గతాన్ని నెమరు వేసుకున్నారు

నవ్వుకున్నారు బాధపడ్డారు!

చివరికి దాయమ్మ కిచ్చిన మాట ప్రకారం ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకుని విడిపోవాలనుకున్నారు

చందనా! ఇంకా ఇక్కడ ఎన్నాళ్ళుంటావ్? దీనంగా అడిగాడు రసన్

అద్ది దాయమ్మ దయమీద ఆధారపడి వుంటుంది! అతని తలలో చెయ్యిపెట్టి జుట్టు చెరుపుతూ అంది చందన

మళ్ళీ ఇంక జీవితంలో కలవం కదూ?

ఉఁహూఁ!

చందా! ఆ వూహే భరించ లేక పోతున్నాను చందా! ఆమెని గుండెలకి హత్తుకుంటూ అన్నాడతను

నిజమే! మనలాంటి దురదృష్టం పగవాళ్ళక్కూడా కలక్కూడదు కాని దాయమ్మ సహాయం లేకపోతే మనం ఈ మాత్రం కూడా కలుసుకునే వాళ్ళం కాదు నిజానికి ఇది ఎంత సాహసమో తెలుసా? నాకోసం నా మీదున్న ప్రేమకోసం తన ప్రాణాన్నే పణంగా పెట్టింది దాయమ్మ! అంది చందన దాయమ్మ పట్ల కృతజ్ఞత ఆమె మాటల్లో స్పష్టంగా కనిపించింది

నిజమే! ఎన్ని జన్మలెత్తినా ఆమె రుణం తీరదు అన్నాడతను

ఇంక లేద్దాం రసన్! చాలా సేపయింది! దాయమ్మ నాకోసం చూస్తూంటుంది! అంటూ లేచింది చందన అతనూ లేచాడు

ఇంక విడిపోవాలి అనుకుని ఇద్దరూ చేతులు పట్టుకుని నాలుగడుగులు వేశారు

ఆచేతులు విడిపించుకోవాలని ఇద్దరూ అనుకుంటూనే మరింత బిగించి పట్టుకున్నారు

ఇప్పుడు విడి పోవడమే ఇంత కష్టంగా వుంటే రేపు శాశ్వతంగా ఎలా విడి పోగలం? అన్న ప్రశ్న ఇద్దరినీ భయ భ్రాంతుల్ని చేసేస్తోంది

అలా విడవలేక విడవలేకనే విడుస్తున్నట్లు మౌనంగా తిరుగుముఖం పట్టారు

(ఇంకా ఉంది)

సినిమా విశేషాలు

శోభన్, కోడి రామకృష్ణలతో రాఘవేంద్ర సినీ క్రియేషన్స్ చిత్రం

"పుట్టినప్పటి బాధ్యత ఒకటైతే, పరిస్థితుల ప్రాబల్యంవల్ల మరో బాధ్యత ఎదురైంది. ఈ రెండిటి మధ్య ఉత్పన్నమయ్యే సంఘర్షణలతో కథానాయకుడి జీవితం ఎలా మలుపు తిరుగుతుందనే అంశంతో పల్లెటూరు, బస్తీ నేపథ్యంలో అల్లబడిన కథ" అన్నారు కోడి రామకృష్ణ. ఆయన కథ, స్క్రీన్‌ప్లే సమకూర్చి దర్శకత్వం వహించే రాఘవేంద్ర సినీ క్రియేషన్స్ వారి ఫై చిత్రంలో శోభన్‌బాబు, రాధ, సత్యనారాయణ, గొల్లపూడి మారుతీరావు, రాజా, హరిప్రసాద్, రాళ్ళపల్లి, ఏచూరి, పూర్ణిమ, అన్నపూర్ణ, వై. విజయ వగైరా నటవర్గం. గణేశ్‌పాత్రో మాటలు, రాజ్‌కోటి సంగీతం, వి. సురేష్ ఛాయ, కళాధర్ శిల్పం, రామానుజం సంయుక్త దర్శకత్వం, జనార్ధనరెడ్డి సహకార దర్శకత్వం, గాడి సత్యం ప్రొడక్షన్, వేణు నిర్వహణ, కె. సత్యం కూర్పుతో ఈ చిత్రాన్ని నిర్మించే కందేపి సత్యనారాయణ "సెప్టెంబర్ 25 నుంచి 30 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది. తదుపరి షెడ్యూల్స్ అక్టోబరు, నవంబరు నెలల్లో" అన్నారు.



"ఇంద్రధనుస్సు"లో రాజశేఖర్, జీవిత



"తాతయ్య కంకణం"లో జె. వి. సోమయాజులు, రో

"స్టేషన్‌మాస్టర్"లో కూర్మావతారం కష్టాలు

కూర్మావతారం (సుత్తి వీరభద్రరావు)కు విసుక్కోపం వచ్చింది. "వెధవ కరెంటు- వెధవ కరెంటు... గంటకి నాలుగు సార్లు పోతుంది. అదేంటంటే- అమెరికాలో జలపాతం ఎండిపోయింది- అందుకని కరెంటు లేదంటారు. ఛీఛీ: ప్రతీదానికీ ఎవరో ఒకళ్ళ మీద ఆధారపడాల్సివస్తోంది. ఛీ-ఛీ!"

ఇంతలో కూతురు రాణి (అశ్విని) వచ్చింది "గుడ్‌మార్నింగ్ డాడీ!" అంటూ.

"ఏం గుడ్‌మార్నింగమ్మా? రాత్రంతా చలి- ఎప్పుడు తెల్లవారుతుందా అని చూస్తే, ప్రొద్దున్నే మండిపోయే ఎండ! ఎలా చావను?" అని కూర్మావతారం అంటూండగా కరెంట్ వచ్చింది. 'అయ్యో! ఆపు ఆపు ఆ ఫాన్‌ను. వెధవ కరెంటు- పుస్తకాలు, పేపర్లు, కుర్చీలు, బల్లలు ఎగిరిపోయేంత స్పీడా!"

"నేను కాలేజీకి వెళ్ళొస్తా, నాన్నా!"

"ఆగు! నువ్విలా పొద్దున్నే కాలేజీకి వెళ్ళి

జి.వి.జి.




సాయంత్రానికి వస్తూంటే. నీతో మాట్లాడాలంటే ఎలా? ఇదిగో పెళ్ళికొడుకు ఫోటో చూసి నీ నిర్ణయం చెప్పు" అన్నాడు ఫోటోను చూపిస్తూ కూర్మావతారం.

"సారీ, నాన్నా! చదువు పూర్తయ్యాక మనం వివరంగా మాట్లాడుకుందాం. అంత వరకు నన్ను ఇబ్బంది పెట్టకండి." అంటూ రాణి వెళ్ళిపోయింది.

కూర్మావతారం నెత్తి బాదుకున్నాడు.

ఇద్దరు యువకులను ఆదరించి, వాళ్ల అభివృద్ధి కాంక్షించే ఉదాత్తమైన స్టేషన్‌మాస్టర్ పాత్రలో రావుగోపాలరావు నటిస్తూ సమర్పించే ఆర్. జె. ఆర్. ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో రాజేంద్రప్రసాద్, అశ్విని, డాక్టర్ రాజశేఖర్, జీవిత, అన్నపూర్ణ, వేలు, వీరభద్రరావు, రాళ్ళపల్లి, మల్లికార్జునరావు, చిట్టిబాబు; సాక్షిరంగారావు, రాళ్ళబండి, చిడతల అప్పారావు, మాలి పాత్రధారులు. గణేష్‌పాత్రో, మాటలు, చక్రవర్తి సంగీతం, విజయ్ ఛాయ, రాజు శిల్పం, కమల్‌తేజ్ సంయుక్త దర్శకత్వం, వి. ఆర్. ప్రతాప్– వెంకట్ సహకార దర్శకత్వం, బుజ్జి సహాయ దర్శకత్వం, తాతా సురేష్ కూర్పు, కె. జయరామారావు నిర్మాణ సారథ్యంతో ఎస్. అంబరీష్




"భామాకలాపం"లో రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ

నిర్మిస్తున్న ఈ చిత్రానికి కోడి రామకృష్ణ దర్శకుడు. అరకులోయలో మూడు పాటల చిత్రీకరణతో షూటింగ్ పూర్తయింది.

"కృష్ణగారి అబ్బాయి" రమేష్


రమేష్ నటించే సముద్రాల మూవీస్ వారి చిత్రం పేరు "కృష్ణగారి అబ్బాయి". రమేష్ ద్విపాత్రలు చక్కగా నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 20 నుంచి పదిహేను రోజుల పాటు మొదటి షెడ్యూల్. ఆ తర్వాత జనవరివరకు ప్రతి నెలా పది రోజుల షెడ్యూల్‌తో మొత్తం షూటింగ్ పూర్తవుతుంది" అన్నారు వి. మధుసూదనరావు. ఈయన దర్శకత్వంలో కె. ఎల్. చౌదరి సమర్పించే పై చిత్రంలో సీతా, గౌతమి, కోట శ్రీనివాసరావు, గిరిబాబు, శుభలేఖ సుధాకర్ ఇతర పాత్రధారులు. టి. సాయినాథ్ కథ, మాటలు సమకూర్చారు. వేటూరి గీతాలు. చక్రవర్తి సంగీతం. వి. ఎస్. సుందరం ఛాయ, తీలాకృష్ణ శిల్పం, రఘు నృత్యాలు, ఎం. కులశేఖర రెడ్డి సహకార దర్శకత్వం, రామారావు–సాయిరత్న ప్రొడక్షన్, డి. వెంకటరత్నం కూర్పు, డి. జె. రెడ్డి నిర్వహణతో దొరైరాజు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. జె. ఎం. రావు, దువ్వూరు రమణారెడ్డి సహ నిర్మాతలు. సముద్రాల జయరాజ్ నిర్మాత.



స్త్రీ మనోభావాలకు అందమైన భాషలు ఎన్నెన్నో.
అందులో విమల్ ఒకటి.



చీరలు



ఇటీవల నెల్లూరులో జరిగిన అక్కినేని జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ రాజగోపాలనాయుడు (ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్) నుంచి శ్రీ జి ప్రసన్నకుమార్ (మిర్యాలగూడ) మధుర గాయకుని అవార్డును ఎనీ నటి మోవాని నుంచి శ్రీ రామవేంద్రరావు (నెల్లూరు) నాట్యరాజ అవార్డును శ్రీమతి డి ఎ వాణి (మద్రాసు) మధురగాయిని అవార్డును అందుకుంటున్న దృశ్యం నెప్పా సుందర రామిరెడ్డిని కూడా చిత్రంలో చూడవచ్చు

సినిమా

బాలకృష్ణతో కృష్ణచిత్ర వారి 'ఇన్‌స్పెక్టర్ ప్రతాప్'

నీతి నిజాయితీ న్యాయం చట్టం సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండాలనే ధ్యేయం గల పోలీసు అధికారి సమాజంలో జరిగే అవినీతిని అన్యాయాలను అరికట్టడానికి ప్రయత్నిస్తే ఎదురయ్యే ఇక్కట్లు చివరికి వాటినెలా అధిగమించాడనే విలక్షణమైన ఇతివృత్తం అన్నారు ముత్యాల సుబ్బయ్య ఈయన దర్శకత్వంలో వై అనిల్‌బాబు నిర్మిస్తున్న కృష్ణ చిత్ర వారి పై చిత్రంలో బాలకృష్ణ విజయశాంతి శరత్‌బాబు సత్యనారాయణ గిరిబాబు గొల్లపూడి మారుతీరావు వేలు రాళ్ళపల్లి చలపతిరావు నర్రా విద్యాసాగర్ సాయికుమార్ గరగ చిట్టిబాబు శ్రీవిద్య వై విజయ జయశీల గాయత్రి నటిస్తున్నారు ఎం వి ఎస్ హరనాదరావు మాటలు వేటూరి పాటలు చక్రవర్తి సంగీతం నందమూరి మోహనకృష్ణ చాయ రఘు నృత్యాలు సోమనాద్ శిల్పం యోగి సంయుక్త దర్శకత్వం కె గంగాదరరావు– వై మోహన్‌ప్రసాద్– సత్యం ప్రొడక్షన్ వై చిన్నబ్బాయి నిర్వహణతో వై హరికృష్ణ నిర్మాణ సారధ్యం వహిస్తున్నారు

కె విశ్వనాద్ దర్శకత్వంలో వెంకటేష్, బానుప్రియ

సాంప్రదాయ సిద్ధమైన సరస్వతి కళల వల్ల ప్రయోజనం లేదని చెప్పినా– వాటిపైనే కళాకారులు దృష్టినంతా కేంద్రీకరించి ఆ సాంప్రదాయ సిద్ధమైన కళలకే అంకితమైపోతే వారు పొందే అనిర్వచనీయమైన ఆనందానికి అద్దం పట్టే కధ మన దేశానికి వచ్చి ఒడిస్సి మణిపురి లాంటి శాస్త్రీయ నృత్యాలను క్షుణ్ణంగా అభ్యసించిన శరన్‌లోవేస్ అనే అమెరికన్ యువతి ఒక ముఖ్య పాత్ర ధరిస్తుంది విజయదశమి రోజున విశాఖపట్నంలో షూటింగ్ ప్రారంభిచాం జనవరికి పూర్తవుతుంది అన్నారు కె విశ్వనాద్ ఈయన దర్శకత్వంలో కె ఎస్ రామారావు సమర్పించే బానూ ఆర్ట్ క్రియేషన్స్ వారి చిత్రంలో వెంకటేష్ బానుప్రియ నాయకా నాయికలు టి సాయినాద్ మాటలు సీతారామశాస్త్రి పాటలు ఇళయరాజా సంగీతం లోక్‌సింగ్ చాయ శేషు నృత్యాలు నండూరి విజయ్ సహకార దర్శకత్వం అరుణ్‌శిల్పం జగ్గారావు– రాజగోపాల్– శేఖర్ ప్రొడక్షన్ జి జి కృష్ణారావు కూర్పుతో చనమోలు వెంకట అప్పారావు నిర్మాత మార్చి విడుదల

మా చిత్రాన్ని మీ హాల్లో వంద రోజులు ఆడిస్తే మీకు ఆటగాడు' అని బిరుదు ఇచ్చి సన్మానం చేస్తాం!



కె రంగారావు దర్శకత్వంలో ఇంద్ర దనుస్సు

నెరకుట్టి – అనే విజయవంతమైన మలయాళ చిత్రం మాతృక రెండు షెడ్యూల్స్‌గా హైదరాబాద్‌లో 37 రోజుల్లో షూటింగ్ ముగించాం నవంబర్ విడుదల అన్నారు కె రంగారావు ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో వి శ్రీనివాసరావు నిర్మించిన వి ఎస్ ఆర్ట్ మూవీస్ వారి పై చిత్రంలో డాక్టర్ రాజశేఖర్ జీవిత చిత్ర మేనక మల్లికార్జునరావు నవనటుడు రమేష్‌బాబు పాల్గొన్నారు ఆత్రేయ సంబాషణలకర్త రాజ్– కోటి స్వరకల్పనలో ఆత్రేయ గురుచరణ్ గీతాలు రాశారు ఎం వి రఘు చాయ సూర్యకుమార్ శిల్పం శివశంకర్ నృత్యాలు ఎస్ శివ సహకార దర్శకత్వం కె బాబూరావు కూర్పుతో ఎస్ దశరధ సమర్పించే ఈ చిత్రానికి జి బిక్షపతి సహనిర్మాత


గోపీకృష్ణా మూవీస్ కొత్త చిత్రాలు

మా ఇంటి మహరాజు అనంతరం అక్టోబర్ నవంబర్‌లలో జరిగే షెడ్యూల్స్‌తో పూర్తయ్యే కొత్త చిత్రానికి ఊర్‌కావలన్ అనే తమిళ హిట్ చిత్రం మాతృక తదుపరి బారీ చిత్రానికి కె రాఘవేంద్రరావు దర్శకుడని నిర్మాత యు వి సూర్యనారాయణ రాజు తెలిపారు

శ్రీకనకమాలక్ష్మీ రికార్డింగ్ డాన్స్

ఇదొక విలక్షణమైన ప్రణయగాథ నవంబర్ 15 నుంచి రాజమండ్రి రాజోలు పరిసరాలలో ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు వంశీ ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో శ్రీతేజా ఆర్ట్ మూవీస్ అదినేతలు విజయకుమార్ రెడ్డి రమేష్ రెడ్డి నిర్మించే పై చిత్రంలో నరేష్ మాధురి నాయకా నాయికలు తనికెళ్ళ భరణి సంబాషణలు ఇళయరాజా సంగీతంతో వేమూరి సత్యనారాయణ ప్రొడక్షన్ డిజైనర్

(74వ పేజీ చూడండి)



శత చిత్ర నటి సుమలత సమాధానాలు!

చామర్తి కృష్ణవేణి, పెదపాడు

ప్ర : సుఖం, సంతోషం, ఆనందం– ఈ మూడిటిలో నీ తేడా లేమిటి?

జ : తలనొప్పి తగ్గిపోతే సుఖం. నటించిన చిత్రం విజయవంతమైతే సంతోషం అప్పుల వద్ద నుంచి ఉత్తరం వస్తే ఆనందం

కె జానకి నరసాపురం

ప్ర మిత్రశ్రీ? నా ప్రశ్న చిత్రమా?

జ ఇదినాకు పరీక్షా పత్రమా? లేక ఏదో ఒక ప్రశ్న పంపాలని మీ ఆత్రమా లేక తాపత్రయమా?

కటకం శేషావతారం భీమునిపట్నం

ప్ర మనదేశంలో బీడుగా ఉన్న ప్రతి అంగుళమూ సారవంతమై పండిన రోజున

జ రాజకీయవేత్తల ఉపన్యాసాలు మన కడుపులు నింపుతాయి

బద్రి రామారావు కాశీపేట

ప్ర లతగారూ? కుక్కతోక ఆడిస్తుంది మరి, మనుషులు ?

జ పళ్ళు ఇకిలిస్తారు

కె జమున హైదరాబాద్

ప్ర కొన్ని డబ్బింగు చిత్రముల పేర్లు ఎంత దారుణముగా ఉంటున్నాయండీ?

జ దారుణం లో మీరు దా కు ఒత్తు కూడా చేర్చారు ఇది మరీ దారుణం?

ఎ కె ప్రభాకర్ భీమడోలు

ప్ర మానవుడు చనిపోయాక ఏమౌతాడు?

జ ఏ మరణించిన మానవుడో తిరిగివచ్చి చెప్పే వరకు గాని ఏ విషయమూ తెలీదు

మార్కు బాపన్నశాస్త్రి కాశీపేట

ప్ర ముగ్గురు నలుగురు ఎల్లలకు మించి అదనంగా సంతానం ఉన్న కుటుంబాలకు ప్రతి శిశువు జన్మించినప్పుడూ పన్ను విధిస్తే ?

జ ప్రమాద బరితులకు సహాయం చేయాలిగాని పన్నులు విదించడమా?

ఎస్ భక్తవత్సలం టిక్కలి

ప్ర ఒక చిత్రమును నిర్మించుటకు కథ అవసరమా స్క్రీన్‌ప్లే అవసరమా?

జ కథ కాకుండా స్క్రీన్‌ప్లే తయారు కాలేదు స్క్రీన్‌ప్లే లేకుండా కథ తెరకెక్కలేదు

సి. జ్యోతి తిమ్మంచెర్ల

ప్ర యువతీయువకులు బవిష్యత్తు గురించి ఎప్పుడు ఆలోచిస్తారు?

జ యువతులు తమకు వివాహం జరిగే వరకు యువకులు తమకు వివాహమైనది లగాయతు

శ్రీమతి ఉషావాసుదేవరావు బొంబాయి

ప్ర దాదాపు నలభై ఐదేళ్ళ తర్వాత పురుషులకు చాదస్తం వస్తుందట సాధారణంగా మరి స్త్రీలు ఏవయస్సులో చాదస్తురాండ్రవుతారో మీకు తెలుసా?

జ : మీ వయస్సెంతో తెలిపారు కాదు.

గుణపూరు దర్గాప్రసాద్ బొబ్బిలి

ప్ర తాండ్ర పాపారాయుడు లో మీరు చనిపోయినప్పుడు ఎంతో బాద పడ్తున్నానింకా?

జ ఇక బాద పడకండి నేను సజీవంగానే ఉన్నాను

జి సూర్యనారాయణ నౌపడా

ప్ర మానవుడు తన జీవితంలో సాధించలేనిదేమిటి?

జ పగటి కల

ఇ సుందరి గణపవరం

ప్ర గాలిలో పెట్టిన జ్యోతిరెపరెపలాడుతూంటే మన చేతిని అడ్డుగా ఉంచి ఆరిపోకుండా చూస్తాము కాని బాధలతో అలమటించే ఆత్మాజ్యోతికి ఏది అడ్డు?

జ మనోస్థయిర్యం

మోసా రాఘవరావు యానాం

ప్ర సదా అసత్యములాడే అబద్ధాల కోరుకి తగిన శిక్షఏమిటి?

జ అతను నిజం చెప్పినా నమ్మకపోవడమే

జి సుగుణమణి కరీంనగర్

ప్ర అసలింతకీ వదంతులను కొందరెలా వ్యాప్తి చేస్తుంటారు సుమలతగారూ?

జ మీకు తెలీదేమిటీ? ఐతే తెలియక పోవడమే మంచిది లెండి

పంతుల ఆంజనేయ శర్మ విజయనగరం

ప్ర భక్తి శక్తి యుక్తి ముక్తి రక్తి ఏది అవసరమో కాస్త సెలవిస్తారా?

జ ముక్తి

గమనిక

ఈ వారం ఉత్తమ ప్రశ్న గా ఏదీ ఎంపిక కాలేదు. –సం.

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సుమలత సమాధానాలు

ప్రశ్న...

....

....

పంపినవారి పేరు...

పూర్తి చిరునామా

1987 దీపావళి కథల పోటీలో రు.700/-లు బహుమతి పొందిన కథ

ఫలితాలు

"సైలెన్స్...

అల్లరి చేయకుండా ఎవరి సీట్లలో వాళ్ళు కూచోండి" కోపంగా అంటూ అప్పుడే లోపలికొచ్చారు విశ్వనాథం మేష్టారు.

ఆయన అరుపుకి పిల్లలందరూ బిక్కు బిక్కుమంటూ వెళ్ళి ఎవరి సీట్లలో వాళ్ళు కూలబడ్డారు ఒకరి నొకరు తోసుకుంటూ

విశ్వనాథంగారు సంచీలోంచి ఆన్సర్ పేపర్ల కట్ట బయటకు తీసి, ముందున్న టేబిలు మీదుంచి, కుర్చీలో వెనక్కి జారగిలబడి కూర్చున్నారు

ఆయన కళ్ళ కింది చీకటి నీడలు వయోభారాన్ని గుర్తు చేస్తున్నాయ్

జీవితంలో ప్రతి మజిలీకి అలసిపోయినట్టు ముఖం మీద మడతలు స్పష్టం చేస్తున్నాయి అలసటగా ఓ లిప్తపాటు ఆయన కళ్ళు మూతపడ్డాయ్

అటువంటి అదను కోసమే ఎదురు చూస్తున్న క్లాసు పిల్లలందరూ మళ్ళీ గుస గుసలు మొదలెట్టారు ఎవరెవరికి ఏ ర్యాంకు వచ్చిందో ఇంకాసేపట్లో వినబోతున్నామనే ఆత్రుత పిల్లల ముఖాల్లో స్పష్టంగా కనబడుతోంది అయినా కొంతమందిలో నిర్లక్ష్యం కొంతమంది తమలో తామే నవ్వుకుంటున్నారు ఒకళ్ళని ఒకళ్ళు తోసుకుని కుమ్ము లాడుకుంటున్నారు

క్లాసు రూములో మళ్ళీ అలజడి

అది గమనించిన మేష్టారు మెల్లగా కుర్చీలోంచి లేచి డస్టరుతో బల్లమీద కొట్టి 'సైలెన్స్!' ఎవరైనా అల్లరి చేస్తే దెబ్బలు పడతాయ్ జాగ్రత్త



హెచ్చరించారు

పిల్లలందరూ కిమ్మనకుండా కూర్చున్నారు

అంతసేపూ పిల్లల అల్లరితో రొణగొణ ధ్వనితో గందరగోళంగా వున్న క్లాసులో నిశ్శబ్దం ఆవరించింది

మేష్టారు బల్ల మీదున్న పేపర్ల కట్ట ఊడదీశారు క్లాసంతటినీ ఒక్కసారి పరికించి చూశారు ఆయన చూపులో ఓ విచిత్రమైన గంభీరత చోటు చేసుకుంది

అబ్బాయిలూ!

ఆ పిలుపుకి పిల్లలందరూ ఒక్కసారిగా ఆయన వంక చూశారు

ఒక్క నాగభూషణం తప్పించి మిగతా వారందరూ పాసయ్యారు

నాగభూషణం అనే కుర్రవాడు ఉలిక్కి పడినట్లుగా చూశాడు

మిగతా పిల్లలంతా పాసయిన ఆనందంతో ఓ అంటూ అరిచారు

సైలెన్స్!

మళ్ళీ నిశ్శబ్దం

ఈసారి ఫస్టు ర్యాంక్ ఎవరికొచ్చిందో తెలుసా?

బాగా చదివే అతి కొద్దిమంది ఎల్లలు ఆదుర్దాగా చూశారు ఆయన వంక మధ్యస్థంగా చదివే ఎల్లలు ఉత్సుకతతో చూడసాగారు ఓ మోస్తరుగా చదివేవాళ్ళు మాత్రం నిర్లిప్తంగా చూడసాగారు

సమాధానంగా ఆయన చూపులు తిన్నగా మూడో బెంచీలో కూర్చున్న విద్యార్థుల వైపు మళ్లాయి

ప్రతి చర్యగా పిల్లలందరూ అటు తిరిగి చూశారు

వెంటనే విశ్వనాథంగారు చిన్నగా నవ్వుతూ రమేష్ లేచి నిలబడు బాయనా అన్నారు

రమేష్ తన సీట్లో లేచి నిలబడ్డాడు కాస్త కంగారు కొంత సంభ్రమంగానూ

ఈ సంవత్సరం కూడా ఫస్ట్ ర్యాంకు నీకే వచ్చింది బాబూ!

ఆ పిల్లవాడి ముఖం ఆనందంతో వెలిగిపోయింది

శ్రద్ధగా చదువుకున్నందుకు నీ కృషి ఫలించింది! మే గాడ్ బ్లెస్ యూ అని దీవించారు

కృతజ్ఞతా పూర్వకంగా రమేష్ మేష్టారి వద్దకు వచ్చి ఆయనకు నమస్కరించి వెళ్ళి తన సీట్లో కూచున్నాడు

"రెండు మూడు ర్యాంకులు శరత్ సురేష్‌లకు వచ్చాయి

వాళ్ళిద్దరూ కూడా వెళ్ళి మేష్టారి ఆశీస్సులు అందుకున్నారు

మిగతా వాళ్ళందరూ సాధారణంగా పాస్ అయ్యారు మీరంతా ఇంకా బాగా చదవాలి వచ్చే సంవత్సరమయినా కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోండి అంటూ విశ్వనాథంగారు మెల్లగా నడిచి వచ్చి ముందున్న బెంచీకి ఆనుకొని నిలబడి భూషణాన్ని తన దగ్గరకు రమ్మనమని చేత్తో సైగ చేశారు

ఈ క్లాసులో తనొక్కడే తప్పానని గిల్టీగా ఫీలవుతున్న భూషణం అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చి ఆయన ఎదుట నిలబడ్డాడు

చూడు బాబూ! నువ్వు మొదటి నుంచీ చదువులో బాగా వెనకబడి వుంటున్నావు ఎన్నిమార్లు చెప్పినా చదవకుండా నా మాట పెడచెవిన పెట్టావు బాగా చదువుకుంటే నువ్వే వృద్ధిలోకి వస్తావు. లేకుంటే మధ్యలోనే ఆపేసి అతన్ని మరింత దగ్గరగా తీసుకున్నారు వెన్ను తడతూ వచ్చే సంవత్సరమయినా జాగ్రత్త పడాలి సుమా అని హితవు చెప్పారు

అది విన్న తర్వాత భూషణం దిగులుగా వెనక్కి వెళ్ళి తన సీట్లో కూర్చున్నాడు

ఇంతకాలం మీరందరూ నాతో చాలా సన్నిహితంగా వున్నారు అయితే మీలో కొందరు నా మంచితనాన్ని అలుసుగా తీసుకున్నారు మిగతా మేష్టర్లంటే మీకు హడల్ తప్పు చేస్తే వారంతా తీవ్రంగా దండిస్తారు కదా! మరి నేనలా చేయను అది నాకిష్టం వుండదు ఏదయినా మనంతట మనం తెలుసుకోవాలి అందుకే నేను మీ మాటల్ని చేతల్ని భరించాను మిమ్మల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆశించాను నేను ఆశించిన విధంగా మంచి అబ్బాయిలుగా రూపొందారని భావిస్తున్నాను ఇంకో విషయం స్కూలు చదువులయి పోయి పై చదువులకెళ్తే అక్కడా వాతావరణం ఇలాగే వుంటుందనుకోకండి పొరబడతారు జాగ్రత్త

ఆయన చెప్పేది ఎల్లలందరూ శ్రద్ధగా వింటున్నారు

ఇకపోతే నా స్వవిషయానికొస్తాను ఇదే చివరి క్లాసు నాకు మళ్ళీ మిమ్మల్ని కలుసుకొనే భాగ్యం ఎప్పటికో మీకందరికీ తెలుసు నేను ఈ రోజే రిటైర్ అయిపోతున్నానని

ఆ మాట అనేటప్పుడు ఆయన కంఠంలో రవ్వంత జీర

మిమ్మల్ని వదిలి వెళ్లాలంటే బెంగగానే వుంది అయినా తప్పదు కదా మరి నా బిడ్డల్ని ఎంతగా ప్రేమించానో మిమ్మల్ని కూడా అంతగానే అభిమానించాను మీతో నా అనుభవం అనుపమానం ఎప్పటికయినా ఈ జీవితం అన్ని బంధాల్ని తెంచుకొని వెళ్ళి పోవాల్సిందే నాకంటే ధన్యుడు ఈ



లోకంలో వేరొకడుండడేమో! ఇంక నాకు టైమయిపోయింది సెలవిప్పించండి అని బారంగా తన ఉపన్యాసం ముగించేశాక

అన్నట్టు మరచాను అని ఏదో గుర్తుకు వచ్చిన వాడిలా జేబులోంచి తాళం చెవులు తీస వాటితో పక్కనే వున్న బీరువా వోపెన్ చేస అందులో నుంచి ఓ సంచీ బయటకు తీసారు ఉబికి వస్తున్న బాదను కాస్త నిగ్రహించుకున్న తర్వాత ఇందులో ఏ మున్నాయో తెలుసా? నవ్వుతూ ప్రశ్నించారు అందరినీ

ఏముందో కనుక్కోవటం మీవల్ల కాదన్నట్టుంది ఆయన నవ్వు అప్పుడప్పుడు విశ్వనాదంగారు ఎంతో చమత్కారంగా నవ్వుతారు అదే నవ్వు మళ్ళీ ఇప్పుడు

ఆ సంచీలో ఏమున్నాయా! అని ఎల్లలందరూ సంశయంలో పడ్డారు!!!

ఎంత ఆలోచించినా వాళ్ళ కంతుబట్టలెదు

తెలీదన్నట్టు తలలూపారు ఎల్లలందరూ ఒకేసారి

మేష్టారు వెంటనే ఆ సంచీని చేత్తో పైకెత్తి ఇందులో డబ్బూ దస్కం దాయలేదు మరి ఎందుకింత జాగ్రత్తగా దాచుకున్నానో తెలుసా? ఐశ్వర్యం కంటే విలువయిన మీ ప్రేమని జాగ్రత్త చేస ఇందులో పదిలపరచాను సీరియస్‌గా క్లాసు జరుగుతూన్నప్పుడు మీలో కొందరు కోతి పన్లు చేస నే చెప్పే పాఠాన్ని డిస్టర్బ్ చేసే వాళ్ళు అప్పుడు మీ వద్ద నుంచి లాక్కొన్న కొన్ని వస్తువులు ఈ సంచీలో భద్రంగా దాచి వుంచాను అన్నారాయన నవ్వుతూ

అయినప్పటికీ మేష్టారి చేతిలో ఉన్న సంచీలో ఏమున్నాయో వాళ్ళు గ్రహించలేకపోయారు

ఒక్క రమేష్‌కి మాత్రం అర్ధమయింది లేచి నుంచొని చెబుదామనుకొన్నాడు కానీ మాష్టారి నోటంట వింటేనే హాయిగా వుంటుందని ఆ ప్రయత్నం విరమించుకున్నాడు

మిగతా పిల్లల్లో ఉత్సుకత రెట్టింపయింది

అది గ్రహించిన విశ్వనాథంగారు ఆ సంచీలోంచి ముందుగా ఒక కాయితం రాకెట్‌ను బయటకు తీసారు

వీడ్కోలు

దాని వంక ఆశ్చర్యంగా చూశారంతా

కృష్ణా!

ఉలిక్కిపడ్డాడు ఓ ఎల్లవాడు

నువ్వొకసారి దీన్ని నా మీదకు విసరావు! గుర్తుందా? రా! వచ్చి తీసుకెళ్ళు

సురేష్! నువ్వు నా మీద గిరాటేసిన అట్ట తేలు ఇదుగో!

శరత్!

'నా లాల్చీ వెనకాల నువ్వు కట్టిన రంగు ధారం!

పాఠం చెప్తుంటే చివరి బెంచీలో కూర్చుని ఆకతాయితనంగా ఆడుకున్న తాడూ బొంగరం భూషణం! వచ్చి తీసుకెళ్ళు

నీ బవిష్యత్ కూడా ఇలాగే తాడూ బొంగరం లేకుండా చేసుకోవద్దు

క్లాసులో గుస గుసలు మొదలయ్యాయి అయినా మేష్టారు పట్టించుకోలేదు

మూర్తీ! వచ్చి నీ విజిల్ తీసుకెళ్ళు బాబూ!

మూర్తి అనే కుర్రాడు నిర్ఘాంతపోయి చూశాడు ఆయన వంక, మేష్టారు అదేమీ గమనించలేదు,

రండి! రండి! దగ్గరకు వచ్చి ఎవరి వస్తువులు వాళ్ళు తీసుకెళ్ళండి చాలా రోజుల నుంచీ దాచి ఉంచాను ఇంక నావల్ల కాదు వీటిని బరించటం అని ప్రేమగా ఎలిచారు అందరినీ

మొదట్లో కొంచెం సంశయించినా వెంటనే ఎల్లలందరూ పరుగెత్తుకుంటూ వెళ్ళి మేష్టారి చుట్టూ మూగారు.

ఆయన ఆప్యాయంగా ఒక్కొక్కళ్ళ భుజం నిమురుతూ ఎవరి వస్తువులు వాళ్ళకిచ్చేశారు

ఆ తర్వాత స్కూలు గంట మోగింది విశ్వనాథంగారి క్లాసులో ఎల్లలెవరూ కదల్లేదు అలాగే మంత్రముగ్ధులయి కూర్చుండి పోయారు

మిగతా క్లాసుల్లోని ఎల్లలందరూ కేరింతలు కొడుతూ ఇళ్ళకు బయలుదేరారు

స్కూలు గంట విన్న విశ్వనాథంగారి గుండెల్లో మాత్రం ఎక్కడో ఓ మూల నుంచి చిన్నగా వణుకు ప్రారంబమయి వొళ్ళంతా పాకింది ఆ గంట ఆయన గుండెల మీద కొట్టినట్టనిఎంచింది కళ్ళు చీకట్లు కమ్మాయి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేక పోయారు

ఆ క్లాసు రూమునీ ఎల్లల్ని వదిలి వెళ్లాలంటే మనస్కరించడం లేదు తుది లేని ఆలోచనలెన్నో ఆయన మనసంతా ఆక్రమించాయి

అయినా ఆ ఎల్లల్ని వొదలలేక వొదలలేక మెల్లగా అడుగులు బయటకేసారాయన

అప్పుడు ఆ క్లాసులోని పిల్లలు కూడా ఆయనతోటే కదిలారు

అలా బయటకొచ్చిన విశ్వనాథంగారు స్టాఫ్ రూములో కెళ్ళి సహాధ్యాయులందరి వద్ద వీడ్కోలు తీసుకుని ఓ అర్ధ గంట తర్వాత బయటకొచ్చారు స్కూలుఆవరణ దాటి ఇంటి వైపు నడక సాగించారు

మేష్టారి కోసం అక్కడే నిలబడి ఎదురు చూస్తున్న ఎల్లలు ఆయన బయటకు రావడం చూస పరుగెత్తుకుంటూ వెళ్ళి ఆయనతోటే గుంపుగా నడుస్తున్నారు

ఆ సంపటన విశ్వనాదంగారిని ఆనందంలో ముంచెత్తింది

వాళ్ళందరినీ ఆయన ప్రేమగా పలకరిస్తున్నారు వాళ్ళేసే ప్రశ్నలన్నింటికీ ఆయన ఓపిగ్గా సమాధానం చెప్తూ నడుస్తున్నారు

విశ్వనాథంగారిది చాలా పొడవయిన విగ్రహం ముఖంలో ఇంకా తగ్గని వర్చస్సు కాకపో[illegible] వయసు మీద పడిందంతే

ఎల్ల లందరితోటీ అలా గుంపుగానడుస్తున్న విశ్వనాథం గారిని చూస్తుంటే ఊడలమర్రికి కాళ్ళొచ్చినట్టుంది అక్కడి దృశ్యం

సుందరమయిన పూల తోటకు మాలిలాగా వున్నారాయన

అలా కొంచెంసేపు నడవగానే మేష్టారి ఇల్లు వచ్చేసింది

ఎల్లలందరూ ఆప్యాయంగా ఆయన్ని కౌగలించుకొని


సార్! మా జ్ఞాపకార్థం ఈ వస్తువులన్నీ మీరే వుంచుకోండి! ప్లీజ్ కాదనకండి సార్! అని వాళ్ళ చేతుల్లోని వస్తువులన్నీ ఆయన సంచీలో వేసేసారు ప్రేమగానూ ఆప్యాయంగానూ ఆయన చేతుల మీద ముద్దులిచ్చారు వదలలేక వదలలేక ఆయన్ని వదిలి వెళ్లారు ఆ వెళ్ళడంలో కూడా వారికెంతో బాధ ఇంత మంచి మేష్టారు రేపట్నుంచి స్కూలుకు రారనే దిగులు


ఆ సంఘటన విశ్వనాథం గారిని బాధతో ముంచెత్తింది తన ప్రియ శిష్యుల అభిమానానికి ఆయన కళ్ళు చెమ్మగిల్లాయి

అందరూ వెళ్ళిపోయినా సుధాకర్ ఇంకా అక్కడే నిలబడి వున్నాడు అది చూసి ఏం బాబూ! ఇంకా నిలబడే వున్నావేం! ఏం కావాలి నీకు? ప్రశ్నించారు మేష్టారు

ఏంలేదు సార్! అందరి వస్తువులూ ఇచ్చేశారు కానీ మాట పెగల్లేదు అతనికి

అర్ధమయింది నాయనా! అర్ధమయింది ఓ రోజు





క్లాసులో గొడవ చేస్తుంటే అరిచానని అలిగి నే రోడ్డంట వెళ్తున్నప్పుడు చెట్టు చాటు నుంచి రాయి విసిరింది నువ్వే కదూ' నాకు తెలుసు అయినా ఇందులో అంత బాద పడాలిసిందేమీ లేదులే' నాకు గాయం మిగిల్చావుకదా' అంటూ సంచీలో చెయ్యి పెట్టి వెతికి ఓ కంకర్రాయి బయటకు తీసి ఇదుగో నీ రాయి నువు తీసుకెళ్ళు అని అతనికి ఇచ్చారు ఆ అబ్బాయి దుందుడుకుతనానికి విచారిస్తూ తనని రాయితో కొట్టాడన్న బాద ఇప్పుడాయనకు లేదు కాకపోతే ఆ కుర్రాడి అకతాయితనం ముందు రోజుల్లో అతన్నే రకంగా తయారు చేస్తుందోననే ఆయన దిగులు

అది గ్రహించిన సుదాకర్ దుఃఖం ఆపుకో లేకపోయాడు వలవలా ఏడుస్తూ మేష్టారి కాళ్ళ మీదపడి క్షమాపణలు కోరాడు

మేష్టారు సుదాకర్‌ని పైకి లేవదీసి నీ గుర్తుగా ఈ రాయి నా దగ్గరే వుంచుతా పసితనంతో చేసిన తప్పుల్ని పట్టించుకోనులే అని అనునయిస్తూ ఇంటికెళ్ళమ ని సలహా యిచ్చారు

సుదాకర్ వెంటనే ఆ రాయిని మేష్టారికిచ్చేశాడు. ఆయన్ని వదలలేక వదలలేక ఇంటి ముఖం పట్టాడు ఆయన పట్ల తను చేసిన అపచారానికి దుఃఖిస్తూ

కొస్సేపు వెళ్తున్న ఆ ఎల్లవాడి వంకే చూసి ఆ తరువాత విశ్వనాతంగారు చిన్నగా నడుస్తూ ఇంట్లోకెళ్ళారు

★ ★ ★ ★ ★

ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది బార్య ఎక్కడో పెరట్లో వున్నట్టుంది తిన్నగా లోపలి గదిలోకెళ్ళి మూలగా వున్న కుర్చీలో చతికిలబడ్డారాయన ఎన్నో ఎళ్ళ నిస్పృహ ఆయన్ను ఆవరించుకొంది నేటి నుంచీ ఆ స్కూలుతో వున్న సంబందాలు తెగిపోయాయి ముఖ్యంగా గత రెండు సంవత్సరాల నుంచీ తన క్లాసు ఎల్లలతో ఏర్పడిన బందం అది తల్చుకుంటేనే ఆయన కళ్ళు చమర్చాయి ఆ ఎల్లల మీద ఏర్పడిన మమకారం ఆయన్ని కుదిపేసింది దాంతో చుట్టుప్రక్కల వాతావరణం కూడా మూల్గుతున్న రోగిలాగా అనిపించింది ఆయనకు వొళ్ళంతా బారంగా వుంది కారణం తెలీదు కానీ పెద్దగా ఏడవాలనిపించింది ఆయనకు అంతే! తృప్తిగా ఏడ్చేసి ఆ భారాన్ని దించేసుకున్నారు కొసేపటికి కానీ ఆయన మనసు కుదుటపడలేదు కాస్త తేలిగ్గా అనిపించటంతో ఎల్లలంతా తనకు ఇచ్చిన వస్తువులను ఒక్కొక్కటే సంచీలో నుంచి బయటకు తీసి చూసుకుని మురిసిపోయారు ఇంతలో యదాలాపంగా ఆయన దృష్టి తన వొంటి మీదున్న లాల్చీమీద పడింది ముందు బాగమంతా దట్టంగా సిరా కొట్టబడి వుంది అది చూసి ఆయన ఆశ్చర్యపోయారు

ఎవరి పని అయి వుంటుందా ని ఆలోచనలోపడ్డారు - ఎంత ఆలోచించినా ఆయనకు గుర్తుకు రాలేదు. అలా చాలాసేపు ఆలోచిస్తూనే వున్నారు

ఆర్నెల్ల క్రితం ఓ రోజు క్లాసులో రమేష్ చేసిన చిలిపి అల్లరి గుర్తుకు వచ్చింది ఆయనకు

రమేష్ తెలివైన వాడు చలాకీ అయిన కుర్రాడు కాబట్టి ఆ రోజు మెత్తగా తిట్టి తను వదిలేసాడు

ఈ పని ఖచ్చితంగా రమేష్‌దే అయి వుంటుందన డానికి నిదర్శనం అంత చొరవ ఇంకెవరూ తీసుకోక పోవడమే

గంతలో నుంచి వాస్తవంలోకి వచ్చేశారు విశ్వనాతంగారు మళ్లా లాల్చీ వంక చూసుకున్నారు అయినా తనివితీరక తృప్తిగా చేత్తో తడిమి చూసుకున్నారు

తన ప్రియతమ విద్యార్థి రమేష్ అందించిన తియ్యనయిన బహుమతి చూసుకుని మురిసి పోతున్నారు మేష్టారు.

అంతకు ముందు ఆవేదనతో కుంగిపోయిన విశ్వనాథంగారు కొంచెం రిలీఫ్ గా ఫీలయ్యారు తెలివిగానూ, సయస్ఫూర్తితోనూ ప్రవర్తించి నందుకు రమేష్‌ను మనసులోనే మెచ్చుకున్నారు

ఆ అంతరాంతర ఆనందంలో మునిగి తేలుతూండగా బార్య మంచినీళ్ల గ్లాసుతో వచ్చి నిలబడింది

బార్య చేతిలోనుంచి మంచినీళ్ళ గ్లాసందు కుంటున్నారు విశ్వనాథంగారు కొంచెం ముందుకు వంగి అప్పుడు చూసింది ఆమె భర్త లాల్చీ మీద సిరామరకలు వెంటనే అదేమిటండీ మీ తెల్లటి లాల్చీఅలా ఖరాబు చేసిందెవరు కోపంగా అడిగింది

సమాధానం చెప్పకుండా ఒక్క గుక్కలో నీళ్ళన్నీ తాగేసిమళ్ళీ వెనక్కి జారగిలబడి కూర్చుని విలాసంగా కాళ్ళూపుతూ ముసి ముసిగా నవ్వారు

అది చూసి అహం దెబ్బ తిన్నఆయన బార్య మిమ్మల్నే ఎలుస్తూంటే పలక్కుండా ఏమిటలా దిలాసా పోతున్నారు పువ్వు లాంటి మీ లాల్చీ అంత చేటు పాడు చేసిందెవరని అడిగితే చెప్పరేం త్వరగా విప్పదీసి ముందిలా ఇవ్వండి ఉతికి ఆరేస్తాను వెంటనే వుతక్కపోతే మరకలు పోవు కోపంగా గద్దించింది బర్తను

విశ్వనాతం గారికి బార్య మాటలు కొంచెం చివుక్కుమనిపించాయి అయినా నిగ్రహించు కున్నారు జీవితాన్ని ఇంత చదివిన తర్వాత కూడా ఈవిషయం నీకు బోదపడక పోవడం చాలావిచార కరమయిన విషయం అయినా ఓ విద్యార్థి ప్రేమగా పువ్వుల్లో పెట్టి అందించిన తన లేత హృదయాన్ని ఎంత పదిలంగా చూసుకోవాలో తెలుసా? అని ప్రేమగా బార్యను దగ్గరకు తీసుకుని రాసుకునే టప్పుడో మరొకప్పుడో సిరా వొలికి మీద పడితే వాటిల్ని మరకలంటారేమోగానీ ఇవి మరకలు కావే! తీపి గురుతులు! జీవితాంతం దాచుకోవలసిన మదుర స్మృతులు ఇవి విషాదాల కడలిలో ఈ గురుతులు తీపి గురుతులుగా మిగిలిపోతాయే పిచ్చిదానా! అని నచ్చ చెప్పారు

అదేమీ అర్ధం కాక అది కాదండీ అని ఏదో చెప్పబోయిన బార్య మాటలకు మద్యలోనే అడ్డు తగిలారు విశ్వనాతంగారు

జీవితంలో విలువలు నీకేం తెలుసు? నా జీవితంలో నేను ఎదయినాపొరపాటుపనంటూ చేస్తే ఈ లాల్చీ ఉతికించడానికి ఇవ్వడమే! ఇది ఇలాగే శాశ్వతంగా ఉండిపోవాలిసిందే అనేసి

నాయనా రమేష్! నీతోటి విద్యార్థులందరూ బహుమతిగా ఆ వస్తువులు ఇస్తూంటే నువ్వొక్కడివే తల వంచుకుని ఓ పక్కగా ఎందుకు నిలబడ్డావో ఇప్పుడర్ధమయింది నీ ఈ అమూల్య మయిన జ్ఞాపకను భద్రంగా వుంచుతాను బాబూ! అనుకుని మరొక్కసారి ఆ లాల్చీ మీది సిరా చుక్కలను ప్రేమగా స్పృశించారాయన వాటినలా స్పృశిస్తూంటే ఆయన సమస్తావయవాలూ ఉల్లాసంతో తేలిపోయాయి ఆ అనుబవంతో అలసిపోయిన ఆయన చిన్ని గుండె ప్రేమగా మూలిగింది □

సీరియల్

[illegible] మహిళ

సి. ఆనందారామం

(గత సంచిక తరువాయి)

కుసాయిగుడాలో దేవకి ఇంటి ముందు నిలబడి తలుపు కొట్టింది మృదుల వెనకటిలాగే నడి వయసు స్త్రీ తలుపు తెరిచింది మృదులని చూడగానే ముఖం చిట్లించింది మృదులతో పాటు మరొక స్త్రీ గూడా వుంది వాలు జడ కొద్దిగా మోకాళ్లపైకి కట్టుకున్న పుల్నేటుకుచ్ఛు చీర జడలో అంతకుముందు రోజు విరిసిన కొద్దిగా వడిలిన గులాబీ పూల చెండు రెండు చేతులకి బోలెడన్ని మట్టి గాజులు చిరునవ్వుతో నడి వయస్సు స్త్రీకి నమస్కరించి డాక్టరుగారున్నారా? అని అడిగింది ఆ మాటలతో తలుపు తెరిచినావిడ మొహం కొద్దిగా తేరుకున్నా మృదులని అనుమానంగా చూడటం మాత్రం మానలేదు

ఫ్లెమింగ్‌గారున్నారా? పోనీ దేవకిగారున్నా ఎలు తనూ నవ్వుతూనే అంది మృదుల

ఆ స్త్రీ లోపలి కెళ్లింది దేవకి ఫ్లెమింగ్ ఇద్దరూ బయటి కొచ్చారు దేవకి మృదులని చూసి నవ్వింది కాని జీవం లేనట్టుగా వుందా నవ్వు ఏదో జబ్బు పడి లేచిందాన్లా వడిలిపోయి ఉంది

ఏంకావాలి మీకు? కరుగ్గాఅడిగాడు ఫ్లెమింగ్

ఈవిడ నా స్నేహితురాలికి దూరపు బంధువు గర్భంతో వుంది ఇంట్లో అత్తగారూ భర్త మగ ఎల్లవాడిని కనకపోతే ఊర్కోమని బెదిరించారట మీ హాస్పిటల్‌లో గర్భంలో ఉన్న శిశువు ఆడో మగో తెలుసుకునే సదుపాయాలున్నాయని తెలిసి ఇక్కడికి తీసుకొచ్చాను కొంచెం హెల్ప్ చెయ్యండి ప్లీజ్ ఫీజ్ ఇచ్చుకోగలదు ప్రాధేయపడుతున్నట్టు అంది కన్విన్స్ అయ్యాడు ఫ్లెమింగ్

ఆ ఎక్విప్‌మెంట్ అంతా మా హాస్పటల్‌లో ఉంది అయితే మీరు కోరేదేమిటి? కేవలం మీ గర్భంలో ఉన్న శిశువు ఆడో మగో తెలుసుకోవడం మాత్రమేనా?

అంతేకాదు ఒకవేళ ఆడ శిశువైతే అబార్షన్ చేయించుకోవాలని ఇందుకు కూడా ఇక్కడవకాశాలున్నాయికదా! తల వొంచుకుని సిగ్గుపడుతూ బాధ పడుతూ చెప్పింది ఆ అమ్మాయి

> జరిగిన కథ-12 దేవకి కోసం వెళ్లిన మృదుల ఆమె ఏదో వలలో ఇరుక్కొని ఉన్నదని అనుమానిస్తుంది ఫ్లెమింగ్ కిడ్నాప్ ప్రయత్నం చేయబోగా తప్పించుకుంటుంది దేవకి గురించి పరిశోధిస్తున్న మహావీర్‌తో మృదులకు పరిచయ మవుతుంది దేవకి మింగియార్ దగ్గరికి వెళ్తుందని తెలుసుకుని మింగియార్‌ను ప్రశ్నిస్తుంది మృదుల ఫ్లెమింగ్ జీవితకాలాన్ని పెంచే మందుకోసం ప్రమాదకరమైన ప్రయోగాలు చేస్తున్నాడని తెలుస్తుంది బాగవతార్ మృదుల మీద అనుమానాలు ఇంకా పెంచుకుంటుంటాడు

నమ్మలేనట్టు కళ్లప్పగించి చూస్తోంది దేవకి

ఏం చేస్తాం? నల్గురితో పాటూ మనం అత్తగారికి మొగుడికి మగపిల్లవాడు కావాలనుకుంటే ఆరోగ్యాన్ని పణంగా పెట్టైనా మగపిల్లవాడిని కనవలసిందేగా! మరి నిట్టూర్పు నిరాశగా అంది దేవకి మాట్లాడలేదు మృదుల ఈ రకంగా మాట్లాడడం ఇష్టం లేనట్టుగా వుంది ఆవిడ మొహం చూస్తూంటే

మీ పేరు? గర్భిణీ స్త్రీని అడిగాడు ఫ్లెమింగ్

నాంచారమ్మ

స్క్రీనింగ్ టెస్ట్‌కి తరువాత అబార్షన్‌కి అయిదువేలౌతుంది హాస్పిటల్‌లో ఇన్‌పేషంటుగా కనీసం వారం రోజులుండాలి సమ్మతమేనా?

అలాగే

మరొకటి ఈ విషయాలన్నీ కాన్ఫిడెన్షియల్‌గా ఉంచాలి బయటపడడం ఎవరికీ మంచిదికాదు

అదేమిటండీ! మేం మాత్రం ఇలాంటివి ఎలా బయట పెట్టుకుంటాం?పరువుపోదూ! మళ్లీ తలెత్తుకు తిరగ్గలమా?

ఓకే ముందు ఎడ్వాన్సుగా వెయ్యి రూపాయలు కడితే బ్లడ్ టెస్ట్ వగైరాలు ప్రారంభిస్తాను

అబార్షన్‌కి బ్లడ్‌టెస్ట్ ఎందుకండీ? అమాయకంగా అడిగింది మృదుల

మా అమెరికన్ డాక్టర్స్ మీ ఇండియన్ డాక్టర్స్‌లా కాదు ఎంత చిన్న ఆపరేషన్‌కైనా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటారు

ఔను అందుకే మీ కింత పేరు ప్రఖ్యాతులు

మృదుల మాటల్లోని వ్యంగ్యం ఫ్లెమింగ్ పట్టుకోలేకపోయాడు కాని దేవకి అర్థం చేసుకుంది చుఱుక్కున చూసింది

నాంచారమ్మ పర్సు తెరిచి వంద రూపాయిల నోట్లు పది లెక్కపెట్టి ఫ్లెమింగ్ ముందు బల్లమీదుంచింది డబ్బు చూడగానే వికసించింది అతడి మొహం దేవకి కళ్లు మాత్రం అశాంతితో సంచలిస్తున్నాయి

ఏదో చెప్పబోయి ఆగిపోయినట్టు నోరు తెరచి మూసుకుంది

మీరు రేపుదయమే ఏమీ తినకుండా వస్తారా? లేక ఇప్పుడే హాస్పటల్‌లో జాయినై ఈ రోజంతా విశ్రాంతి తీసుకుంటారా? ఇక్కడ మీకేలోటూ రాదు

ఎట్ట జారిపోతుందేమో అన్నట్టు ఆరాటంగా అన్నాడు ఫ్లెమింగ్

స్క్రీనింగ్ టెస్ట్ ఇప్పుడే జరపడానికి వీలౌతుందా? అడిగింది మృదుల

రేపు బ్లడ్ టెస్ట్‌కి బ్లడ్ తీసుకున్నాక స్క్రీనింగ్ టెస్ట్ కూడా చేస్తాను చెప్పాడు ఫ్లెమింగ్

నాతోపాటు మృదుల కూడా హాస్పటల్‌లోనే వుండాలి నా కొక్కదానికి భయం అంది నాంచారమ్మ

నో! స్క్రీనింగ్ టెస్ట్ వరకూ కావాలంటే ఉండొచ్చు ట్రీట్‌మెంట్ సమయింలోగాని ఆపరేషన్ థియేటర్‌లోగాని మరెవ్వరూ ఉండడానికి వీల్లేదు మీకేలోటూ రాకుండా అన్నీ మేం చూసుకుంటాం ఖచ్చితంగా చెప్పాడు ఫ్లెమింగ్ మృదుల నాంచారమ్మా ఒకరి ముఖం మరొకరు చూసుకున్నారు

సరే ఒక్కదాన్నే ఉంటాను కాని మృదుల ఒచ్చి నన్ను చూసపోతూండొచ్చుకదా?

మీరు మాట్లాడడానికి తగిన స్థితిలో కొచ్చాక అప్పుడు రావొచ్చు

పోనీ స్క్రీనింగ్ టెస్ట్ వరకూ ఉండొచ్చన్నారుకదా!

ఉండొచ్చు

నేనిప్పుడే జాయినవుతాను

సరే లోపలికి రండి

లేచి తలుపుమీద చిన్నగా కొట్టాడు లోపల్నించి వైట్ యూనిఫారంలో ఉన్న అసిస్టెంట్ తలుపు తెరిచాడు మనసు లోపలి ఎగ్జైట్‌మెంట్ అణచుకుంటూ నాంచారమ్మ చెయ్యి పట్టుకుని ఫ్లెమింగ్ వెంట లోపలి గదిలోకి నడిచింది మృదుల దేవకి కూడా వాళ్ల వెంట వచ్చింది ఏదో సీక్రెట్ లేబరటరీ చూస్తాననుకున్న మృదుల ఆశ నిరాశైంది ఆ గదిలో లేబరటరీ చిహ్నాలేమీ లేవు స్క్రీనింగ్ అక్విప్‌మెంట్ మాత్రం ఉంది ఒక బెడ్ వుంది

మీరాబెడ్‌మీద విశ్రాంతి తీసుకోవచ్చు ఈ రోజంతా ఏం తినాలంటే అది తినొచ్చు కాలక్షేపానికి ముందు గదిలో టి వి ఉంది రిలాక్స్

అక్కణ్ణుంచి వెళ్లిపోయాడు ఫ్లెమింగ్ చాలా నిరుత్సాహపడింది మృదుల దేవకి చటుక్కున మృదుల చెయ్యి పట్టుకుని లోగొంతుతో ఎందుకొచ్చావు ఈ ఊబిలోకి? మళ్లీ బయటపడగలవా? అనేసి ఏదో పని ఉన్నట్లు ఖంగారుగా వెళ్ళిపోయింది

నాంచారమ్మ ఆయాసపడుతూ బెడ్‌మీద పడుకుంది ఇద్దరూ కొంచెంసేపు అవీ ఇవీ నెమ్మదిగా మాట్లాడుకున్నారు

నువ్వెళ్లు దేవురా! నాకు భయం లేదులే చెప్పింది నాంచారమ్మ స్నేహంగా నాంచారమ్మ భుజం తట్టి ఇంటికి బయల్దేరింది కాంపౌండులో ఫియట్ కారు ఆగివుంటే కుతూహలంగా చూసింది డ్రైవింగ్ సీట్‌లో రాజభూషణం రెండు చేతులూ కట్టుకుని వినయంగా అతడితో ఏదో మాట్లాడుతున్నాడు ఫ్లెమింగ్ కళ్ళు చికిలించి మృదుల వైపు చూసాడు రాజభూషణం అతడి పెదవులు వంకరగా నవ్వేయి

* * * * * * * * *

మహావీర్‌కి ఫోన్ చేసి మీరు తీరుబడిగా ఉంటే మీ ఇంటికొస్తాను మీతో మాట్లాడాలి అంది

థేంక్యూ! మీ కా శ్రమ దేనికి ఇప్పుడే అయిదు నిమిషాల్లో నేనే ఒస్తున్నాను ఫోన్‌పెట్టేసాడు

బాగవతార్ ఇరిటేషను మృదులకి స్పష్టంగా అర్థమౌతోంది ఆ విషయం మరొకరికి చెప్పుకోడానికి లజ్జగా వుంది భయపడటానికి ఆత్మాబిమానంగల వ్యక్తిత్వం ఒప్పుకోవడంలేదు ఆ సమయంలో బాగవతార్ ఇంటిలో లేడు అయినా అతనికి తెలియకుండా ఏదేనా చేసే ఉద్దేశం మృదులకి లేదు

ఫోనులో చెప్పినట్టుగా అయిదు నిమిషాల్లోనే మోటర్ సైకిల్‌మీద వచ్చాడు మహావీర్ అతనిని కూర్చోమని కాఫీ ఆఫర్ చేసి మింగియార్ చెప్పిన విశేషాలు నాంచారమ్మని ఫ్లెమింగ్ హాస్పటల్‌కి తీసుకువెళ్లినప్పటి తన అనుబవాలు అన్నీ చెప్పింది

ఈ వివరాలు మీకేమైనా ఉపయోగపడతాయో లేదో నాకు తెలియదు అన్నట్లు నేను ఫ్లెమింగ్ హాస్పటల్ నుంచి బయటి కొస్తుంటే కాంపౌండ్‌లో రాజభూషణంగారు తన కారులో కనిపించారు ఫ్లెమింగ్ ఆయనతో ఏదో మాట్లాడుతున్నాడు

విజిల్ వేసాడు మహావీర్ అంతలో నాలిక్కరుచుకొని సారీ! చాలా ముఖ్యమైన విషయం చెప్పారు ఆ సంతోషంలో ఈల వేసాను ఏం అనుకోకండి అన్నాడు

రాజభూషణం ఫ్లెమింగ్‌తో కనపడడం అంత ముఖ్యమైన విషయమా?





రేపటి మహిళ

మీకు తెలియదు ఫ్లెమింగ్‌కి సంబంధించిన వివరాలు చాలా తెలుసుకోగలిగాను అమెరికాలో కూడా అతడిలాటి ప్రయోగాలే చేస్తూ అరెస్ట్ అయ్యాడు దేవకి డబ్బు విరజిమ్మి ఎలాగో వి ఐ పి లతో కాంటాక్ట్స్ తెచ్చుకుని అతడ్ని విడిపించుకోగలిగింది కాని అతడి డాక్టర్ డిగ్రీ కేన్సిల్ చేసేసారు రీసెర్చి కొనసాగించడానికి పర్మిషన్ కూడా రద్దు చేసారు అతడు అమెరికా నుంచి ఇండియాకి ఎలా రాగలిగాడో నా కర్థం కాలేదు ఇప్పుడు తెలిసిపోయింది రాజభూషణం అండదండలుంటే సాధించలేనిదేముంది? చలపతీ అండ్ సన్స్ ఇంటర్ నేషనల్ ఫార్మకూటికల్స్‌కి ప్రెసిడెంటు శేషాచలపతి కొడుకు భూషణం ఇక్కడ చక్కబెడుతూంటే తండ్రి విదేశాలు తిరిగొస్తూంటాడు బహుశా ఎలాగో దేవకీ ఫ్లెమింగ్‌లకి శేషాచలపతితో కాంటాక్ట్ ఏర్పడి ఉంటుంది అతడి సాయంతోనే ఈ దంపతు లిద్దరూ లీగల్‌గానో ఇల్లీగల్‌గానో ఇండియాకి చేరుకునుంటారు మనవాళ్లకి ఫారిన్ అనగానే చెలరేగే వ్యామోహం అందరికీ తెలుసు ఫ్లెమింగ్ అది ఎక్స్‌ప్లాయిట్ చేసుకుంటూ ఫారిన్ డాక్టర్‌గా ఇక్కడ మళ్ళీ తన ప్రయోగాలు మొదలు పెట్టినట్టున్నాడు ఆడ సంతానం ఒద్దనుకునే ఏనాటికీ మారని మనవాళ్ల ధోరణి అతని ప్రయోగాలకి మంచి మెటీరియల్‌గా తయారైంది చలపతీ భూషణాల ప్రోత్సాహం అండదండలూ కూడా ఉన్నాయి అతనికి

ఇప్పుడేం చెయ్యగలం మనం? ఫ్లెమింగ్ నన్ను హాస్పటల్లోకి రానడానికి వీల్లేదన్నాడే!

కొంతసేపు ఆలోచించాడు మహావీర్

ఒక ఉపాయముంది కొంత రిస్కు వుందనుకోండి మీరు సాహసిస్తానంటే నేనూ సహకరిస్తాను

ఏవిటది? ఎంత రిస్కు ఉన్నా ఫరవాలేదు ఈ అమానుష ప్రయోగాలు ఆపు చెయ్యవలసిందే


తన ప్లాన్ వివరంగా చెప్పాడు మహావీర్

నేను చెప్పినట్టు చెయ్యగలరా? అడిగాడు

తప్పకుండా చెయ్యగలను కాని మరో విషయం సమాజ శ్రేయస్సుకి అవసరమైనప్పుడు తప్ప మింగియార్ చెప్పిన రహస్యాలు బయట పెట్టనని అతనికి వాగ్దానం చేసాను మీరు ఈ విషయాలన్నీ ప్రచురించాలనుకుంటున్నారా?

గర్భస్థ పిండాలతో ప్రయోగాలు చేయడంకంటే సమాజానికి హాని కలిగించే దేముంటుంది? అయినా భయపడకండి రుజువులు సాక్ష్యాలు అన్నీ దొరికేవరకూ నేనేదీ ప్రచురించను రాజభూషణంతో ఢీకొనడం మాటలుకాదు

మీరు చెప్పినట్టు అంతా సిద్ధం చేసాక మీకు ఫోన్ చేస్తాను



* * * * * * * * * * * * * *

ఢిల్లీలో పాట కచ్చేరి చేసి ప్రశంసలందుకుని ఆనందంగా ఫ్లైట్‌లో వచ్చాడు బాగవతార్ వచ్చేసరికి మృదుల ఇంట్లో లేదు టీపాయ్ పైన ఫ్లవర్‌వేజ్ కింద మృదుల రాసిన ఉత్తరం ఉంది

డియర్ బి

నువ్వొచ్చేసరికి ఇంట్లో లేకుండా వెళ్లిపోతున్నాను ఐయామ్ వెరీ వెరీ సారీ ముఖ్యమైన పనిమీద వెళ్లవలసివస్తోంది తిరిగి వచ్చాక వడ్డీతో సహా నీ బాకీ తీర్చేస్తాను ఏం? అనవసరంగా మనసు పాడు చేసుకుని ఆ వంకతో మందు కొట్టకు నేను రేపటికే వచ్చేస్తాను వివరాలన్నీ వచ్చాక

యమ్

ఉత్తరం చదివి ఉసూరుమనిపోయాడు తనకి కప్పిన కాశ్మీర్ శాలువా బహుమతిగా వచ్చిన వెండి సరస్వతీ విగ్రహం మృదులకి గర్వంగా చూపించాలని కలలుకంటూ వచ్చాడు ఈ మృదుల ఎప్పుడూ ఇంతే సంగీత కళాకారుడిగా తనకి ఉన్న అపాయింట్‌మెంట్స్‌కి మించిపోయి ఉంటాయి మృదుల అపాయింట్‌మెంట్స్

ఉస్సూరుమంటూ తన పన్లు కానిచ్చుకుని ఏండెటోకి ఫోన్ చేసాడు

ఏవిటిసార్! ఇవాళేగా వచ్చాం అంతలోనే మళ్ళీ ప్రోగ్రామా? విసుగ్గా బద్ధకంగా అన్నాడు ఏండెటో

ప్రోగ్రాం ఏం లేదు వెంటనే ఇక్కడి కొచ్చేయి కొంచెంసేపు ప్రాక్టీసు చేసుకుందాం అన్నాడు

సారీబాస్! నీ పాటకి మృదంగం వాయిస్తూ ప్రాక్టీసు చేయటం నాకు చాలా ఇష్టమే కాని ఇప్పుడు రాలేను బాస్ సంగీతం కంటె మరింత మధురమైన ప్రోగ్రాం దొరికింది ఒదులుకోలేను సారీ!

ఏమిటా మధురమైన ప్రోగ్రాం?

మరీ అంత అమాయకంగా అడక్కండిసార్ నాబోటి వాళ్లకి ప్రస్తుతానికి లోకంలో అన్నిటికన్నా మధురమైనది గాల్‌ఫ్రెండ్ ఈమాత్రం ఊహించలేరా?

నిటారుగా అయ్యాడు బాగవతార్ రిసీవర్ పట్టుకున్న అతని చెయ్యి వణికింది మృదుల అర్జెంటు పని అంటూ వెళ్లింది ఏండెటో గాల్ ఫ్రెండ్ అంటున్నాడు ఏండెటో మృదుల మృదుల ఏండెటో ఎవరో సుత్తి పట్టుకుని మెదడుమీద ఎడాపెడా బాదుతున్నట్టుగా వుంది

ఏమిటిసార్? మాట్లాడరు ఫోన్ పెట్టేయనా? బాగవతార్ దగ్గిర్నుంచి సమాధానం రాకపోయేసరికి అట్నుంచి ఫోన్ డిస్కనెట్ చేసేసాడు ఏండెటో

ఎ ఎ నక్షత్ర వచ్చాడు బాగవతార్ ప్రోగ్రామ్స్ యిచ్చి హైదరాబాద్ వచ్చేసరికి అతడు సిద్ధంగా ఉంటాడు పోస్టు అపాయింట్‌మెంట్స్ ఫోన్‌కాల్స్ వగైరాలతో రిసీవరు చేతిలో పట్టుకుని మతిపోయినవాడిలా కూర్చున్న బాగవతార్‌ని చూసి ఖంగారుగా అదేమిటిసార్! అలా కూర్చుండిపోయారేం? ఏదేనా దుర్వార్త విన్నారా? అన్నాడు

అప్పుడే ఈ లోకంలోకి వచ్చినట్టు ఉలిక్కిపడ్డాడు బాగవతార్ రిసీవర్ని క్రేడిల్‌లో పడేసి లేచి నిలబడ్డాడు

వెళ్దాం పదండి

ఎక్కడికి?

ఏండెటో దగ్గిరకి

ఏండెటో గారికేమైందండీ?

ఏం కాలేదు అక్కడికి మృదుల వెళ్లింది

ఓస్! అంతేకదా! ఏదేనా పనిమీద వెళ్ళుంటారు పని కాగానే వచ్చేస్తారు దానికింత రాద్ధాంతం దేనికి?

మీకేం తెలియదు వాళ్లిద్దర్నీ రెడ్‌హేండెడ్‌గా పట్టుకోవాలి

చ చ మీ అనుమానాలు మళ్ళీ మొదలయ్యాయా!

కిం జీర్ణం తృణమత్తి మానమహతా మగ్రేసరః కేసరీ? అంటే అభిమానం ముప్పిరిగొన్న సింహం ఎండుగడ్డి తింటుందా? మృదులగారు ఒక్కనాటికీ ఇలాంటి అడ్డదార్లు తొక్కరు

మీ సూక్తులు కట్టిపెట్టి వెళ్దాం పదండి

వస్తాను మీ పరాభవం చూడ్డానికి

* * * * * * * * * * *

ఏమిటిసార్! ఎప్పుడూ మంచి మూడ్‌లో నన్ను డిస్టర్బ్ చేస్తారు విసుగ్గా అన్నాడు ఏండెటో తన ఇంటికొచ్చిన బాగవతార్ నక్షత్రలతో

ఎవరు? నీ బెడ్‌రూమ్‌లో ఉన్నది?

నవ్వేడు ఏండెటో జోక్ చెయ్యకండిసార్ నా బెడ్‌రూమ్‌లో ఉన్నది ఎవరైతే మీకెందుకు? మీ కిలాంటివి అఖ్ఖరలేదుకదా!

షటప్! లోపలఉన్న దెవరో చెప్పు

సార్! మీరంటే నాకు చాలా గౌరవం ఉంది కాని నోటి కొచ్చినట్టు మాట్లాడితే ఊర్కోను నా గాళ్ ఫ్రెండ్ జోలి మీ కెందుకండి?

నీ గాళ్ ఫ్రెండ్ జోలి నా కఖ్ఖరలేదు నా భార్యని నీ గదిలో దాచావు బయటికి ఎలు

మీ బార్యా! ఎవరి సంగతి మీరు మాట్లాడుతున్నది? మృదులగారి గురించా!

నా కెందరు భార్యలున్నారని? బయటికి ఎలు మృదులని

మీకు మతిపోయిందా! మృదులగారు నా యింట్లో ఎందుకుంటారు?

మృదుల మీ ఇంటి కొస్తున్నట్టు నాకు తెలుసు అబద్ధమంటావా?

అనను అవును ఆవిడప్పుడప్పుడొస్తుంటారు

ఈ విషయం నా కిన్నాళ్ళూ ఎందుకు చెప్పలేదు

మృదులగారు రహస్యంగా ఉంచమన్నారు

మీ రిద్దరూ కలిసి

ఛ ఊరుకోండి ఆవిడ నా దగ్గిరకు మృదంగం నేర్చుకోడాని కొస్తున్నారు మీకు ప్లజెంట్ సర్‌ప్రైజ్ ఇవ్వాలని రహస్యంగా ఉంచమన్నారు మీ పాటకి సమంగా మృదంగం వాయించి మీచేత సెహభాష్ అనిపించుకోవాలన్నది ఆమె ప్రగాఢ వాంఛ స్వరమాధుర్యం సాధించలేరు కనక మృదంగ వాయిద్యంలో నైనా ప్రావీణ్యం సంపాదించాలని ప్రయత్నిస్తున్నారు

నిర్ఘాంతపోయాడు బాగవతార్

దభాల్న బెడ్‌రూమ్ తలుపులు తెరుచుకున్నాయి ఆ తలుపుల వెనకనుంచి వచ్చిన అమ్మాయిని చూసి అవాక్కయిపోయాడు భాగవతార్ చక్కగా గంజి పెట్టి ఇస్త్రీ చేసిన చేనేత చీర వంటినిండా కప్పుకుని తల కిందకు దించుకుని ఆఫీసుకెళ్ళే ఆ అమ్మాయిని చాలాసార్లు చూసాడు బాగవతార్ ఆడపిల్లంటే ఇలా ఉండాలి ఈ అమ్మాయిని పెళ్ళి చేసుకునేవాడు ఎంత అదృష్టవంతుడో అనుకున్నాడు చాలాసార్లు

ఏమిటండీ! అలా నోరు తెరిచి చూస్తారూ! చదువు రూపం గుణం అన్నీ ఉన్న ఆడపిల్లని భార్యగా తెచ్చుకోవడానికి కట్నాలు గుమ్మరించమనడం మీకేమీ వింతగా లేదు కట్నం కోసం అందంగా లేకపోయినా పెళ్ళి చేసేసుకుని మరో అందమైనదాన్ని ఉంచుకోవటం మీకు వింతగా తోచలేదు ఒక బార్యని చంపేసి మరో భార్యని చేసుకుంటే మరింత కట్నం వస్తుందనే ఆశతో కట్టుకున్న బార్యని నిలువునా మంటల్లో కాల్చడం మీకు వింతగా తోచలేదా? అందమైన ఆడపిల్ల ఏరికోరి వరించి పెళ్ళి చేసుకుంటే నిష్కారణమైన అనుమానాలతో వీధినపడి అల్లరి పెట్టడం కూడా మీకు వింతగా తోచలేదు థూ! ఏం జాతి ఇది నే నిక్కడెందుకున్నానని మీకు సందేహంగా ఉంది కదూ! నన్ను పెళ్ళాడ్డానికి ఒక్కొక్క వరుడు ఇరవై వేల కట్నం అడుగుతున్నాడు నేను కష్టపడి ఉద్యోగం చేసి అందులో ఆ జీతంలోంచి నా ఖర్చులుపోనూ మిగిలింది దాచి ఇరవై వేలు పోగు చెయ్యాలి కొన్ని ఏళ్ళు పడుతుంది అందుకు అప్పటిదాకా బోర్ కొట్టినప్పుడు ఎంటర్‌టియిన్‌మెంట్ కోసం ఇలాంటి స్నేహితుల ఇళ్ళకి వస్తుంటాను. ఇరవైవేలూ పోగయ్యాక అవి ఎవడో ఒకడి ముఖాన కొట్టి తాళి కట్టించుకుంటాను తల్లి కావడం కోసం అంతకంటే నేను చెయ్యగలిగిందేముంది? కట్నాలకోసం ఎగబడే వాళ్ళకంటే లేనిపోని అనుమానాలతో భార్యలను హింసించేవాళ్ళ మరింత నికృష్టులు కంపరంగా భాగవతార్‌ని చూస్తూ అతడికి దూరంగా తప్పుకుని పైట ఒంటినిండా కప్పుకుని తల దించుకుని వెళ్ళిపోయింది లోపాముద్ర

కథం దీపికాం తమః కళంకయతి? అంటే చీకటి దీపాన్ని కళంకపరుస్తుందా? అన్నాడు నక్షత్ర

(ఇంకా ఉంది)

పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు

చేతల్లో చూపించాలి

లారీలనిండా తోలుకు రాబడిన అద్దె జనం మహా ఉత్సాహంతో చప్పట్లు కొడుతున్నారు వేదిక మీద యం యల్ ఏ చెంచురాయుడు మహోద్రేకంతో ప్రసంగిస్తున్నాడు.

కాబట్టి మహాజనులారా! సొంతంత్రం వచ్చి నలభై ఏళ్ళయినా, పిల్లకాయలకి నిజమయిన సొతంత్రం రాలా!! అనేకమంది బుడతలు కార్ఖానాల్లో పని చేత్తుంద్రు ... గట్లనే కర్మాగారాల్లోనూ భూస్వాముల ఇళ్ళల్లోనూ గొడ్డు చాకిరీ చేత్తుంద్రు ఇదేనా ప్రగతి.... ఇదేం నాయం? నెహ్రూగారేం జెప్పిండు..... నేటి బాలలే రేపటి పౌరులన్నాడు..... కనుక నెహ్రూగారి పుట్టిన రోజైన ఈ నవంబరు 14న నేను జేసే ప్రతిజ్ఞ ఏవిటంటే నా చెమటోడ్చి అందరు ఎల్లకాయలనూ బాగు చేత్తానని వారికి రచ్చణ కలిపిత్తాననీ, బాల కార్మికులకు జీత బత్తాలు హెచ్చింప జేత్తానని వెట్టి చాక్రీ నుంచి పిల్లల్ని ఇముక్తి చేత్తాననీ వారికి సేచ్ఛ..... సేచ్ఛ కల్పిత్తానని మరేమో పిల్లగాండ్ర చేత పనులు చేయించే నాయాళ్ళని జెయిల్లో తోయిత్తానని చెప్పుతున్నాను జైహింద్ ..".

మళ్ళీ చప్పట్లు బాలల సంక్షేమంపై రాయుడు చేసిన అత్యద్భుత ప్రసంగాన్ని విని రాయుడ్ని వేనోళ్ళా కొలుస్తూ వెళ్ళిపోయారు 'అమాయక జనం

★ ★ ★ ★ ★

రేయ్ కొడకా నేను పిల్చిం దెప్పుడు? నువ్వు చచ్చిందెప్పుడు?" కోపంగా రంకె వేశాడు చెంచు రాయుడు

ఇంతకు గంట క్రితమే బాలల సంక్షేమంపై చేసిన ప్రసంగం వల్ల నోరు నొప్పెట్టి, తద్వారా బడలిక కలిగింది రాయుడికి. అందుకే ఒళ్ళు పట్టమన డానికి తనింట్లో గొడ్డు చాకిరీ చేస్తున్న ఆరేళ్ళ శ్రీనూ గాడిని పిలిచాడు.

అస్థిపంజరం మాదిరి నిలుచున్నాడు– ఆరేళ్ళ శ్రీను. దోషిలా చేతులు వణుకుతున్నాయి భయంతో

వాడిని రెండు బాది మళ్ళీ అరిచాడు రాయుడు "నీ అయ్యగాడు మూడేళ్ళ క్రితం తీసుకున్న వందరూపాయల అప్పుకి నువ్వు జీవితాంతం నా ఇంట్లో చాకిరీ చేయాలి. తెల్సిందా?.... అయినా ఇంత సేపూ ఏం చేస్తున్నవు?"

అప్పుడు గొంతు విప్పాడు శ్రీను. నూతిలోంచి వస్తున్నట్లు ఉన్నాయి వాడి మాటలు.

"అమ్మగారు అంట్లుతోమి, బట్టలుతికి, గొడ్లచావిడీ బాగు చేయమన్నారు. అందుకే ఆలస్యం అయింది" దోషిలా తల వంచుకుని చెప్పాడు శ్రీను.

"సర్లే చావు..... ఒళ్ళు పట్టు", అంటూ తన భారీ కాయాన్ని మడత కుర్చీలో పడేశాడు రాయుడు.

తన చిన్ని చేతులతో రాయుడి ఒంటిని వత్తసాగాడు శ్రీను. ఎప్పుడో ఉదయం తాగిన గంజి సరైన ఓపికనూ, శక్తినీ ఇవ్వలేకపోతోంది. కానీ తప్పదు..... మధ్యలో ఆపితే రాయుడు తాట వలుస్తాడు. అందుకే ఆయాసంతో గుండెలు ఎగిసెగిసి పడుతుండగా, అలాగే నిస్త్రాణతో రాయుడి శరీరాన్ని మర్ధించసాగాడు శ్రీను.

ఎంతో హాయిని అనుభవిస్తూ, మర్నాడు బాలల సంక్షేమం గురించి పత్రికలకు తనివ్వబోయే స్టేట్‌మెంట్స్ గూర్చి ఆలోచిస్తూ, నిద్రలోకి జారుకున్నాడు రాయుడు.

పాపం! శ్రీను తన పని చేస్తూనే ఉన్నాడు


★ ★ ★ ★ ★

ప్రస్తుతం రాయుడు లాంటి వారు కోకొల్లలు! గురివింద సామెతను గుర్తుకు తెస్తారు వీరు అటు ప్రజల్ని మోసం చేస్తూ ఇటు ఎల్లల చేత వెట్టి చాకిరీ చేయించుకుంటూ ఉంటారు వాళ్ళ మాటలకీ చేతలకీ పొంతనే ఉండదు

కనుక వాళ్ళు మాటల్లో అభివృద్ధి చూపకూడదు చేతల్లో చూపించాలి


అప్పుడే కనిపిస్తుంది ప్రగతి వికసిస్తుంది జగతి

–టి శశిధరకుమార్
తరువూరు



"ఏ చీకట్లోకీ ప్రస్థానం...."


మనిషి జీవితంలో మళ్ళీ ఏదైనా తిరిగి రావాలని కోరుకుంటే అది తప్పకుండా బాల్యమే అయుంటుంది హాయిగా ఆనందంగా ఉల్లాసంగా ఏ చీకు చింతా లేకుండా గడిపే జీవిత నాటకంలో మొదటి ఘట్టమది స్వార్థం కుళ్ళు ఏదీ తెలియని ఆ వయసంటే ఎవరికి ఇష్టం వుండదు? అయితే ఇలాంటి వయస్సులోనే ఉన్న కొందరు చిన్నారి బాలల జీవితం చూస్తే మనసు స్పందించక మానదు ముక్కుపచ్చలారని వయసులో అమ్మ ఒడి వెచ్చదనం తాలూకు స్పర్శ ఇంకా కోల్పోక ముందే జీవితంలో కష్టపడ్డానికి అలవాటు పడుతున్నారు హొటళ్ళలో క్లీనర్స్‌గా సర్వర్స్‌గా బజారు దుకాణాల్లో పని మనుషులుగా... నాలుగు రోడ్ల



కూడలిలో పేపర్ బాయ్స్‌గా కనిపిస్తారు తమ భవిష్యత్తులో బంగారు బాటకి పునాది వేసుకోవాల్సిన వయసది

ఇలాంటి ఎల్లల పట్ల కొంధరు పెద్దల ప్రవర్తన కూడా జుగుప్సాకరంగా ఉంటుంది నీచమయిన మాటలతో వినలేని తిట్లతో వారు పుట్టినప్పటి నుండి అధికారం పెంచుకున్నట్లుగా ప్రవర్తిస్తారు ఇలాంటి చేష్టలన్నీ ఆ ఎల్లలకి ఆ వయసు నుండే సంఘం పట్ల సంఘంలోని మనుషుల పట్ల తెలీని ఓ కసిని ఏర్పరుస్తాయి అలా నిర్లక్ష్యం వేయబడుతున్న దీనుల్లో రేపటి ఏ ఇంజనీరు రేపటి ఏ ప్రొఫెసరు ఉన్నాడో దేశం ఎంతటి మేధావిని నిర్లక్ష్యం చేస్తోందో ఎవరికి తెల్సు?

చిన్న ఎల్లలి పట్ల, ఇంకా చెప్పలేని రాయలేని ఘోరాలు



జరుగుతున్నా ఎవరు పట్టించుకొంటున్నారు? అని ప్రశ్న వేసుకుంటే అది ప్రశ్నలాగే మిగిలిపోతుంది చౌరాస్తాలో ఆపిన కారుని గుడ్డతో ఓ కుర్రవాడు తుడిస్తే, ఓ నాల్గు రోడ్లు కలిసే చోటులో ఆగిన స్కూటర్ లైటుకి పైన కలర్ వేస్తే ఓ కుర్రాడ్ని కసురుకుంటారు చాలామంది. ఏడ్తారు. తిట్టి కొట్టినంత పని చేస్తారు. అంతేగాని ఓ పావలా ఆ కుర్రవాడి కివ్వడానికి విముఖత చూపుతారు. బద్ధకాన్ని వదిలేసి కష్టపడుతున్న ఆ కుర్రవాడి సిన్సియారిటీ' గుర్తించే సంస్కారం గలవాళ్లు ఎంతమంది ఉన్నారీ నాగరిక సమాజంలో- పని చేయడానికి బద్ధకమేసి... అడుక్కుంటున్న బిచ్చగాడికి... ఓ ధర్మం పేరు మీద డబ్బులు ఇచ్చి... అతని సోమరితనాన్ని పెంచడానికి ఇష్టపడతారు వారు ఓ కుర్రాడి శ్రమకి విలువకట్టాలని ఆలోచించరు. కేవలం పుణ్యం ప్రాతిపదికపైనే మనిషి బ్రతుకుతున్నాడా? ముష్టివాడికి (అవయవాలన్నీ బాగున్నా) ముష్టి వేస్తే కలిగే పుణ్యం ఓ కుర్రాడికి ప్రతిఫలం క్రింద ఇస్తే రాదని కాబోలు- సాటి మనుషులు పెద్ద వారే ఇలా ఆలోచించి తమ చిన్నతనాన్ని బయట పెట్టుకుంటే తమ నిజాయితీపై తమకు నమ్మకం నశించి, ఇప్పటి ఆ ఎల్లలే రేపు ఏ పూలన్‌దేవిగానో... ఏ ఛార్లెస్‌గానో మారకుండా ఎవరాపగలరు? అలా కాకూడదనే అందరి అభిలాష ఎందుకంటే 'నేటి బాలలే రేపటి పౌరులు అంటాం గానీ నేటి బాలలే రేపటి దుర్మార్గులు' అనలేం కదా!


మనందరం ఏ నిర్జనారణ్యంలోనో... ఆకాశంలో ఒంటరిగానో జీవించడం లేదు సమాజంలో సమాజ జీవులుగా మెలుగుతున్నాం కనుక చిన్నతనం నుండే తమ బ్రతుకు మూటనీ జీవితపు బరువునీ తలకెత్తుకున్న అలాంటి ఎల్లలను చూసి జాలిపడే సంస్కారం మనకి లేకపోతే కనీసం వాళ్లని చీదరించుకోక పోతే మేలు సంఘంలోని అలాంటి బాలల గురించి నువ్వు నేనూ తనూ ఆమె మానవత్వంతో మెలిగిన రోజు ఆ బాలల గురించి ఇలాంటి పత్రికల్లో ఈ శీర్షికలు పెట్టే శ్రమ తప్పుతుందనడంలో అతిశయోక్తి ఏమీ లేదు

- ఇందుర్తి శ్రీకాంత్
హైదరాబాద్

★ ★ ★

బాలలను కూలీలుగా మార్చకండి

చిన్నారి బాలల దీనగాథలు వింటుంటే గుండె తరుక్కుపోతుంది.



అతి దయనీయమైన ఆ చిన్నారుల దుస్థితికి కళ్లు చెమర్చక మానవు.

సమాజం వారి పట్ల చిన్న చూపు చూస్తోంది. వెట్టి చాకిరి చేయిస్తూ వారిని బానిసలుగా చూస్తున్నారనటంలో అతిశయోక్తి లేదు.



పసవాడని వారి లేత ఒళ్లు కరకు సమాజపు కబంధ హస్తాలలో నలిగి నుగ్గు నుగ్గయి పోతోంది. అమ్మ ఒడిలో గోరు ముద్దలు తింటూ సాహసికులైన దేశ భక్తుల గాథలు వింటూ పలక, బలపం పుచ్చుకొని బడికి వెళ్లాల్సిన వయసులోనే అభం శుభం ఎరుగని ఆ చిన్నారులు శ్రామికులుగా మార్చబడుతున్నారు. కన్నవారి కనుసన్నలలో ఆప్యాయతానురాగాలతో పెరుగుతూ విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన వయసులో జీవనభారాన్ని తలకెత్తుకోవాల్సి రావటం శోచనీయం. అతి హేయం!

సైకిల్ షాపులలో తమ చిట్టి చేతులతో టైర్లకు పంచర్లు వేస్తూ, హొటళ్లలో టీ కప్పులు కడుగుతూ, కార్ఖానాలలోను, ఆఖరుకు బరువులెత్తే పనులలోనూ అశక్తులైన చిన్నారులు ఊపిరాడకుండా నలిగి ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. యజమానుల కఠిన కబంధ హస్తాలలో అనుక్షణం అల్లాడిపోతూ లోకజ్ఞాన శూన్యులై శ్రమ దోపిడీకి గురవుతున్నారు. తల్లిదండ్రుల ఆదరణకు నోచుకోని ఆ చిన్నారులను సమాజం అలక్ష్యం చేస్తోంది. సంఘం చేత నిర్లక్ష్యం చేయబడ్డ ఎందరో బాలలు అనాథలై చివరకు తెగిన గాలిపటంలా దిక్కుతోచని స్థితిలో దొంగలుగా, రౌడీలుగా, గూండాలుగా మారుతున్నారు. శాడిస్టులై అకృత్యాలకు పాల్పడుతున్నారు. నవ భారత నిర్మాతలుగా రూపుదిద్దుకోవాల్సిన వారు సమాజానికి చీడ పురుగులుగా సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారంటే అందుకు కారకులు తల్లిదండ్రులు సమాజమే!

చిన్నారి బాలల పట్ల (తమ పిల్లల పట్ల) పూర్తి బాధ్యత వహించి వారికి సదుపాయాలు సమకూర్చి ఆప్యాయతానురాగాలతో పెంచాల్సిన విధి తల్లిదండ్రులది అందుకు వారు పరిమిత సంతానం కలిగి వ్యసనాలను దరిచేరనీయక సత్ప్రవర్తనతో కష్టించి పనిచేసి లేమికి దూరంగా ఉన్నప్పుడే అది సాధ్యమవుతుంది అనాథ బాలల పట్ల సమాజం సానుభూతితో వ్యవహరించి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకొచ్చి బాలలను ఆదుకోవాలి. వితరణశీలురైన దంపతులు చిన్నారులను చేరదీయడం సముచిత మనిపించుకుంటుంది

ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా మనలో మార్పు రానంత వరకు చిన్నారి బాలల దీన గాథలు వినిపిస్తూనే ఉంటాయి.బాలల పట్ల ప్రతి మనిషి మానవతా దృష్టితో మెలిగితే వారి జీవితాలు అంధకార బంధురం కాకుండా ఆగుతాయి. అప్పుడే నేటి సభ్య సమాజపు డిక్షనరీ నుంచి బాల కూలి అన్న పదం తొలగి పోతుంది అనాథ అనే పదం అడ్రసు లేకుండా తుడిచి పెట్టుకు పోతుంది

పాట్నీడి చక్రరావు
విశాఖపట్నం □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు :..............................

పూర్తి చిరునామా :..............................

....

....

పిన్‌కోడ్ :

ఉడుకు రక్తం

సోమిరెడ్డి జమున

“అదేమిట్రా కృష్ణయ్యా అర్జునమ్మ గృహ ప్రవేశం ఈరోజే అనుకుంటాను ఇంకా తయారు కాలేదేమిట్రా? ఏమమ్మా కామాక్షీ నువ్వెళ్ళవా?

నేనెళ్తున్నాను నాన్నా! నీ మనవడు రాడంట ఆమె మాటల్లో ఎంత నిష్ఠూరం వుందో అంత బాధ అంతర్గతంగా లీనమయ్యింది

ఏమిటీ మోహన్‌కృష్ణ వెళ్ళడా అదేవిటీ?

వాడిని నువ్వే అడుగు ఎందుకెళ్ళడో! విసురుగా అనేసి తాతా మనవడిని తక్కడ ఒంటరిగా వదిలి లో పలికెళ్ళింది కామాక్షి.

ఏమిట్రా మోహనా! నిన్న మొన్నటి దాకా గృహ ప్రవేశానికి ఎలా చెయ్యాలా అని నన్ను ఊదర గొట్టివి పైగా దగ్గరుండి చెల్లెలికి ఇల్లు కట్టిస్తవే ఇప్పుడేమొచ్చిందిరా అలక

అలకేమి లేదు వూర్కే వెళ్ళడంలేదు

ఒరే! ఇలాంటి కబుర్లు అదిగో గోచి పెట్టుకుని గోలీకాయలాడుతున్నాడే వాడికి చెప్పు మూడు తరాల అనుభవాలతో నా తల పండిపోయింది ఏమయిందో నిజం చెప్పరా

నిజం చెప్పడానికేముందిందులో! జానకిరామ్‌ని గృహప్రవేశానికి పిల్చుకున్నారు వాళ్ళు నేనెందుకెళ్తానింక?

ఏ జానకిరామ్‌రా కృష్ణయ్యా? అయినా వాడెవడో తలకు మాసినోణ్ణి పిల్చుకుంటే నువ్వెళ్ళకపోవడమేమిట్రా ఎచ్చి సన్నాసీ!

తలకి మాసినో డెందుకవుతాడులే! అయిన వాడయితేనేగా పిల్చుకున్నారు

బొళ్ళున నవ్వాడు కోదండరామయ్య ఆయన నోట్లో లెక్క పెడితే నాలుగు పళ్ళున్నాయి

అయిన వాళ్ళనుగాక పరాయి వాళ్ళను పిల్చుకుంటారురా గృహ ప్రవేశానికి

అందుకే నేనెళ్ళడం లేదు

ఆయనకేమీ అర్థం కావడం లేదు మంచం మీద నుండి లేవబోయి లేచే ఓపిక లేక కూతుర్ని కేకేసాడు

అమ్మాయీ! ఇలా రా! ఏమిటంటాడు వీడు?

వాకిట్లో వెనకే కాచుకు కూర్చున్నట్టు క్షణంలో దగ్గరకొచ్చిందామె తన కన్న కొడుకు తను పెంచిన శరీరం తను నేర్పిన బుద్ధులు అయినా ఎదిగిన కొడుకు సంపాయిస్తున్న కొడుకు ఆ కొడుక్కి నచ్చ చెప్పుకోలేని బలహీనత ఆమె కళ్ళల్లో నీరు నింపుతోంది ఆ నీళ్ళల్లో కేవలం ఆగ్రహాన్ని కరిగించుకుంటోంది

ఆ జానకిరామ్ లేడూ కాలేజీలో అల్లుడికి వీడికీ స్నేహితుడు అప్పుడేదో ఎలక్షన్లలో పేచీ రాలా ఆ పిల్లాడ్ని అల్లుడు గృహప్రవేశానికి పిల్చాడట

ఆఁ పిలిస్తే వీడికేమంట?

నాకేమా? విసురుగా తలెత్తాడు మోహన్‌కృష్ణ

ఆ రోజు ఎవరి కొరకు నేను తల బద్దలు కొట్టిచ్చుకుంది? అప్పుడేమన్నా వీడు నా చెల్లెలికి మొగుడా? స్నేహితుడని వీడి వైపు మాట్లాడినందుకే కదా ఆ జానకిరామ్‌కి నేను పగయ్యాను ఒక్క మాట ఒక్క మాట కూడా నాతో అనకుండా గృహ ప్రవేశానికి పిలుస్తాడా?

ఏదో లేరా నువ్వింత బాధ పడతావని అనుకోనుండడు రేవంత్! చిన్నోడవ కదా!'

అదీ కాదు నాన్నా! గృహప్రవేశమన్నాక బంధువులనంతా పిల్చుకోవాలా అక్కరలేదా? రేవంత్ పెదనాన్న చిన్న కూతుర్ని ఆ జానకిరామ్ కిస్తేరి పిలవకుండా ఎలా వుంటాడు? తండ్రితో అంది కామాక్షి

పిల్చుకోమను ఎవరొద్దంటున్నారు నేను పోనంటున్నానంతే మోహన్‌కృష్ణ రోషంగా అన్నాడు

అదేమిటిరా నాన్నా! పోనంటే ఎట్టారా? రేప్రొద్దున నీ పెళ్ళికి నీ చెల్లెల్ని పంపిస్తారా?

తాత వైపు చిత్రంగా చూసాడు మోహన్‌కృష్ణ

నా పెళ్ళికి నా చెల్లెల్ని పంపించరా

బాగుందిరోయ్ మనవడా! నీ చెల్లెలింటికి నువ్వు పోనప్పుడు నీ పెళ్ళికి నీ చెల్లెలెందుకు వస్తుందిరా' కళ్ళజోడు సవరించుకుంటూ అన్నాడు కోదండరామయ్య

నేను నా పెళ్ళికి నా చెల్లెలికిగానీ నా బావగ్గానీ పగయిన వాళ్ళను పిల్చినప్పుడు వాళ్ళను రావద్దను అంతేగానీ ఉక్రోష పడుతున్న మనవణ్ణి సరదాగా చూస్తున్నాడు తాత అతని జీవితంలో ఇలాంటి ఆవేశాలు సర్దుబాట్లు ఎన్నో ఇంకెన్ని పాఠాలో అతని జీవితంలో

కృష్ణయ్యా! ఇప్పుడు నువ్వు నీ బావ గృహప్రవేశానికి వెళ్ళలేదనుకో అప్పటి నుంచి వాళ్ళకి పగవాడివే కదా! పగవాడి పెళ్ళికి ఎందుకొస్తారు!

నేల మీద కూలబడి తలెత్తి కొడుకు మారతాడని ఆశగా చూస్తోంది కామాక్షి గృహ ప్రవేశానికి పోనంత మాత్రాన నేను చెల్లెలికి అన్నను కానా? ఆశ్చర్యంగా అడుగుతున్న పాతికేళ్ళ మనవడి వంక ఆశ్చర్యంగా చూసాడు కోదండరామయ్య

నీ చెల్లెల్ని నీ స్నేహితుడికిచ్చినప్పుడే నీ చెల్లెలు పరాయిదయిపోయిందిరా కేవలం మీ ఇద్దరి మధ్య వుండేది బంధుత్వం అంతే అతను ఒప్పుకుంటేనే నీ చెల్లెలు ఏమయినా చెయ్యగలదు మీ ఇద్దరి మధ్య వున్న ఆ కాస్త బంధుత్వాన్ని ఈ రోజు నువ్వు తెంపేసుకోవాలని చూస్తున్నావు

కాస్త బంధుత్వం ఏమిటి నాన్నా వీడికెంత ప్రేమని అదంటే! నెల క్రితమే నేను వద్దన్నా వినకుండా రెండు వేలు పెట్టి అదేంటో అప్పటి కప్పుడు ఫొటోలొచ్చే కెమెరా తెచ్చి ఇంట్లో పెట్టాడు ఈ రోజివ్వడానికి '

ఇప్పుడేమయిందమ్మా నువ్విచ్చిరా కాదన్నానా అన్నాడు మోహన్‌కృష్ణ అతనికూడా చెల్లెలు బావ మరోసారి పీటల మీద కూర్చుంటే చూడాలనీ ఆ దృశ్యాలను కెమెరాలో నుండి అప్పటికప్పుడు తీసి అందరికీ చూపించాలని నలుగురు ముందు చెల్లెలు గర్వించేలా ఆ కెమెరా ఇవ్వాలని మనసులో వుంది కానీ ఆ జానకిరామ్‌ని ఎందుకు పిలవాలి? అదెంత అవమానం తనకు తన మనవడి ద్వారా వాళ్ళ మధ్య ఏర్పడిన కక్షలు గుర్తొచ్చాయి కోదండరామయ్యకు ఆ సంఘటనలోకి నాలుగేళ్ళ వెనక్కెళ్ళాడాయన

మోహన్‌కృష్ణ జానకిరామ్ రేవంత్ బి కాం లో స్నేహితులు వాళ్ళు ఆఖరి సంవత్సరం చదువుతుండగా కాలేజీ ఎలక్షన్లలో రేవంత్‌కి పోటీగా జానకిరామ్ చెల్లెలు నిల్చుంది రేవంత్‌ని డ్రాప్ చేసుకోమని కోరాడు జానకిరామ్ అందుకు అంగీకరించలేదు రేవంత్ దాంతో వాళ్ళిద్దరి మధ్య తగువు చిలికి చిలికి గాలి వానగా తయారయింది వాళ్ళిద్దరి పట్టుదలలను సర్దాలని ప్రయత్నించాడు మోహన్‌కృష్ణ కానీ జానకిరామ్ దురుసుతనంతో మోహన్‌లో కూడా విరక్తి కలిగింది ఫలితంగా స్నేహితుల్లో చీలికలేర్పడ్డాయి రేవంత్ జానకిరామ్‌ల ప్రమేయం లేకుండా వాళ్ళ సహచరులు కక్షలను తారాస్థాయికి చేరుస్తూ పోలింగ్ రోజు మోహన్‌కృష్ణ రక్తం కాలేజీ గోడమీద ఎర్రటి పెయింటింగ్ అయింది

ఆ సంఘటనతో మోహన్‌కృష్ణకు జానకిరామ్ దూరమయిపోయాడు అప్పటి నుండి ఇప్పటి వరకు కాలం తెచ్చే మార్పులకు కూడా మోహన్‌కృష్ణ మనస్సు మారలేదు తన చెల్లెల్ని రేవంత్‌కిచ్చి పెళ్ళి చేసాడు ఆ వివాహం జరిగిన సంవత్సరానికి అతనికి పెద నాన్న కూతుర్ని జానకిరామ్ చేసుకున్నాడు ఆ బంధుత్వం జానకిరామ్ రేవంత్‌లని కలిపింది ఎవరి కోసం తను దెబ్బలు తిన్నాడు? రేవంత్ సర్వం మర్చిపోయి జానకిరామ్‌ని గృహప్రవేశానికి

అవ్వానిస్తాడా? అనే ఉక్రోషంతో వున్న తన మనవడిని శాంత పర్చే వుద్దేశంతో అన్నాడు కోదండరామయ్య

ఒరే కృష్ణయ్యా! నీ చెల్లెలు నీవెళ్తే సంతోషిస్తుంది కానీ కెమెరా పెట్టి చూసి సంతోష పడుతుందట్రా

అయినా ఎందుకులే నాన్నా అదుంటే ఇంట్లో వుండదా! అల్లుడికి గుడ్డలు అర్చనకు పట్టు చీర వుండనే వున్నాయి

అలా అంటున్న తల్లితో అన్నాడు మోహన్‌కృష్ణ

ఆ కెమెరా అర్చనకని కొన్నాను దానికే ఇవ్వు మనింట్లో ఎందుకు?

పకపక నవ్వాడు కోదండరామయ్య

ఒరే నాన్నా! వెళ్ళు వెళ్ళి నీ చేతులగుండా ఇచ్చిరా ఎచ్చి ఎల్లా నీ కొరకు ఎదురు చూస్తూ వుంటుంది ఇదిగో ఇలాటి పట్టింపులతో నా తల మెరిసిపోయింది అయిన వాళ్ళందర్నీ పోగొట్టుకుని ఈ రోజు అనుకుంటుంటాను అందరం బ్రతికున్న ఆ రోజుల్లో పట్టుదలలకు పోయి ఎంత కాలాన్ని ఎంత ఆనందాన్ని ఎంత మనశ్శాంతిని వృధా చేసుకున్నానో! అని ఆ వృద్ధుడు నిట్టూర్చాడు

ఉహః ఈ రోజెళ్ళను రేపెళ్తాలే

రేపెళ్తాడట రేపెళ్తాడు రేపెళ్ళి ఆ పిల్లను ఉద్ధరిస్తాడు ఈ రోజు నలుగుర్లో ఆ పిల్లకెంత చిన్నతనం కోపంగా లేచి నిట్టూర్చింది కామాక్షి.

అమ్మాయి చెప్పింది నిజమేరా నీ ప్రేమ నీ చెల్లెలికి తెలుస్తుంది నలుగురికీ ఎలా తెలుస్తుంది? మీ అమ్మ కడుపున పుట్టిన ఆ ఇద్దరు నలుసుల్లోనే తగాదాలొచ్చాయని కథలల్లుతారు బంధువులు

అల్లుకోనీ

ఉడుకు రక్తం! మనసులో అనుకున్నాడాయన

నా మాటినరా కృష్ణయ్యా! ఈసారి వెళ్ళు మరోసారి ఆ జానకి రాముణ్ణి ఎ కార్యానికి ఎలవకుండా నేను చూస్తాను

ఏమక్కరలేదు ఎవరికిష్టమైన వాళ్ళని వాళ్ళు ఎల్చుకుంటారు నేనెళ్ళకపోతే వాడికేమీ మునిగిపోదు

తాత మనవడి కళ్ళల్లోకి చూసాడు ఆ కళ్ళ నిండా పట్టుదలతో పాటు బాధా మిళితమయింది.

బావగారు కట్టే యింటిని తన స్వంత ఇల్లులా భావించి ఎన్ని సలహాలిచ్చాడు కృష్ణుడు. రేవంత్‌కి అర్థాంతరంగా ట్రాన్స్‌ఫర్ వస్తే నెల రోజులు జీతం నష్టం మీద శెలవు పెట్టి ఆ ఇల్లు ఎంత శ్రమపడి పూర్తి చేసాడు?

ఒక రోజు

తాతయ్యా! ఇదిగో నీ జరీ కండువా త్వరగా రా- అని తొందర చేసే మనవడిని

నేను రాలేనులేరా రేపు నువ్వు కట్టుకున్నపుడు ఓపిక చేసుకుని వస్తానులేరా అంటే కృష్ణుడేమన్నాడు?

నా ఇల్లు అయితే ఒకటీ నా చెల్లెలదయితే ఒకటీనా! ఓపిక తెచ్చుకుని రావాల్సిందే అనలేదూ!

యీ వరండాకు గ్రిల్ పెడితే బాగుంటుందా ఇలా వదిలేస్తే బాగుంటుందా చెప్పు తాతయ్యా అని అడుగుతున్న మనవణ్ణి

నీ ఇల్లు కట్టుకున్నంత సంబరపడిపోతున్నావు గదరా అంటే ఏమన్నాడు?

నా అన్న కట్టిచ్చిన యిల్లిది అని అర్చన కళ్ళల్లో వున్న తృప్తి ముందు నా సంతోషం ఏపాటిది తాతయ్యా అనలేదూ! అలాటి కృష్ణుడు తన చెల్లెలు బావ ఆ కొత్త ఇంట్లో కాలు మోపుతున్నపుడు చూడలేకపోవడం వాడికి మాత్రం ఎంత అశాంతి?

ఆ అశాంతిని పట్టుదలను పోగొట్టాలనే ప్రయత్నంలో మనమడి చేయి పట్టుకుని అన్నాడు

ప్రశాంతంగా ఆలోచించు నీవు లేకుండా నీ చెల్లెలు గృహ ప్రవేశం ఎలా చేసుకుంటుంది

నువ్వే చెప్పు తాతయ్యా! రేవంత్ ఆ జానకిరామ్‌ని ఎలవడం తప్పు కాదూ! తాత చెయ్యి పట్టుకుని అడిగాడు మోహన్‌కృష్ణ

తప్పేనని చెప్తున్నాగా- అయినా నీకతనితో పనేంటి? నిన్ను ఆ జానకిరామ్ ఇంటికి వెళ్ళమని నేను చెప్పడం లేదుగా నువ్వెళ్ళేది నీ చెల్లెలింటికి అక్కడకు ఎవరొస్తే నీకెందుకు నీ స్థానం నీకెప్పుడూ వుంటుందిరా నిన్ను ఎలవనప్పుడు నువ్వు కించపడాలిగానీ

నన్ను ఎలవకపోయినా నేనింత బాధపడక పోదునేమో! ఏమైనా సరే నేను వెళ్ళలేను

చెల్లెల్నిచ్చమనే జ్ఞానమైనా లేదు నువ్వు కాఫీ త్రాగు నాన్నా చల్లారిపోతున్నాయి వాడితో ఎందుకు? క్రింద పెట్టిన కాఫీ గ్లాసు తండ్రి కందిస్తూ అంది కామాక్షి

వాడు వస్తాడులేమ్మా నువ్వెళ్ళి తయారు కాపో

ఆమె వెళ్ళిపోయింది కళ్ళు తుడుచుకుంటూ కూతురు కన్నీరు ఆ వృద్ధుణ్ణి కలిచేసింది

తాతయ్యా! ఎవరి కోసం నేను ఆ జానకిరామ్‌కు పగయ్యాను నేనే తటస్థంగా ఆ రోజు వూర్కోనుంటే నేనతని చేతిలో అంత అవమానం పొందే వాణ్ణా? ఆ



జ్ఞానం రేవంత్‌కులేకపోయిందే! అమ్మ నాకు జ్ఞానం లేదంటుందేమిటీ! చిరాగ్గా ముఖం పెట్టి అడిగాడు.

* * *

పది నెలల తర్వాత కామాక్షి కళ్ళల్లో మరలా కన్నీరు. ఆమె కన్నీరు తుడవడానికి ప్రయత్నిస్తున్న

కోదండరామయ్య దగ్గరకు దురుసుగా వచ్చాడు మోహన్‌కృష్ణ

చూసావా తాతయ్యా! అర్చనను నా పెళ్ళికి పంపడట రేవంత్!

ఇలా జరుగుతుందని అనాడే నీకు చెప్పానుగా కృష్ణయ్యా

నా చెల్లెల్ని పంపడానికేం!

చిరునవ్వు నవ్వాడు కోదండరామయ్య

ఆ రోజు నువ్వు నీ చెల్లెలింటికెళ్ళడానికేం!

దానికీ దీనికీ ఏం పోటీ? ఇది నా చెల్లెలి పుట్టిల్లు

నీవా రోజు వెళ్ళడం మానేసింది నీ చెల్లెలి మెట్టింటికి అది మర్చిపోతే ఎలా?

ఎప్పుడు నువ్విలాగే మాట్లాడుతావులే తాతయ్యా! ఉక్రోషంగా అక్కడ నుండి వెళ్ళిపోయాడు కొత్త మామిడాకుల తోరణాలు దాటుకుని మోహన్‌కృష్ణ

ఆ కొత్త మామిడాకుల తోరణాలు వాసనలుతో పెళ్ళి మిరాయి ఘుమ ఘుమలు ఆ ఇంటిని నింపిన దూరపు బంధువులతో మోహన్‌కృష్ణ పెళ్ళి రేపని తెల్పుతున్నాయి-కానీ ఆ ఇంటి అడబడుచు యిప్పటి వరకు రాలేదు వస్తుందన్న ఆశ లేని కామాక్షి గుండెల్లో రంపపు కోత

నే వెళ్ళి కాళ్ళు పట్టుకుని తీసుకొస్తాలేమ్మా నువ్వు దిగులు పడబాకు

కన్నీళ్ళుబికి వస్తున్న కళ్ళెత్తి దీనంగా తండ్రి కళ్ళల్లోకి చూచి తల దించుకుంది కామాక్షి భర్త సరే

ఉదయం

గుండె కొలన్నుంచి
ఎగిసి వచ్చే రక్తాక్షరాలు
పేదల బ్రతుకుల్లో
విద్యుత్తు ఐ ప్రసరిస్తే
ఆ కళ్ళల్లో
వెన్నెల పూస్తే
అదే
అసలు ఉదయం

– ముత్యాల ప్రసాద్

ఉడుకురక్తం

కొడుకు కూతురు ఈ భూమ్మీద పడడం వరకే బాధ్యత తీసుకుని కన్ను మూసి చాలా కాలమే అయింది అక్క చెల్లెళ్ళు అన్నదమ్ముళ్ళు లేరు వున్న ఒకే ఒక కూతుర్ని అల్లుడు మొండికేసి పంపడం లేదు తండ్రి వుంటే కూతురి గురించి బాధ పడే వాడే కానీ అమెకేమి సహాయం చేయలేని అనారోగ్యపు వృద్ధుడు యీ శుభ కార్యానికి తన కూతురు అల్లుడు నట్టింట్లో కళ కళలాడూ తిరక్కుంటే ఎలా బాగుంటుంది నలుగురిలో వెలితి మాటలెలా వున్నా తన మనసుని నింపిన వెలితి ఎలా తీరుతుంది

వెళ్ళగలవా నాన్నా తన వెలితిని తండ్రి తీర్చగలడేమో అనే ఆశతో అంది

వెళ్తానులేమ్మా

మంగమ్మగారి అల్లుడ్ని తోడు తీసుకెళ్ళు

వద్దులేమ్మా ఇవన్నీ వాళ్ళకు తెలీదమెందుకు? అని కర్ర వూతతో బయలుదేరిన ఆ వృద్ధుడిలో ఒకటే ప్రశ్న

ప్రేమలుండీ ఎందుకీ ఆవేశాలు ఎందుకీ పట్టింపులు? వాని వల్ల ఎన్ని కన్నీళ్ళు ఎంత అశాంతి ఎంత అశాంతినైనా భరించడానికి సిద్ధపడుతున్నారేగానీ వాళ్ళ పట్టుదలలెందుకు వదులుకోరు!

* * *

రిక్షా దిగి మనమరాలి ఇంట్లో కాలు పెట్టాడు కోదండరామయ్య తాతగార్ని చూడగానే కన్నీళ్ళు పెట్టుకుంది అర్చన

మనమరాలి కన్నీళ్ళు అమె కట్టుకున్న సాదా చీర ఆ వృద్ధుడికి జవాబు చెప్పాయి అన్న పెళ్ళికి తను రావడంలేదని

మనవరాల్నడిగి ఏం లాభం? అయినా అడక్కుండా వుండలేకపోయాడు

మరీ ఇంత పట్టుదల మంచిది కాదమ్మా అర్చనా!

అర్చన తల వంచుకుంది అతనింకేమి మాట్లాడదల్చుకోలేదు వంచుకున్న మనమరాలి జవాబులో అర్థాలు అతనికి బోధపడ్డాయి

నా భర్తను అవమానిస్తే నన్నవమానించినట్టు కాదా! అయన కాదంటే నేనెలా రాను అది ఏమైనా కానీ అర్చన రావడం లేదు తన స్వంత అన్న పెళ్ళికి

ఇ·వేమన·పద్యాలు



గురుతు తీరువల్ల కులమెల్ల చెడిపోయె
స్త్రీల నడత వల్ల సిగ్గు పోయె
చౌటినేల వల్ల జలమెల్ల చెడిపోయె
విశ్వదాభిరామ వినురవేమ

కొన్ని ఏళ్ళగా కలలుగన్న సోదరుడి శుభకార్యానికి ఆ పిల్ల రావడం లేదు జవాబు ఏదైనా వెనుక కారణం ఒక్కటే పట్టుదల

నేరుగా అల్లుడి గదిలోకి నడిచాడు ఆ రోజు ఆదివారం రేవంత్ ఇంట్లో వుంటాడని తెలుసు

అతను తాతగార్ని సాదరంగా ఆహ్వానించాడు టిఫన్ ప్లేట్లతో బ్రూ కాఫీతో ఆతిథ్యమిచ్చాడు అత్తగారు బాగుందా అని కుశల ప్రశ్నలు వేసాడు కానీ పెళ్ళికి రానన్నాడు

అదేమిటి నాయనా! ఈసారికి వాడిని మన్నించరా వాడు నీ భార్యకు అన్నే కాదు నీకు స్నేహితుడు కూడా

ఆ విషయం మా గృహప్రవేశం రోజు వాడికి తెలియాలిగా తాతగారూ!

తెలియాలి పోనీ చెప్తే తెల్సుకోవాలి గొణిగాడు కోదండరామయ్య

వాడికోసం కాకపోయినా కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్న నా కూతురి కోసం దాని కూతుర్ని తీసుకురావయ్యా

కొద్దిగా కదిలాడతను

వచ్చే పనయితే అర్చనను తీసుకెళ్ళండి

ఉసూరుమని లేచి నిల్చున్నాడతను

రానులే తాతయ్యా ఆయన్ను కాదనీ అమ్మకు చెప్పు మరో రోజు వస్తానని

అలా అంటున్న మనమరాలి వంక దీర్ఘంగా చూసాడతను

ఏమి ఆడపిల్లలు! తల్లి కన్నీరు చూడగలరు కానీ భర్త మనసు బాధపెట్టలేక ఈ ఎల్లలు ఏడిస్తే కంది పోతారని ఏమి తల్లడిల్లిపోతుందా తల్లి

ఆఖరి ప్రయత్నంగా అన్నాడు

ఒక్కసారి వెళ్ళి అల్లుణ్ణి అడిగి రామ్మా నువ్వయినా ఒప్పించుకోకపోతే ఎలా?

ఆ రోజు అన్నయ్యను ఒప్పించుకోగలిగాను ఈ రోజు ఈయన్ని ఒప్పించుకోవడానికి అంతా మన ఎచ్చి తాతయ్యా! ఆ ఎల్ల కళ్ళ నిండా నీళ్ళు

అంటే మరోసారి భర్తను అడగడానికి మనమరాలు ఇష్టపడ్డం లేదన్నమాట

కర్రపూతతో కదిలాడు

ఒక్క నిముషం వుండు తాతయ్యా!

ఆ ఎల్ల పరిగెత్తినట్టు లోపలికెళ్ళింది

ఆమె కళ్ళ తడిలో కదలాడిన ఆరాటం ఆ వృద్ధుడి చూపు పరిధిని దాటి పోలేదు

ఆప్యాయమైన అనుబంధాన్ని తృణీకరించేంత బలమైనవా ఈ పట్టుదలలు పంతాలు ఉరకలెత్తే ఉడుకు రక్తంలో పారేవి క్రోధాలు రోషాలే కాని ఆప్యాయతలు కావా? ఒక తల్లి ఒడిలో పెరిగిన అన్నా చెల్లెళ్ళ బంధాన్ని కూడా లెక్క చేయకుండా ఆ నాడు పట్టుదలలకు పోయిన కృష్ణుడు ఈనాడు పోనీలే అని సరిపెట్టుకోలేని రేవంత్ ఓ క్షణం వివేకంగా ఆలోచించి వుంటే ఈ రోజు ఇద్దర దవాళ్ళ కళ్ళల్లో కన్నీళ్ళు మిగిలేవి కాదు

వృద్ధాప్యపు ఆలోచనలనకు అంతరాయం కలిగిస్తూ గుప్పెట్లో వస్తువుని తన చేతిలో వుంచింది అర్చన

ఆ చిన్న పెట్టె తెరిచాడు ఒంటి వజ్రపుటుంగరం చాలా ఖరీదైన వస్తువు

కద్దులేమ్మా యింత డబ్బు పోసి కొన్నా ఈ రాయి వుంగరం ఎంత కాంతిగా వున్నా నీవు వాడి పెళ్ళికి రాకపోతే అది చీకటే అవుతుంది తల్లీ! నీ రాక ఇచ్చిన సంతోషం యింత డబ్బు పోసి కొన్న వస్తువులో కృష్ణుడికి దొరుకుతుందనుకోను

అతను తన భావాలను స్పష్టం చేయలేకపోయాడు డెబ్భై ఏళ్ళ అతని మనస్సు అతని పెదాల్ని వారించింది

ఆ పస ఎల్ల కనీస సంతోషాన్ని తనెందుకు దోచుకోవాలి?

అలాగేమ్మా ఇస్తాను మీ మనస్సు మారితే ఆఖరి క్షణంలో అయినా రండి

డెబ్భై సంవత్సరాల ఆ వృద్ధుడి జీవితంలో ఇలాంటి సంఘటనలు క్రొత్తేమీ కాదు ఇంతకంటే క్లిష్టతరమైనవి కూడా ఎదుర్కొన్నాడు కానీ అవివేకంతో అజ్ఞానంతో ఆవేశంతో మొండితనంతో పట్టుదలతో కక్షతో ఎందుకు జీవితాల్ని అర్ధరహితంగా మలుచుకుంటారో అర్ధం కాని ఆ వృద్ధుడు ఏ రోజుకారోజు ఏ క్షణానికా క్షణం ఇలాటి సంఘటనలు తారసపడినప్పుడు ఆలోచిస్తూనే వుంటాడు ఆక్రోశిస్తూనే వుంటాడు బహుశా ఆ గుండె చలనం ఆగిపోయేదాకా అతని ఆలోచనలు అతని ఆరాటం ఆగిపోవేమో! □

సీరియల్

డి.ఎస్.పి.విజయ్

ఆమూరి సావిత్రి



(గత సంచిక తరువాయి)

సాయంత్రం ఆరుబయట వాలు కుర్చీలో కూర్చుని టీ తాగుతూ నానీ బిర్యా బాలాడు కుంటుంటే సరదాగా చూస్తున్నాడు విజయ్

తెల్లని లుంగీ మోచేతి దిగువ వరకూ వెనక్కి లాగిన ఫుల్‌హాండ్స్ వైట్ షర్టుతో పెదవుల మీద చిరునవ్వుతో రిలాక్స్‌డుగా ఉన్న విజయ్‌ను చూస్తూ నమస్తే సర్ అన్నాడు మురళీధర్రావు

హలో మురళీ రండి అన్నాడు విజయ్

రాముా టీ తీసుకొచ్చి మురళీ కిచ్చాడు

హలో అంకుల్! నమస్తే! అన్నాడు నానీ

నానీ విజయ్‌ల అనుబంధం చూస్తుంటే విచిత్రంగా ఉంటుంది మురళీకి

మొదట వాళ్ళిద్దరూ తండ్రీ కొడుకు లేమో అనుకుంటారెవరైనా కాదని తెలిశాక ఆశ్చర్య పోతారు

అంత ఆత్మీయంగా ఉంటారు వాళ్ళు కేవలం ఒక కేసుకు సంబంధించినంతవరకే వాళ్ళ సంబంధం అనుకుంటే నమ్మ బుద్ధికాదు మురళీకి

నానీకి విజయ్‌కి ఏదో అనుబంధ ముంది

అత నెవరు అని అడగాలని చాలాసార్లు నాలిక చివరిదాకా వచ్చిన ప్రశ్నను సభ్యత కోసం వెనక్కి నెట్టేసేవాడు కాసేపు ఊళ్ళో రాజకీయాలు మరి కాసేపు దేశంలో రాజకీయాలు చుట్టి వచ్చిన వాళ్ళ సంభాషణ ప్రపంచ శాంతి వరకూ వెళ్ళి అక్కడి నుంచి వెనక్కి తిరిగి అంతక్రితం అరెస్ట్ చేసిన వేశ్యల మీదికి మళ్ళింది

ఇంతలో ఏమిటో సీరియస్‌గా చర్చించు కుంటున్నట్టున్నారే! అంటూ వచ్చాడు చందర్రావు

సీరియస్ మాటలేం కాదులెండి రండి కూర్చోండి అన్నాడు విజయ్

వాళ్ళ సంభాషణలో తనూ పాలు పంచుకుంటున్నాడు చందర్రావు

ప్రతిసారీ ప్రతి చోటా బ్రోతల్ హౌస్‌ల మీద దాడి చెయ్యటం వాళ్ళ నరెస్ట్ చెయ్యటం ఫైను కట్టించుకునో కొన్ని రోజులు జైలు శిక్షవేసో వాళ్ళను ఒదిలెయ్యటం తిరిగి వాళ్ళు తమ మామూలు వృత్తిని కొనసాగించటం ఈ ఫార్స్ వల్ల ఎవరికి ప్రయోజనం?

నా డ్యూటీ కాబట్టి నేను అరెస్ట్ చేస్తాను డబ్బు కట్టించుకుని కోర్టు వాళ్ళ నొదిలేస్తుంది

వాళ్ళ వృత్తికి శాశ్వతంగా గుడ్‌బై కొట్టేలా ఏదైనా పరిష్కారం చూపించాలి గానీ వాళ్ళు ఒళ్ళమ్ముకుని సంపాయించిన డబ్బులు ఫైను రూపంలో కట్టించుకుని మళ్ళీ ఒళ్ళమ్ముకుని మాక్కూడా డబ్బులు ఎట్రండ అన్నట్లు తిరిగి వాళ్ళ నందులో కే తొయ్యటం

ఏమిటో తలా తోకా లేని పనులంటే ఇవే అన్నాడు మురళి

తిరిగి వాళ్ళందులోకి పోక ఏం చేస్తారు? అన్నాడు చందర్రావు

అదేంమాట? ఎందుకు పోవాలి? ఏదైనా ఒక హోమ్ లాంటిది ఏర్పరచి వాళ్ళ నందులో చేర్చుకుని చేతి పనులు మొదలైన వాటిలో శిక్షణ నిచ్చి వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేలా చెయ్యొచ్చు గదా?

ఆ తరువాత?

ఆ తరువా తేముంది? వాళ్ళ బ్రతుకు వాళ్ళు బ్రతుకుతారు

ఇప్పుడు మాత్రం వాళ్ళ బ్రతుకు వాళ్ళు బ్రతకటం లేదా?

అంత దయనీయంగానా? వాళ్ళ బ్రతుకు లెంత హీనంగా ఉన్నాయి! అలా ఎందుకు బ్రతకాలి?

మీరు చెప్పినట్లే స్వతంత్రంగా నిలబడతారు అయితే వాళ్ళనెవరు పెళ్ళి చేసుకుంటారు? తరువాత వాళ్ళ గతేమిటి?? ఎన్నాళ్ళలా మోడులా నిలబడతారు?

చందర్రావు వాదన అర్థం లేనిదిగా అనిపించింది మురళీకి

ఒళ్ళంతా పుచ్చిపోయి రోగాలతో మగాళ్ళు పెట్టే చిత్ర హింసలతో క్షణం క్షణం నరకం అనుభవిస్తూ చివరకు దిక్కులేని చావు చావటం కంటే హాయిగా ఆరోగ్యంగా స్వేచ్ఛగా బ్రతకటం మేలుకదూ?

ఒకపెద్ద గీత పెద్దదిగానే ఉండాలంటే దాని పక్కన అంతకన్నా పెద్ద గీత గీసి చూడ గూడదు

ఎవరూ పెళ్ళి చేసుకోరు గనక అంత నికృష్టంగానే బతకాలనటం అర్థం లేని వాదన

ఉన్న హోమ్‌లు చూస్తున్నాంగా వీళ్ళంతా అందులో చేరి చీడను పోగొట్టుకుని ఎరువు వేసిన మొక్కల్లా నవనవలాడుతూ ఉంటే ఏ ప్రముఖుడైన ప్రబుద్ధుడో చేరి ఆ హోమ్‌నే తిరిగి వేశ్యావాటికగా మారుస్తాడు

రంగారావు లాంటి వాళ్ళ కంట పడ్డారంటే దర్జాగా వాళ్ళ నెత్తుకెళ్ళి స్వయంగా ఆయనే వాళ్ళను తమ పాత జీవితంలోకి నెట్టేసి ఇహ ఆయన వాళ్ళమీద వ్యాపారం మొదలెడతాడు అన్నాడు విజయ్

టాపిక్ రంగారావు మీదికి తిరిగింది

రంగారావు ధర్మారావు తోడుదొంగలు అన్నాడు చందర్రావు

ఆ సంగతి మీతోపాటు ఇక్కడి ప్రజలందరకూ తెలుసు అయినా వాళ్ళు ప్రతిసారీ ధర్మారావునే గెలిపిస్తారు ఆఖరుకు ముఖ్యమంత్రి లాంటి కీలకమయిన స్థానాన్ని అధిరోహించే వ్యక్తుల పట్ల కూడా క్రేజ్ ఒక్కటే ప్రధాన పాత్ర వహించే స్థాయిలో ఉన్నాయి మన ప్రజల ఆలోచనలు పరిపాలనా దక్షత లేకపోయినా సంవత్సరాల తరబడి కన్నెత్తి ప్రజల వేపు పాలనా యంత్రాంగం వైపు చూడలేని కోమా లాంటి స్థితిలో పడున్నా రేపో మాపో ఎగిరిపోయేంత జరాభారంతో కృంగిపోతున్నా పట్టించుకోకుండా ఆయన మా ముఖ్యమంత్రి అని చంకలు గుద్దుకునే ఎచ్చితనం నుంచి బయటపడి ప్రజలు చైతన్యవంతులయి తిరగబడ్డనాడు రంగారావులు ధర్మారావులు నామరూపాల్లేకుండా పోతారు

కానీ ఇంకొక వందేళ్ళ తరువాతయినా మనం ఇలాంటి మార్పును

జరిగిన కథ-14 శ్రీధర్‌ను అరెస్టు చేసి కేసు నడిపి శిక్ష విధింప జేయడంతో విజయ్ మీద రంగారావుకు కోపం పెరిగి పోతుంది జగదీష్ తమ్ముడు మురళి ఇంద్రాపూర్‌కు ఎస్ ఐ గా వస్తాడు విజయ్‌ని దెబ్బతీసేందుకు రంగారావు మంతనాలు సాగిస్తుంటాడు విద్యార్థులలో గొడవలు రేపి విజయ్ పని పడతానని ధర్మారావు ముందుకొస్తాడు పెద్ద ఘర్షణ జరిగి మురళి గాయపడతాడు పరిస్థితి కాల్పుల దాకా దారి తీసినా అదుపులో కొస్తుంది అవమానభారంతో రాజేందర్ మళ్ళీ విజయ్‌ను దెబ్బతీయడానికి పథకం వేస్తాడు

చూడగలమా? అన్నాడు మురళి

చూడలేం ఎందుకంటే ఇంకో వందేళ్ళ తరువాత మనం ఉండంగా అన్నాడు విజయ్

ఆ జోక్‌కు తనూ నవ్వాడు మురళి

మరి అంత అనుమానమున్నప్పుడు మీరు రంగారావు నెందుకరెస్ట్ చెయ్యరూ? అన్నాడు చంద్రరావు

లాయరయి ఉండీ అదేం ప్రశ్న? కేవలం అనుమానం మీద అలాంటి వాళ్ళ నరెస్ట్ చెయ్యగలమా? అన్నాడు విజయ్

ఇంకా సాక్ష్యాలు సంపాదించలేదా?

దొరకొద్దు??

అన్నట్టు రాజ్యలక్ష్మిగారు బావున్నారా? సుద ఉన్నారా వెళ్ళిపోయారా?

సడన్‌గా విజయ్ టాపిక్ మార్చటం గమనించాడు చంద్రరావు

కొంచెం సేపుండి అతనెళ్ళిపోయాడు

నానీ ఎవరు సర్?' అన్నాడు మురళి

నాకు ప్రయాతి ప్రియమైన వ్యక్తి కొడుకు ఆమె కొడుకు గనక నాకు ప్రాణ సమానుడు అన్నాడు విజయ్

ఆమె ఎమయ్యారు?

రంగారావు ఎక్కడో బందించాడు?

వ్వాట్! మీకు తెలుసా? ఉట్టి అనుమానమా?

నేను స్వయంగా చూశాను కానీ అప్పుడు వాడే గెలిచాడు తరవాత ఎంత గాలించినా మిస్ ఎక్స్ అనే పేరుతో రంగారావుకు చెందిన ఒకామె అప్పుడప్పుడు ఫోన్ చేసేది

ఒక రోజు ఆమె జయంతిని గురించిన సమాచారం చెప్పబోతుండగ ఫోన్ డిస్కనెట్ అయింది నేను వెళ్ళేసరికే వాడి మనుషులామె నెత్తుకెళ్ళి పోయారు

తిరిగి ఆమె ఫోన్ చెయ్యలేదు బహుశా రంగారావామెను చంపించి ఉండొచ్చు

నీకూ తెలుసు. కేవలం అనుమానం మీద వాడినరెస్ట్ చెయ్యలేం బ్యూస్టార్ మీద దాడి చేసినప్పుడు వాడి నరెస్ట్ చేస్తే వాడిని విడిపించటానికి మంత్రులే పోటీపడ్డారు ఏ షరతులూ లేకుండా వాడు బయటపడిపోయాడు అందుకే ఈసారి అలా జరగకూడదు

ముందుగా న్నాగూను పట్టుకోవాలి ఊర్లో ఉంటే వాడు మనకి దొరక్కుండా పోడు. ఆ ఫారెస్ట్‌లో ఎక్కడో రంగారావు స్థావరం ఉండాలి ఆ ప్రదేశం గురించి మనం క్షుణ్ణంగా తెలుసుకోవాలి బహుశా వైజయంతి కూడా అక్కడే దొరకవచ్చు.



డి ఎస్. పి. విజయ్

అడివి అనుపానులు తెలుసుకోవాలంటే అక్కడి చెంచులు మనకు సహకరించాలి

వాళ్లా! వాళ్ళు మనని చూడగానే పుంజీలు తెంచుకు పారిపోతారు

వాళ్ల అభిమానం సంపాదించుకోగల ఒక సన్నివేశం మనం సృష్టించుకోవాలి దీని గురించే ఆలోచిస్తున్నాను ఆ ఆలోచనా స్వరూపం స్పష్టమయిన ఒక ఆకారం ఏర్పడగానే మనం దాన్ని ఆచరణలో పెడదాం

రంగారావు దౌర్జన్య పూరితమయిన చర్యల గురించి మాట్లాడుతూ బ్లాక్ మెయిలిం వ్యవహారం గురించీ సౌందర్య గురించీ చెప్పాడు విజయ్ ఆమె భవిష్యత్తేమిటి? జరిగిన దాంట్లో ఆమె తప్పేం లేదని గుర్తించగల ఔన్నత్యం ఎవరికుంటుంది? ఆమె విషయం తలుచుకున్నప్పుడల్లా నాకు బాధేస్తుంది

ఎంత చిత్రవధ ననుభవించింది?' పులి నోటికి చిక్కిన మేకపిల్లలాగ గజగజలాడి పోయింది

కేసులు కోర్టులు లాయర్లు వాళ్ల హీనమయిన ప్రశ్నలు ప్రజలు వాళ్ల ఛీత్కారం

వీటన్నిటి మధ్య నలిగి నలిగిపోయింది నేనే ఆమెను దూరంగా పంపేశాను ఈ విషయంలో మీ అన్నయ్యే సాయం చేశాడు

ఏ మగాడైనా తిరిగి ఆమె జీవితాన్ని చిగురింప చెయ్యగలడా?

మీరయితే చేస్తారా? అని ఆమె నన్ను సవాలు చేసింది ఆమెను నేనర్థం చేసుకోగలను

కానీ మురళీ వైజయంతి?

ఆమె ఇంతకన్నా హీనమయిన స్థితిలో ఉంది ఆమెను తిరిగి నా ఇంటికి తెచ్చుకోవలసిన బాధ్యత నాదే!

ఇదే ఆమెకు చెప్పాను విజయ్ లాంటి మరో మంచి మనిషి కోసం ఎన్నాళ్లయినా ఎదురు చూస్తాను అన్నది పిచ్చి ఎల్ల! నేనేదో పెద్ద గ్రేట్ అనుకుంటోంది

ఆ రాకెట్ ఛేదించటానికి నేనామెను ఉపయోగించుకున్నాను


కానీ ఆమె జీవితం నడిబజారుపాలయింది ఎప్పటికయినా ఆమె కుదుటపడి కళకళలాడితే నిజంగా నాకు కలిగే ఆ సంతోషాన్ని మాటలతో వర్ణించలేను అన్నాడు విజయ్

సౌందర్య గురించిన ఆలోచన మురళీధరరావు మనసులో చోటు చేసుకోటానికి అంకురార్పణ ఆ విధంగా జరిగింది

* * * * * *

సౌందర్యను గురించే ఆలోచిస్తున్నాడు మురళి

తను ఆమెను పెళ్లి చేసుకుంటే? తను త్వరపడి నిర్ణయాలు తీసుకొనే



మనిషి కాదు గొప్ప త్యాగధనుడు అంతకన్నా కాదు

ఆమెను చూడకుండా ఆమె మనస్తత్వాన్ని అవగాహన చేసుకోకుండా కేవలం ఆవేశంతో తను ఆమెను లైఫ్ పార్ట్‌నర్‌గా స్వీకరించటానికి సిద్ధంగా లేడు ముందుగా ఆమె తనకు నచ్చాలి ఆమె వ్యక్తిత్వం తెలివితేటలు అందచందాలు తనకు స్ఫూర్తినివ్వగలగాలి

ఆమె అద్భుత సౌందర్యవతి అయి ఉండక్కర్లేదు యావరేజ్‌గా చూడగానే హుందాగా అనిపిస్తే చాలు ఆమెను వివాహం చేసుకోవటం వల్ల మామూలు కన్నా అదనమయిన సమస్యలను తను ఎదుర్కోవాలి

ఆఫ్‌కోర్స్! తను వాటిని కేర్ చెయ్యడు

కానీ ఆమెను ఎన్నుకోటం వల్ల తన మానసిక స్థైర్యం పెరగాలి ఇందుకోసమా తన్నింత రిస్క్ తీసుకుంది?? పొరపాటు చేశాను' అనే భావం తనలో ఎప్పుడూ ప్రవేశించగూడదు

అలాగే ఆమెకూ తను నచ్చాలి అప్పుడే ఒక నిర్ణయానికొచ్చి దాన్ని ప్రకటించాలి అనుకున్నాడు మురళి రెండు రోజులు సెలవు పెట్టి సౌందర్య ఊరికి ప్రయాణమయ్యాడు

ఈ విషయం అతను ముందుగా విజయ్‌కి చెప్పలేదు ఫలితం ఎలా ఉంటుందో నమ్మకం తెలీని ఓ ఐడియాను విజయ్ మనసులో సృష్టించడం అతనికిష్టంలేదు

* * * * * *

మిస్ సౌందర్యా! మీకోసం ఎవరో విజిటర్స్! అన్నాడు రామనాథం

నా కోసమా?? ఆశ్చర్యంగా అన్నది సౌందర్య

ఔను

తన కోసం ఎవరొస్తారు?!

ఇంత దూరాన ఉన్న తనను గుర్తుంచుకొని మరీ చూడవచ్చిన వారెవరబ్బా!

తమకున్న బంధువర్గం చాలా తక్కువ తన గురించిన గొడవ బయటపడ్డాక వాళ్లంతా దూరంగా జరిగిపోయారు

ఇక్కడికొచ్చాక తన జీవన విధానమే మారిపోయింది ఎవరూ ఫ్రెండ్స్ కూడా లేరు

అయినా తినబోతూ రుచెందుకు ఊహించటం? కొంపతీసి విజయ్ కాదు కదా?!

ఆమె గుండె ఒక్కసారి ఆగిపోయి తిరిగి కొట్టుకున్నట్లయింది ఆశ అపనమ్మకం మనసులో గెపరెపలాడుతుండగా ఉద్వేగంగా విజిటర్స్ రూంలో అడుగుపెట్టింది సౌందర్య అక్కడ పేపర్ చదువుకుంటూ కూర్చున్నాడో అందమయిన యువకుడు

ప్రశాంతంగా గంభీరంగా ఉన్న అతని మొహం విజయ్‌నే గుర్తుకు తెస్తోంది

అయాం సౌందర్య మే ఐ నో యువర్ గుడ్ నేం ప్లీజ్!? ఆమెకు తెలియకుండానే ఆ కంఠంలో మృదుత్వం చోటు చేసుకుంది

విజయ్ గుర్తుకు రాగానే ఆమె మనసంతా ఒక ఆహ్లాదకరమైన భావనతో నిండిపోతుంది

ష్యూర్! అయాం మురళీధర్ ఇంద్రాపూర్‌లో ఎస్ ఐ గా వర్క్ చేస్తున్నాను ఇటు పక్క క్యాంప్ పనుండి వచ్చాను మీ గురించి విజయ్ చెప్పారు వీలయితే మిమ్మల్నోసారి చూసి రమ్మన్నారు అందుకని వచ్చాను ఆమెను పరిశీలనగా చూస్తూ చిరునవ్వుతో అన్నాడు మురళి

ఆమె మనసొక్క క్షణం తడబడింది

అది విజయ్‌కి ఇంకా తన మీద గల శ్రద్ధకి

ఒక్క క్షణం సెలవు పెట్టేసి వస్తాను ఇద్దరం బయటికెడదాం అన్నది సౌందర్య

ఓ కె కానివ్వండి అన్నాడతను


సౌందర్యకు లీవ్‌లు చాలా ఉన్నాయి ఎప్పుడూ వాడుకోలేదు ఫాక్టి

పాత జ్ఞాపకాల్ని తిరగదోడి కుట్టి కుట్టి చంపేలా చేసే...

బోరామెకు

నాకు నచ్చిన సన్నివేశం

సుధతో పెళ్ళికి ఎలాగైనా డి. ఎస్. పి. విజయ్‌ని ఒప్పించాలని పిక్నిక్ ప్రోగ్రాం వేస్తుంది రాజ్యలక్ష్మి. అక్కడ వాళ్ళిద్దర్నీ ఏకాంతంగా వదిలేస్తుంది.



సుధ చాలా చొరవగా ప్రవర్తిస్తుంది. ఎలాగైనా విజయ్‌మనసును ఆకర్షించాలని చూస్తుంది. అప్పటికే వైజయంతిని గాఢంగా ప్రేమిస్తున్న విజయ్ పిక్నిక్ స్పాట్‌లో సుధతో ప్రవర్తించిన తీరు, నిగ్రహం నాకు ఎంతగానో నచ్చింది.

–జి. నాగ మల్లికార్జునరావు,
ఆర్. కె. నగర్, కడప

* * *

రంగారావు మేనేజర్ వలన బందీ అయిన డి. ఎస్. పి. విజయ్ కాస్త ఆధారం దొరికిన చాలు దాని వలన సాహసంతో వారికి బందీగా చిక్కకూడదన్నభావంతో బిలంలోకి దూకి ఆ మురికి నీటిలో దుర్గంధం భరించలేకున్నా, తను ప్రేమించిన వైజయంతి కొడుకు నానీ అని తెలుసుకొన్న విజయ్ అతనిని వీపుపై వేసుకొని అతని భారము మోస్తూ ఆ మురికి నీటిలో ఈదుతూన్న సమయంలో పాము కరిచినా లెక్క చేయకుండా సాహసంతో చెంచు గూడెం చేరి స్పృహ తప్పిన విజయ్ నిజంగా అభినందనీయుడు.

ఈ సన్నివేశంలో విజయ్ స్థితిని తన ధైన భాషా శైలితో, చక్కని వర్ణనలతో కూడిన సెంటిమెంటుతో కళ్ళ ముందు కదులుతున్నట్లుగా రచించిన



రచయిత్రి ఎంతైనా అభినందనీయురాలు.

వై. వి.టి. ఎస్.సూర్యనారాయణ
అత్తిలి (పశ్చిమగోదావరి)

* * *

డి. యస్. పి. విజయ్ ప్రజలకు పోలీసులకు మధ్య ఉన్న అఘాతం



గురించి చెపుతూ "ఈ సమస్యకు తోడు పోలీసు డిపార్టుమెంటులో రాజకీయ నాయకుల జోక్య మొకటి. తమ ఆశ్రితులు ఎలాంటి గూండాలయినా పోలీసులు వాళ్ళను కాపాడాలి. వాళ్ళ జోలి కెళ్ళకూడదు. కావాలంటే వాళ్ళకు బదులు ఇంకో అమాయకుల్నయినా అరెస్టు చేసుకోవాలి. వారి చర్యలను ప్రశ్నించకూడదు. అడ్డం వెళ్ళకూడదు. వాళ్ళు చెప్పినట్లు వినకుండా ఎదురు తిరిగిన ఏ ఆఫీసర్నయినా సరే శంకరగిరి మాన్యాలు పట్టించటం, ప్రమోషన్లు రాకుండా అడ్డుపడటం, మానసికమైన ఒత్తిడి తేవటం, ఇంకా లొంగకపోతే మర్డర్ చేయటం..." అంటాడు.

పోలీస్ డిపార్టుమెంటులో అనవసరమైన రాజకీయ జోక్యాన్ని నిరసించే ఈ సన్నివేశం నాకు బాగా నచ్చింది.

–ఎమ్. పుష్పావతి, విజయవాడ

* * *

డి. ఎస్. పి. విజయ్ ముఖ్యముగా విధి నిర్వహణలో తన ప్రాణాలను సైతం లెక్క చెయకుండ, వైజయంతి కొడుకును రక్షించడానికి మారు వేషంలో గోగినేనిపల్లెకు వెళ్ళి రంగారావు గురించి సమాచారం సేకరించి రాత్రివేళ రంగారావు గదిలోనికి వెళ్ళి పై అంతస్తులోనికి చేరుకొని మేనేజర్‌ని, మరొక కాపలా దారును దెబ్బతీసి ఎంతో సాహసంతో తక్షణం ఒక నిర్ణయానికి వచ్చి భూగృహంలోనికి వెళ్తాడు.



ఈ సన్నివేశం చదువుతూ ఉంటే సినిమాను చూసిన అనుభూతిని కల్గిస్తుంది. ఈ యొక్క సన్నివేశం నాకు ఎంతో నచ్చింది.

-ఇ. ఎస్. హరిబాబు, పాకాల
(చిత్తూరు) □

"వెళదామా?" అంటూ లేపల్నుంచొచ్చిన సౌందర్యను అనుసరించాడతను...

హొటల్ మయూరాలో... ఫామిలీ రూంలో కూర్చున్నారిద్దరూ.

"మీరు నా గెస్ట్ గనక నేనే ఆర్డరిస్తున్నాను. ఏం తీసుకుంటారు?" అన్నది సౌందర్య నవ్వు మొహంతో.

"బిల్లు మీరు పే చేసేలా ఉంటే... కాఫీ చాలు. నన్ను చెయ్యనిస్తే టిఫిన్ కూడా తీసుకుందాం". అన్నాడు తనూ నవ్వి.

" బలేవారు! కానీ... అదేం కుదరదు. నేను హోస్ట్‌ని."

"నేను బలవంతపు గెస్ట్‌ని గదా?"

"అంటే?"

"అంటే... ఆహ్వానింపబడని అతిథన్నమాట".

"ఛ! ఎందుకలా అనుకుంటారు. నిజంగా... మీ రాక నాకెంత సంతోషాన్ని కలిగిస్తుందో మీరూహించ లేరు. విజయ్ నాకత్యంత ఆప్తుడు. అతని తరఫున వచ్చిన మీరూ అంతే.

ఇంతకన్నా ఎలా చెప్పను?!" నొచ్చుకుంటున్నట్లుగా అన్నది సౌందర్య.

"నేనూర్కే తమాషాకన్నాను. అలా ఫీలవకండి. ఇంతకీ... బిల్లు మీరిస్తారు... టిఫిన్ కూడా తినాలి నేను. అంతేగా?"

"అంతే".

"సరే".

"మీకు స్వీటిష్టమా హాటిష్టమా?"

"మీకు?"

"నా సంగతి నేను మీకు గెస్ట్‌గా వచ్చినప్పుడు చెపుతాను".

"నాకు హాట్ హాట్‌గా ఉండటమే ఇష్టం".

"అలా అయితే... ఇక్కడ పెసరట్ బావుంటుంది. అల్లం చట్నీ... ఉప్మా కాంబినేషన్‌తో హాట్ హాట్‌గా ఉంటుంది". అంటూ పెసరట్‌కు ఆర్డరిచ్చిందామె.

టిఫినూ, గాజు గ్లాసులతో మంచినీళ్ళు తెచ్చిపెట్టాడు సర్వరు.

"కొంచెంసేపాగి రెండు కప్పుల కాఫీ పట్రా" అన్నదామె...

"నిజంగానే పెసరట్ బావున్నట్లుంది". అన్నాడతను.

"ఉన్నట్లుండటమేమిటి? ఉన్నది" అన్నదామె.

"ఔను ఉంది".

ఆమె నవ్వేసింది.

కాఫీ తాగి బయటకొచ్చాక-ఆమె వేపు ప్రశ్నార్థకంగా చూశాడతను తర్వాతేం చేద్దాం అన్నట్లు.

"ఇక్కడ పాలవంచ గార్డెన్ బావుంటుంది. తగు మాత్రపు ఏకాంతంతో ప్రశాంతంగా ఉంటుంది.

అక్కడికెళ్ళి, తరువాత మా ఇంటికెళదాం. లేకుంటే... ముందే మా

డి. ఎస్. పి. విజయ్

ఇంటికెడదామా? మీరు స్నానం అదీ చేసి రిలాక్సవాలి గదా? అన్నది సౌందర్య

నేను ద్వారకాలో దిగాను స్నానం గీనం అన్నీ అయిపోయాయి గార్డెన్‌కే వెడదాం తరువాత కూడా మీ ఇంటికొద్దు, నేను హోటల్‌కెళ్ళిపోతాను అన్నాడు మురళి

ఏం

నాకు కొత్తవాళ్ళ మధ్య ఊపిరాడదు

నేనూ కొత్తదాన్నే గదా?

అలా అనిపించటంలేదు బహుశా మీ గురించి విజయ్ చెప్పటం మూలాన కాబోలు మీరూ ఈ రోజు మీ వాళ్ళ గురించి కొంచెం చెబితే రేపు మీ ఇంటికొస్తాను

సరే ఆటో పిలిచిందామె

పాలవంచ గార్డెన్ యాభై ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది. మామిడి జామ సపోటా నేరేడు లాంటి పెద్ద పెద్ద చెట్లు వాటి మధ్య అక్కడక్కడ అందంగా డిజైన్ చేసిన గుబురైన పొదరిళ్ళు ఆకు పచ్చ తివాచీలాంటి పచ్చిక డిజైనులు విరబూసిన పూలచెట్లు రకరకాలయిన పక్షుల కిలకిలా రావాలతో ఆహ్లాదంగా ఉందక్కడ

నాకీ ప్రదేశమంటే చాలా ఇష్టం కానీ ఒక్కదాన్నీ రావాలంటే భయం ఒకసారి మా ఆఫీస్ వాళ్ళందరం కలిసి కార్తీక మాసంలో వనబో జనాలకొచ్చామిక్కడికి


తరువాత ఇదే రావటం ఆ చెట్టు క్రింద కూర్చుందామా? అన్నదామె

ఆ పొదరింట్లో కూర్చుందాం రాధా మనోహరం పూలతో నిండి ఒత్తుగా అల్లిన పర్ణశాలలాంటి పొదరింటిని చూపిస్తూ అన్నాడు మురళి

ఇద్దరూ వెళ్ళి అక్కడ కూర్చున్నారు

విజయ్ ఎలా ఉన్నారు? నానీ బావున్నాడా? ఆ కేసేమయింది? వైజయంతిగారి సంగతి తెలిసిందా? అన్నది సౌందర్య విజయ్‌కి ఇతనికి మధ్య ఎంతో దగ్గరతనముంటేగానీ మురళినిలా తనను చూసి రమ్మని విజయ్ పంపడని ఆమెకు తెలుసు అందుకే అతన్ని వైజయంతి గురించి అడగగలిగింది సౌందర్య

నానీ విజయ్ రక్షణలో బాగానే ఉన్నాడు ఆమె జాడ ఇంకా తెలీలేదు పట్టుదలతో పనిచేస్తున్నాం ఆలస్యమయినా అంతిమ విజయం మాదే దృఢమయిన విశ్వాసంతో అన్నాడు మురళీధర్ తరవాత వాళ్ళిద్దరి సంభాషణ అనేక విషయాలను టచ్ చేసింది



ఎక్కువగా ఆమెనే మాట్లాడనిస్తూ తను శ్రోతగా ఉండి ఆమెను గమనిస్తూ అంచనా వెయ్యటానికి ప్రయత్నిస్తున్నాడతను ఒకొక్క ప్రశ్న వేసి వదిలేస్తూ ఆమె సమాధానాలను ఆసక్తిగా వింటున్నాడు

చాలా సేపయింది వెడదామా? అన్నది సౌందర్య

ఇద్దరూ తోట దాటి బయటికొచ్చారు

బ్లాక్‌మెయిల్ కేసు గురించి అతనడగలేదు ఆమె చెప్పలేదు

మీరు రేపుంటారా? అతనితో పాటు నడుస్తూ అన్నది సౌందర్య

ఉండాలా' అన్నాడతను

ఉండండి!

ఎందుకు?

'మీతో మాట్లాడుతుంటే చాలా రోజుల తరువాత ఒక మంచి స్నేహితుణ్ని కలుసుకున్న' అనుభూతి కలుగుతోంది ఇంకొక్క రోజ అయినా మీతో గడపాలనిపిస్తోంది ఎన్నాళ్ళకో దొరికిన ఈ ఆత్మీయతనింత త్వరగా ఒదులుకోవాలని లేదు సిన్సియర్‌గా అన్నదామె

సరే

ఇంకో రోజు ఉండాలని శాశ్వతమయిన నిర్ణయం తీసుకోటానికా కాస్త టైమూ సరిపోదని అతనికీ అనిపిస్తోంది

రేపు కూడా నేను సెలవు పెట్టేస్తాను

మీ ఇష్టం

మరిప్పుడింక మా ఇంటికెడదాం

ఊహూ! వీలయితే రేపే వెడదాం

ఇద్దరూ విడిపోయారు

సౌందర్య మీద మంచి అభిప్రాయం కలుగుతోంది మురళీధర్‌కి ఏ కోణంలో నుంచి చూచినా హుందాతనం సౌజన్యం తప్ప చవకబారు లక్షణాలు కనిపించటంలేదు తను కోరేది కూడా ముఖ్యంగా ఇదే

'మాట తీరుగల పొందికయిన మనిషి అనుకున్నాడతను

ఎవరీ మురళీధర్?

మాటల్లో ప్రవర్తనల్లో ఎక్కడా హద్దులు మీరని సునిశితమైన యువకుడతను

ఆ సభ్యత సంస్కారం విజయ్‌లో తప్ప ఇంకెక్కడా చూడలేదు తను

ఇప్పుడు మురళీధర్‌లో చూస్తోంది

విజయ్‌లాంటి వాళ్ళు మాత్రమే విజయ్‌కి దగ్గరగా రాగలరు ఒక వ్యక్తిని గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే అతని ఫ్రెండ్స్‌ని చూస్తే చాలంటారందుకే

విజయ్ ఇతన్ని తన దగ్గరకెందుకు పంపాడు? చెపుతున్నాడుగా ఇక్కడేదో పనిమీద వస్తే తనను చూసిరమ్మన్నాడని అంతకన్నా ఏముంటుంది?

మురళీధర్ రూపం ముఖ్యంగా అతని ప్రవర్తన సౌందర్య మనసులో హత్తుకు పోయింది

అతను రేపు కూడా ఉంటాడు అనే విషయం ఉత్సాహాన్నిస్తోంది

క్రితం రోజుకన్నా సౌందర్యలో కనిపిస్తున్న అదనపు ఉత్సాహం ఆమె చూపుతున్న ఆత్మీయత మురళీధర్ దృష్టిని దాటిపోలేదు

ఈ రోజు ప్రోగ్రాం ఏమిటి? సెలవు పెట్టారా మరి? అన్నాడతను

పెట్టాను ఇక్కడ నిన్న మనం వెళ్ళిన తోట తప్ప ప్రశాంతంగా కూర్చునేందు కనువైన స్థలమే లేదు

ఇక్కడొక సముద్రముంటే హాయిగా సముద్రపొడ్డున కూచునే వాళ్ళం కనీసం నది కూడా లేదు అన్నది సౌందర్య

డోంట్ వర్రీ నిన్న చెట్లూ పుట్టలూ తిరిగాం గదా? కొండలూ గుట్టలు ఏమయినా ఉన్నాయేమో చూద్దామీసారి సముద్రాలూ నదులూ ఎలాగు అందుబాటులో లేవు గదా!

ఇక్కడికి నాలుగు కిలో మీటర్ల దూరంలో నరసింహస్వామి కొండ ఉంది

అయితే ఇంకేం? అక్కడికే వెడదాం

ఇంకో పది నిముషాల్లో బస్సుంది కొండ దిగువ వరకూ వెడుతుంది."

(ఇంకా ఉంది)

'చల్తే చల్తే మెరే యే గీత్ యాద్ రఖ్‌నా'

కిశోర్‌కుమార్ గళం మూగవోయింది

మరణమంటే ఒక హృదయ స్పందన స్తంభించిపోవడమే అయితే మరణమంటే ఒక నవరస ప్రవాహ గళానికి అభేద్య నిగళం పడడమే అయితే మరణమంటే ఒక స్వరఝరీ తరంగం విరిగిపోవడమే అయితే కిశోర్‌కుమార్ గంగూలీ అనే ఒకానొక వ్యక్తికి చెందిన హృదయం ఆగిపోయింది ఆయన గళం మూగవోయింది ఆయన స్వరం సమసిపోయింది కాని ఆ హృదయం కోట్లాది హృదయాలలో సకల ఉద్వేగాల నాదాలను మీటినది గనుక దాన్ని మృత్యువు స్తంభింపజెయ్యలేదు ఆ గళం కోట్లాది ప్రజల మానసాకాశాలలో హరివిల్లులను ఎగరేసినది గనుక వారి మానసాంతర్గత వేదనా శ్రావణ మేఘాలను రాగమై పలికించినది గనుక ఆ గళం భౌతికంగా మాత్రమే మూసుకుపోగలదు. మూగవోయిన ఆ గళంలో వినగల మనసులు సెలయేటి గలగలలను, ఆనంద విషాదాలను వినగలుగుతూనే ఉంటాయి. పడిపోయిన కడలి తరంగం పునరపి మరణం పునరపి జననం అని లేచి నిలుస్తున్నట్టు మృత్యువు ఎన్నటికీ ఓడించలేని కిశోర్‌కుమార్ కంఠమాధురి క్షణ క్షణమూ పునర్జీవితాన్ని పొందుతూనే ఉంటుంది.

మరి జరిగిందేమిటి? 'ఖిల్‌తే హైఁ గుల్ యహాఁ ఖిల్‌కె బిఖర్‌నెకో మిల్‌తేహైఁ దిల్ హాఁ మిల్‌కె బిఛడ్‌నెకో' (ఇక్కడ పూలు వికసిస్తాయి. వికసించి వాడిపోయేందుకే, హృదయాలు కలుస్తాయి. కలిసి విడిపోయేందుకె) 'జీవన్‌కె సఫర్‌మే రాహీ మిల్‌తేహైఁ బిఛడ్ జానెకో, ఔర్‌దే జాతేహైఁ యాదేం తన్హాయిమే ఆనేవాలా ఆయెగి ఏక్ దిన్ జాన్ జానేవాలా జాయెగి ఏక్ దిన్ ఏసీ బాతోంసే క్యా ఘబ్‌రానా (మృత్యువు రానున్నది ఎదో ఒకరోజు వస్తుంది ప్రాణం పోనున్నది ఏదో ఒకరోజు పోతుంది ఇటువంటి మాటలతో ఆందోళన ఎందుకు) అని ఆయన ఎప్పుడో పాడే ఉన్నాడు ఆ ఆందోళన బదులు హఁస్‌తే గాతే జహాఁసె గుజర్ దునియాకి తుమ్ తడప్‌నెకో (జీవనపథంలో బాటసారులు కలుస్తుంటారు విడిపోయేందుకు, తమ జ్ఞాపకాలొదిలి పోతారు ఏకాంతంలో నెమరేసుకునేందుకు) అని ఆయనే పాడినట్టు కిశోర్‌కుమార్ మనసను వదిలి సంగీత సామ్రాజ్యాన్ని వదిలి లక్షలాది హృదయాల అధినాయక పదవిని వదిలి వెళ్ళిపోయాడు తాను కూడ ఇట్లా వెళ్ళిపోవలసి వస్తుందని ఆయన కెప్పుడో తెలుసు మౌత్ ఘర్వానకర్ మున్కాతే హుమెదిన్ చితానా యహా కల్ క్యాహో కిస్‌నె జానా (నవ్వుతు పాడుతూ ప్రపంచంలో సాగిపో లోకాన్ని లెక్కించకు చిర్నవ్వులతో రోజుల్ని గడిపెయ్యి ఇక్కడ రేపేం జరగనున్నదో ఎవరికి తెలుసు) అని ఆయన ఒక ప్రత్యామ్నాయాన్ని కూడ చూపాడు 58 సంవత్సరాలకే అర్థాంతరంగా ముగిసిన జీవితంలో అత్యధికభాగం ఆయన ఆ ప్రత్యామ్నాయాన్ని ఆచరించి కూడ చూపాడు

1929 లో మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో ప్రముఖ బారిష్టర్ కుంజ్ బిహారీ గంగూలీ ఇంట పుట్టిన ఈ కళా కిశోరంమీద ఆయన పెద్దన్న అశోక్‌కుమార్ ప్రభావం చాల ఎక్కువ కిశోర్ కళా కౌశలాన్ని మెరుగులు దిద్దింది అశోక్‌కుమారే అప్పటికే హిందీ సినిమా రంగంలో ప్రముఖ హీరోగా ఉన్న అశోక్‌కుమార్ దగ్గర వేసవి సెలవులు గడపడానికి 1948 లో బొంబాయి చేరిన కిశోర్ అన్నను మించిన ప్రాముఖ్యాన్ని సంపాదించుకున్నాడు జిద్దీ సినిమాలో మర్‌నేకె దువా యేం క్యోఁ మాంగూ జీనే కి తమన్నా కౌన్ కరే' (మరణం కోసం ఆశీర్వాదాన్ని ఎందుకడగను? జీవించే ఆకాంక్షను ఎవరు

(73 వ పేజీ చూడండి)



మహిళా పాఠకుల శీర్షిక!

ఈకాలం పెళ్ళిళ్ళు

మారని సమాజ వ్యవస్థ!

వివాహం అనేది రెండు జీవితాలను శాశ్వతంగా బంధించే ఒక మధురమైన బందం దాని వలన వ్యక్తికి ముఖ్యంగా స్త్రీలకి సంఘంలో గుర్తింపు గౌరవం భద్రతా ఏర్పడతాయి

పవిత్ర వివాహ బంద నికి జీవితాంతం కట్టుబడి ఉంటామని కష్ట సుఖాలలో పాలు పంచుకుంటామని ఒకరి నొకరు గౌరవిస్తూ ఒకరి అబిప్రాయాలను ఒకరు గౌరవిస్తూ బార్య అవసరాలను గ్రహించి బర్త బర్త మనసెరిగి బార్య ప్రవర్తిస్తామని అగ్ని సాక్షిగా పెద్దల సన్నిదిలో ప్రమాణాలు చేస రాబోయే జీవితానికి ఆహ్వానం పలికే శుబదినం పెళ్ళి నిజంగా ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత మదురమైనది దివ్య మైనది

మారుతున్న సమాజంలో ప్రతి విషయంలో పురుషునికి పోటీగా స్త్రీ నిలబడుతోంది కొన్ని రంగాలలో స్త్రీ పురుషునికి బాసటగా ఉంటోంది ఎన్ని విధాల ముందడుగు వేసినా వివాహ సమయంలో ఆమె స్థితి చాలా దయనీయంగా మారుతోంది ఎంత చదివినా ఎంతందంగా ఉన్నా వరకట్నం ఇపుడు పిశాచమై ఎంతో మందిని బలి చేస్తోంది పెద్ద చదువులు చదివించి కట్నాల నిచ్చి పెళ్ళిళ్ళు చేయలేక బాదపడే తల్లి దండ్రులు పెళ్ళికాక కట్నాల దాహానికి తట్టుకోలేక మళ్ళబడి పోయిన కన్యలు ఎంతో మంది ఉన్నారు ఇవన్ని చూస్తూ ఇప్పటితరం వారు అడపిల్లకు జన్మ నివ్వాలంటేనే బయపడి స్కానింగ్ అనే ఒక పరీక్ష ద్వారా గర్భంలో ఉన్నది ఆడో మగో తెలుసుకుని అడ అయితే వెనకా ముందు ఆలోచించక గర్భస్థ శిశువునే అంతం చేస్తున్నారు

వరకట్న పిశాచం మన సమాజంలో ఎంతగా పరిణమించిం దంటే క్రొత్తగా పెళ్ళైన వాళ్ళకు కూడా మనశ్శాంతి లేకుండ పోతోంది పిల్ల అందంగా ఉంది కదా అని 40 వేల కట్నానికే ఒప్పుకున్నాం లేకపోతే మా వాడికి 80 వేల నుండి లక్షదాకా ఇస్తా మన్నారు అని నూతన వదువు ముందరే వేరే వాళ్ళతో చెప్పి ఆమెను కించపరచటం ప్రతి చోట జరుగుతునే ఉంది ఇక కొందరు కట్నం వద్దంటూనే లాంచనాలు జరపండి అంటారు పైగా కట్నం తీసుకోటం లేదని పేరు లాంచనాల పేరుతో లక్షదాకా లాగుతారు ఎక్కువ కట్నం తెచ్చిన పిల్ల మాతో కలిసి ఉంటుందా అని ఎవరూ అనుకోరు పరాయింటి నుండి వచ్చిన పిల్లను మాటలతో హింసించే వారు కొందరైతే చేతలతో హింసించి ఆత్మహత్య చేసుకునేటట్లుగా చేసేవారు కొందరు మా పిల్లలు కూడ వేరే ఇంటికి పోయేవారేననే ఆలోచన ఉండదు బర్త మంచి వాడైతే సరే లేకపోతే బర్త కూడ వారితో చేరితే పరిస్థితి వర్ణనాతీతం

వివాహ విషయంలో పురుషునికి ఉన్న స్వేచ్ఛ స్త్రీకి ఉండటం లేదు ఏదో విదంగా స్త్రీ పరిస్థితులతో నాటి నుండి నేటి వరకు రాజీ పడుతూనే ఉంది ఉదా ఐ ఎ ఎస్ అయి పెద్ద పదవిలో ఉన్న ఒక అమ్మాయికి పెళ్ళి కావటం కష్టతరం ఎందుకంటే ఐ ఎ ఎస్ వారెవరూ ముందుకు రారు ఒకే రాష్ట్రంలో ఇద్దరికి ఉద్యోగం రాదు



పైగా అతనికి వచ్చే కట్నం పోతుంది. పోనీ తక్కువ చదివిన వారిని ఈ పిల్ల రాజీపడి చేసుకుందామన్నా ఎవరూ ముందుకు రారు. అంత చదివి ఉద్యోగం చేస్తున్న పిల్ల భర్త మాట వింటుందా అని.


ఇక కులాంతర మతాంతర వివాహాలు పరిశీలిస్తే సామాన్యంగా ఒక కులం వారికి కొద్ది శాఖాబేదంతో ఇచ్చి చేస్తేనే క్రొత్త మనుషుల మద్య కలిసి వారి ఆహార వ్యవహారాలకు అనుగుణంగా మారటానికి కొంత వ్యవది పడుతుంది అట్లాంటిది కులాంతర వివాహాలైతే బ్రతికున్న శవాలుగా మార్చేస్తుందీ సమాజం వారి ముఖాన్నే వారి గురించి చెప్పుకోటం మన కులంలో దొరకలేదు ఇంతోటి సంబందం అదేమంత అందంగా ఉందని వ్రతం చెడ్డా సుఖం దక్కలేదు లాంటి మాటల ఈటెలతో బాధిస్తారు క్రొత్తలో మోజుగానే ఉన్నా ఆ మోజు తీరిం తర్వాత ఆహార వ్యవహారాలలో సర్దుకోలేక ఒకరి నొకరు సాదించు కోవటం ఒకరి లోపాలు ఒకరు ఎత్తి పొడవటం జీవితం నిస్సారం చేసుకుంటున్నారు పెద్దల ఇష్టానికి వ్యతిరేకంగా అయ్యే వివాహాలు కాబట్టి వారి జోక్యం కూడ ఉండదు వారి నుండి ఏ సహాయమూ ఉండదు సరిపడనపుడు ఎందుకు కలిసి ఉండటం అని ఎంతో మంది విడాకులు తీసుకుంటున్నారు

ఇవాళ రేపు వచ్చే సినిమాల ప్రబావం కూడ నేటి యువతరంపై చాలా ఉంది పత్రికలలో ప్రకటనలు సినిమాలు స్త్రీని చాలా అసబ్యకరంగా చిత్రీకరిస్తున్నాయి సినిమాలు బార్య బర్త చూడదగినవే కాని పిల్లలు కుటుంబ సభ్యులతో చూడలేము ప్రకటనలు చూసి పిల్లలు అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక మానలేక సిగ్గుతో తలవంచుకో వల్సి వస్తోంది

భార్యలను నానా విదాలుగా హింసిస్తూ జీతం బత్తెం [illegible] పని మనిషిగా చూస్తూ భర్త కోర్కెలు అవసరములను తీరుస్తూ పిల్లలను కనే యంత్రంగానే స్త్రీ గుర్తింప బడింది. ఆమెకు ఒక అభిప్రాయం ఉంటుందని దానికి విలువ ఉంటుందని, గుర్తించే పురష పుంగవులు అరుదు అట్లు ఎవరన్నా గుర్తిస్తే వాడు బార్యా విధేయుడు "భార్య వాడిని కొంగున కట్టుకుంది అంటారు."

ఇది ఇట్లా ఉండగా కొంత మంది భార్యలు అనుమానాలతో బర్తలను హింసిస్తూ ఎప్పుడూ ఇది కొనలేదని అది కొనలేదని ఇరుగు పొరుగు వారితో వారిని పోల్చుకొని బర్తలను సాదిస్తూ ఉంటారు. విసిగి పోయిన ఆ బర్త ఇంటికన్నా గుడి పదిలం అన్నట్లు ఆఫీస్‌లో నో లేక స్నేహితుల ఇంటిలో నో సమయం గడిపి తప్పనిసరిగా మానసికంగా శారీరకంగా అలిసి ఇల్లు చేరతాడు మళ్ళా మొదలు సాదింపుల పరంపర విసిగిన భర్త చేయి చేసుకున్నా ఆశ్చర్యపడ నక్కరలేదు

వివాహబంధం ఎంత సున్నితమైనదో అంత గాఢమైనది సమస్యలను సదవగాహనతో చర్చించుకొని ఒక నిర్ణయానికి వచ్చి ఒకరి మనసెరిగి ఒకరు ఒకరి అబిప్రాయాలను



అబిరుచులను ఒకరు గౌరవిస్తూ వైవాహిక జీవితం గడిపితే అందం అందం ఆనందం

–డాక్టర్ (శ్రీమతి) మంగా వెంకటేశ్వరరావు కొత్తఢిల్లీ

* * *

సమాజంలో మార్పు రావాలి!


"నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి అని స్త్రీలను అనాదిగా నిర్బంధించడం జరుగుతూ ఉంది కాని ఈనాడు స్త్రీలు అన్ని రంగాలలో ముందంజ వేసి ప్రపంచ ప్రఖ్యాతి నార్జిస్తున్నారు ఇది సంతోషకరమైన మార్పు అయినప్పటికి వివాహ విషయంలో మాత్రం అనేక విధాలుగా బాధకు స్త్రీయే ఎక్కువగా గురవుతున్నది అనేది జగద్విదితం

పెళ్ళి విషయం ఎత్తగానే ముందుగా ప్రస్తావనకు వచ్చేది వరకట్నం కాబట్టి అన్నిటికంటే ప్రధాన మైనది వరకట్న సమస్య అమ్మాయి అబ్బాయి ఎలాంటి వారు అని కాదు కట్నం ఎంత? అని అడిగేవాళ్ళే దాదాపు అందరూ ఈ వరకట్నం చిలికి చిలికి గాలి వానగా మారి ఎందరి జీవితాలను దూది పింజల్లా ఎగరేసుకు పోతుంది? కట్నాల ఆజ్యంలో రగులుతున్న మంటలు ఆడపిల్లల తల్లిదండ్రుల గుండెల్లో దడ పుట్టిస్తూ వివాహమనేది రెండు మనుసులను కలిపే మహత్కార్యంగా గాక నిర్వహించ శక్యంగాని భయంకర యజ్ఞంగా తయారయింది అన్నీ ఉన్న వాళ్ళకైతే అనుకున్నప్పుడే పెళ్ళి లేని వాళ్ళకు అయినప్పుడే పెళ్ళి పెళ్ళి కొడుకుల ధరలు ఆకాశా న్నంటు తున్నాయి వాళ్ళ గొంతెమ్మ కోరికలు ఆకాశానికి నిచ్చెనలు వేస్తున్నాయి అయినప్పటికీ తలను తాకట్టు పెట్టైనా పెళ్ళిళ్ళు జరిపించాం అనిపించు కుంటున్నారు సగటు తల్లిదండ్రులు కాని వ్రతం చెడ్డా ఫలితం దక్కట్లేదు వాళ్ళకి కూతురు పెట్టె పట్టుకుని ఏ క్షణంలో ఇంటికి తిరిగొస్తుందో తెలీదు ఇదా పెళ్ళికి పర్యవసానం? నైతిక విలువలను మట్టుపెడుతూ సంతలో సరుకుల్లాగా అమ్ముడౌతున్న మగవాళ్ళకి తల్లి దండ్రులకు మోయ లేని భారంగా తయారయ్యామనే బాధతో కన్నీరు మున్నీరైన ఆడవాళ్ళకి మధ్య జరుగుతున్న ఈ కార్యక్రమాలను పెళ్ళి అనడంకంటే వ్యాపారం అనడం సమంజసం

వరకట్న వ్యాధితో చిక్కి అస్తవ్యస్తమైన వివాహ వ్యవస్థకు కాస్త ఉపశమనం కల్గించే మార్గం ప్రేమ వివాహాలు అవి కులాంతరమైనా కావచ్చు కపట ప్రేమను నటించి మోసగింప బడిన సంఘటనల మూలంగా నైతేనేమి సంఘంలోని సాంప్రదాయాలు కట్టుబాట్ల వల్లనైతే నేమి ప్రేమ వివాహాలు పెద్దల చేత తిరస్కరింపబడు తున్నాయి ప్రేమ అనే మాట వినగానే మండిపడి పోతున్నారు కాని ఇరువురి ప్రేమ నిజమైనప్పుడు అది పవిత్ర భావనతో వివాహానికి దారి తీసినప్పుడు అటువంటి వివాహాలను



ప్రోత్సహించడం మంచిదే దీనివల్ల వరకట్న నిర్మూలనము చాలావరకు జరుగుతుంది కట్న కానుకలు అన్నీ ప్రేమే అయినప్పుడు ప్రేమ వివాహాలలో కట్న ప్రసక్తి రాదుకదా! అటువంటప్పుడు పవిత్రమైన వివాహాలను ప్రేమను కోరిన



వివాహాలను పెద్దలు ప్రోత్సహించడం వివాహ వ్యవస్థకు ఒక పటిష్టమైన అంశం కాగలదు

ఇక కులాంతర వివాహాల విషయానికొస్తే- ఇవి పెద్దల ప్రోత్సాహంతో గాని సమాజం అండదండలతో గాని ఏ మాత్రం జరగడం లేదు ఆచారాల కట్టుబాట్ల మూసలో మగ్గుతున్న పెద్దలు నైతికంగా ఏ మాత్రం ఎదగని చైతన్య హీనమైన సమాజం ఒకరు అర ఇటువంటి వివాహాలను చేపడితే వారిని తులసి వనంలో గంజాయి మొక్కల రీతిగా అసహ్యించు కొంటున్నారు ముఖ్యంగా వీటికి ఎదురౌతున్న సమస్యలు రెండు- తల్లి దండ్రుల బంధువుల సహకారాలకు దూరం కావడం సమాజం యొక్క చిన్న చూపుకు గురి కావడం ఇటువంటి సమస్యలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం కలవాళ్ళు పరస్పర అవగాహనతో విశాల దృక్పథంతో ఆదర్శాశయాలతో అభ్యుదయ భావాలతో ధైర్యంగా కులాంతర వివాహాలు చేసుకుంటున్నారు కాని వీరికి తప్పని కష్టాలను చూసి క్రొత్తవాళ్ళు ముందుకు రాలేక పోతున్నారు

కులాల గిరి గీసుకుని విశాల పరిధిని ఇరుకు చేసుకుంటున్న సమాజం భిన్నత్వంలో ఏకత్వ సాధనకు జాతీయ సమైక్యతా సాధనకు, ఉద్యుక్త మయినప్పుడే ఈ కులాంతర వివాహాలకు విస్తృత ప్రోత్సాహం అన్ని విధాలా లభించ గలదు

ఇలా చర్చించుకుంటూ పోతే నేటి వివాహ వ్యవస్థ నిండా సమస్యలే రాను రాను వివాహ విషయాలలో మార్పులు జరుగు తున్నాయి కాని అవి నిర్మాణాత్మకంగా జరగడం లేదు వికృతాలకు దారి తీస్తున్నాయి కాబట్టి ప్రస్తుత సమాజంలో పెళ్ళిళ్ళ విషయంలో అభిలషణీయ మైన అభ్యుదయ కరమైన మార్పులు పెద్ద ఎత్తున రావాల్సిన అవసరం చాలా ఉంది "పెళ్ళి అనేది స్త్రీ పురుష లిరువురికి సామాజికంగా ఆధ్యాత్మికంగా పరిపూర్ణత చేకూర్చి జీవితాంతం దివ్యానుభూతిని మిగిల్చే పవిత్ర ఘట్టం అసలు అర్థాన్ని విడిచి పెట్టి అనవసరపు సమస్యలను తెచ్చి పెట్టుకుని జీవితాలను దుఃఖమయం చేసుకునేది కాదు ఈ అంశాలను సమాజం గుర్తించి లోపాలు సరిదిద్దుకుని వివాహ వ్యవస్థను ఒక పటిష్టమైన పవిత్ర మైన ఘట్టంగా తీర్చి దిద్దాలి ఆ సుదినం త్వరలో రావాలని ఆశిద్దాము

– బి వి పద్మజా వైదేహి

చీరాల □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక


ఈ కాలం పెళ్ళిళ్లు

పంపిన వారి పేరు

పూర్తి చిరునామా

పిన్ కోడ్

నిత్య నూతన సీరియల్



(గత సంచిక తరువాయి)

వేసంగి కాలము విజృంభించి యెండలు కాసెను పొలాలు నెరియలువడి ప్రొద్దు క్రుంకు వేళకు వెచ్చని పొగలుమియ సాగెను ఊరిలోనున్న పచ్చని మొక్కలు గాక ఊరుచుట్టు పట్ల నెచ్చటను పచ్చని మొక్కలేదు పూర్వమంతయు బీళ్ళయిన ఆ నేల నేడు మాగాని గట్లయ్యెను నేల ఎండి తెల్లబడెను

ఒకనాడు ప్రొద్దున గణాచారి మేల్కొని స్నానము చేసి ధ్యానించుకొని వేప మండలు రావి మండలు కలిపి నాలుగు పుచ్చుకొని బయలుదేరెను పిల్లలామె వెంట బయలుదేరిరి ఆమె చుట్టును మూగు ఎల్లల సంఖ్య తగ్గిపోయెను గణాచారి నల్లని చీర దాల్చెను మొగమున బొట్టు లేదు విబూతి దరించెను ఈ అమంగళా కృతితో బయలుదేరి తాలూకా బోర్డు ఆపీసు ముందొక రావి మండయు వేప మండయు వదలిపెట్టెను ఆ వేళకు రామేశ్వరము లోనుండి బయటికి వచ్చుచుండెను ఆమెను చూచి అతడు తిట్టనారంబించెను ఆమె క్రింద వదలిన వేప మండ మీద కాలు వేసి రాచెను రామేశ్వరము గణాచారిని కొట్టబోయెను ఆమె వేపమండ చేతితో తీసికొని రెండుగా చీల్చబోయెను అతడామెను కొట్టలేదు ఆమె మండ చీల్చలేదు ఆమె బయలుదేరి క్రొత్తగా కట్టిన సినిమా హాలు వద్దకు నడచెను మిగిలిన రావిమండయు వేపమండయు అచ్చట వదలిపెట్టి ఆమె ఎన్నడు లేనిది సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయము లోనికి వెళ్ళెను మండ వదలిన రోజున గణాచారి ఆలయములోనికి పోదు ఆనాడేల వెళ్ళెనో?

ఆలయములోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహము కాదు ఒక పెద్ద రాతి మీద పాము వలె చెక్కబడియున్నది ఆ రాయి నిలువబెట్టబడి ఉన్నది మూడు వందల ఏండ్లు వాడుట చేత కాబోలు! చెక్కిన పాపరేడు చెరిగిపోవుచున్నట్లుండను గణాచారి స్వామికెదురుగా నిలుచుండెను స్వామి రెండు పండగలతో మాత్రమే దేవాలయమున ఉన్నట్లు తోచెను తొమ్మిది వందల తొంబది ఎనిమిది పడగలు గ్రామము మీదికి పోయెను కాబోలు! స్వామి పడగలన్నిటిని కుదించుకొని తచ్ఛాయలే దేశము మీద పారనిచ్చెను కాని తద్విషజ్వాలలు ప్రసరించనీయలేదు గణాచారి దృష్టికి స్వామి తలలన్నియు విడివిడిగా దేశము మీద ప్రాకిపోయి విషజ్వాల లుమియుచున్నట్లుండెను మిగిలినవి రెండే శిరస్సులు

గణాచారి బయలుదేరి మరల ఇంటికి పోవుచుండెను దారిలో ఒక మలుపు తిరిగి వచ్చిన పసరికయు ఆమెయు మిక్కిలి దగ్గఱగా వచ్చిరి పసరిక స్థూల శరీరియై ఉండెను సన్నని త్రాచువలె నుండు పసరిక జెరిగొడ్డు వలె కదలలేకపోయెను అతని కాళ్ళు చేతులు సామాన్యముగా మనుష్యునకున్నట్లే ఉండును మనిసి ఒడలిలో నాకు పచ్చదనము తగ్గినట్లుండెను అతని కన్నులు పూర్వము సూక్ష్మములై సునిశితములై ఉండును ఇప్పుడు వానియందు సునిశితత్వమంతగా కనిపించలేదు పూర్వమతనివి పాము చెవులు ఇప్పుడతనికి చాల దూరము నుండి మాట వినిపించదు వేసంగి అయిపోయి నారుమడులు వేసినప్పుడే అతడు పోయి వానియందు గూర్చుండును ఎక్కువ పాములు వచ్చుట అతని చుట్టు చేరుట ఇప్పుడులేదు గ్రామమునకు దూర్పుననున్న మెట్ట చేలు కూడ దూరము నుండి పల్లమగుచు వచ్చుచుండెను ఆ వచ్చుట పసరికను పొలాల మీది నుండి గ్రామములోననే నివసించుచుండెను బోజనము చేయుట దొడ్లో పొదులున్నచో అవి అన్నియు గూతుగా సమర్చి అందు కూర్చుండుట యింటిలో గదిలో దాగుకొని ఉండుట అతనికి కాలమి రీతి గడచుచున్నది ఎప్పుడో ఎచ్చి పుట్టి మెట్ట చేల మిదికి పరువెత్తును అచట గిరగిర తిరుగును జొనెడెత్తుదిగిన జొన్న చేల మీదబడి పొరలాడును పసుపు తోటలలో దూరి పండుకొనును మిరప తోటల మధ్య గూర్చుండి పచ్చి మిరపకాయ లెన్నియైన కోసికొని తినును పొగాకు తోటల నడుమ పండుకొని రెండు జాముల వేళ సూర్యుని వంక నిశ్చలముగా చూచుచుండును సాయంకాలముల సంధ్యారాగములు వచ్చును ఆ యెఱ్ఱని కాంతులతని మీద పడి అతడు పండిపోపచ్చి మిరప తోట వలె ఉండును ప్రొద్దు పోయి చీకటిలో ఇంటికి వచ్చును ఇది అతని పూర్వపు నిత్య చర్య ఇప్పుడది నెలకొకసారి పక్షమున కొకసారి చేలు పచ్చగా నుండెనా వారమున కొకసారి జాతీయ కళాశాల వెనుక చేలలో త్రాచుపాములు తిరుగుచుండును అవి జనులందరకు కనబడుచుండును పసరిక వానిని ద్రొక్కును అవి బుస్సుమని లేచి ప్రక్కవాటుగా గాలిని గసగాట్లు కొరుకును పూర్వమతడు త్రొక్కిన త్రాచు గాలినైన కరవలేదు


గణాచారిని చూచినంతనే పసరిక పరువెత్తుదమనుకొనెను పరువెత్తును ఉత్తమ జాత్యశ్వము కన్న వేగముగా పరువెత్తునేమో! కాని గాలివలె పరుగెత్తునా? లేడి వలె పరుగెత్తునా? మావిజారని దూడ వలె గిట్టగిల్లని యీడ వలె తొట్రు పడుచు పరువెత్తును గాలి తరగమీద దేలిపోలేద నేల మీద దాట్లు వేసికొని పోయెను గణాచారి పోవుచున్న పసరిక వంక నిదానించి చూచెను అట్లెప్పుడును చూడదు

గణాచారి బయిలుదేరెను దర్మారావు వేసగి సెలవులగుట చేత పని లేకపోవుట చేత గ్రామమంతయు తన మీద బరువుగా నుండుట చేత గాలి పీల్చుకొనుటకు వాయవ్య దిశగా పొలాల మీదకు చాల దూరము పోయి తిరిగి వచ్చుచుండెను గణాచారి అతనిని చూచెను వంధ్యగజములు ఎడము నుండి ఒకరినొకరు చూచుకొనుచు స్రుక్సువముల వలె తమ సంయోగముల చేత గాని హవిస్సుహోమము జరుగదన్నట్లిద్దరును నెమ్మది నెమ్మదిగా దగ్గర దగ్గరకు వచ్చిరి ఇరువురు

జరిగిన కథ 29– రంగారావు గారు దొరసానిని వివాహం చేసుకుంటాడు దర్మారావు హరప్పనాయనికి రోజా చదువు చెప్పడానికి కోటలోనికి వెడతాడు గుండేటికి వరద వచ్చి సుబ్బన్నపేటను ముంచెత్తుతుంది పంటలన్నీ నాశనం అవుతాయి పసరికకు జబ్బు చేస్తుంది దర్మారావు పుష్కరాలకి బెజవాడ వెడతాడు హరప్పనాయడు తెలుగులో మంచి ప్రవేశాన్ని సంపాదిస్తాడు గవర్నరుగారు పురపాలక సంఘ బవనాన్ని ప్రారంబిస్తాడు పురపాలక సంఘ ఎన్నికలలో రామేశ్వరము చంద్రారెడ్డి పోటీ పడతారు చంద్రారెడ్డి డబ్బు వీరజిమ్మి ఎన్నికలలో గెలుస్తాడు శశిని ఎక్కువగా పల్లెటూరి జీవనం అంటేనే ఇష్టపడుతుంది రామేశ్వరము తాలూకాబోర్డు అద్యక్షునిగా ఎన్నికవుతాడు

ఒకరినొకరు సమీపించుట కోట కాగ్నేయ దిగ్భాగమున నైనది ఇద్దరు ఒకరి నొకరు నిలుచుండి కన్నులలో కన్నులుంచి చూచుకొనిరి ధర్మారావునకు కన్నుల వెంట నీళ్ళు గిర్రున తిరిగెను అతడు గ్రుడ్ల నీరు గ్రుడ్ల గ్రుక్కుకొనెను అంతలో గణాచారి కన్నుల యందు నీళ్ళు నిలిచెను ఆమె కన్నుల నీరు తర్జనితో తీసి నేల మీద విసరెను కాసావాంధ్ర పేట చివర ఏదో యిల్లంటుకొని మండి పోవుచుండెను జను లెల్లరు గుమిగూడి యచటికి పరువెత్తిరి ఒక్క నిమేషములో అగ్ని చల్లార్పబడెను నిప్పెట్లంటుకొనె నన్నారు ఒక పేదకలాలి ధొడ్డిలో పాలదాలి రాజేసనది దాలిపైని చూరుమీద కొక గుడ్డ యెండ వేసనది గుడ్డ యెండి నిప్పంటుకొని జ్వాలలు చూరు కంటెను ధర్మారావింటికి పోయెను అరుంధతి నాలుగేండ్లయినది రంగాపురము పోయి నా చీరయున్న పెట్టె తీసకొని రారా అనెను ధర్మారావు నివ్వెరపోయి యిది ఎన్నటి మాట? నాలుగేండ్ల నుండి లేనిమాట యీ నాడేల వచ్చినది? ఆ చీర లింక ఉన్నవా?' అనెను

మధ్యాహ్నము రెండు జాములయ్యెను దర్మారావు గగనము వంక చూచెను ఆకాశమున ఎండలో ఏదో తెల్లని పురుగు వలె తిరుగుచుండెను మెతుకున్న అన్నము దించి పదనువచ్చుటకు పళ్ళెము మీద నిప్పులు వేసినట్లు ఎండపై గాలి నేలను పదును చేయుచున్నదా అన్నట్లుండెను దంచిన బియ్యము ఉత్తమ జాతి వడ్ల బియ్యము వండినచో మెతుకుండదు మరబియ్యము వార్పుటకు రావు అత్తెసరుకు రావు పచనమునకు ఆరోగ్యమునకు రావు మూడేండ్లుగా మరబియ్యము తినుచుండిరి అరుంధతికి మరబియ్యము పడలేదు ఆమె క్రమముగా శుష్కించి పోవుచుండెను ఆమె శరీరమున ఉష్ణత విజృంభించెను ఎచ్చటికైనను తీసకొని పోయి ఆమెకు మందిప్పించ వలయునని ధర్మారావు ఊహ పూర్వము సుబ్బన్నపేటలో పుట్టుటయే అందు నివసించుటయే చరకా



చార్యుని యచౌషధాలయములో నున్నట్లుండెను నేడు విచిత్రమైన సర్వము విపరీతమై అనారోగ్యము సర్వదా బలిసి ఊరు బలిసినది జనులు చిక్కిరి ఉద్యోగములు ప్రబలినవి పంటలు తగ్గినవి ఉద్యోగగర్వము విజృంభించెను వినయము తుడిచి పెట్టుకొని పోయినది

అరుంధతి వంట చేసినది ఎంత సేపటికి ధర్మారావు భోజనమునకు రాలేదు అరుంధతి రమ్మని నాల్గుసారులు ఎలిచినది ధర్మారావు పరధ్యానముగా కూర్చున్నాడు అరుంధతి నా కాకలి మండి పోవుచున్నది మీరు రారాయె అనెను ధర్మారావు అవును ఘండి పోవుచున్నది ఆర్పి వేయుటకు జ్వాలలు కనిపించుటలేదు కనిపించి ఒక చోటనున్న జ్వాలయైనచో నార్పవచ్చును నిరూపించరాక సర్వత్ర దహించుచున్న జ్వాలలు ఆర్పుట యెట్లు? అధిగో జ్వాల యన్న కనబడని దానిని చూడలేని జనము కన్నుల గల యంధులై అది జ్వాల యేమిటి రోదోంతరాళమున పూసిన కాశ్మీరార్ద్రావలేపనమని వాయు వీచికలలో తారాడుచున్న అరుణనీరేజకింజల్క రేణుని శ్రేణియని చెప్పెదరు అదిగో ఒడలు దహించుట లేదా అనుము ఛల్లదన మెరుగని వీరికి శిఖిశిఖాదాహమే చల్లగానున్నట్లనిపించుచున్నది అహో ! భాగధేయము నన్నన్నమునకు లెమ్మందువా? అన్నములో నికేమి చేసితివి? పచ్చడియా కూరయా? అన్నములో పలుకు లేదు కదా?' అని పలికి పోయి స్నానము చేసి మడికట్టుకొనెను

పదుమూడవ అధ్యాయము

క్రొత్త సంవత్సరములో జాతీయ కళాశాలకు కొత్త అధ్యక్షుడు వచ్చెను అయన పేరు శివరావు

వేయిపడగలు

ఆయన స్వగ్రామము నెల్లూరు ఆయన తండ్రి నెల్లూరులో పూర్వము న్యాయవాదిగా ఉండి కొంత మర్యాదయు కొంత ధనము నార్జించెను సహాయ నిరాకరణోద్యమము ప్రారంభించినపుడు శివరావు వెంకటగిరి రాజావారి కాలేజిలో చరిత్రోపన్యాసకుడుగా ఉండి రెండువందల రూపాయల జీతము తెచ్చుచు నా ఉద్యోగము పరిత్యజించి యుద్యమములో ప్రవేశించెను సంవత్సరమున్నర కారాగృహ మందుండి మరల బయటికి వచ్చెను వచ్చి ఏడాది యైనది నిరాకరణోద్యమమున జీవనోపాధులు వదులుకొన్న వారికి దేశమున చాల కష్టముగా వుండెను నిరాధారులై వారల్లాడు చుండిరి ఉద్యమము వలన ఆవగింజలో అరభాగమైనను లాభము కలుగలేదు దేశములో అపరిమితమైన ప్రబోధము కలిగినది అది ఒక్కటియే లాభము

శివరావు బక్క పలుచని మనిషి పొడుగైన మనిషి ఎఱ్ఱని మనిషి అతడు క్రాపింగు పెంచి మీసములు గడ్డములు తీసి వేయును మనిషి చాలా సుందరుడు పొందూరు బట్టలుగాని కట్టడు పేటంచు జరీ ఖద్దరు ఉత్తరీయములను గాని పైని వేయడు ఎప్పుడును మల్లెపూవు వలె ఉండును అతని తల్లిదండ్రులు చనిపోయిరి అతనికి సంతానము లేదు ఒక్క భార్యయు తాను నిద్దరు జాతీయ కళాశాలలో ఆయన కొరకొక ప్రత్యేక పర్ణశాల నిర్మించిరి దాని కారువందలైనది ఆయన దానికి పది రూపాయలద్దె యిచ్చెను శివరావుగారు వచ్చి కళాశాలలో ప్రవేశించెను చంద్రారెడ్డిగారు కళాశాలాధికార మంతయు శివరావు కిమ్మని నారాయణరావుగారికి కాగితము వ్రాసి పంపించెను వారము రోజులయినది నారాయణరావుగారు తీయలేదు వచ్చిన శివరావింటికడ భోజనము చేయును కళాశాలానికాల భూములలో సంచరించుచు రోజున కొక సారివచ్చి నారాయణరావు గారిని కాగితము లొప్పజెప్పమనును ఆయన నేడు కాదు రేపని జరుపును శివరావు పోయి చంద్రారెడ్డితో మనవి చేయును చంద్రారెడ్డి పండ్లు కొరుకును

వారము రోజులైన తరువాత చంద్రారెడ్డి మరల కాగితము వ్రాసెను నారాయణరావు పాలనాసంఘము మరల సమావేశమై అధికారము శివరావుగారికి ఒసంగవలయునని తీర్మానించిన గాని తానట్లు చేయ నని చెప్పెను చంద్రారెడ్డికి షట్కరానంత కోపము వచ్చెను కాని యేమి చేయవలయునో తెలియదు సరే సంఘ సమావేశము చేయింతు ననెను


శివరావు వచ్చినప్పటి నుండియు ధర్మారావునకు శివరావునకు మైత్రి అయ్యెను శివరావూరకే ఉండుట యేల అని ప్రతిదినము కళాశాలకు పోయి కొందరు పిల్లలను గూర్చుకొని తాను చదువు చెప్పును నారాయణరావు ఎల్లల నెవ్వరిని ఆయన వద్దకు పోనీయలేదు నెల్లూరి కళాశాలలో ఉన్నప్పుడు శివరావు మంచి ఉపన్యాసకుడుగా కీర్తిపొందెను ఉద్యమములో జదువుమానివేసి కొందరు విద్యార్థులతని కీర్తి యెరిగిన వారు జాతీయ కళాశాలలో చదువుటకు వచ్చి వారు చరిత్రము రాజకీయము ఆర్థిక శాస్త్రము చదువు విద్యార్థులుగా చేరి వారు శివరావు వద్ద చదువు కొందరు దినములో కొంత భాగము ధర్మారావు వద్ద తెలుగభ్యసింతురు శివరావు వచ్చినంతనే చరిత్ర గ్రంథములు నాలుగు వందల రూపాయల కార్డరిచ్చెను పదిరోజులలో అవి వచ్చి రైలుస్టేషనులో బంగీలు పడియుండెను పాలనాసంఘం సమావేశము జరుగవలయును ఆ ధనము మంజూరు కావలయును

సంఘ సమావేశమునకై మూడుసారులు చంద్రారెడ్డి ప్రయత్నించెను రాధాకృష్ణయ్యగారును నాగేశ్వరరావుగారునురారు శఠకోపాచారిపోడు చంద్రారెడ్డియు రామచంద్రరాజును వత్తురు కోరము చాల లేదని సమావేశము జరుగదు మూడు నెలలు గడచెను

సమావేశమైన తరువాత ధనము మంజూరు చేయించి యావచ్చునని శివరావు నెల్లూరులో తన పొలమమ్మిన డబ్బు బ్యాంకులో నుండగా అది తెప్పించి పుస్తకములు తీసికొని మరి వంద రూకలతో బీరువాలు కొని కళాశాలలో పుస్తక భాండాగార మేర్పరచెను చంద్రారెడ్డి సమావేశము జరిగిన తరువాత ఆ ధనమంతయు ఇప్పింతు ననెను మరల రెండు నెలలు కడచెను శివరావుకి ఐదు నెలలకు జీతము రాలేదు నెల్లూరు నుండి తెచ్చి తినుచుండెను నారాయణరావు కోటలోనికి రాకపోకలు ప్రబలించెను చంద్రారెడ్డి మీద రామచంద్రరాజు మీద ధర్మారావు మీద శివరావు మీద లేనిపోని కొండెములు రాధాకృష్ణయ్యతోను నాగేశ్వరరావుతోను చెప్పును వారు చెవియొగ్గి వీరందరు క్రొత్త అధ్యక్షుడు కావలెనని తీర్మానించిన వారిలో రాధాకృష్ణయ్యగారు కూడా ఉన్నను తరువాత ఆయన తిరిగి పోయెను ఎప్పుడు సమావేశము జరిపినను నారాయణరావు పుడకలు వేయును రాధాకృష్ణయ్య సమావేశమునకు రాడు

ఒకనాడు చంద్రారెడ్డి స్వయముగా కళాశాలకు వచ్చెను రెడ్డి వచ్చి కాగితములన్నియు అదలించి బెదిరించి నారాయణరావు వద్ద నుండి తీసికొని శివరావుకిచ్చి శివరావును అధికారిగా నియమించి సంగతేగు శివరావు చెప్పినట్లు చేయక పోయినచో ఉద్యోగమునుండి తొలగించెదనని బెదిరించి యైదు నెలల జీతము చరిత్ర గ్రంథములు బీరువాలు కొనుటకైన యైదు వందలు – వేయిరూపాయలు బ్యాంకునుండి తెప్పించి శివరావునకిచ్చి తనదారిన తను పోయెను ఈ పని రెండు రోజులు జరిగెను ఆ నాటి నుండి శివరావు కళాశాలాధికారి యయ్యెను అధికారము మరల సంపాదించవలెనని నారాయణరా వెంత ప్రయత్నించినను సాగలేదు కళాశాలలో చదువు సంధ్యలు లేవు రెండు పక్షము లేర్పడెను ధర్మారావు శివరావు లొకటి తక్కిన వారందరు ఒకటి

రాజాగారి కళాశాలలో బి ఏ రెండవ సంవత్సరము కూడ పెట్టిరి కళాశాల అమోఘముగా సాగు చుండెను కళాశాలా ప్రథమాధ్యక్షుడు రామారావు గారను ఒక ఆంధ్రుడు కాలేజీలో బి ఏ పెట్టిన తరువాత ఆయనను తొలగించి యొక యూరపియను అధికారిగా వేయవలయునని నాగేశ్వరరావుగా రూహించిరి తగిన ఆంధ్రులు లేకయా యిట్లు చేయుట అని కృష్ణాంధ్ర పత్రికల వ్రాసెను ఈ సంవత్సరాదినే రామారావుగారిని తొలగించి ఈట్సను దొరను కాలేజి ప్రిన్సిపాలుగా వేసిరి హరప్ప ఈట్సనుదొరవద్ద చదువు మాని వేసెను హరప్పకు పదునేనవయేడు వచ్చెను అతనికి ఆంగిలేయమునందే గ్రంథమైనను చదివి అర్థము చేసికొనునంత భాషవచ్చెను శివరావుకు హరప్పకు స్నేహము ధర్మారావుద్వారా జరిగెను హరప్ప జాతీయ కళాశాలకు పోయి శివరావువద్ద చరిత్రయు ఆర్థిక శాస్త్రము చదువుచుండెను ఈట్సనుదొరకు హరప్ప ట్యూటరుగా ముట్టుచున్న పన్నెండు వందలు కాలేజీ ప్రిన్సిపాలుగా ముట్టుచుండెను ఈ నాలుగేండ్లలోనే కళాశాల కొక సంప్రదాయ మేర్పడెను అప్పటి ఇంగ్లీషు మూలిపోసెదరు



వేయిపడగల నేపథ్యం



8

మిత్రబృందం

కొల్లిపర సూరయ్య చౌదరిగారు నాయని సుబ్బారావు గారు కొడాలి అంజనేయులు గారు మా నాయన గారు– ఈ నలుగురు వరసగా వేయి పడగలు లోని సూర్యపతి కిరీటి రాఘవరావు ధర్మారావు పాత్రలు ఈ నలుగురు కలిసి బందరులో చదువుకునే రోజుల్లో చెయ్యని అల్లరి లేదు, చేసిన కార్యం లేదు

పోను పోను వేయి పడగలులో కుమారస్వామి అనే చతుర సంభాషణాశీలియైన అద్భుత మైన పాత్ర వస్తుంది ఆ పాత్ర కృష్ణాజిల్లా కపిలేశ్వరపుర గ్రామ కరణమైన అగస్త్యరాజు రాఘవరావు గారు ఈ వివరాలు రామాయణ కల్ప వృక్ష అవతారికలో ఐదవ ముద్రణలో మా నాయనగారే వెల్లడి చేశారు

అనాటి అర్థిక యిబ్బందులలో మా నాయన గారిని ప్రధానంగా అదుకున్న వాడు శ్రీ కొల్లి పర సూరయ్య గారు వీరిది కపిలేశ్వరపురం వీరి తరువాత బిల్లంకొండ రాఘవరావుగారు మల్లంపల్లి సోమశేఖర శర్మగారు ముఖ్యులు

అనాడు వాళ్ళు చేసిన సహాయాలు వాళ్ళకి చిన్నవి గానే కనిపించి ఉండవచ్చు అట్నే మాట్లాడితే సహాయాలు గానే కనిపించి ఉండకపోవచ్చు వట్టి స్నేహధర్మంగా కనిపించి ఉండవచ్చు కాని వాళ్ళ ఋణం నేను ఎన్ని జన్మ లెత్తినా తీర్చలేనిది అందుచేత నాతో పాటు వాళ్ళకి కూడా నాగ్రంధాల్లో శాశ్వత స్థానం కల్పించడానికి ప్రయత్నం చేశాను అని తన ఎనభైయవ ఏట సైతం అంటూండే వాడు మా నాయనగారు

ఆ చదువుకున్న రోజుల్లో – ఈ మిత్ర బృందం వాడిని ప్రతి చొక్కా ప్రతి ధోవతి, ప్రతి పైసా సూరయ్యగారివేనట

ఏమోయ్ అంటే ఏమిరా అనుకునే వీళ్ళ చిన్నదనపు స్నేహం గురించి బాగా విన్న నేను– సూరయ్యగారు మా నాయన గారిని ఏమండి అని సంబోధించడం మా నాయనగారు ఆయనని కాసేపు మీరు అనీ కాసేపు నువ్వు అనీ సంబోధించడం చూసి

ఆశ్చర్యపోయాను ఆశ్చర్యం పట్ట లేక అక్కడి కక్కడే నాన్నా! లోకంలో స్నేహం పెరిగిన కొద్దీ మీరు పోయి నీవు అవుతుంది ఇదేమిటి మీ విషయంలో ఏదో విపరీతంగా ఉంది అని అడిగేశాను

దానికి మా నాయనగారు చెప్పిన సమాధానం–

నేను వేయి పడగలు వ్రాయడం ఇతర కావ్యాలు వ్రాయడం కల్పవృక్షం వ్రాస్తుండటం– ఇవన్నీ చూసి హఠాత్తుగా ఒక రోజున సూరయ్య నన్ను మీరు అని పిలవడం ప్రారంభించాడు నాకు మొదట అర్థం కాలేదు తర్వాత ఆశ్చర్యం వేసింది ఇదేమిటోయ్ అంటే అదంతే అన్నాడు నిలదీసి అడిగితే ఏదో స్కూలులో చదువుకునే రోజుల్లో స్నేహితులం కదా అని ఇంతటి కవీశ్వరుడిని పట్టుకుని ఏకవచన ప్రయోగం చెయ్యడం నాకు నచ్చలేదు ఇక నుంచి ఇలానే పిలుస్తాను– ఏమీ అనుకోవద్దు అన్నాడు అయితే నేను కూడా నిన్ను మీరు అనే పిలవ వలసి ఉంటుంది అన్నాను అన్నాసరే అనీ మొండి కేసిన వాడిని ఏం చెయ్యను నా బొంద! అప్పటి నుంచీ అతను నన్ను మీరు అనడం, నేను కాస్సేపు మీరు అనీ కాస్సేపు నువ్వు అనీ ఇల్లా అవస్థ పడడం– ఇది

మా నాయన గారు ఇలా చెపుతుంటే సూరయ్యగారు ఇదేమి వినడం లేదన్నట్టుగా ఏదో ఆలోచిస్తున్నట్టుగా కూర్చున్నాడు చూశావా అతని గడుసుదనం అన్నాడు మా నాయనగారు అంతటి సుకుమార హృదయుడు సూరయ్య చౌదరి గారు

వీరు కాక కొడాలి సుబ్బారావు గారొకరు మా నాయన గారి అంతరంగిక మిత్రుడు కోట పద్మనాభం గారొకరు – మాకు తెలిసి మా నాయన గారిని ఏరా అని పిలిచిన మిత్రుడు

(ఇంకా ఉంది)

–విశ్వనాథ పావని శాస్త్రి

విద్యార్థులకు స్వాతంత్ర్యము లేదు ఉపన్యాసకులును స్వాతంత్ర్యమవలంబించరాదు ఉపన్యాసకులు విద్యార్థులతో కలసి మెలసి యుండరాదు ఒక ఉపన్యాసకుడు విద్యార్థులతో చనువుగా నున్నాడని ఆయనను తొలగించిరి కొద్దిలో కళాశాల పాలక వర్గము బ్రిటిషు రాచరికమువలె తయారయ్యెను ఉపన్యాసకులేమి చెప్పుకొనుచుండిరో అని వారిమీద కొందరు విద్యార్థులను గూఢచారులుగా నియమించిరి పాఠములు చెప్పునప్పుడు ప్రతి ఉపన్యాసకుడు ఏమేమి చెప్పునో అదియంతయు ప్రిన్సిపాలు ద్వారా నాగేశ్వరరావునకు జమిందారు నకు తెలియుచుండును ఉపన్యాసకులకే కాలేజీలో పనిచేయుట కష్టమై పోయెను క్షుధార్తులేమి చేయుదురు? ప్రత్యక్షముగా నిన్ను తీసివేసెతి మనిచెప్పు వరకు అంటిపెట్టుకొని ఉలిడుచుండిరి కాలేజీలో నాగేశ్వరరావు తన నూత్న మతమును వెదజల్లుచుండెను తన్మతకర్త ఒక వంగ దేశీయుడు అయనపేరు శ్రీకేషబ్సి కేషబ్సి చైతన్యుల అపరావతారమట అది నూతన మతముకాదు బ్రహ్మసమాజము కాదు హరనాథబాబా మతము కాదు చైతన్యుల అవతార మనుటయే కాని కేషబ్సి మతానుయాయులు కృష్ణభగవాను నారాధించరు. చైతన్యుని మతము స్వీకరించరు వారికి గేషబ్సి పరమాత్మ అయనహస్తములు శంఖచక్రగదాచిహ్న కలితములు వారు కర్మనంగీకరించరు నీతికి ప్రాధాన్య మిచ్చెదరు స్త్రీ పురుషులకు సృష్టిలో సమానములైన హక్కులున్నవి విగ్రహారాధనకు మహమ్మదీయులకన్న క్రైస్తవులకన్న ఎక్కువ విరోధులు ప్రార్థనలో కూడ భగవంతుడు దయామయుడనరు కేషబ్సి దయామయు డందురు అది యొక మతము కళాశాలలోని ఉపాధ్యాయులందరు ఆమతమును గూర్చి ఏమియు అనరాదు ఒకసారి సంస్కృత పండితుడు ఏమిటోయి యీ కుక్కగొడుగు మతములు! ఈ మతమిషచేత నాగేశ్వరరావు జమిందారు నాడించుచున్నా డనెను గూఢచారుని తంతిలేని వార్త నాగేశ్వరరావు చెవిలో ఖంగుమని మ్రోగెను ఆ సంస్కృత పండితుడు మహాసాహిత్య వేత్త తర్కవ్యాకరణములలో సమగ్రుడు సంవత్సరము కాకముందే ఆయనకు యత్త్యయజ్ఞము చెప్పిరి అయన బదులు విద్వాన్ పరీక్ష నిచ్చిన ఒక ఆచార్యుని తెచ్చిరి అయన ఆశ్రయించుటలో ఆరితేరినవాడు అయన వచ్చిన మొదటి దినముననే విద్యార్థులాయనకు బూడిదగుమ్మడి కాయ అని పేరుపెట్టిరి అతడు వట్టి అలౌకికుడు ఒకరోజున క్లాసులో ఒక విద్యార్థి లేచి ఆచార్యులుగారూ! బూడిదగుమ్మడికాయ దేనికి పనికి వచ్చునండి అనెను ఆచార్యునకు తెలియును, తన్నునుచున్నా డని లేచి అడిగినవాడు గడుసుకుర్రాడు అందుచేత అతడు బూడిదగుమ్మడికాయ మ త్రము చెడిపోయినదనుకొన్నావేమోయి! దాని రుచివడి యాంలో తెలియవలయు అనెను తక్కిన ఎల్ల లందరును వడియాలు వడియాలని కేకవేసిరి అనాటి నుండి అతనికి వడియమనియు గుమ్మడి కాయ యనియు రెండును పేర్లే అయ్యెను

ఆ కళాశాలలో స్త్రీ విద్యార్థులు కూడా కలరు విద్యార్థినులకు వరి కొందరు విద్యార్థులకు స్నేహము కలదు అది ఎట్టి స్నేహమో విచారించ కయే స్నేహితులున్న విద్యార్థులనెల్ల జరిమానాలు వేసియు కొందరిని కళాశాలనుండి వెడలనడపియు అధికారులు కఠినముగా ప్రవర్తించిరి సుబ్బన్న పేట కాలేజి సర్వవిధముల యమలోకమువలె వున్నదని చెప్పుకొన జొచ్చిరి

చంద్రారెడ్డి గడచిన సంవత్సరమే రాచరికము వారికి పురపాలక సంఘమువారీయ వలసిన అప్పులో ప్రతిసంవత్సరము చెల్లింపవలసినది సరిగా చెల్లింపలేదు తాము గవర్నరుగారిని ఎలుచుకొని వచ్చి పెద్ద గౌరవము చేసినందులకు తమయందు వారికి కొంత అభిమాన ముండక పోవునా అని ఊహించెను ఆహారమాహారమే, వ్యవహారము వ్యవహారమే అన్నట్లు రాజ్యకార్య వ్యవహారముల యందు మొగమోటములు

చెల్లలేదు పురపాలక సంఘము వారు ప్రతి సంవత్సరము అప్పులు చేయవలసి వచ్చు చుండెను వారికి చేయాడలేదు


రామేశ్వరముగారి సినిమా నడచుటకు అనుజ్ఞ కొరకు దరకాస్తు వచ్చెను పురపాలకసంఘసభ్యుల సమావేశమయ్యెను గార్డినరు దొర యనుకూల ముగ వాదించెను కబీరులేచి చెప్పెను రాచ రికమువారికి మనము చెల్లించవలసినది చెల్లించ లేకున్నాము పట్టణమంతయు దరిద్రులై యుండిరి ధరలన్నియు ఎక్కువయ్యెను పట్ట ణములో ధనములేదు సినిమా పెట్టినచో ప్రజలు వ్యామోహితులై, యింటిలో భార్యా బిడ్డలేడ్చు చుండగా తక్కిన జాతివారలు కల్లుదుకాణములకు పరువెత్తినట్లే ప్రతి రోజును సినిమాకు బయలు దేరెదరు రోజున కెంత చెడినను రెండు వందల రూపాయలైన సినిమాకు చెల్లుబడియైనచో నెలకారువేల రూపాయలు వసూలగును ఈ సొమ్ము పట్టణము మీది నుండిపోయి జనులు దరిద్రు లగుదురు ఇదివఱకే ధనవంతులైనలవారు మరికొంత ధన మార్జింతురు పనియు పాటయు లేనివారికి జీతములు వచ్చును హాలులో అధికారము చేయుటకు గొందరు పోకిరీలు తయారవుదురు సినిమా ఆడుట కనుజ్ఞ యిచ్చినచో నెల కారువేలు చొప్పున సాలునకు డెబ్బది ఎనుబది వేలకు గ్రామము దరిద్రము కావలసి వచ్చును పట్టణ మంతయు కలసి పురపాలక సంఘమునకు చెల్లించు పన్ను లంతలేవు ఆలోచించ చేయవలయు నని కబీరు కూర్చుండెను

అతని ఉపన్యాసము నచ్చినవాడొక్కడే అతడు చంద్రారెడ్డి, చంద్రారెడ్డి రామేశ్వరమున కెదురుగా చేయుటకు ముందునకు తూగక విషయము ఓటునకు పెట్టెను కబీరు పక్షమునకు రెండే ఓట్లు వచ్చినవి: కబీరుదొకటి రామచంద్రరాజు దొకటి మరునాడే సినిమా ప్రారంభింప బడెను ఆనాడు రామేశ్వరముగారు గ్రామమునకంతకు లంకా దహనమన్న ఫిలుము దెప్పించి ఊరకే ప్రదర్శించిరి రామేశ్వరముగారు హాలులో పెద్ద టీపార్టీ చేసిరి తహసీల్దారు మొదలైన పెద్ద ఉద్యోగస్తులందరును వచ్చి టీ పార్టీలో ఆరగించి సినిమా చూచి పోయిరి నాలుగు నెలలు గడచువరకు రామేశ్వరముగారికి పెట్టుబడి అంతయు వచ్చెను కబీరు వేసిన లెక్కలు తప్పు రోజుకు రెండాట లాడెదరు రెండు నాల్గు వందలెనిమిది వందలు వచ్చును మొదటి నెల యిరువది వేలు తక్కిన మూడు నెలలు పన్నెండు పదునారు వేల మధ్యయు వచ్చెను

రామేశ్వరముగారికి కిదికాక తాలూకాబోర్డు ప్రెసి డెంటుగా ప్రయాణపు ఖర్చులు వచ్చుచుండెను ఆయనకు నెలకు ముప్పదిరోజులు బోర్డు పాఠశాలల తనిఖీయే చేయుచుండును నెల కారువందలు ఏడువందలు బిల్లు చేయుచుండును తక్కిన భ్యులకు దానిలో మోసము తెలిసియు వారు పైకి మాట్లాడరు

వేయిపడగలు

అతడు బోర్డులోని ఉపాధ్యాయులను పీడించు కొని తిన జొచ్చెను తాను వచ్చిన లేచి నిలు చుండుటలేదని తనకు నమస్కారము చేయ లేదని వారికి జరిమానాలు వేయును సస్పెండు చేయును ఒక ఉపాధ్యాయుడు పేనుకు బెత్తనమిచ్చిన దెల్లవారులు తెగ గుట్టినట్లు బాగుగా నున్నది అనెనట అతడుద్యోగమునుండి తొలగించ బడెను రామేశ్వరమున కధికారగర్వము మితిమీరిపోయెను పదునారు పదునెన్మిది రూకలు జీతము తెచ్చుకొను ఉపాధ్యాయులందరు అతని దయాప్రసాదము కొఱకు తహతహలాడిపోయిరి గుంటూరులో ఒక భీమాకంపెనీ ఏజంటొక డుండెను అతడును ధర్మారావును సహపాఠులు అతడు సెకండు ఫారము మూడు సంవత్సరములు థర్డుఫారము మూడు సంవత్సరములు ఫోర్తు ఫారము నాల్గు సంవత్సరములు తప్పి తనకు చదువుకు ప్రబల విరోధమని తెలిసికొని భీమాకంపెనీ ఏజంటుగా చేరెను వాడు నాలుగైదేండ్లలో పది లక్షల రూపాయలకు భీమాలుచేయించి కంపెనీవారిచే చాల ప్రశంసపొంది వారి వద్దనుండి నెలకు మూడువందల రూపాయల జీతము పుచ్చుకొను చుండెను వాని పేరు సుందరరావు అతడు వచ్చి రామేశ్వరముగారి నాశ్రయించెను తాలూకా బోర్డులో ఉన్న అందరుపాధ్యాయుల చేతను వేయి వేయి రూపాయల చొప్పున భీమా చేయించినచో రామేశ్వరముగారికి వేయి రూపాయల బహుమాన మిచ్చెదననెను ప్రెసిడెంటుగారు డబ్బు చేతిలో



వేసికొని ఉపాధ్యాయులను బలవంత పెట్టి భీమా చేయించ నారంభించెను తాలూకాలో ఒకరిద్ద రుపాధ్యాయులు రామేశ్వరముగారి మీద కలెక్టరు కర్జీ పెట్టిరి కలెక్టరుగారు జిల్లా బోర్డు ప్రెసిడెంటును విచారించిరి వారికిని రామేశ్వరము గారికిని చెలిమి అగుట చేత వారు కలెక్టరుగారితో సర్దిచెప్పిరి అర్జీ పెట్టిన యిద్దరుపాధ్యాయులకు ఉద్యోగభ్రంశము వెంటనే ప్రాప్తించెను

రామేశ్వరముగారు సినిమాతో పాటు నాటకముల కంపెనీ గూడ ఒకటి పెట్టినచో లాభదాయకముగా ఉండునని ఊహించిరి హాలు కట్ట నక్కరలేదు నటులను దీసికొనివచ్చుటకు తప్ప వేరే వ్యయము లేదు బోర్డు ఉపాధ్యాయులలో కొందరు చక్కగా సంగీతము పాడగలరు వారి చేత వేషములు వేయించవచ్చును వారి కేమియు ఈయనక్కర లేదు పెద్ద వేషములకు మాత్రమే తేవలెను

జాతీయ కళాశాలలో ఉపాధ్యాయులెంత వికృత ప్రకృతులో విద్యార్థులు అంత వికృత ప్రకృతులు చదువక్కరలేనివాడు తిండి లెక్క గాలము గడుపుకొనదలంచిన వాడు తలిదండ్రుల ఎదిరించి వచ్చినవాడు అగమ్మ కాకి దేశద్రిమ్మరి వీరెక్కువ మంది విద్యార్థులు శివరావు దివ్యజ్ఞాన సమాజము వాడు ఆయన అనిబిసెంటమ్మగారి శిష్యుడు శిష్యత్వ మేకలవ్య సంప్రదాయము లెడ్బీటరు బిసెంటమ్మ కృష్ణాజీ ప్రభృతులన్నచో అతని ప్రకృతిలో ఆవేశ తరంగములు లేచుచుండును శివరావెప్పుడును ధర్మారావుతో దివ్యజ్ఞాన సభా వర్తమానములే చెప్పును ధర్మారావున కిష్ట ముండదు కాని వృథాగా మిత్రుని మనసు కష్ట పెట్టుట ఎందుకని ఊరకుండును

శివరావునకు మనస్సులో కొన్ని ఆదర్శములు కలవు వానిని జాతీయ కళాశాలలో ఫలమునకు తేవలెనని ఆయన ఉద్దేశము అతని చుట్టునున్న విద్యార్థులను ప్రతిదినము తన వలెనే ప్రార్థనలు మొదలైనవి చేయునట్లు చేసెను అందులో ప్రధానులు నల్గురు ఒకడు బలరామయ్య ఒకడు నరేంద్రరావు ఒకడు సీతాపతి ఒకడు కృష్ణారావు బలరామయ్య గోదావరి జిల్లావాడు కాకినాడలో ఎఫ్ ఏ చదివి ఉద్యమములో మానివేసి జాతీయ కళాశాలకు వచ్చిన వాడు అతడు కొంచెమూస్త పరుడు ప్రతివానితో వినయముగా మాటాడును నరేంద్రరావు ఎర్రని బక్క బలుచనిమనిషి అతడఱవవాడు కాని తెలుగు దేశములో చాలకాల ముండుట చేత దెలుగునందే వాని కెక్కువ అభిమానము వానికి తలిదండ్రులు లేరు పేరు తెలుగు పేరు బెట్టుకొనెను అతని అన్నగారు భుజంగయ్యరు విశాఖపట్టణములో ఓవరు సీయరు సీతాపతి బెజవాడ వాడు ధనవంతుల బిడ్డ సాధువైన మనిషి అతనికి శివరావన్నను ధర్మారావన్నను సమానమైన ప్రేమ కృష్ణారావు కృష్ణా జిల్లావాడు అతడు శాంతి నికేతనమునకు పోయి కొన్నాళ్ళుండి వచ్చెను

(ఇంకా ఉంది)



దూరదర్శనం

లత

మనోరంజన్

సినిమాలోకంలో పాతరైటర్లు వ్రాయలేరు కొత్తరచయితల్ని రానివ్వరు అది ఆవారం కని పాత రైటరు మిణుక లేనప్పుడు హీరో మండి పడుతున్నప్పుడు ప్రొడ్యూసర్లు పదిహేను సంవత్సరాలుగా వారి చుట్టూ తిరిగిన కొత్త రైటరుకి సర్వం ఇచ్చి నువ్వు ఇంద్రుడివి చంద్రుడివి అంటారు ఒక రచయితకే కాదు సినీ ఫీల్డులో అవసరమైతే ఎమయిన్నా చేస్తారు అలాటి అవసరం వచ్చి మదన్ చేత వ్రాయిస్తారు ఎవరో కొత్త ప్రొడ్యూసరు సాహసం చేసి పాత వాళ్ళతో విసిగి కొత్త వాళ్ళకి అవకాశం ఇస్తాడు- అంతే వీళ్ళు వెలుగుతారు కథ కొన్నాళ్ళకి మామూలే నాటిక బాగుంది

మాల్గుడీ డేస్

ఆర్ కె నారాయణ్ కథలకి టి వి నాటికా రూపకాలు బాగుంటున్నాయి ఈ వారం – ది ఎడ్స్ ఎనౌన్సరు ఇంకేదో పేరు చెప్పింది – కత్తులూ చాకులూ సానబడుతూ జీవిస్తూ ఉంటాడు రంగా అతనికి ఉన్న ఒక కూతురంటే ప్రాణం మాల్గుడిలో అతను వృత్తి చేస్తాడు- కుటుంబ నియంత్రణ శిబిరం వాళ్ళు పట్టుకు పోయి డబ్బులిస్తామంటే ఏమిటో అని ఒప్పుకుంటాడు తీరా బల్లమీద పడుకున్నా కావిషయం అర్థం అయి అక్కడున్న అందర్నీ డాక్టరుతో సహా చావదన్ని పారిపోతాడు ఆర్‌కేజీ కథలు జీవితపు కథలు బాగుంటాయి

రామాయణ్

రామాయణం కోసం చాలా మంది ఆతృతగా ఎదురు చూస్తారు కిందటి వారం సగం అయినాక కరెంటు వచ్చింది ఈ వారం మొదలెట్టకమునుపే పోయింది విద్యుచ్ఛక్తి బోర్డు చాలా ఎక్కువగా ప్రజల నుంచి వసూలు చేస్తున్న దనం ప్రజల అవసరాలకీ ఆధ్యాత్మికతకీ ఉపయోగపడకుండా ఉంధంటే విద్యుత్తు ప్రైవేటు వ్యక్తుల సంస్థల జేబులోకి వెళ్ళిందని అందరూ అంటున్నది నిజమే రాష్ట్ర ప్రభుత్వం కేవలం రామాయణాన్ని చూడనీయక పోవటం వల్లనే ఈ సారి ప్రభుత్వానికి దెబ్బతగులు తుంది – ఏమీ బాగా లేదు

తప్పు – ఒప్పు

ఈ కన్నడ డబ్బింగు నాటికలో ఈ వారం ఉద్యోగాన్నిప్పిస్తానన్న గోవిందాన్ని లాయరూ అతని భార్యా పట్టుకోటం – పట్టుకోటం అతి తేలికగా ఉంది సప్తగిరి వాడిని ఇంత మటుకు ఎట్టుకో లేదు ఈ నాటకంలో తప్పు ఒప్పులు నిర్ణయించే పనీ ప్రజల్ని ఎడ్యుకేట్ చేయటం ఇక మానెయ్యాలి ప్రజల్లో అతి తెలివి గలవాళ్ళు ఇలాటి వాటిల్లో పడరు. తెలివి తక్కువ వాళ్ళు పడకుండా ఉండరు – నాటిక ఏమీ బాగా లేదు.

హమ్ హిందూస్తానీ

నాటిక. దర్శకత్వం హృషీకేశముఖర్జీ ఇంకో అరవ పిల్ల డాన్సు చేస్తూ పడిపోతుంది అందరూ ఖంగారు పడి తీరా చూస్తే గర్భవతి మొత్తానికి అందరూ గర్భవతులే. అందరూ సిగ్గుపడి పురుళ్ళ డాక్టరు దగ్గరకు భర్తల బ్లడ్ ప్రెషర్ కోసం వెళ్ళిన వాళ్ళే – ఇప్పుడే పేర్ల తగాదా ప్రారంభమయింది అన్ని భాషల వాళ్ళూ హిందూస్తానీలే అని నీతి కాబోలు. డైరెక్షన్ యాక్షన్ అన్నీ మూడో రకం డైరెక్టరు డైరెక్టు చేసినట్టుంది గాని హృషీకేశముఖర్జీ చేసినట్టు లేదు

తెనాలిరామకృష్ణ

కళ తెలియని నట బృందం రాయల వారి కళాబిమానాన్ని ఆధారం చేసుకొని – తాతాచార్యుల వార్ని ఆశ్రయించి రామకృష్ణుడు నగరంలో లేకుండా చేయమని కోరతారు సరే రామకృష్ణుడు ప్రమత్తులై ఉన్న రాజభటులకి తనకి రాయలు ఇచ్చిన బహుమానాన్ని ఇస్తానంటాడు బాగవతంలో ఒకడిని ఈడిచి చెంపకాయ లాగి రసరమ్యం కాని ఆ నాటకం చూడటం అనవసరం అనీ – తమరు శిక్షిస్తే ఆ శిక్ష ద్వారపాలకుల్లనీ అంటాడు రామకృష్ణుడు దూళిపాళతో సమానంగా ఇంకా అధికంగా కూడానేమో? అశోక్‌కుమార్ నటిస్తున్నాడు బాగున్నది ఈ నాటిక



హమ్ హిందూస్థానీ సీరియల్ పాత్రలు

బహదూర్‌షా జఫర్

బి ఆర్ చోప్రా – ఈ నాటిక ఒక కావ్యం ఒక ముజల్ రెడ్‌పోర్టులో మూడు రకాల కుట్రలు పరంగీ గాడిదలు చక్రవర్తి వార్ధక్యాన్ని ఆదారం చేసుకొని నెలకి లక్ష రూపాయలు బరణం ఇవ్వటం జరుగుతోంది విసిగిన పాదుషా ఢిల్లీ విడిచి నిజాముద్దీన్ బయలుదేరాలంటే కంపెనీ క్రూకల పర్మిషనుండాలి కాని దిక్కరించి బయలుదేరాడు బహదూర్‌షా అద్భుపడ్డ నీచుల్ని ప్రజలు తరిమికొట్టారు ఇది ఒక అద్భుతమైన గత కాలపు చరిత్రకి కావ్యరూపం అశోక్‌కుమార్ బాగా చేస్తున్నాడు నేటి మంత్రులు ఈ నాటకాన్ని చూస్తే రాజరికాలు పోయినయి వాటితో మంత్రులూ లేరు అని తెలుసుకొంటారు –ప్రజా ప్రతినిధులు ఉన్నారు

సత్యజిత్‌రాయ్ రచన సమర్పణ కిస్సా ఖాట్మండూ మే?

మాయ మందుల ఇంజక్షన్స్ వలన చనిపోయిన వ్యక్తి కేసులో డాక్టరుని కలుసుకుంటాడు ప్రదోష్ మిత్తర్ – అతని అసిస్టెంట్లు హంతకుడి వెంట పడతారు గాని ముసుగులో ఉన్న అతన్ని గుర్తు పట్టలేరు డాక్టరు మందుల ఉత్పత్తిదారుడిని కలుసుకుంటాడు అతను డాక్టరుకి అబయం ఇస్తాడు. ఖాట్మండు చూడటానికి బాగుంది. అందరూ బాగా నటిస్తున్నారు విషయం మాయ మందులూ చెడిపోయిన మందులూ చెలామణీ చేస్తున్న వారి గురించి కనక లోకోపయోగం

నయీ దిశాయే

నిన్నటి శుబాహ్ – ఈ నాటి నయీ దిశాయే – అన్నీ మత్తు మందుల గురించి మధ్య మధ్య గిరీష్ కర్నాడ్ లాటి పెద్దలు ఉపన్యసించినా యువకులు చనిపోయినా' తల్లితండ్రుల అశ్రద్ధ వల్లనే టీనేజర్సు మత్తు పదార్థాలకు గురి అయినారన్న – ఏమన్నా – మత్తు మందుల అడ్డాలూ రౌడీల దౌర్జన్యాలూ చూపించినా ఈ మత్తు మందుల అలవాటు మంచిది కాదన్నా ఇది వరకు మద్యపానం మంచిది కాదన్నట్టు సిగరెట్టు త్రాగకూడదని వాటి మీదే వ్రాసినట్టు – ఈ మత్తు మందులూ తయారయి చాలా మంది యువకుల్ని చంపేస్తున్నాయ్ □

వారఫలం

30-10-1987 శుక్రవారం నుండి 5-11-1987 గురువారం వరకు

★ **మేషం:** అలస్యమయినా రావలసిన డబ్బు అందుతుంది వృత్తియందు పెంపు కనిపిస్తుంది స్థిరాస్తి వ్యవహారాలందు అనుకూలం మీరు తెల్లని వస్తు విక్రేతలయితే లాభించే మార్గం గల వారం స్త్రీలకు బంధుమిత్ర సహాయం వృత్తియందు పెంపు స్వల్పాదాయం

★ **వృషభం** వారమంతా హాయిగా గడచిపోతుంది ఉన్నత స్థాయినందున్న మిత్ర సహాయం లభ్యమవుతుంది ఆర్థికస్థితి సంతృప్తికరంగా ఉంటుంది రాజకీయ వ్యవహారాలందు జోక్యం గల వారికి మేలున్నది ఆదాయమందు పెంపు చేకూరగల వారం స్త్రీలకు వృత్తియందు పెంపు శుభ ప్రస్తావనలుంటాయి

★ **మిధునం** ఏ విషయంలో తొందరపాటు తగదు ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది ఉన్నత స్థాయి వ్యక్తులు సహాయం చేయనున్నారు ఉద్యోగంలో అభివృద్ధి చేకూరుతుంది పిల్లల ఆరోగ్యాన్ని గూర్చి జాగ్రత్తపడాలి నూతన వ్యక్తుల సహాయ సంపత్తులు అమరే వారం స్త్రీలకు సుఖశాంతులు ధనాదాయం ప్రయాణ మూలకంగా అనుకూలం

★ **కర్కాటకం** సమాజంలో మీ పలుకుబడి అధికమవుతుంది మీ తెలివితేటలు రాణిస్తాయి మీ కార్యక్రమాలు అనుకూలమవుతాయి మీ యింట శుభం జరిగే అవకాశమున్నది ఏ విషయంలో తొందరపాటు తగదు ఉద్యోగంలో ఉన్నవారు ప్రతిభా సంపన్నులై మెలగాలి మేలున్నది స్త్రీలకు కుటుంబానందం శుభ ప్రస్తావనలుంటాయి

★ **సింహం** మీ జాలి గుండె వలె వారికి వీరికి సహాయపడవలెనను ఆతృత వలన లేనిపోని వ్యవహారాలు నెత్తికి రాగలవు శ్రమకరమయిన వారం అందవలసిన పైకం అందక పోవటం చేత కొంత శ్రమకరం వ్యాపారమా యధావిధిగా నెరవేరుతుంది స్త్రీలకు : ఉద్యోగంలో ఉన్న వారికి మేలే ధనలబ్ధికి అవకాశమే!

★ **కన్య** మీ తెలివితేటలకు చాకచక్యానికి ప్రతిభకు చక్కని అవకాశాలు లభ్యమవుతాయి మిత్ర సహాయం లభిస్తుంది కుటుంబానందం లాబదాయకం ఉద్యోగరీత్యా మేలు చేకూరుతుంది స్త్రీలకు ప్రేమ వ్యవహారాలు సుగమంగా కొనసాగుతాయి లాబదాయక వారమే

★ **తుల** మీ నిర్ణయాల్లో తారుమారు కావచ్చు రాజకీయంగా మీ పలుకుబడి దెబ్బతినవచ్చు ఎవరి వలననో ఏదో అనుకొనని రీతిగా అనానుకూలత రావచ్చు వ్యాపారం మందకొడిగా సాగవచ్చు నిబ్బరం అవసరమేగా! స్త్రీలకు సభా మరియాదలు పత్రికాగౌరవానికి ఆస్కారం

★ **వృశ్చికం** సమాజంలో మీ పలుకుబడి పేరుప్రఖ్యాతులకు భంగం రావచ్చు చిక్కిన కళారంగ సంబంధమయిన సదవకాశాలకు బంగం కలుగుతుంది ప్రతిష్ఠ దిగజారే సమయం శాంతం అవసరం ప్రయాణం లాభదాయకం కాదు స్త్రీలకు వృత్తియందు వికాసం సాహితీ రంగాన కించిత్తు అనుకూలత

★ **దనుస్సు** ఏదో అనుకొనని సంఘటనలు ఎదురవుతాయి అనుకొన్న పనులు గాక మరేవో జరుగబోతాయి విశ్రాంతి తీసికొందామన్నా చిక్కే మార్గం లేదు కాని సబా మరియాదలకు గాని గౌరవానికి గాని ఎలాంటి లోపం రాదు స్త్రీలకు వ్యవహార సానుకూలం వృత్తియందు అనుకూలం నూతన మిత్ర సమాగమం

★ **మకరం** వారమంతా ఉత్సాహం ఉరకలు వేస్తుంది ఉన్న చోట గౌరవం అదికమవుతుంది విద్యా విహారాలకై కొందరు యత్నిస్తారు ఆశయసిద్ధికి అనుకూలం ఆరోగ్యరీత్యా మేలైన వారం నాయకులుగా ఉండే వారికి శోభాదాయకమైన దినం స్త్రీలకు స్వల్పాదాయం కృషియందు మెరుగు ఉత్సాహజనకమైన వారం

★ **కుంబం** వారమంతా మీకు లాబదాయకమే వ్యాపారం చేసేలాగైతే అనుకూలమే నూతన వృత్తి చేపట్టాలంటే లాభించే మార్గమున్నది స్థితిగతులందు మెరుగు కనిపించాలంటే గ్రహానుకూలతను ఎదురు చూడవచ్చు స్త్రీలకు ప్రయాణ లాభం యత్నిస్తే వాహన సౌఖ్యం గ్రహించండి

★ **మీనం** వారం శుబదాయకం ధనాదాయమున్నది స్థితిగతులందు మెరుగు గల వారం జాయింటు వ్యాపారం బాగా కొనసాగే ఆస్కారమున్నది కళారంగంలో చక్కని అవకాశాలు లబ్యమయ్యే మార్గమున్నది గమనించండి స్త్రీలకు మీరు రచయితలా? మేలే నాట్యరీత్యా ప్రవేశమున్నదా? సదవకాశాలున్నాయి

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

హైదరాబాద్ నోట్‌బుక్

తారాబట్టాచార్జీ సూచన :

గాంధీ మనుమరాలు శ్రీమతి తారాభట్టాచార్జి రాష్ట్రంలో ఖద్దరు ఉత్పత్తి, అమ్మకం మొదలైన విషయాలు తెలుసుకొనడానికి హైదరాబాద్ వచ్చారు ఆమె అక్టోబర్ 9వ తేదీన గాంధీభవన్‌లో గాందేయ నిర్మాణ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ తనకు ఖద్దరు వ్యాప్తి అతి ప్రియమైన విషయమని కనుక శేషజీవితాన్ని ఖద్దరు వ్యాప్తికి వినియోగించ దలచానని అన్నారు. ఖద్దరు విలువ ఏమీ తగ్గలేదు ఖద్దరు ధరించడం ఒక ఫ్యాషన్‌గాను పరిణమించింది కనుక ఖద్దరు ధరించినంత మాత్రాన గాందేయ వాది అని అనడానికి వీలులేదు– అని అమె అన్నారు గాంధీజీతో గడిపిన చిన్న నాటి స్మృతులను ఆమె తెలుపుతూ, గాంధీజీని గురించి తెలుపడం సూర్యునికి అద్దం పట్టడం వంటి దన్నారు నాకు ఆయన హాస్యం, నవ్వు మనస్సుపై హత్తుకు పోయాయి నాదస్తూరీ అంత బాగుండేది కాదు దస్తూరీ బాగు చేసుకో అని గాంధీజీ నాకొక ఉత్తరం వ్రాశారు నేను చాల చిన్నదాన్ని. ఆ ఉత్తరాన్ని బధ్ర పరచుకోవలసింది. నేను తెలీక దానిని చింపవేశాను. అందుకు ఇప్పుడు బాధపడుతున్నాను దాని ప్రాముఖ్యం నాకు అప్పుడు తెలీదు– అని ఆమె అన్నారు. గాంధీజీ సందేశం ప్రపంచానికి నేటికే కాక ఇంకా వేల సంవత్సరాలకూ ప్రయోజనకరమైందని ఆమె అన్నారు గాందీజీ పేరును కొందరు తమ స్వార్థానికి వినియోగించు కొంటున్నారనే విమర్శవుంది. కానీ నేను అలాటి రాజకీయాలలో తలదూర్చ దలచలేదు. నేను ఖద్దరు పురోగతిని గురించి తెలుసుకొనడానికి వచ్చాను అంత వరకే కట్టుబడివుంటాను. దేశ విచ్ఛిత్తి కరశక్తులకు ప్రతికూలంగా శాంతియుత మైన ఉద్యమం కొనసాగించ కూడదా అని చాలమంది నన్నడిగారు. ఆ రాజకీయాలకు కూడ నాకు సంబంధం లేదు. నా లక్ష్యం ఖద్దరు అభివృద్ధి మాత్రమే – అని ఆమె అన్నారు. ప్రారంభంలో మాజీ పార్లమెంట్ సభ్యుడు. ప్రముఖ గాంధేయవాది శ్రీ హరిశ్చంద్రహెడా ప్రసంగిస్తూ ఖద్దరు పుట్టు పూర్వాలు వివరించి ఖద్దరు ఒకానొకప్పుడు గాంధీజీ కార్య కలాపాలకు జీప గర్రగా వుండేదని, ఇప్పుడు నిరాదరణకు పాత్రమైంది. గనుక, దానికి రక్షణ అవసరమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞబోర్డ్ అధ్యక్షుడు శ్రీ సి. వి. చారి స్వాగతం చెబుతూ దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు ఏకైక పరిష్కార మార్గం గాంధేయ సూత్రాల అనుసరణమే నని అన్నారు. శ్రీమతి తారాబట్టాచార్జీ అంగీకరించక పోయినా ఖద్దరు నేడు కొంత అపఖ్యాతి పాలు కావడం వాస్తవం. రాజకీయ నాయకులు చెట్టు పేరుతో కాయలమ్ముకున్నట్టు గాంధీజీ పేరును స్వార్థానికి వినియోగించడం కూడ వాస్తవమే. స్వదేశీ దీక్ష అనేది కేవలం ఖద్దరు గుడ్డలకు మాత్రమే పరిమితం కాదు కేవలం ఖద్దరు ధరించి, అది తప్ప అన్నీ విదేశీ వస్తువులను వాడిన నాయకులు గాంధీజీ కాలం లోనూ ఉన్నారు, నేడూ ఉన్నారు. సంపూర్ణ స్వదేశీ వాదులు పూర్వం ఏ ఉన్నవ లక్ష్మీనారాయణ గారు, గోపరాజు రామచంద్రరావుగారు, ధన్వాత రామచంద్రరావుగారు వంటి వారు కొందరే ఉండేవారు. వారు విదేశీ వస్తువులను వాడడం పాపంగా భావించేవారు. అలాటి వారిని ఇప్పుడు ఎవరు స్మరిస్తారు?

జ్ఞాన బిందు ఆవిష్కరణ :

నిజాం కళాశాల హిందీ శాఖాధ్యక్షులు, ఆచార్య డాక్టర్ గిరిజాశంకర్ శర్మ గిరీశ్ గారి జ్ఞానబిందు అనే 320 పుటల హిందీ గ్రంథం ఆవిష్కరణ సెప్టెంబర్ 29న చార్మినార్ సమీపంలోని సత్సంగభవన్‌లో జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ హిందీ శాఖాధ్యక్షులు డాక్టర్ రామ్‌నిరంజన్ పాండే ఈ గ్రంధాన్ని ఆవిష్కరించారు. యోగిరాజ్ మహామండలేశ్వర్ గ్రంధవిషయాన్ని గూర్చి ప్రసంగించారు. ఈ గ్రంధాన్ని శ్రీహరికీర్తన్ భజన్ మండల్, (సత్సంగ్ భవన్, శ్యాంబా ఈగల్, గుల్‌జార్ హౌజ్, హైదరాబాద్–2) వారు ప్రచురించారు. దీని వెల శ్రద్ధా పూర్వక ప్రభుస్మరణ్ – శ్రద్ధగా భగవంతుని స్మరించడం. అందువల్ల దీనిని అందరూ పొందవచ్చు. ఈ గ్రంధంలో రెండు భాగాలున్నాయి. మొదటి భాగం వంద పుటలలో డాక్టర్ గిరిజాశంకర్ శర్మగారు హిందూ, ధార్మిక గ్రంధాలు, వేద, బ్రాహ్మణోపనిషత్ బ్రహ్మసూత్ర ధర్మసూత్ర, శుల్బసూత్ర, శ్రేత సూత్ర, ప్రాతిశాఖ్య, వేదాంగ, నిఘంటు, ఇతిహాస, రామాయణ, భారత, భగవద్గీతా పురాణ, యజ్ఞాదులను గురించి వివరించారు. ఏడాదిలో వచ్చే పండుగలు పబ్బాలు – సంవత్సరారంభ– యుగాది చైత్ర నవరాత్రం రామనవమి, హనుమజ్జయంతి అక్షయతృతీయ నృసింహ చతుర్దశి, గంగాదశహర నాగపంచమి రక్షాబంధన్–శ్రవణి, జన్మాష్టమి వామనద్వాదశి అనంత చతుర్దశి, విజయదశమి శరత్పూర్ణిమ దీపావళి, గోవర్ధనపూజ యమద్వితీయ మకరసంక్రాంతి, వసంత పంచమి శివరాత్రి హోలి మున్నగు వాటిని– వివరించరు ఎదప కాల గణన తెలుపుతూ, అయనమాస పక్ష తిది తిదిక్షయవృద్ధి వారగ్రహ నక్షత్ర రాశి యోగకరణాలు వివరించి పంచాంగం చూసే పద్ధతి తెలిపారు ఎదప ఉపాసనాక్రమం తెలుపుతూ బగవన్మూర్తి ప్రాధాన్యం, ప్రతిమానిర్మాణం పూజాద్రవ్యాలు పూజ, మంత్రం, అష్టాంగ యోగం మంత్రాను ష్ఠానం, సిద్ధులు తంత్రం యంత్రాదులను వివరించి, వేదాంత దర్శనాలలో ద్వైతాద్వైత, విశిష్టాద్వైత, శుద్ధాద్వైత ద్వైతాద్వైత – భేదాభేద, అచింత్య భేదాభేదాలను కదళీపాకంగా తెలిపారు. చివరకు అనేకత్వంలో ఏకత్వంలో వైదిక మతంలో ఎలా విస్తరించి వుందో తెలుపుతూ పూర్వర్షుల చింతనసారం పొందుపరచారు రెండవ భాగం దాదాపు 200 పుటలూ బజనలు ఉత్తర భారతంలోని వివిధ ప్రాంతాల వివిద దేవతాకమైన భజనలు, చాలీసాలు, ఆరతులు సేకరించారు సంక్షిప్త సంధ్యోపాసన విదితోను హితవచనాల తోను ఈభాగం సమాప్త మవుతుంది బజనలలో రస్‌ఖాన్ వంటి ముస్లిం బక్త కవుల గితాలు చేర్చడం విశేషం. డాక్టర్ శర్మ ఆవిష్కరణోత్సవంలో మార్వాడీ, హరియాణ్వీ, గుజరాతీ అవదీ వ్రజాది వివిధ ఫక్కికలలో భజనగీతాలు ఆలపించి శ్రోతలను భక్తి వివశులను చేశారు. ఈ గ్రందం చివరను మొదట్లోను ఈగ్రంధ ముద్రణకు తోడ్పడిన మహనీయుల ఛాయా చిత్రాలు ఉన్నాయి

ప్రతి ఆస్తికుడు, ప్రతి బారతీయ సంస్కృతి ప్రియుడు భద్ర పరచుకొని నిత్యోపయోగం చేసుకో దగిన ఉత్తమ గ్రంధాన్ని ఉచితంగా శ్రద్ధా పూర్వక ప్రభుస్మరణే మూల్యంగా అందజేసిన డాక్టర్ గిరిజా శంకర్ శర్మ గారిని, దాతలను ప్రచురణకర్తలను హృదయపూర్వకంగా నేనే కాదు ఏ బాషవారైనా అభినందిస్తారు.

ఉపశ్రుతి:–

తాతా! తాతా! శ్రద్ధ శ్రద్ధ అంటావే అడుగడుక్కి శ్రద్ధ అంటే ఏమిటి?– అని ఏడేళ్ళ మనవడు ఉదయాన ప్రశ్నించాడు. నేను ఎలా వివరించాలా అని ఆలోచిస్తున్నాను. బాబూ! శ్రద్ధ అంటే ఏపనినైనా మనసుపెట్టి చేయడం సంతోషంతో చేయడం, ప్రేమతో చేయడం బుద్ధి అనేది కుంటిది శ్రద్ధ అనేది చాల శక్తిగలది బుద్ధి అలసిపోయి ఆగిపోతుంది. కాని, శ్రద్ధ సహాయంతో బుద్ధి చురుకై ఎంతటి పని నైనా సులువుగా చేయగలదు– అని వివరించారు. పిల్లల మనస్సు తెలిసిన నా మిత్రులొకరు.

–తిరుమల రామచంద్ర

శరన్నవరాత్రి వుత్సవాల సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్టు (బెంగుళూరు) వారి ఆధ్వర్యంలో "ధ్వన్యనుకరణ" ప్రదర్శిస్తున్న మిమిక్రీ కళాకారులు శ్రీ అద్దంకి సుబ్రహ్మణ్యం



ప్రకటిస్తారు) అనే పాటతో కిశోర్ సినిమా రంగ ప్రవేశం జరిగింది ఆ తర్వాత ఆందోళన్ చిత్రంతో నటుడుగా కూడ మారిన కిశోర్ అనేక చిత్రాలలో ఆ కాలపు హీరోయిన్‌లందరి సరసన హీరోగా నటించాడు ఆ తర్వాత ఆయన దర్శకుడుగా సంగీత దర్శకుడుగా నిర్మాతగా కూడ సినిమా రంగంలోని సమస్త పార్శ్వాలమీద అనన్య సాధ్యమైన అధికారాన్ని ప్రదర్శించాడు ఐతే అన్ని రంగాలమీద ఆధిపత్యాన్ని సంపాదించినా ఆయనకు ఇష్టమైనరంగం గానమే ఆ గానం ద్వారానే ఆయన కోట్లాది అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు

గానంలో కూడ ఆ తరం గాయకులందరిలో విశిష్టమైన స్వరాల్ని పలికించి ఒక విలక్షణమైన శైలితో ఆయన శ్రోతల మనసుల్ని చూరగొన్నాడు ఆయన గొంతులో పలకని రసం లేదు భయంకర నిరాశలో ఏకాంతంలో గుండెబరువంతా దిగిపోయేలా గొంతెత్తుకోవాలనిపించే విషాద గీతాలు రంగు రంగుల ప్రకృతిలో దిక్కుల్ని జయించిన గర్వంతో అద్భుత ఆనందంతో ఎగసిపోయే సంతోష గీతాలు కరుణను రేకెత్తించే పాటలు మార్దవం నిండిన పాటలు సరదా సరదా స్వరాలు వేళాకోళపు చక్కిలిగింతల పాటలు ఎన్నెన్నో ఆయన గొంతులోంచి జలపాతాలలా మన

కిశోర్‌కుమార్

(61 వ పేజీ తరువాయి)

హృదయాలమీద దూకుతాయి రూప్ తెరా మస్తానా ప్యార్‌మెరా దీవానా అన్నప్పుడో మెరె సామ్‌నె వాలీ ఖిడకీ మే ఎక్ చాంద్ కా టుక్‌డా రహతాహై అన్నప్పుడో ఓ మెరి ఓ మెరి ఓ మెరి షర్మీలీ ఆవోనా తర్‌సావోనా అన్నప్పుడో చల్‌చల్ చల్ మెరె సాథీ వో మెరె హాథీ అన్నప్పుడో ఆయన గొంతుతో గొంతు కలపకుండా ఉండడం ఆ కేళీ విలాసంలో భాగం పంచుకోకుండా ఉండడం ఎవరికి సాధ్యం? ఆ రసంలోంచి విషాదంలోకి ప్రవహించి మెరా జీవన్ కోరా కాగజ్ కోరాహీ రహ్‌గయా జో లిఖ్‌తా ఆసువోంకె సంగ్ బహ్‌గయా అని అంబ్ బర్ ఆయీ అగర్ అష్కోం కొమ్మె పీలూంగా ఆహ్ నికలీతో కభీ హోంఠోంకో మైసీలూంగా అని దుఃఖీ మన్ మేరే సున్‌మేరా కహ్‌నా జహాఁ నహీఁ చైనా వహాఁ నహీఁ రహ్‌నా అని నిరాశను పలికిస్తున్నప్పుడు మన హృదయంలోని సున్నిత తంత్రులను ఆ స్వరాంగుళులు మీటుతున్నప్పుడు ఉద్వేగ పడకుండా ఉండడం ఎవరికి సాధ్యం? ఆ ఉద్వేగాలకు మరణం లేదు అందుకే కిశోర్ కుమార్‌కు మరణం లేదు

రుమగుహ మదుబాల యోగితాబాలి లీనాచందావర్కర్‌లతో వివాహాలు సవ్యంగా గడవని సాంసారిక జీవితం హీరోగా పొందిన వైఫల్యాలు సినీ సంగీత ప్రపంచంలో సాగిన కుట్రలు ఆయనను ఎంత క్రుంగదీసినా పదిమందిలో నవ్వుతూ నవ్విస్తూ మన మధ్య నుంచి నడిచి వెళ్ళిపోయాడు కిశోర్ రుమగుహకు పుట్టిన కొడుకు అమిత్‌కుమార్ వర్తమాన గాయకుడుగా కిశోర్ సాంప్రదాయాన్ని నిలబెట్టాడు బొంబాయి సినిమా రంగంలో ఆయనతో ప్రత్యక్షంగా గడిపిన వాళ్ళయినా ఆయన గళంతో పరిచయమయి విడదీయరాని అనుబంధం పెంచుకున్నవాళ్ళయినా ఆయనను ఆశాప్రేరణగానే గుర్తుంచుకుంటారు ఆయనే ఒక పాటలో పాడినట్టు ఆప్‌కె అనురోధ్‌పె మై యె గీత్ సునాతాహుఁ అప్‌నె దిల్‌కి బాతోంసె ఆప్‌కా దిల్ బహ్‌లాతాహుఁ (మీ కోర్కెమీద నేను గీతం వినిపిస్తున్నాను నా హృదయంలోని మాటలతో మీ హృదయభారాన్ని తొలగిస్తాను) అంటూనే ఆయన సాగిపోయాడు చల్‌తే చల్‌తే మే రే యేగీత్ యాద్ రఖ్‌నా కభీ అల్విదాన కహ్‌నా (సాగిపోతూ సాగిపోతూ నా ఈ పాటమీద గుర్తుంచుకోండి ఎప్పుడూ వీడ్కోలు పలకకండి) అన్న కిశోర్ కోర్కెను తీర్చవలసే ఉంది కిశోర్‌కుమార్‌కు వీడ్కోలు కాదు ఆయన గళాన్ని ఇంకా ఇంకా గుర్తుంచుకోవడమే ఆయనకు నివాళి

-వేణు

చాలా తరచుగా నాలుగు సార్లు అటూ ఇటూ వెళ్తుంటాను మీకూ నాకూ వర్తించే చట్టాలు ప్రధానమంత్రికి వర్తించవుగదా

మనుషులందరూ సమానమని కాని కొందరు మనుషులు ఇతరుల కన్న ఎక్కువ సమానమని జార్జి ఆర్వెల్ వ్రాశాడు గాంధీ కుటుంబం కచ్చితంగా మీకన్న నాకన్న ఎక్కువ సమానమైనటువంటిది – మనందరం ఒకే దేశంలో నివసిస్తున్నప్పటికీ మనందరం ఒకే శాసనాల కిందికి వచ్చినప్పటికీ– వాస్తవమది మొన్న ఒక రోజున నేను ఒక మంత్రిగారి కారులో ప్రయాణించడం తటస్థించింది ఆ మంత్రి నాకు చిరకాల స్నేహితుడు మే మిద్దరం తరచుగా ఉత్తరాలు రాసుకుంటుంటాం ఆ కారు డ్రైవర్ డిక్కీలో నుంచి ఒక డజను నెయ్యి డబ్బాలు బైటికి తీశాడు సందర్భవశాత్తూ ఆ నెయ్యి డబ్బాలు న్యూఢిల్లీలో అంత సులభంగా దొరికేవి కావు ఆయన వాటిని పార్లమెంట్ హౌస్ నుంచి తీసుకొచ్చాడు అక్కడ మంత్రులకూ పార్లమెంటు సభ్యులకూ నెయ్యి పాల ఉత్పత్తులు తగ్గింపు ధరలకు అందజేస్తారు అట్లాగే సందర్భ వశాత్తూ పార్లమెంటు హౌస్ లోని భోజన శాలలో ఢిల్లీలో కెల్లా అతి చవకయినటువంటి రుచికరమైనటువంటి భోజనం పెడతారు అక్కడ వంటపని చూసే రైల్వే శాఖ ఆ

న్యూఢిల్లీ లేఖ

(4 వ పేజీ తరువాయి)

భోజనానికి ధర తగ్గించి ఆ ఖర్చును భరిస్తుంది మరి అందుకు డబ్బెక్కడి నుంచి వస్తుంది? మీరూ నేనూ ఆ డబ్బు చెల్లిస్తుంటాం రైల్వేశాఖ మన మీద పడి ఆ డబ్బులు సంపాదిస్తుంది

గత యుద్ధం తర్వాతి రోజుల్లో నేను విద్యార్థిగా కొన్ని సంవత్సరాల పాటు ఇంగ్లండ్‌లో గడిపాను అప్పుడక్కడ లేబర్ పార్టీ అధికారంలో ఉన్నది ఇంగ్లండ్ యుద్ధంలో చాలా నష్టపోయింది గనుక మాకు చాలా కఠినమైన రేషనింగ్ ఉండేది నా జ్ఞాపకం సరిగ్గానే ఉంటే మాకు వారానికి ఒక గుడ్డు – అవును ఒక గుడ్డే– ఒక పావు పౌను వెన్న రెండు నెలల కొక సీసా జామ్ వగైరాలు ఇస్తుండే వాళ్ళు ప్రతిదానికి కొరత ఉండేది కూపన్లు లేకుండా మేజోళ్ళు గాని చాకొలెట్ గానీ కూడా కొనే వీలుండేది కాదు నన్నొకసారి లేబర్ పార్టీకి చెందిన పార్లమెంటు మెంబర్ మైకేల్ ఫుట్ మధ్యాహ్న భోజనానికి ఆహ్వానించాడు ఆయనకు ప్రభుత్వ పదవేమీ ఉండేది కాదు నేను అప్పుడప్పుడు రాస్తూ ఉండే ఒక వార పత్రికలో ఆయన కూడా ఒక శీర్షిక నిర్వహిస్తుండే వాడు ఫుట్ పార్లమెంట్ సభ్యుడు గనుక పాత్రికేయుడు కూడా కనుక నాకు మంచి విందు భోజనం దొరుకుతుందని నేనాశించాను కాని నాకు దొరికిందల్లా టమాటా రసం ఒక ఆమ్లెట్ ఒక ఐస్‌క్రీమ్ అంతే స్వయంసేవ చేసుకోవలసినటువంటి భోజన శాలల్లో ఇటువంటి భోజనం రెండు రూపాయలకు దొరికేది ఆ భోజన శాలలు లండన్ నగరంలో అతి చవకయినటువంటివి

ప్రధాన మంత్రి అట్లీ నివసించిన 10 డౌనింగ్ స్ట్రీట్ భవనం నుంచి వైట్‌హాల్ లోని తమ కార్యాలయాలకు అన్యూరిన్ బెవన్ వంటి లేబర్ పార్టీ మంత్రులు నడిచి పోవడం నేను చూశాను నిజానికి బ్రిటిష్ మంత్రి వర్గంలో సగం మంది డౌనింగ్ స్ట్రీట్ నుంచి 24వ నెంబర్ బస్ దిగి వస్తూ ఉండడం కనిపించేది వాళ్ళకు భద్రతా సిబ్బంది ఉండేవారుకాదు ఎటువంటి ఆర్భాటమూ ఉండేదికాదు ఇవాళ కూడా మీరు సరాసరి 10 డౌనింగ్ స్ట్రీట్ ముఖద్వారం దగ్గరి దాకా నడిచి పోవచ్చు రోడ్డుకు అవతలి వైపు నిలబడి మార్గరెట్ థాచర్ బైటికి వచ్చి తన కారు ఎక్కడం చూడవచ్చు థాచర్ సోషలిస్టు కాదు ఆమె ఒక టోరీ నిఖార్సయినటోరీ ఇంగ్లండ్‌లో కూడా టెర్రరిస్టులున్నారు కొన్ని సంవత్సరాల క్రితం బ్రైటన్‌లో వాళ్ళు ఆమెను దాదాపు పేల్చి పారేసినంత పని చేశారు □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Nageswara Rao at the Andhra Patrika Press
Gandhinagar Vijayawada - 520 003 Acting Editor M Madhava Rao, Chief Editor S Radhakrishna
Phones Business 61247 61248 75569 Editorial 75667



"కలియుగ కర్ణుడు"లో కృష్ణ, జయప్రద

మరి కొందరు స్వార పరులు పన్నాగం పన్నుతున్నారు ఈ అంశాలతో తడకు దగరున్న గాంబాక్కం అడవుల్లో 80 శాతం చిత్రాన్ని పూర్తి చేశాం నటీ నటులందరూ కొత్తవారైనా ఎంతో చక్కగా చేశారు అన్నారు జి కె మూర్తి ఈయన క్రిస్నో దర్శకత్వ లో వెరైటీ ఆర్ట్స్ నిర్మించి పై చిత్రానికి కుమార్ ఛాయ ప్రకాశరావు శిల్పం, చక్రవర్తి సవా దర్శకత్వం చంద్ర సంయుక్త దర్శకత్వం మణి ప్రొడక్షన్ ఆర్ బానుప్రసాద్ నిర్వాణతో కె ధ్రువకుమార్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్.

ఎ ఎల్ నారాయణ దర్శకత్వంలో ఊరేగింపు

ఖమ్మం జిల్లాలో నవంబర్ 12 నుంచి ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు ప్రముఖ నటుడు పి ఎల్ నారాయణ ఈయన కథ. క్రిస్నో దర్శకత్వంలో ఎస్ రవి సమర్పించే కృషి నికేతన్ వారి ఈ చిత్రంలో శివకృష్ణ ప్రభాకరరెడ్డి, రాళ్ళపల్లి శ్రీదర్ వేలు వారి ప్రసాద్ త్యాగరాజు, శివా చలపతిరావు పిలేశ్వరం రంగా పురాణం సూర్యం చిడతల అప్పారావు శ్రీవారి ధర్మారావు, నిర్మల అన్నపూర్ణ వెన్నెల శ్రీదుర ఇందిర వగైరా నటవరం సత్యం స్వర కల్పనలో జాలాది, వంగపండు అదృష్ట దీపక్ ఎ ఎల్ గీతాలు రాశారు. ఆర్ రామారావు ఛాయ రాజు సత్తారు. ఉండపాటి శ్రీనివాస్ ప్రొడక్షన్ కె వి కృష్ణారెడ్డి కూర్పు నిర్వహిస్తారు నాళ్ళ సత్యనారాయణ కమలాక్షి నిర్వహణతో ఎస్ కె సోందు టి జె రెడి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు డి వి ఎస్ నారాయణ నిర్మాత □

కృష్ణ కోడిరామకృష్ణల చుట్టాలబ్బాయి

మా శ్యాంప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ స్థాయిలో వినోదంతో పాటు ఫామిలీ సెంటిమెంట్ మిళితమైన ఇతివృత్తం ఈచిత్రంలో కొత్త కృష్ణను ప్రేక్షకులు చూడబోతున్నారు ఆక్టోబర్ 1 నుంచి 10 వరకు మూడవ షెడ్యూల్ జరిగింది నవంబర్లో ఊటీలో అయిదు పాటలు పిక్చరైజ్ చేయడంతో షూటింగ్ మొత్తం పూర్తవుతుంది అన్నారు ఎన్. రామలింగేశ్వరరావు ఈయన నిర్మిస్తున్న పై చిత్రంలో కృష్ణ సరసన రాధ సుహాసిని నాయికలు. గొల్లపూడి మారుతీరావు నూతన్ ప్రసాద్ గిరిబాబు, ఎస్ వరలక్ష్మి నిర్మల ప్రహ్లాదరాజు తదితరులు నటవరం శ్రీనివాస చక్రవర్తి కథ సత్యానంద్ మాటలు వేటూరి పాటలు చక్రవర్తి సంగీతం. లక్ష్మణ్ గోరే ఛాయ కె అమరేశ్వరరావు సంయుక్త దర్శకత్వం నాగేశ్వరరావు – సత్యం కూర్పుతో నందిగం దేవీ ప్రసాద్ సమర్పించే ఈ చిత్రానికి కోడిరామకృష్ణ స్క్రీన్ ప్లే దర్శకత్వ బాధ్యతలు వహించారు

కీకారణ్యంలో చిత్రీకరణ జరుపుకున్న అడవి మనుషుల కథ

రాతియుగం నాటి మానవుల రీతి ప్రధానాంశం. ఇప్పటికీ నాగరిక జీవితాన్ని సొంతం చేసుకో లేక, చీకటిలో మ్రగుతున్న కొండజాతి వారున్నారు. వీరిలో కొందరు కాస్తో కూస్తో నాగరికతను సంతరించుకొని, అమాయకులైన తమ జాతి వారినే

సినిమా

(40 వ పేజీ తరువాయి)

భక్షించేందుకు యత్నిస్తున్నారు ఈ రెండు తెగలవారినీ తమ చెప్పు చేతల్లో ఉంచుకునేందుకు

"న్యాయానికి సంకెళ్ళు"లో మురళీమోహన్, రాధిక

